సంపుటము - VII
నెం. 3

12 ఆగస్టు, 1993
గురువారము,
(శక సం. 1915,
శ్రావణం - 21).

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

## విషయ సూచిక

పేజీ నెం.

1. సభా కార్యక్రమము. .. 147

2. ప్రకటన:

– శాసనసభ్యులు సర్వశ్రీ ఎం. దామోదరరెడ్డి, ఆర్.ఎస్.డి.పి. అప్పల నరసింహరాజు, కరణం బలరామకృష్ణమూర్తి, మాకినేని పెద రత్తయ్యగార్ల అరెస్టు, తిరిగి విడుదల గురించి. .. 162

3. సభా కార్యక్రమము. .. 163

4. తీర్మానము:

– తెలుగుదేశం పార్టీ గౌ. సభ్యులు శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు, శ్రీ టి. సీతారాంగార్ల సస్పెన్షను గురించి. .. 19

(తరువాయి మూడవ కవరుపై)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.
1993

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

### ప్రధానాధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ డి. శ్రీపాదరావు |
| ఉప సభాపతి | : | |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి |
| | : | శ్రీ టి. పురుషోత్తంరావు |
| | : | శ్రీమతి మేరీ రవీంద్రనాథ్ |
| | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| | : | శ్రీ మహమ్మద్ రజబ్ అలీ |
| | : | శ్రీ కె. ఎర్రన్నాయుడు |
| కార్యదర్శి | : | శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎ. పద్మనాభన్ |
| | : | శ్రీమతి ఎం.వి.ఎస్. జయలక్ష్మి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎ. సత్యనారాయణమూర్తి |
| | : | శ్రీ డి. సుబ్రహ్మణ్యం |
| | : | శ్రీ ఎ.డి. భాస్కరరెడ్డి |
| | : | శ్రీ టి.ఎస్. రామచంద్రరావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎ. వెంకట్రావు |
| | : | శ్రీ ఎస్. స్టైలాస్ |
| | : | శ్రీ ఎం. శ్రీరామమూర్తి |
| | : | శ్రీ బి. సుబ్బారావు |
| | : | శ్రీ హెచ్. మణిభూషణాచారి |
| | : | కుమారి ఓ. ఇందిరాదేవి |
| | : | శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| | : | శ్రీ సి. విద్యాసాగర్ |
| | : | శ్రీ టి.వి. శర్మ |
| | : | శ్రీ ఎమ్.హెచ్. కేశవరావు |
| చీఫ్ రిపోర్టరు | : | శ్రీ టి.వి. సత్యనారాయణ |

పేజి నెం.

5. సభా సమక్షములో వుంచిన పత్రములు. .. 202

6. ప్రభుత్వ బిల్లు:

– 1993, ఆంధ్రప్రదేశ్ విద్యా (సవరణ) బిల్లు. .. 203
– (ప్రవేశపెట్టబడినది)

7. రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము:

– శ్రీ పి. శివారెడ్డి, ఎం.ఎల్.ఏ.గారి అమానుష హత్య మరియు తదుపరి జరిగిన విషయములను గూర్చి. .. 204

8. అనుబంధము:

– నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – సమాధానములు గురించి. .. 281

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(పదవ సమావేశము : ఏడవ రోజు)

---

గురువారము, 12 ఆగస్టు, 1993.

---

(సభ ఉదయం 8-30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

<u>సభా కార్యక్రమము</u>

(కొంతమంది గౌ. సభ్యులు మాట్లాడడానికి ప్రయత్నించారు)

Mr. Speaker:- Let me go to the Question Hour please.

శ్రీ ఎన్.టి. రామారావు (హిందూపూర్):- అధ్యక్షా, మేము ఎడ్జర్న్‌మెంట్ మోషన్ యిచ్చి వున్నాము.

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్స్.....

Sri P. Nageswara Rao (Khammam):- Sir, I have a notice for an Adjournment Motion.....

(ఇంటరప్షన్స్)

شری سید سجاد :- مسجد نور کے ایک مینار کو توڑا گیا ہے ۔

مسٹر اسپیکر :- آپ بیٹھئے یہ دوسرا تحریک التواء ہے ۔

---

*An asterisk before the name indicates confirmation by the Member.

మిస్టర్ స్పీకర్ - ఒక్కొక్కరు మాట్లాడితే బాగుంటుంది. నిన్న కూడ చెప్పాను. మీ ఇష్యూస్ వింటామనే దానికి కూడ ఛాన్స్ లేకుండా పోయింది

(ఇంటరప్షన్స్)

not to get up all - because yesterday the time was wasted. నేను చెబుతున్నాను నా బాధ, మీ బాధ కాదు. మీరందరు కూర్చోండి దయచేసి.....

శ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి):- అధ్యక్షా, మిమ్ములను కలవడానికి వస్తే ... ఇబ్బందుపడినారు, ఎం ఎల్.ఏ.లను లోనికి రానివ్వరా.....

Mr. Speaker:- No, No, if at all we loose the time, then also we have to run the House well.

శ్రీ ఎన్ టి రామారావు - పోలీసులను పెట్టి ఎం.ఎల్ ఏ.లను కొట్టించారు.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్ - కూర్చోండి... ఏది ఎటు జరిగినా కూడ శాసనసభ్యులు స్పీకరు పోడియం దగ్గరకు వచ్చి మైక్ పీకి నల్ల జండాలు పెట్టడం మంచిది కాదు దయచేసి కూర్చోండి....

(ఇంటరప్షన్స్)

అదంతా పేపర్లో కూడా వచ్చింది....

శ్రీ ఎన్.టి. రామారావు:- నిన్న యిది శాసనసభ కాదు..... మేము రావడానికి వీలు లేకపోయింది..... యుద్ధ భూమి వాతావరణం సృష్టించబడింది.....

(ఇంటరప్షన్స్)

శ్రీ కె విద్యాధరరావు.- బయటకు వెళ్లి చూడండి.....

మిస్టర్ స్పీకర్:- ఈ అలవాటు మంచిది కాదు..... మీ లీడర్ లేచినప్పుడు మీరు కూర్చోవడం లేదు

Sri K. Vidyadhara Rao:- Sir, we have a right to know about the Adjournment Motion.

Mr. Speaker:- Adjournment Motion was disallowed. నేను ఎడ్జర్న్మెంటు మోషన్ డిస్ ఎలౌ చేసి - మీరు యిచ్చిన 304 నోటీస్ విత్‌డ్రా చేసుకున్నా

కూడా – నేను 304 కింద ఎరౌ చేసాను. ఎక్స్‌ప్లెయిన్ [illegible] వేశాను.....

(Repeated Interruptions)

It is not good on your part.

శ్రీ ఎన్.జి. రామారావు:– అధ్యక్షా, [illegible] వరకు యిటువంటి వాతావరణం చూడలేదు [illegible] రక్షణతో వెళ్ళే పరిస్థితి.....

(Repeated Interruptions)

Minister for Finance and Power (Sri [illegible]):– Sir, I am on a Point of Order. The day has to start with the Question Hour. According to the Business Rules, the day has to start with the Question Hour. మీరు ఆ [illegible] నిబంధనలు ఏమైనా పెట్టారా అని మేము తెలుసుకోవడానికి [illegible].....

(Interruptions)

Mr. Speaker:– I have not suspended any rules.....

(Interruptions)

If you want to discuss it, you raise the point after the Question Hour. For that I have allowed and you have a right to do that.

Sri K. Vidyadhara Rao:– We have a right.....

Mr. Speaker:– But not before the Question Hour.

శ్రీ కె. విద్యాధరరావు:– ఏమిటండీ?

మిస్టర్ స్పీకర్:– ఇది మంచిది కాదు. మీ లీడరు లేచినప్పుడు మీరు కూర్చోకుండా ఏమిటండీ అంటే ఏమి చెప్పాలి? గౌరవం యిచ్చే సంగతి తెలుసుకోండి.

శ్రీ కె. విద్యాధరరావు:– శాసనసభ్యులుగా మిమ్ములను కలవడానికి మాకు అవకాశం లేదా?

మిస్టర్ స్పీకర్:- ఉంది. What is the time now? We lost the Question Hour. We are loosing the Question Hour again.

శ్రీ ఎన్.టి. రామారావు:- అధ్యక్షా, ఒక యుద్ధ వాతావరణం మన సభలో వుంది. మా విద్యుక్త ధర్మాన్ని మేము నిర్వహించలేకపోతున్నాము. నిన్న సంతాప తీర్మానం మీద.....

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- It is not good on your part. I have already said. The House should come to order first.

(Repeated Interruptions)

చక్కెర పరిశ్రమల శాఖా మంత్రి (శ్రీ మహమ్మద్ జానీ):- అధ్యక్షా, ఇది మీకు సంబంధించిన విషయం. యుద్ధ వాతావరణం అంటున్నారు, దాని గురించి చెప్పండి. ఈ సభలో యుద్ధ వాతావరణం ఉందా?

(Interruptions continued)

Mr. Speaker:- Except the Question Hour nothing now. We have to take the Question Hour. I have disallowed Adjournment Motion. I have allowed it as 304. 304 ఎలా చేసిన తరువాత కూడ ఎడ్జర్న్ మెంట్ మీద మాట్లాడతామంటే, the value of 304 does not arise also. I have already allowed.

శ్రీ ఎన్.టి. రామారావు:- చచ్చిపోయిన ఒక సభ్యుడి పట్ల మన గౌరవాన్ని, మర్యాదను తెలుపలేకపోతున్నాము.

Mr. Speaker:- I have allowed that. Directly I will allow to discuss the matter after the Question Hour.

శ్రీ ఎన్.టి. రామారావు:- అధ్యక్షా, ఈ సభ, మన మర్యాదను, గౌరవాన్ని కోల్పోయిందని మనవి చేస్తున్నాను.....

(ఇంటరప్షన్స్)

ముఖ్యమంత్రి (శ్రీ కె. విజయభాస్కర రెడ్డి):- సభా మర్యాద ఏమి తెలుసు మీకు? సభ్యుడు చనిపోతే సంతాప సభలో పాల్గొనాలని తెలియదా?

(Repeated Interruptions)

(Members of Treasury Benches and some Ministers were on their legs, trying to draw the attention of the Chair)

(Interruptions)

Mr. Speaker:- Law makers should not become the Law breakers.

(Interruptions)

శ్రీ కె· విజయభాస్కర రెడ్డి:- నీకు సభా మర్యాద తెలియదు, తెలియని వాడవు నీవు ఏమి మాట్లాడుతావు?

Mr. Speaker:- No mike is to be given to any Member. Let the House come to order. Resume your seats please. I am not allowing anything for the Adjournment Motion. I have disallowed it. I have allowed it as 304. I have disallowed the Adjournment Motion. వినదలచుకోకుంటే ఏమి చేస్తాను· Again I have to adjourn the House and go back.

Sri K. Vidyasagar Rao:- You have heard the anxiety.

Mr. Speaker:- After Question Hour only I will allow.

శ్రీ ఏ· మాధవరెడ్డి:- అధ్యక్షా,·····

మిస్టర్ స్పీకర్:- మీరు ఏది మాట్లాడినా రికార్డులోకి పోదంటే బాధ పడకూడదు· క్వశ్చన్ అవర్ కావడముతోనే దానిని తీసుకుందాము· సభా మర్యాదను దృష్టిలో పెట్టుకోండి· మాధవరెడ్డిగారు, ఎంత చెప్పినా ఆ అలవాటు పోదు····. It does not look nice.

శ్రీ ఏ· మాధవరెడ్డి:- మా మాటకు విలువ లేదు·····

మిస్టర్ స్పీకర్:- మెల్లగా చెప్పవచ్చు కదా·····

శ్రీ ఏ· మాధవరెడ్డి:- వారికి చెప్పండి·

మిస్టర్ స్పీకర్:- వారికి, మీకు అన్నాను, అందరికి అన్నాను· ఒక్కరికి అని కాదు·

పంచాయితీరాజ్ శాఖా మంత్రి (శ్రీ డి.కె. సమరసింహారెడ్డి):- అధ్యక్షా, తమ అనుమతితో ఒక విషయం గౌరవ సభ్యులకు మనవి చేస్తాను. కొంత నిశ్శబ్దంగా వుండ మనండి. వినే ఓపిక లేకపోతే ఎట్లా?

(ఇంటరప్షన్స్)

గౌరవసభ్యులకు మనవి చేసేదేమంటే - ఒకసారి యీ సభలో, యింతకు ముందు స్పీకరు నారాయణరావుగారు వున్నప్పుడు ఒక రూలింగ్ యిచ్చారు. వంగవీటి మోహన రంగాగారి హత్య విషయములో మేము ఒక ఎడ్జర్న్‌మెంటు మోషన్‌ను యీ సభలో ప్రవేశపెట్టినప్పుడు- అప్పుడు రామారావుగారు ముఖ్యమంత్రిగా వున్నారు - ఆ ఎడ్జర్న్‌మెంటు మోషన్‌ను డిస్ ఎలౌ చేస్తూ 304ను ఎలౌ చేశారు. That rule is binding. That rule is binding on the entire House అని మేము ఒప్పుకున్నాము. 304 క్రింద డిస్కస్ చేశాము. అదే పద్ధతిలో యిప్పుడు డిస్కస్ చేద్దాము.

Mr. Speaker:- I have already said. I have allowed 304. I said that. There were also many precedents. There were also Rulings. ఎడ్జర్న్‌మెంట్ మోషన్‌ను డిస్ ఎలౌ చేసి డైరక్ట్‌గా 304 క్రింద కన్వర్ట్ చేసి ఎలౌ చేసిన తరువాత కూడ దాని మీదనే మేము మాట్లాడుతాము అంటే I am not allowing. I have disallowed.

(ఇంటరప్షన్స్)

3.40 ని. శ్రీ ఎం. రఘుమారెడ్డి (నల్గొండ):- అధ్యక్షా, ఎడ్జర్న్‌మెంటు మోషను ఎలౌ చేయండి.

మిస్టర్ స్పీకర్:- నో, నో.

(ఇంటరప్షన్స్)

ఎవరు మాట్లాడినా క్వశ్చన్ అవర్ అయిన తరువాత మాట్లాడండి. నేను ఎడ్జర్న్‌మెంటు మోషను ఎలౌ చేయలేదు, డిస్ ఎలౌ చేసాను. దానిని 304 క్రింద తీసుకున్నాను.

(ఇంటరప్షన్స్)

వారిని వారు కూర్చోమని అన్నారు. వారు కూర్చున్నారు. I am not allowing any also.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, మీకు నేను ఒక విజ్ఞప్తి మాత్రమే చేస్తున్నాను మీద్వారా చీఫ్ మినిస్టరుగారికి, ప్రభుత్వ పక్షానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అలాగే అపోజిషను వారికి కూడా విజ్ఞప్తి చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

మేము ఏమి చేస్తున్నామో ఆంధ్రప్రదేశ్‌లో అందరూ అబ్జర్వ్ చేస్తున్నారు. మా పార్టీ హా చెప్పడానికి అవకాశం కల్పించమని కోరుతున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం. నరసింహులు (ఆలేరు):- అధ్యక్షా, వెనకాల శ్రీ రత్నబోస్‌గారు మాట్లాడుతూ *** అంటున్నారు. అది రికార్డు నుంచి తొలగించాలి.

Mr. Speaker:- That will not go to the Record also. ఇది శాసనసభ్యుల ఆత్మ పరిశీలన మీద ఉంటుంది. ఎవరెవరు ఏమి అన్నారనేది వారి ఆత్మ పరిశీలనకే వదిలివేస్తున్నాను. It does not go to the record.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, నేను చీఫ్ మినిస్టరుగారికి అది వదలి వేస్తున్నాను. ఎందుకంటే, though we belong to the different political parties, చీఫ్ మినిస్టరుగారి విజ్ఞతకే నేను వదలి వేస్తున్నాను. నేను సీరియస్‌గా తీసుకోవడం లేదు.

Mr. Speaker:- It will not also go to the Record.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, *** చరిత్రకే వదలి పెట్టండి. నేను మీ ద్వారా చీఫ్ మినిస్టరుగారికి ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. మాకు అవకాశం కలుగచేయాలని మేము అర్థిస్తున్నాము. నిజమే, మేము ఎడ్జర్న్‌మెంటు మోషను ఇచ్చాము. డిస్ఎలౌ చేయడానికి మీకు హక్కు ఉంది, కాదని అనలేము. We have to abide your ruling. ఒక అసాధారణమైన పరిస్థితిలో ఎడ్జర్న్‌మెంటు మోషను ఇచ్చాము. దానిని డిస్కస్ చేయడానికి అవకాశము కల్పించుటకు పున: పరిశీలన చేయమని మిమ్ములను కోరుతున్నాము. ముఖ్య మంత్రిగారిని కూడా అడుగుతున్నాము. ఎందుకంటే Nothing wrong in it - ప్రిసిడెంట్సు ఉన్నాయి. Previously we have discussed even in this House. There is precedent. కావలిస్తే మీరు రిఫర్ చేయండి. లీడర్ ఆఫ్ ది హౌసు మీద మాకు గౌరవం ఉంది. మామీద వారికి గౌరవం లేకపోయినా వారి నాయకుల మీద, లీడర్ ఆఫ్ ది హౌస్ మీద నాకు గౌరవం ఉంది. మీరు ఇచ్చిన రూలింగుకు ఎబైడ్ అవవలసిన బాధ్యత మాకు ఉంది. కాని మీ హృదయం విప్పి ఆలోచించమని, కాస్త కనికరించమని కోరుతున్నాను. మీరు కనికరిస్తే - so that we can discuss the issue. ఇందులో ఎవరి అభిప్రాయాలు వారు స్పష్టంగా చెప్పవచ్చు. వారి అభిప్రాయాలు వారు చెప్పవచ్చు. ఆంధ్రప్రదేశ్ అంతా చూస్తున్నది. క్వశ్చన్ అవర్ మా రైట్. మేము ఆ రైట్‌ను వదులుకొని అసాధారణంగా ఈ వాయిదా తీర్మానాన్ని ప్రతిపాదించాము అంటేనే తెలుస్తుంది. దానికి ఒక ప్రాధాన్యత ఉందనే అంశంతో దానిని ప్రతిపాదించాము. ఈ హౌసులో మొన్న 6వ తేదీన ఉన్న సభ్యుడు ఈనాడు దురదృష్టవశాత్తు లేడు. హౌసులో ఉన్న 293 మంది సభ్యులకు ఆవేదనతో విజ్ఞప్తి చేసాను. ఎందుకంటే 295లో రెండు ఖాళీలు ఉన్నాయి.

***Expunged as ordered by the Chair.

ఒక నామినేటెడ్ సభ్యుడు ఉన్నారు. అందుకని 293 మందికీ నేను విజ్ఞప్తి చేసాను. మీరు విన్నారు. ఆయన లైఫ్‌ను ప్రొటెక్టు చేయుట గురించి చెప్పాను. Now that life has gone. We could not protect eventhough there is ruling from the Chair. ప్రొటెక్టు చేసే పరిస్థితి లేకపోయింది. 'ఒక అసాధారణమైన పరిస్థితిలో మీరు ఇచ్చిన రూలింగు అమలు జరగలేదు. ఒక లైఫ్‌ను సేవ్ చేయలేకపోయాము.

(ఇంటరప్షన్స్)

I am not blaming anybody. మీరు ఎవరో చేసారని ఎందుకు భుజాలు తడుము కుంటారు? నేను మిమ్ముల్లను బ్లేం చేయడం లేదు. అవసరమైతే చెప్పుకుందాము కదా. మీరు ప్రొటెక్టు చేయమని అన్నారు. మీరు ప్రొటెక్టు చేయమని అన్నా లైఫ్ ప్రొటెక్టు కాబడలేదు. దురదృష్టవశాత్తు ఆ లైఫ్ పోయింది - For whatever reasons, that we can discuss latter when you allow Sir. అందుకని అసాధారణమైన పరిస్థితి ఇది. ఒక మెంబరును ప్రొటెక్టు చేయమని ఈ హౌసులో మీరు రూలింగు ఇచ్చిన తరువాత ఆ మెంబరు ప్రొటెక్టు చేయబడకుండా చనిపోయిన తరువాత ఇంతకన్నా ప్రాధాన్యత కలిగిన అంశం ఏమి ఉంది? అందుకని We are only requesting you Sir.

(ఇంటరప్షన్స్)

I know what Mr. D.K. Samarasimha Reddy will say. Sir, I know what he will say. He is my friend and I have got great respect to him - through you Sir, I am appealing, through the Chief Minister that, let there be a frank discussion. నా కోరిక ఒకటే. మేము మరీ మరీ అడుగుతున్నాము. నా పార్టీ తరఫున మిమ్ముల్లను నేను అభ్యర్థిస్తున్నాను. Here your Ruling has not been abided by the Government. మీరు ఇచ్చిన రూలింగు అమలు జరగలేదు. 6వ తేదీన ఈ హౌసులో మన మెంబరు ఎవరైతే మనందరినీ చేతులెత్తి అర్థించాడో ఆ మెంబరు చనిపోయాడు. ఆయనను మనం కాపాడలేక పోయాము.

(ఇంటరప్షన్స్)

వీరివల్ల వారు, వారివల్ల వీరు చాలా మందిని చంపుకున్నారు. మీకు తెలుసు కదా. అవసరం వచ్చినప్పుడు అన్నీ చెబుతాము. మేము ఏమీ భయపడం.

(ఇంటరప్షన్స్)

నేను ఈ హౌసులో పెండమోనియం క్రియేట్ చేయడానికి కాదు. My only point is you have given a Ruling on 6th, ఆ రూలింగు అమలు జరగలేదు. మీ

రూలింగు అమలు జరగని సందర్భంగా ఉత్పన్నమైన అసాధారణమైన పరిస్థితి చర్చించ బడాలి కనుక మేము అడుగుతున్నాము. శ్రీ శివారెడ్డిగారి హత్య ప్రవచన .. అన్ని ప్రక్కకు పెట్టి చర్చించవలసిన అంశం అని మేము భావిస్తున్నాము. అందులో ప్రభుత్వ వ్యవహారం ఏమిటి, మా వ్యవహారం ఏమిటి, ప్రతిపక్షం వ్యవహారం ఏమిటి అనేది ఈ సందర్భంగా ప్రస్తావించవచ్చు. నేను మిమ్ములను, ప్రభుత్వ పక్షాన్ని, చీఫ్ మినిస్టరుగారిని అడు తున్నాను. Let there be a frank discussion, so that the Andhra Pradesh people will learn who is who, who is what and what has happened in the House.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:— వారు మర్యాదపూర్వకంగా అడిగారు. నన్ను ఒక వాక్యం చెప్ప నీయండి. నేను మాట్లాడమని అన్నాను. మీరు ఎడ్జర్న్మెంటు మోషను విషయం గురించి అడగకుండా మొత్తం సబ్జెక్టు అంతా చెప్పడం భావ్యం కాదు. నేను రూలింగు చేసాను. నేను ఇచ్చిన రూలింగును అమలు చేయవలసిందే.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. సాయిరెడ్డి (హుజూరాబాద్):— అధ్యక్షా, నిన్న స్పీకరుగారి మైక్ విరగ గొట్టారు.

మిస్టర్ స్పీకర్:— నన్ను చెప్పనీయండి. నాగేశ్వరరావుగారూ — నేను ఎప్పుడైతే మీకు అవకాశం ఇచ్చానో అప్పుడు స్పీకర్ రెస్క్యూకు రావాలని ప్రతి సభ్యునికి తెలియాలి. మీరు ఎడ్జర్న్మెంటు మోషనును ఎలా చేయడానికి ప్రయత్నం చేయండి, ఇది అసాధారణ మైన పరిస్థితిగా తీసుకుందామనే మాట బాగుంది. ఫలానిది, ఫలానిగి అయింది అని ఇప్పుడు చెప్పేది కాదు.

(ఇంటరప్షన్స్)

నలుగురు, ఐదుగురు ఫ్లోర్ లీడర్స్ ఎడ్జర్న్మెంటు మోషను ఇచ్చారు. నేను దానిని రిజెక్టు చేసి 304 క్రింద ఇచ్చాను. ఎడ్జర్న్మెంటు మోషనులో, 304లో ఏమి ఉంటుందో మీకు తెలియనిది కాదు. నేను రూలు చెప్పే అవసరం లేదు. 304 యిచ్చినామని అన్నారు. 8.50
తరువాత 304 విత్డ్రా చేసుకున్నామన్నారు. దానిలోనికి పోవడం లేదు. క్వశ్చను అవర్ ఉ.
తీసుకుంటున్నాను. క్వశ్చన్ అవరు అయిన వెంటనే ఇమీడియేట్గా యింకొక దానికి పోకుండా మిగతా బిజినెస్ సస్పెండు చేసి 304 తీసుకుంటాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ టి. వెంకటేశ్వరరావు (మధిర):- అధ్యక్షా, అధ్యక్ష పీఠము పట్ల అత్యంత గౌరవభావంతో, అదే విధంగా శాసనసభ పట్ల గౌరవభావంతో నేను మరల తమరికి విజ్ఞప్తి మరొకసారి చేయదలచుకొన్నాను. నేను వివరాలలోకి పోవడం లేదు. సాంప్రదాయాలు అనేవి మనం సృష్టించుకున్నవి. నేను శాసనసభ్యుడిని కాకముందు అనుభవం లేదు. తరువాత రెండుసార్లు శాసనసభ్యునిగా ఉన్నాను. శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు స్పీకరుగా ఉన్నప్పుడు గతంలో అనేక మంది సభాధ్యక్షులు ఇప్పుడు బిజినెస్ అంతా ప్రక్కకు పెట్టి ఎడ్జర్న్‌మెంటు మోషను తీసుకున్నట్లుగా నాకు గుర్తుంది. అది కాదంటే తమరు పరిశీలించండి. ముఖ్యమంత్రిగారికి, సభకు, సభానాయకులకు, ప్రతిపక్ష నాయకులకు అందరికి నేను చేసే విజ్ఞప్తి ఏమిటంటే – తమరు రూలింగు ఆనాడు సభలో యిచ్చిన తరువాత అత్యంత దుర్ఘటన జరిగిన దాని విషయంలో మాకు మాట్లాడేందుకు అవకాశం యిచ్చినట్లయితే మేము మాట్లాడేటప్పుడు మెరిట్స్, డీమెరిట్స్ విషయంలో చెప్పడానికి గట్టి ప్రయత్నం చేస్తాను. సాంప్రదాయం అనేది మనం సృష్టించుకున్నదే. యిటువంటి సాంప్రదాయం ఉన్నట్లుగా నేను పత్రికలలో చదివాను. దీని గురించి చర్చించవలసిన పరిస్థితులు ఉన్నాయి. తమరికి నేను మరొకసారి విజ్ఞప్తి చేసేది ఏమిటంటే ప్రజాస్వామ్యం పట్ల, శాసనసభ పట్ల, అధ్యక్ష పీఠము పట్ల గౌరవభావంతో ఉన్నాము. సభలో ఆనాడు రూలింగు యిచ్చిన తరువాత దుర్ఘటన జరిగింది, దానిమీద మోషను యిచ్చాము. సాంప్రదాయం ఉంది. దీనిని తమరు చర్చకు తీసుకోవలసిన అవసరం ఉంది.

Mr. Speaker:- I have disallowed adjournment motion and allowed 304. Let me go to the questions.

శ్రీ ఎన్.టి. రామారావు:- మేము ఈనాడు సభలో చెప్పవలసిన విషయంలో ఎంతో ప్రాముఖ్యతతో కూడుకుని ఉన్నటువంటి విషయం. ప్రజాస్వామ్యానికి ఎంతో ఆదర్శవంతమైన విధానాన్ని సృష్టించేది అనే విషయాన్ని తెలుసుకోవాలని కోరుతున్నాను. ముందు బిజినెస్ ఎడ్జర్న్ చేయండి. మీ గౌరవాన్ని కాపాడుతాము. హౌస్ గౌరవాన్ని కాపాడుతూ మీరు ప్రత్యేకమైనటువంటి విధానాన్ని అనుసరించాలని కోరుతున్నాను. దారుణమైన హత్య జరిగింది. శాసనసభ్యుడు కోరిన రక్షణ పట్ల ఈ ప్రభుత్వము నిర్లక్ష్యము చేయడం జరిగింది. నాలుగు రోజుల క్రితము తనకు రక్షణ కావాలని కన్నీళ్లతో చెప్పుకున్నా వారికి రక్షణ యివ్వలేకపోయినది. యిది చాలా ఇంపార్టెంట్. యిటువంటి ప్రాముఖ్యత కలిగినటువంటి విషయాన్ని హౌస్‌లో చర్చించకుండా పోతే ప్రజాస్వామ్యంలోనూ, ప్రజలలోనూ నమ్మకం తగ్గుతుంది. భార్య కన్నీళ్లతో ఏడ్చుచూ ఉంటే – యిక్కడ చర్చించకుండా ఆయనకు రక్షణ కల్పించకపోవడంలో వారు ఎంత నిర్లక్ష్య భావం చూపుతున్నారో తమరు గుర్తించవలసిందిగాను, గమనించవలసిందిగాను కోరుతున్నాను. అందుకే దీని గురించి ఎడ్జర్న్‌మెంటు మోషను అడిగినాము. మన యొక్క కార్యక్రమాల విషయంలో మేము కోఆపరేట్ చేస్తాము. మిమ్మల్ని కాదనడం లేదు. ఈనాడు దారుణమైన హత్య జరిగినప్పుడు దీని గురించి ఒక పద్ధతిలో ఒక విధానంలో చర్చించాలి. దీని విషయంలో మీ తీర్పు నిర్ణయించవలసిందిగా కోరుతున్నాము.

Mr. Speaker:- I have disallowed adjournment motion and allowed 304.

శ్రీ కె. సాయిరెడ్డి:- అధ్యక్షా, మొన్న సభలో ... తనకు రక్షణ కావాలని కోరినప్పుడు తమరు 45 నిముషాలు ... డైరెక్షను యిచ్చినారు గవర్నమెంటుకు నేను డిజిఎమ్స్ లోకి పోదలుచుకోలేదు. ... బొమ్మ ఎందుకు కాల్చవలసి వచ్చింది.

(ఇంటరప్షన్స్)

స్పీకరు స్థానానికి గౌరవం యివ్వినట్లయితే, స్పీకరుగారి సత్య గౌరవం ఉంటే స్పీకరుగారి దిష్టి బొమ్మను ఎందుకు కాల్చవలసి వచ్చింది? వారి స్థానము దగ్గరకు పోయి ఎందుకు మైకు విరగగొట్టవలసి వచ్చింది? నిరసన తెలియచేయడానికి ఎన్నో పద్ధతులు ఉన్నవి. మైకు విరగొట్టడం అనేది, దిష్టిబొమ్మను తగలపెట్టడం అనేది ... పరిగణించాలి.

మిస్టర్ స్పీకర్:- ఎడ్జర్న్మెంటు మోషను డిజ్ ఎలౌ చేశాను. మీ అందరూ కోఆపరేట్ చేయాలి. ముందు క్వశ్చను అవరు, ఆ తరువాత 304 మీద డిస్కషన్ చేయాలి.

(Interruptions)

Not on this subject. Question Hour.

شری سید سجاد: ـــ یہ مسجد کا معاملہ ہے ۔
مسٹر اسپیکر: ـــ آپ کے حکم التواء کو نامنظور کردیا گیا ہے ۔

Mr. Speaker:- It will come afterwards. Now Question Hour.

(Interruptions)

(Cries of 'No, No' from Opposition)

I have allowed it under Rule 304. I appeal to all the Members. Again I appeal to all the Members.

(Interruptions)

Again I appeal to all the Members.

شری سید سجاد: ـــ مسلمانوں کی مسجد کے ایک مینار کو توڑا گیا ہے ۔

Mr. Speaker:- It is disallowed. Now Question Hour.

رولس وغیرہ آپ کو معلوم نہیں ہے ۔ میں کیا کر سکتا ہوں ۔ مسقطی صاحب کو معلوم ہے ۔

شری سید سجاد :۔ مسلمانوں کی ایک مسجد کا مینار کو توڑا گیا ہے ۔

Mr. Speaker:- I have not allowed you.

شری سید سجاد :۔ منظور کیجئے ۔

Mr. Speaker:- I am not allowing you.

شری محمد وراثت رسول خان :۔ اس کا کوئی متبادل تو بتائیے صاحب ۔

Mr. Speaker:- If you say anything, I will never allow you in future. I way take you seat. Mr. Masquati knows it. He will come to me and discuss the matter.

شری ابراہیم بن عبداللہ مسقطی :۔ تعمیر ایڈیٹر صاحب کے قتل کے تعلق سے یقیناً ہم اسکی مذمت کرتے ہیں ۔ ہم مسجد نور کے ایک مینار توڑنے کے تعلق سے ۳۰۴ کے تحت ایک سوال دیئے تھے آپ اسکو نامنظور کر دیئے ہیں ۔ میری گذارش ہے کہ ہمارے اس سوال کو علیحدہ منظور کرتے ہوئے بحث کرنے کی اجازت دیں تو مناسب ہوگا ۔

Mr. Speaker:- I will call you and tell you in my chambers.

اب وقت نہیں ہے آپ میرے چیمبر میں آکر ملئے ۔

Mr. Speaker:- You cannot demand like that.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ఎడ్జర్న్‌మెంటు మోషను యిచ్చాను. తమరు రిజెక్టు చేసినారు.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- అందరినీ మాట్లాడిస్తే సమయం చాలదు. క్వశ్చను అవరులో ఒక క్వశ్చను కూడా తీసుకోకుండా ఉంటే - 304కు పోస్ట్ ఏన్ అవర్ టైము కూడా యివ్వబడదు. You know the Rules and you know everything.

శ్రీ కె. విద్యాధరరావు – రూల్సు తెలుసు. ఏ విధంగా పాటిస్తున్నారో, ఏ విధంగా ఉల్లంఘిస్తున్నారో కూడా తెలుసు. నోటీసు యిచ్చినాము దాని యొక్క ప్రాముఖ్యత గుర్తించుతూ 304 క్రింద ఎడ్మిట్ చేసినారు. మేము 304 క్రింద నోటీసు యివ్వలేదు. Only our Adjournment Motion is there. తమరు గుర్తించాలి. ఏనాడు అయినా శాసనసభ్యులను చరిత్రలో ఎన్నడూ జరగనిది – స్పీకరును కలవనివ్వకుండా శాసన సభ్యులను అడ్డుకున్న సందర్భాలు ఉన్నాయా? యింత ప్రాముఖ్యత కలిగిన పరిస్థితులు ఉన్నప్పుడు – ఒక శాసనసభ్యుని హత్య జరిగినప్పుడు – ఆ శాసనసభ్యుడు ముందుగా తనను హత్య చేస్తారు అని మొరపెట్టుకుని, రక్షణ కల్పించండి అని మొరపెట్టుకున్నప్పుడు వారికి రక్షణ కలిగించండి అని తమరు యిచ్చిన ఆదేశాలు వారు అమలు చేయకుండా ఉండడం జరిగింది. ఈనాడు చర్చించకుండా ప్రాముఖ్యత గల విషయాన్ని వదలిపెడితే 9 ఎట్లా? శాంతియుతంగా జరుగుచున్న ప్రదర్శనలకు ప్రభుత్వము బాధ్యతగా వుండాలి ఉ

(ఇంటరప్షన్స్)

అందువల్ల దయచేసి ఒకటి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈనాడు ప్రిసిడెంట్స్ వున్నాయి ఒకవేళ అడ్జర్న్‌మెంట్ మోషన్ రిజెక్టు చేసినా, ఎందుకు మేము ఇచ్చాము, ఎందుకు దాన్ని ఎలా చేయకూడదో చెప్పుకునే అవకాశాన్ని ఇవ్వాలి గతములో ఈ సభలో అనేక ప్రిసిడెంట్స్ వున్నాయి.

మిస్టర్ స్పీకర్ – తీసుకోవచ్చు నేను అడ్జర్న్‌మెంట్ మోషన్ డిజలో చేశాను 304 క్రింద అలా చేశాను.

Sri K.Vidyadhara Rao:- We have not given under Rule 304.

Mr. Speaker:- You have given it. మీరు ఇచ్చారు దాన్ని విత్‌డ్రా చేసుకొన్నారు

Sri K. Vidyadhara Rao:- You have said we have withdrawn it.

మిస్టర్ స్పీకర్.– డజ్‌నాట్ మ్యాటర్. అది అవసరం లేదు.....

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధరరావు.– ఈ హౌస్‌లో ప్రిసిడెంట్స్ వున్నాయి. నన్ను చెప్పుకునే దానికి అవకాశమివ్వండి. రెండు నిముషాలు టైం ఇవ్వండి. అప్పుడు విని, డిజలో చేయండి. అడ్జర్న్‌మెంట్ మోషన్‌ని అలా చేయండి.

మిస్టర్ స్పీకర్:– మూడు మూడు సార్లు చెప్పిందే చెబుతానంటే ఎట్లా? ఎడ్జర్న్ మెంటు మోషన్‌ని డిజలో చేశానని నేను చెప్పాను. 304 తీసుకుంటానని చెప్పాను 304 అలా చేసినట్లుగా మీకు ఇచ్చాను నన్ను క్వశ్చన్స్‌ను తీసుకోనీయండి.

సెకండరీ, ప్రాథమిక విద్యాశాఖా మంత్రి (డా. వి.వి. రంగారావు) :- పాయింటాఫ్ ఆర్డర్ సార్. నా ప్రశ్నకు నేను సమాధానము చెప్పాను. కావాలంటే మరల సప్లిమెంటరీస్‌ను అడగమనండి. కానీ నా క్వశ్చన్స్‌ను అయ్యే వరకు మధ్యలో డిస్కషన్స్ చేయవద్దు.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఏ. మాధవరెడ్డి:- అధ్యక్షా, మీ స్థానానికే గౌరవము లేదు. అటువంటప్పుడు క్వశ్చన్ అవర్ ఎందుకు?

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- స్పీకరుకు ఎవరయినా చేయి చూపి అమర్యాదగా మాట్లాడడం మంచిది కాదు. ఎవరయినా మాట్లాడితే అటువంటిది రికార్డులోకి వెళ్లదు. ఎవరికున్నది డైరక్షన్‌ని గౌరవించేటటువంటిది. దాన్ని మీ పరిశీలనకు, మీ విజ్ఞతకు విడిచిపెడుతున్నాను. ఎన్ని తూర్లో చెప్పాను. మైకులు పోయాయి. నేను ఎవరి విజ్ఞతకు వారికి వదలి పెడు తున్నాను. ఇప్పుడు క్వశ్చన్స్ తీసుకుంటున్నాను.

(ఇంటరప్షన్స్)

విద్యాసాగరరావుగారూ 304 అలౌ చేశాను. ఇప్పుడు 9.03 అయింది. మరల అలౌ చేసే ప్రశ్న రాదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి) :- అధ్యక్షా, సభ సాఫీగా నడిస్తే మేము ఇంటర్‌ఫియర్ అయ్యేవాళ్లము కాము. స్పీకరుగారు ఆదేశాలు ఇస్తూ పోతున్నారు. కానీ, సభ్యులు తోటి కాంగ్రెసు పార్టీ సోదర సభ్యులు మేము ఎప్పుడు మాట్లాడినా దాన్ని అడ్డు కునే ప్రయత్నం చేస్తున్నారు. మీరూ చూస్తున్నారు.....

(ఇంటరప్షన్స్)

మీరు ఒకవేళ అసాధారణ పరిస్థితి వుందా లేదా అనే విషయాన్ని మీరు గుర్తించాలి. మీరు సమరసింహారెడ్డిగారికి, అందరికి అవకాశమిచ్చారు. మేము ప్రతిపక్షంగా వున్నాము. మాకు అవకాశం ఇవ్వండి. ఎక్కువ సమయం ఇమ్మని ప్రాధేయపడడం లేదు. మీరు శాసన సభ స్పీకరుగా ప్రభుత్వానికి ఒక ఆదేశాన్ని ఇచ్చారు. తోటి శాసనసభ్యుడి యొక్క ప్రాణానికి హాని కలుగుతున్నది అతన్ని రక్షించాలని ప్రభుత్వానికి ఒక ఆదేశాన్నిచ్చారు. ఆ తరువాత, హోం మినిస్టరుగారు మేము కూడా ఆదేశాలిచ్చామని చెప్పారు. ఎవరికి ఆ ఆదేశాలిచ్చారు? ఆ ఆదేశాలను ఎవరు పాటించలేదు? ఆ విషయం ఇంత వరకు స్పష్టం కాలేదు. అది మీ దృష్టికి రావాలని నేను కోరుతున్నాను. ఈనాడు అసాధారణ పరిస్థితి వుంది కాబట్టి, దీన్ని చర్చకు తీసుకొనడానికి ఒకే ఒక కారణం వుంది. స్వాతంత్ర్యము వచ్చినప్పటి నుండి రాష్ట్ర శాసనసభ చరిత్రలో శాసనసభా ప్రాంగణములోనే కాదు, ఈ శాసనసభకున్న మొత్తం అన్ని

దారులను దిగ్బంధము చేశారు. కర్ఫ్యూ వలె దించారు. ఇది శాసనసభకు సంబంధించిన సమస్య. ప్రజాస్వామ్యం గురించి చర్చించితే.....

(ఇంటరప్షన్స్)

ప్రజల ఓట్లు తీసుకుని మనము ఇక్కడ కూర్చొని ప్రజలకనుగుణంగా మనము చట్టాలను చేయాలి. మనము చట్టాలను చేయాలంటే 4-5 కి.మీ. ప్రాంతాన్ని కర్ఫ్యూగా చేసి, సాధారణ పౌరులను రానీయకుండా, కేవలం శాసనసభ్యులను రప్పించారు. బయట మార్షల్స్‌ను పెట్టారు; మమ్ములను ఎదుర్కొనేదానికి. మీరు ఆదేశాలను జారీ చేశారని మనవి చేస్తున్నాను. ప్రజాస్వామ్య పద్ధతిని వాళ్ళు అవలంభిస్తున్నారా అని అడుగుతున్నాను. మాకు మీరు నోటీసు ఇచ్చారా? మీరు ఎవరిని అడిగాను? శాసనసభా గ్యాలరీలో ఎవరూ లేరు. గ్యాలరీ పాసులు రద్దు చేశారు. మాకు మార్షల్స్‌ను ఇచ్చారు; మీ దగ్గరకు రానీయకుండా, మాకు నోటీసు కూడా ఇవ్వలేదు. మమ్ములను అడ్డుకొంటున్నారు. శాసనసభలో ఈవిధంగా క్రమబద్ధీకరణ చేశామని మీరు చెప్పలేదు. బయట మేము మాట్లాడితే మార్షల్స్, లోపల కాంగ్రెసు పార్టీ సోదరులు.....

(ఇంటరప్షన్స్)

ఇది ఎంతో ప్రధానమైన సమస్య.....

మిస్టర్ స్పీకర్:- నేను దీన్ని అలా చేయనీయడం లేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఒక శాసనసభ్యుడు చనిపోతే అతనికి నివాళులు అర్పించే అవకాశాన్ని మాకు కల్పించాలని మనవిచేస్తున్నాను.

Mr. Speaker:- Now the questions. The first question is already over.

(ఇంటరప్షన్స్)

మాట్లాడటానికి నేను ఎవరినీ అలా చేయనీయడం లేదు.

(ఇంటరప్షన్స్)

ఫస్టు క్వశ్చన్ అయిపోయింది. సెకండ్ క్వశ్చన్, ప్రయిమరీ.....

శ్రీ కె. రోశయ్య:- వారు అడిగినట్లుగా నేను కూడా తమర్ని ప్రార్థిస్తున్నాను. మీరు ఈ సభను ఎట్లా నడుపుతారో నడపండని.... అధ్యక్షా, మీరు క్వశ్చన్ అవరని అన్నారు. He has replied to the question. మధ్యలో మరొకటి డిస్కషన్‌కు వస్తుంది. Are you allowing all these things?

Mr. Speaker:- I am not allowing this. క్వశ్చన్స్‌కు వెళ్లమని చెప్పాను·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- నేను మ్యాకు······

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- ఒక నిముషమంటే 5 మినిట్స్ తీసుకున్నారు· ప్ర· 8644·

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:- (ఎ) పునాది రాళ్ల స్వభావంపై······

(Repeated Interruptions)

Mr. Speaker:- All the questions are deemed to have been answered. The House is adjourned for 15 minutes.

(The House then adjourned at 9.08 a.m.)

<u>ప్రకటన</u>

*నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – సమాధానములు గురించి

సభ తిరిగి ఉదయం 10–02 గం॥లకు సమావేశమైనది

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

<u>ప్రకటన</u>

**శాసనసభ్యులు సర్వశ్రీ ఎం· దామోదర రెడ్డి, ఆర్·ఎస్·డి·పి· అప్పల నరసింహరాజు, కరణం బలరామకృష్ణమూర్తి, మాకినేని పెద రత్తయ్యగార్ల అరెస్టు, తిరిగి విడుదల గురించి·**

Mr. Speaker:- I am to announce to the House that Sri M. Damodar Reddy, M.L.A. was arrested under Section 151 Cr. P.C. at 8.30 A.M. on 7th August, 1993 at Huzurabad for obstructing traffic and he was released at 8.30 P.M. on the same day.

---

*నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – సమాధానములు అనుబంధములో చూడనగును·

Sri M. Damodar Reddy, M.L.A. was again arrested under Sections 147, 148, 149 and 441 of Indian Penal [illegible] at [illegible] A.M. on 8th August, 1993 at Bus Stand, [illegible] sing 'RASTA ROKO' and he was released at [illegible] A.M. on the same day.

2. I am to announce to the House that Sri K.S.R.R. [illegible] Narasimha Raju, M.L.A. was arrested at 11.30 hours under Section 151 Cr.P.C. at Tagarapuvalasa NH-5 Road [illegible] on 9.8.1993 while observing 'RASTA ROKO' and he was released on bail on the same day.

3. I am also to announce to the House that Sarvasri [illegible] Balaramakrishna Murthy and Makineni Peda Rattaiah, M.L.As. were arrested under Section 151 Cr.P.C. at [illegible] hours at Duggirala Gopalakrishnaiah Park in Chirala Town while [illegible]ding the resignation of the Home Minister and they were released on the same day.

## సభా కార్యక్రమము

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- జీరో అవర్ సార్ -

(తెలుగుదేశం సభ్యులు నో, నో అని అన్నారు)

మిస్టర్ స్పీకర్:- శాసనసభ్యులు కూడా మాట్లాడుతూ, అధ్యక్షా, మీరు పిలిస్తే వచ్చామన్నది కొంత రికార్డుకి వచ్చింది. రామారావుగారిని కానివ్వండి, నేను ఎవరినీ పిలవ లేదు. ఇది మీ డ్యూటీ - శాసనసభను పిలిచినప్పుడు సభకు వచ్చే డ్యూటీ మీది. శాసన సభ్యులకు బాధ్యత ఉంది. వచ్చాను అన్నారు. నేను ఎవరినీ రమ్మని పిలవలేదు. నేను ఇన్న ఎవరితో మాట కూడా మాట్లాడలేదు.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ..... Point of Order. I want to bring something to your notice.

మిస్టర్ స్పీకర్:- ఒక సెకండు - సార్, సార్ అని అంటే ఎట్లా వస్తుంది? ఓపిక..

శ్రీ కె. విద్యాధరరావు:- ఓపిక అంటే అటు లేస్తే దానిమటుకు (ట్రెజరీ బెంచెస్ సూచిస్తూ) మైక్ వస్తుంది, మేము లేస్తే మాకు రాదు.

మిస్టర్ స్పీకర్:- ఎవరికైనా ఒక్కటేనండి, మన అనుమానాలే కాని.....

శ్రీ కె. విద్యాధరరావు:- అనుమానాలు అంటే జరుగుతున్నది ఏదో చూస్తున్నాము. మీరే అన్నారు వారి విజ్ఞతకు వారిని వదలి వేస్తున్నామని. మీరు పిలిస్తే వచ్చామని అంటే

అర్థం అధ్యక్షా, - When you summon the House, we have come; without summoning the House - మేము ఎట్లా వస్తాము? మీరు సమన్ చేయకుండా మేము ఎట్లా వస్తాము? మీరు సమన్ చేశారు అంటే పిలిచారని అర్థం అధ్యక్షా, మరి ఆ అవగాహన లేకపోతే దురదృష్టకరం.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- ఇది కూడా విజ్ఞత మీదే విడిచిపెట్టేది.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- జీరో అవర్ సార్.....

(శ్రీ టి. సీతారాం తన స్థానం నుండి లేచి ముందుకు వచ్చారు)

మిస్టర్ స్పీకర్:- మీరు ఎట్లా ముందుకు వస్తారు? What is this? సీటు విడిచిపెట్టి ముందుకు ఎట్లా వస్తారు. మీ లీడర్ రామారావుగారు నిలుచుంటే It is not right. ఇది రైటు కాదు. You cannot do that. మైకులు విరగ్గొట్టి అది చేసి.. Is it the way? I am not going to spare like this.

(ఇంటరప్షన్స్)

శ్రీ టి. జీవన్‌రెడ్డి (జగిత్యాల):- అధ్యక్షా, నేను ఈ శాసనసభ గౌరవం గురించి మీ దృష్టికి తీసుకువస్తున్నాను. సభా గౌరవం గురించి మాట్లాడేటటువంటి ప్రతిపక్ష సభ్యులు, తెలుగుదేశం సభ్యులు - మీకు తెలియనిది కాదు - నిన్నటి రోజు కేవలం సభాపతి స్థానం పైకి దూసుకురావడమే కాకుండా తమ మైకులు విరగ్గొట్టి సభలో.....

Mr. Speaker:- This, I am not allowing. మీరు ఏదో మేటర్ చెపుతారని ఎలౌ చేశాను. నేను దీనిమీద ఎలౌ చేయను.

(Interruptions)

I think, the House can come to order.

Sri T. Jeevan Reddy:- Sir, I am on my legs.

Mr. Speaker:- Probably, you might be on your legs. నేను ఇది కాదు జీరో అవర్ ఎలౌ చేస్తాను.

(తెలుగుదేశం సభ్యులు నో, నో అని అన్నారు)

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్ వద్దా?

(ఇంటరప్షన్స్)

జీరో అవర్ మాట్లాడవద్దా? జీరో అవర్ మాట్లాడనివ్వండి [illegible] వద్దా? నో జీరో అవర్ – [illegible] జీరో అవర్ వద్దా?

(ఇంటరప్షన్స్)

శ్రీ టి· జీవన్‌రెడ్డి:– (వెల్‌లో సభాపతికి ఎదురుగా [illegible] చూపెడుతూ) అధ్యక్షా, మీరు నిన్న సభను ఎడ్జర్న్ చేసి వెళ్ళిన [illegible] సభ్యులు సభా ప్రాంగణములో పోటీ సభ జరిపారు, ఇది సభ [illegible]

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– యూ షుడ్ నాట్ [illegible] [illegible]
You (the Opposition) do not want 'Zero Hour', [illegible] sury Benches) want Zero Hour. I have allowed [illegible]

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– మీరు 'జీరో అవర్' తీసుకొంటున్నారు, [illegible] ఒప్పుకొంటున్నాం····· మైక్ రావడంలేదు·····

మిస్టర్ స్పీకర్:– ఇప్పుడు మీకు మైక్ ఎందుకు 'జీరో [illegible]' [illegible] (కాంగ్రెస్–ఐ సభ్యులను) మాట్లాడమంటున్నాను· [illegible] చేస్తున్నారు·····

(ఈ సందర్భంలో శ్రీ టి· సీతారాం తన స్థానాన్ని వదలి ముందుకు వెచ్చారు)

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– నేను మొదట మాట్లాడినప్పుడు క్వశ్చన్ అవర్ నడవనిస్తే క్వశ్చన్ అవర్ కాగానే ఇమ్మీడియేట్‌గా 304 తీసుకొంటాను అన్నాను· క్వశ్చన్ అవర్ నడవనివ్వకపోతే ఐ కెనాట్ టేక్ 304 అని కూడా అన్నాను· మీరు రికార్డ్స్ చూడండి, ఐ సెడ్ ఇట్· అందరూ అల్లరిచేస్తే ఎట్లా? నేను చెప్పింది అబద్ధం అయితే మీరు నిలబడి చెప్పండి·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– మీరు అన్నది మేము ఒప్పుకొంటాము·····

మిస్టర్ స్పీకర్:– నేను అన్నదాన్ని మీరు పట్టించుకోకుండా వుంటే నేనేం చేస్తాను ఆస్క్ ఎనీ బడీ, గెట్ ది రికార్డ్స్·····

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– నేను ఒప్పుకొంటాను· నా మనవి ఏమిటంటే మీరు మమ్మల్ని ఉద్దేశించి ఏమన్నారంటే "మీరు క్వశ్చన్ అవర్‌లో పార్టిసిపేట్ చేస్తే·····

- (శ్రీ టి· జీవన్‌రెడ్డి మాట్లాడడానికి ప్రయత్నించారు)

...క్షా, వారు అధ్యక్ష స్థానానికి ఎలా గౌరవం ఇస్తున్నారో ఇప్పుడు చూస్తున్నాం.

(Interruptions)

కాని మీరు మళ్లీ ఏమన్నారంటే "ఐ యామ్ ప్రిపేర్డ్ టు గివ్ జీరో అవర్" అని అన్నారు. మీరు "జీరో అవర్"ను పర్మిట్ చేసి అందులో మమ్మల్ని పార్టిసిపేట్ చేయమంటే మేము దానికి అంగీకరిస్తాం. కాని ఈనాడు ఇటువైపు వుండిన ఒక శాసనసభ్యుడు చనిపోయాడు కాబట్టి ఇదేదో వాన్డె ఎనింగ్, పెట్టబడి బిజినెస్ కాదు. ఈ వైపు నుంచి "జీరో అవర్"లో మాట్లాడినా, ఎడ్జర్న్‌మెంట్ మోషన్‌పై మాట్లాడినా, 304 క్రింద మాట్లాడినా – ఏది మాట్లాడినా శివారెడ్డిగారి కుటుంబానికి సంభవించిన బాధాకరమైన అంశాన్ని గురించే మేము చెప్పదలచుకొన్నాం. కాబట్టి మీరు "జీరో అవర్" ఇవ్వండి, 304 ఇవ్వండి, ఎడ్జర్న్‌మెంట్ మోషన్‌కు అవకాశం ఇవ్వండి.....

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:– అధ్యక్షా, శివారెడ్డిగారిపై వారికి ఎంత గౌరవం ఉందో నిన్న సంతాప తీర్మాన సమయంలో తెలియలేదా? లేనిపోని మాటలు మాట్లాడతారు. శివారెడ్డిగారిపై మీకు ఏమి గౌరవం ఉంది? దీనిని రాజకీయం చేస్తున్నారేగాని.....

("షేమ్, షేమ్" అని తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి)

మిస్టర్ స్పీకర్ (తెలుగుదేశం పార్టీ సభ్యులను ఉద్దేశించి):– మీకు గౌరవం ఉంటే ముఖ్యమంత్రిగారు మాట్లాడేటప్పుడు కూర్చోండి..... దయచేసి కూర్చోండి.....

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:– దీనిని రాజకీయం చేస్తున్నారు తప్పితే శివారెడ్డి గారిపై మీకు ఏమి గౌరవం ఉంది?.....

(ఈ సందర్భంలో టి.డి.పి. మరియు కాంగ్రెస్–ఐ పార్టీకి చెందిన చాలా మంది గౌరవ సభ్యులు లేచి నిలుచున్నారు సభలో గందరగోళం)

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, సభపైన, సభా నాయకుడిపైనా ఎంత గౌరవం ఉందో కనపడుతూనే ఉంది. వారు డిక్టేట్ చేయడానికి ప్రయత్నిస్తే డిక్టేట్ చేయబడడానికి సిద్ధంగా లేము. మీరు ఈ సభను రూల్స్ ప్రకారం నడిపించండి. మేము ఒబే చేస్తాము. ఏదో ముగ్గురు లేచి కేకలు వేస్తే, సభను వారి కంట్రోల్‌లోకి తీసుకొందామనుకొంటే అది సాధ్యమయ్యేది కాదు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ (తెలుగుదేశం పార్టీ సభ్యులను ఉద్దేశించి):– ఇది మంచిది కాదని నేను మళ్లీ చెపుతున్నాను. ఇట్లా అయితే రూల్స్ ప్రకారం మీపై చర్య తీసుకోవలసి వస్తుంది. ఇది బాగాలేదు. నేను చర్య తీసుకొన్నాక మీరు ఏమీ అనలేరు. అన్ని విధాలా మీకు ఇంత సమయం ఇచ్చినా మీరు ఇట్లా చేస్తే బాగుండదు. కూర్చోండి.

శ్రీ ఏ. మాధవరెడ్డి:- మీమీద వారికి గౌరవం లేదు.....

మిస్టర్ స్పీకర్:- ఎవరెవరు గౌరవిస్తున్నారో ప్రజలు చూస్తున్నారు. మీరు కూర్చోండి. లేకుంటే రూల్స్ ప్రకారం చర్య తీసుకోవలసివస్తుంది. బిజినెస్ నడవకుండా, బిల్స్ కానివ్వకుండా ఏదో నడిపి వెళ్ళిపోదామంటే ఆగేది కాదు.

శ్రీ బి. జీవన్‌రెడ్డి:- అధ్యక్షా,.....

(Repeated Interruptions)

ఐ యామ్ ఆన్ మై లెగ్స్, యూ హేవ్ పర్మిటెడ్ మీ. ఈవిధమైన సాంప్రదాయంతో వారు సభను స్తంభింపజేయాలనుకొంటే పొరపాటు అని మనవిచేస్తున్నాను. సభా గౌరవాన్ని కాపాడ డానికి మీరు తగిన చర్య తీసుకోవాలని కోరుతున్నాను. అధ్యక్షా, ఈ సభా గౌరవం గురించే, తమ గౌరవం గురించే ఈ విధంగా మనవిచేస్తున్నాను. నిన్నటి రోజున.....

(Interruptions)

మిస్టర్ స్పీకర్:- ఐ యామ్ నాట్ ఎలోవింగ్ దిస్, నో మైక్.....

(ఈ సందర్భంలో డిస్‌కనక్టు చేయబడింది)

(ప్రతిపక్ష నాయకులను ఉద్దేశించి) నేను చెప్పేది "జీరో అవర్"కు అనుమతిస్తానన్నాను. అయితే తరువాత ఈ విషయమై 304 ఉంది కనుక 'జీరో అవర్'లో కూడా దీని గురించి మాట్లాడితే ఎలా చేసేది లేదు. యామ్ ఐ రాంగ్. తరువాత 304 ఉంది కనుక ఐ డు నాట్ ఎలో లైక్ దిస్.... 304ను ఎలో చేశాక జీరో అవర్‌లో కూడా అదే అంశంపై మాట్లాడతా నంటే ఎట్లా? ఇలా అంతరాయం కల్పిస్తే చట్టపరంగా నేను చర్య తీసుకోవలసి వస్తుంది. నేను ఆ సబ్జెక్టును అనుమతించడం లేదని నాగేశ్వరరావుగారికి కూడా చెప్పాను. 304 క్రింద మాట్లాడేటప్పుడు కావలసినంత డిస్కషన్ చేయవచ్చునన్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- నాకు అవకాశం ఇవ్వండి అధ్యక్షా.....

Mr. Speaker:- What I ask is you mention this issue in 304. Do not raise this matter in Zero Hour.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- తమ ద్వారా సభకు మరోసారి విజ్ఞప్తి చేస్తున్నాను. తమరు అన్నమాట నిజమే. క్వశ్చన్ అవర్ అయ్యాక వెంటనే 304పై డిస్కషన్‌కు అనుమ తిస్తానన్నారు.

(అంతరాయము)

సమస్య తీవ్రత ఎక్కువగా ఉంది, నన్ను చెప్పనివ్వండి. మా నోరు నొక్కి మమ్మల్ని మాట్లాడనివ్వరా? సభా నాయకుడు, ఏమిటండీ?..... జయరాంబాబుగారూ, మీ పేరు ఉచ్చరించడం బాగుండదు, మీరు చీఫ్ విప్, చప్పట్లు కొట్టే పద్ధతి మీదే, మాది కాదు, ఆ అలవాటు మీకే ఉంది ఏమి పద్ధతి ఇది? అధ్యక్షా, తమరు నాకు అవకాశం ఇచ్చారు, నన్ను చెప్పనివ్వండి నేను తమ ద్వారా మనవిచేసేది ఏమిటంటే సమస్య యొక్క తీవ్రతను బట్టి తమరు అన్నది వాస్తవం. సభా నాయకుడు ఇక్కడ వున్నారు నేను మరొక్కసారి విజ్ఞప్తి చేసేది ఏమిటంటే సమస్య తీవ్రతను బట్టి 304 రూల్ క్రింద ఈ అంశం తీసు కోవాలి ప్రభుత్వపక్షం కూడా అందుకు అంగీకరించాలని కోరుతున్నాను. మీరు మళ్లీ ఏమన్నారు అంటే "జీరో అవర్‌లో" ఈ అంశం ప్రస్తావిస్తే మళ్లీ దీనినే 304 క్రింద మాట్లాడేందుకు అంగీకరించడం జరగదని తమరు అన్నారు దాని నుంచి మేము తప్పుకోము. కాని ఈ సమస్య తీవ్రతను బట్టి ప్రభుత్వ పక్షం, మీరు కూడా అంగీక రించి 304 క్రింద దీనిని తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఏ. మాధవరెడ్డి:- స్పీకర్‌గారిప్పై వారికి గౌరవం లేదు ....

మిస్టర్ స్పీకర్:- ఎవరికి గౌరవం ఉందో, ఎవరికి లేదో అనేది తెలుసు.

వాణిజ్య, పన్నుల శాఖా మంత్రి ( శ్రీ కుడిపూడి ప్రభాకరరావు) :- అధ్యక్షా, గవర్న మెంట్ బిల్స్ ఉన్నాయి. దయచేసి వెంటనే ఎజెండా ప్రకారం టేకప్ చేయండి. ముందు "జీరో అవర్" టేకప్ చేసి, ఆ తరువాత మిగతావి టేకప్ చేయండి.

(అంతరాయము)

శ్రీ కె. సాయిరెడ్డి:- అధ్యక్షా, ప్రజలు ఎంతో ఆశతో మనల్ని ఎన్నుకొని ఇక్క డికి పంపించిన తరువాత మనం ప్రధాన సమస్యల గురించి చర్చించాలి. ఇలాంటి సంఘటన జరిగినప్పుడు తమరు 304 ఎలా చేశారు. అయితే మీ మైక్ విరిస్తే మీ గొంతు కోసినట్లు కాదా?

(అంతరాయము)

ఏమది? ఏమది? సర్, నన్ను మాట్లాడనివ్వండి. నేను ఇంతకుముందే చెప్పాను. ఆ రోజున 'జీరో అవర్"కు కూడా అనుమతించకుండా శివారెడ్డిగారికి 45 నిమిషాలు సమయం ఇచ్చి ఆయన మాట్లాడాక తమరు కూడా ఆయనకు స్పెషల్ ప్రొటెక్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆదే శించారు. అలాంటప్పుడు మీ దిష్టి బొమ్మను ఎందుకు తగలబెట్టవలసి వచ్చింది? ప్రతిపక్ష నాయకులు వివరంగా చెప్పాలి వారి పార్టీ సంస్కృతి ఏమిటనేది? నేను ఒక్కటే అడుగుతున్నా' అందరూ సభా గౌరవం గురించి మాట్లాడుతున్నారు. మీ ఆదేశాలు పాటిస్తామని, మిమ్మల్ని గౌరవిస్తామని అంటున్నారు. కాని ఇలాంటివి జరగడం చాలా సీరియస్ విషయం. ఇలా చేయడం వల్ల ప్రజలు మనను గౌరవించడం లేదు. సర్, నిరసన తెలియజేయడానికి వాకౌట్స్ చేయవచ్చు, మా మైకుల్ని విరగ్గొట్టుకుంటే ఫరవాలేదు కాని మీ మైక్‌ను

విరగ్గొట్టడం ఏమిటి? ఇలాంటి పరిస్థితి ఎందుకు వచ్చింది? ఇది చాలా తీవ్రమైన సమస్య. సర్, నేను అసెంబ్లీలో జూనియర్‌ను, ఎన్నడైనా ఇలా జరిగిందేమో చెప్పండి. ఎందుకు సర్ ఇది, ఈ సమావేశాలకూ, ఈ సభకూ విలువలేనప్పుడు? స్పీకర్‌గారి మీద కూడా గౌరవం లేనప్పుడు?.....

(అంతరాయము)

శ్రీ ఏ. మాధవరెడ్డి:- మీ రూలింగ్‌కు విలువలేదు, వారు పాటిస్తున్నారా?.....

శ్రీ కె. సాయిరెడ్డి:- అధ్యక్షా, మాధవరెడ్డిగారు మీ గౌరవం గురించి మాట్లాడు తున్నారు. నాకు చెప్పండి, ఈ అసెంబ్లీ చరిత్రలో ఎన్నడైనా స్పీకర్‌గారి మైక్‌ను విర గ్గొట్టినట్టు చెప్పండి, నేను ఊరుకొంటాను. ఏమి పద్ధతి ఇది? నేను మాధవరెడ్డిగారి మీద కోపంతో మాట్లాడడం లేదు. ఎవరి మీదా కోపం లేదు. నేను కాంగ్రెస్ సపోర్టర్‌ను కాను. నేను మనవిచేసేది ఛైర్‌ను గౌరవించాలి. స్పీకర్‌గారి గౌరవాన్ని కాపాడిన నాడే ఇక్కడ సభకు గౌరవం ఉంటుంది. మీ మైక్‌ను విరగ్గొట్టడం అనేది చాలా సీరియస్ విషయం. ఎందుకు సర్ ఈ సమావేశాలు? ఈ సమావేశాలవల్ల వచ్చిందేమిటి? తీవ్రమైన విషయాలు ప్రస్తావనకు వచ్చినప్పుడు ఆవేశాలు ఉంటాయి. కాని ఎంతటి ఆవేశం ఉన్నా స్పీకర్‌గారి మైక్‌ను విరగ్గొట్టడం ఏమిటి? ఇది మీ గౌరవానికి సంబంధించిన విషయం, నేను రాజ కీయాలు మాట్లాడడం లేదు.....

(Repeated Interruptions)

మిస్టర్ స్పీకర్:- సభ ఆర్డర్‌లోకి వచ్చే వరకూ నేను ఎవరు చెప్పింది వినదలచు కోలేదు. నేను ఎలా చేసినప్పుడు మాట్లాడితే బాగుంటుంది.....

శ్రీ కె. సాయిరెడ్డి:- ఎవరిమీదా గౌరవం లేనప్పుడు ఈ సమావేశాలు ఎందుకు సర్? మనం చేసేది ప్రజలు చూస్తున్నారు.....

శ్రీ టి. వెంకటేశ్వరరావు:-అధ్యక్షా, తమ ద్వారా నేను ఒక చిన్న సూచన చేస్తు న్నాను, సభా వ్యవహారాల మంత్రిగారు బిల్లుల విషయం చెప్పారు. తమరు దీనికి రెండు గంటల టైం పెట్టండి. ఆ తరువాత బిల్లులను ఆమోదించేదాకా మేము సభ నుంచి లేవము. బిల్లులపై చర్చ జరిగేదాకా మేము అందరం వుండి ఆమోదిస్తాము కాబట్టి దయచేసి 304 నోటీసుపై చర్చించేందుకు రెండు గంటల టైం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్:- సబ్జెక్టు వచ్చింది. మీరు ఏమన్నారంటే మీకు తెలిసిందని, నాకు కొన్ని తెలియవు. మీరు ఒక నిముషము నన్ను చెప్పనీయండి..... 10.2 ఉ.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఆఫ్టర్ దిస్, 304 – బిల్లును చర్చించవచ్చు. బిల్లులో, చర్చలో పాల్గొంటామండి. వివిల్ పార్టిసిపేట్ ఇన్ ది డిస్కషన్. సేల్స్ టాక్సు చర్చిస్తాము; ఐ.ఎం.ఎఫ్.ఎల్. గురించి చర్చిస్తాము. ఇవాళ కూడా సమావేశం ఉంది; రేపు కూడా వున్నది. ఇవాళ 304 తరువాత చర్చిస్తామండి.....

మిస్టర్ స్పీకర్:- శ్రీ కుడిపూడి ప్రభాకరరావుగారు చెప్పింది విన్నారు. బిల్సు చర్చ జరిపిన తరువాత 304 తీసుకుందామని అన్నారు.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ప్రొసీజర్ అది అండి, 304 తీసుకుని, తరువాత గవర్నమెంటు బిల్సు చర్చ వేస్తాము.

శ్రీ కె. రోశయ్య:- నాగేశ్వరరావుగారు చెప్పిన మాట కరెక్టు. మొదట క్వశ్చన్ అవర్, 304, దాని తరువాత గవర్నమెంటు బిజినెస్ తీసుకుని ఎజెండాలో వున్న బిజినెస్‌ను తీసుకోవడం జరుగుతుంది. కాని మార్నింగ్ డీవియేట్ చేశాము. ఇతర అంశంలోకి పోయాము. ఎనీవే డీవియేట్ అయ్యాము. మా సజెషన్ ఏమిటంటే, టూ బిల్స్ ఉన్నాయి; 304 అంటే టెక్నికల్‌గా రూల్సు ప్రకారం టైమ్ వుంటుంది కాని అనేక సందర్భాలలో మొత్తం టైమ్ గంటల తరబడి మాట్లాడిన సందర్భాలున్నాయి. దాన్ని ఎవరూ కాదనడం లేదు. అందులోను, యిప్పుడు ఏ అంశం అయితే 304 డిస్కస్ చేయాలనుకున్నాము - యిట్ యీజ్ వెరీ ఇంపార్టెంట్ - మీరు మాట్లాడాలి; ప్రతిపక్ష నాయకులు, ఇతరులు కూడా మాట్లాడాలి. వారి బాధతో ఏకీభవిస్తున్నాను. అర్ధగంట, గంట సరిపోదు; ప్రభాకర రావుగారు చెప్పినట్లు, రెండు బిల్సు కంప్లీట్ చేయండి. తరువాత 304 తీసుకోండి - డీవియేట్ అయ్యారు పొద్దున - అంటే, మీకు డీవియేట్ అయ్యే అధికారం మీకు ఉన్నది, వేరే వారికి అడిగే అధికారం లేదా? మీరు డీవియేట్ అవుతారు - స్పీకర్‌గారిని రిక్వెస్టు చేసే అధికారం కూడా లేదా? యిది ఎక్కడి గోల?

శ్రీ పి. నాగేశ్వరరావు:- డీవియేట్ అయ్యే హక్కు మీకు ఏది వుందో అది వారికి కూడా వుంది.

శ్రీ కె. రోశయ్య:- అయాం మేకింగ్ ఏన్ అప్పీల్ టు ది ఛేర్ థ్రూ యు ఆల్ - నేను డీవియేట్ అవుతాను, గవర్నమెంటు నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుదామని చెప్పడంలేదు. నేను మనవి చేసేది ఒక్కటే - మార్నింగు ఎటు తిరిగి డీవియేట్ అయ్యారు కనుక మేము డీవియేట్ అవుతామని అనడం లేదు. ఆలోచించండి? ఒక ఎగ్రీడ్ ప్రొసీజర్ పెట్టండి. గవర్నమెంటు బిల్సు చేయండి? 304 తరువాత డిస్కస్ చేస్తాము.

శ్రీ పి. నాగేశ్వరరావు:- దో గవర్నమెంట్ ఆల్‌సో రిక్వయిర్స్ అవర్స్ టుగెదర్ ఫర్ డిక్షన్ - జనరల్ సేల్స్ టాక్సు ప్రజల మీద వేస్తుంటే, హౌడు నాట్ ఏక్సెప్టు. ఎడ్జర్న్‌మెంట్ మోషన్ మీద యిది అంతా వచ్చింది. చర్చలో వచ్చింది. గమనించండి - డీవియేట్ కావాలంటే అది కూడా డీవియేట్ అవండి. యిట్ వాజ్ ఎగ్రీడ్ టు టేకప్ దేర్ 304 యాజ్ ఫార్ యాస్ ఐ నో.

శ్రీ కె. రోశయ్య:- మాకు రూల్సు, నిబంధనలకు వ్యతిరేకంగా ఏ స్థితిలో కూడా, పొరపాటున కూడా ఆమోదించలేదు. ఎక్కడా గమనించలేదు. ఎలాంటి సజెషన్స్ ఎక్కడి నుంచి రాలేదు. రూల్సు ప్రకారం ఒక రకమైన ఎమెండుమెంటు చేసుకుని, పరిస్థితులను బట్టి నడుపుతామనంటే దానికి కూడా తయారుగా వున్నాము. క్వశ్చన్ అవర్ లేకుండా వేరే

అంశం తీసుకోవడం జరిగింది. నిబంధనలను డీవియేట్ చేయ[illegible] 304 ఇప్పుడు గవర్నమెంట్ నుంచి మేము కూడా డీవియేట్ అవుతామని [illegible] స్పీకరుగారికి అప్పీల్ చేస్తున్నాను. స్పీకర్‌గారి ద్వారా సభ్యులందరికి [illegible] గవర్నమెంట్ బిల్స్ మీద డిస్కస్ చెయ్యమనండి. డిస్కషన్ కావాలి. [illegible] కావాలి. బిల్స్ చేసుకున్న తరువాత 304 నిబంధన క్రింద చర్చ తీసుకోవచ్చు [illegible] చెప్పాను. అరగంట కాకుండా, పావుగంట కాకుండా ఎక్కువ [illegible] ఎక్కువ సమయం తీసుకోవచ్చు. మళ్లీ తీసుకోండి. కావలసిన [illegible] అవసరం లేదనడం లేదు. డిస్కషన్ కర్టెయిల్ చెయ్యడం [illegible]

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్.టి. రామారావు:— నో, నో, [illegible]

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:— సామరస్యంగా ఉండండి [illegible]

శ్రీ ఎన్.టి. రామారావు:— గౌరవ సభ్యుడు [illegible] బడ్డాడు. ఇది ముఖ్యమైంది కాదా? [illegible]

మిస్టర్ స్పీకర్:— ముఖ్యం కాదని అనడం లేదు [illegible] యేట్ అయినాము.

శ్రీ ఎన్.టి. రామారావు:— డీవియేట్ కాలేదు.

మిస్టర్ స్పీకర్:— అయ్యాము. క్వశ్చన్ అవర్ మనం తీసుకోలేదు.

శ్రీ ఎన్.టి. రామారావు:— 304 ఇస్తామని మీరు చెప్పిందే. దయచేసి 304 తీసుకోండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ బి. వెంకటేశ్వరరావు:— డీవియేట్ అయిన మాట వాస్తవమే. బిల్స్ విషయంలో మాకు అభ్యంతరం లేదు. ముందు 304 తీసుకుని తరువాత బిల్స్ తీసుకుందామని చెప్పాము. మేము ఉంటామని చెప్పాము. డీవియేట్ అయిన మాట వాస్తవం. "మేము కాలేదు, కాదలచుకోలేదు" అని రూలింగ్ అంటున్నారు. తమరు రూలింగ్ ఇవ్వండి. మా విజ్ఞప్తి 304 వెంటనే తీసుకుని, తరువాత బిల్స్‌పై చర్చకు తీసుకుందాము. దీని తీవ్రతను బట్టి తీసుకోండి. కూర్చుంటాము అంటున్నాము. చర్చకు సిద్ధంగా ఉన్నామని చెప్పాను. 304 తరువాత బిల్స్ తీసుకోండి. మేము సిద్ధంగా ఉన్నాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ప్రొసీజర్ డీవియేట్ అయినారనే పదం వస్తోంది.

మిస్టర్ స్పీకర్:- ఇది వాస్తవం.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- సభ మూడ్‌ను గమనించి ఆన్సర్ అయినట్లు భావించుకోవాలని అన్నారు. ఇది డీవియేషన్ కాదు. మీరొక నిర్ణయం తీసుకున్నారు. మీ ద్వారా ముఖ్యమంత్రిగారికి మనవిచేస్తున్నాను. పంతాలకు, పట్టింపులకు పోయే సమస్య కాదు. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా రాత్రి 12 గంటల వరకూ కూడా అసెంబ్లీ జరిగిన సందర్భాలు ఉన్నాయి. కాబట్టి బిల్స్ తరువాత తీసుకుందాము. ఇది ప్రధానమైన సమస్య. ప్రభుత్వం ఈ అంశాన్ని శాసనసభలో చర్చకు రాకుండా ఆపింది అనే అపవాదు వద్దు. చర్చను ఫిక్స్ చెయ్యండి. సర్వీస్ టైం ఫిక్స్ చేసిన తరువాత, అది దాటితే ఎలవ్ చెయ్యకండి. ఆ తరువాత బిల్స్ తీసుకుంటే బాగుంటుంది. ముందు బిల్స్ తీసుకుంటే బాగుండదు.

మిస్టర్ స్పీకర్:- మీరు అన్నారు కదా? అన్నట్లుగా ఒక్క నిమిషం దాటిన తరువాత కూర్చునే వారెవరున్నారు చెప్పండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మీరు ఆదేశించండి. దానికి మేము కట్టుబడి ఉంటాము. తోటి శాసనసభ్యుడు చనిపోయాడు. అతని సమస్యని ప్రధానంగా తీసుకుందాము. కానీ వేరే బిల్స్ తీసుకుంటే బాగుండదు. మీరు టైం ఫిక్స్ చెయ్యండి. మీ ఆదేశాలను తప్పకుండా పాటిస్తాము. వెంటనే 304 తీసుకుని రామారావుగారిని చర్చకు అనుమతించండి. వారు ప్రస్తావిస్తారు. ప్రజలందరూ అనుకుంటారు. శాసనసభలో ఈ చర్చ రానివ్వకుండా అడ్డుకుంటున్నారనే అపవాదు ప్రభుత్వానికి రాకూడదు. దానిని కౌంటర్ చెయ్యడానికి జీరో అవర్ అంటే బాగుండదు. తోటి శాసనసభ్యుడు చనిపోయిన తరువాత ఈ సమస్య మీద ఇంత చర్చ జరగడం అంత బాగుండదు. సమంజసం కాదు. దయచేసి వెంటనే చర్చను ప్రారంభించండి. టైం ఫిక్స్ చెయ్యండి. దానికి కట్టుబడి ఉంటాము.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- అధ్యక్షా, 304 సరే, నా జీరో అవర్ ఇష్యూ సంగతేమిటి? నా గొంతు నొక్కుతున్నారు. ఈ శాసనసభలో శాసనసభా గౌరవము, మీ గౌరవము గురించి చెప్పే దానికి పర్మిషన్ ఇవ్వడం లేదు. జీరో అవర్ చెప్పిన తరువాత 304 తీసుకుంటారో, బిల్స్ తీసుకుంటారో తీసుకోండి. డిసైడ్ చెయ్యండి.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- కూర్చోండి. ఎంతసేపు చెబుతారు? చెప్పారు కదా? నా మీద వదిలేయండి.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- ఎక్కడ చెప్పానండీ?

మిస్టర్ స్పీకర్:– మీరు చెప్పేది చెప్పారు. కూర్చుండి. డెసిషన్ ఇచ్చాను.

శ్రీ మహమ్మద్ జానీ:– విద్యాసాగరరావుగారు ఆయన అభిప్రాయం పోయిన నడిచే విషయంలో మీకు చెప్పారు. వారికి కానీ, మిగతా వారికి కానీ మనపెట్టేదేమంటే సునందరం వచ్చింది బిజినెస్ నడపడానికి. టేబుల్ మీద ఉన్న ప్రతి అంశాన్ని డిస్కస్ చేయడానికి వచ్చాము. పవిత్రత, అపవిత్రత అనే మాట వస్తే, నిన్న ఏం జరిగిందో అందరికీ తెలుసు. పవిత్రత జరిగిందా, అపవిత్రత జరిగిందా? నిన్నటి సంగతి కూడా గుర్తు చేసుకుని ఈ రోజు మాట్లాడితే ఈ సభా గౌరవము, మనకున్న గౌరవము, విలువలు మనసు గుర్తిస్తాము. కనుక కాస్త నిన్నటి విషయాలు గుర్తు చేసుకోమనండి. ఆ గడువాక మనం మాట్లాడు కుందాము. స్పీకరుగా మీరు ఎట్లా చెబితే అట్లా చేసుకుందాము. ఒక శాసనసభ్యుడు చనిపోతే సంతాపం ప్రకటించడానికి కూడా అవకాశం లేకుండా మీ గొంతు నొక్కడం ఈ సభలో చూశాము. ఈ విషయం వారిని గుర్తు చేసుకోమనండి.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– 'మేము మేమే మాట్లాడాలి తప్ప, ఇంకెవరూ మాట్లాడరాదు' అన్నట్లుంది. కూర్చోండి అందరూ.

శ్రీ మహమ్మద్ జానీ:– మర్యాద పోయింది. మీ గౌరవము, మీ ప్రతిష్ఠ ఇక్కడ మంటగలిపారు.

(తీవ్రంగా అంతరాయం)

శ్రీ టి. సీతారాం:– ఈ అవకాశం వారే ఇచ్చారు.

మిస్టర్ స్పీకర్:– ఇప్పుడు మీకెవరు అవకాశం ఇచ్చారు. కూర్చోండి.

శ్రీ ఎం. ఓంకార్ (నర్సంపేట):– అధ్యక్షా, పంతాలకు, పట్టింపులకూ పోవలసిన అవసరం లేదు. ఇదొక సీరియస్ సమస్య. అడ్జర్న్‌మెంట్ మోషన్ రూపంలో వచ్చినప్పుడు 304 క్రింద మాట్లాడవచ్చు అన్నారు. 304 అడ్మిట్ చేశారు. చర్చకు ఇచ్చారు. ఇప్పుడు సమస్య ఏమంటే ఇంత తీవ్రమైన విషయాన్ని చర్చించకుండా, మరొక విషయం తీసు కుంటే రాష్ట్ర ప్రజలు హర్షించరు. అది బాగుండదు. చర్చకు రానివ్వకుండా అడ్డుపడ్డా రనే మాట ప్రభుత్వ పక్షానికి మంచిది కాదు. ముందు 304 కానివ్వండి. తరువాత బిల్స్ చర్చించవచ్చును.

(ఇంటరప్షన్స్)

ఇప్పుడు కూడా మీరు దీనిని అడ్డుకున్నారనే అపవాదు తప్పకుండా వచ్చి తీరుతుంది. దీన్ని చర్చకైనా అవకాశం ఇవ్వడం కనీస ధర్మం. స్పీకరుగా మీకు గల అధికారాన్ని పురస్క రించుకుని దీనిమీద చర్చకు అనుమతించండి.

మిస్టర్ స్పీకర్:- ఇప్పుడు నేను చెప్పేది వినండి.

శ్రీ ఎం. నర్సింహులు:- సర్.....

మిస్టర్ స్పీకర్:- మీరు అనుకునేదే చెబుతున్నాను.

శ్రీ ఎం. నర్సింహులు:- రెండు నిమిషాలు మాట్లాడనివ్వండి.

మిస్టర్ స్పీకర్:- నన్ను మాట్లాడనివ్వలేదు అనే దానికి ఛాన్స్ తీసుకునేందుకే మీరు పోతున్నారు. నేను ఎలవ్ చేయడం లేదు.

శ్రీ ఎం. నర్సింహులు:- అధ్యక్షా,.....

మిస్టర్ స్పీకర్:- వినే అలవాటు మీకు లేదు.

శ్రీ ఎం. నర్సింహులు:- తోటి శాసనసభ్యుడు ఇంత మంది సభ్యుల ముందు.

మిస్టర్ స్పీకర్:- ఇప్పుడు చెప్పారు. దీని మీద నిర్ణయం తీసుకుంటాను. మళ్ళీ అదంతా ఎందుకు?

శ్రీ ఎం. నర్సింహులు:- నన్ను మాట్లాడనివ్వండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ టి. విజయసింహారెడ్డి (మిర్యాలగూడ):- అధ్యక్షా, మళ్ళీ డిస్కషన్ ఏమి టండీ? జీవన్‌రెడ్డిగారు జీరో అవర్ రైజ్ చేస్తామంటే.....

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- మీకు అర్థం ఉందా? గవర్నమెంట్‌లో ట్రెజరీ బెంచెస్‌లో ఉండి అంటే ఎట్లా? జీవన్‌రెడ్డికి కూడా ఇచ్చాను. మీరు అసలు ఎలవ్ చెయ్యనిస్తారా?

(ఇంటరప్షన్స్)

నేను ఎలవ్ చెయ్యనివ్వకున్నా, ఇప్పుడు మిమ్మల్ని ఎవరు ఎలవ్ చేస్తున్నారు? మిమ్మల్ని ఎవరు మాట్లాడమన్నారు ఇప్పుడు? చెప్పిన తరువాత కూడా వినకుంటే ఎట్లా? స్వయంగా ఇంట్లో సంస్కరణ చేసుకోండి. కూర్చోండి.

శ్రీ టి. విజయసింహారెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యుడు జీవన్‌రెడ్డిగారు.....

శ్రీ ఎం. నర్సింహులు:– ఇంత మంది సభ్యుల ముందు దీనాతిదీనంగా.....

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– 304పై డిస్కషన్ రావాలి అంటున్నారు కదా? నేను ఫాలో అయ్యాను కూర్చోండి.

శ్రీ ఎం. నర్సింహులు – చెప్పనివ్వండి. నన్ను చంపబోతున్నారు, చంపబడతాను అనే విషయంలో ఈ సభలో శివారెడ్డిగారు చెప్పడం జరిగింది. ఒక్కమాట నేను అడుగుతున్నాను. ప్రజలకు ఏం అర్థం అవుతుందంటే ఈ ప్రభుత్వం ఎందుకు భయపడుతోంది? ఈ సమస్యను చర్చించడానికి ఎందుకు ప్రభుత్వం భయపడుతోంది అంటున్నాను. ఎందుకు భయపడాలి?

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్.– అందరూ కూర్చోండి. సభ నడవనివ్వండి. నర్సింహులు గారూ 10.4
మీరు చెప్పింది విన్నాను. కూర్చోమన్నాను. ప్రొవొకేషన్ చెయ్యమనలేదు. 6.

శ్రీ ఎం. నర్సింహులు:– ప్రొవొకేషన్ కాదు. నన్ను చెప్పనివ్వండి.

మిస్టర్ స్పీకర్:– మీరు చెప్పింది రెండు నిమిషాలు విన్నాను. మూడో నిమిషంలో ఎలవ్ చెయ్యడం లేదు. ప్రొవొకేషన్ చెయ్యమనలేదు. ఎట్లా?

శ్రీ ఎం. నర్సింహులు:– ప్రొవొకేషన్ కాదు.

మిస్టర్ స్పీకర్:– మీరు ప్రొవొకేట్ చేశారు. ఇదేనా మర్యాద అనే విధంగా మాట్లాడితే ఎట్లా? ఇది మంచిది కాదు. మీరు చెప్పేది చెప్పండి.

శ్రీ ఎం. నర్సింహులు:– ఇంత కంటే ఏదీ కూడా ముఖ్యం కాదు.....

శ్రీ టి. విజయసింహారెడ్డి:– అధ్యక్షా, ఏమిటిది?.....

మిస్టర్ స్పీకర్:– మీరు స్టాల్ చెయ్యడమే ఉద్దేశమా? కూర్చోండి.

శ్రీ ఎం. నర్సింహులు:– ఇంతకంటే ముఖ్యమైన విషయం ఈ సభలో వేరే ఏమీ లేదు. మీరు చెప్పారు 304 క్రింద తీసుకుంటామని. వెంటనే మీ మాట ప్రకారమే 304 క్రింద చర్చకు రావాలి. శివారెడ్డి హత్యపై ఖచ్చితంగా ఇప్పుడు సభలో చర్చించాలని ఈ సందర్భంగా చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్:— ఈ ఒక్కమాట ముందే చెబితే సరిపోయేది కదా? నిర్ణయం తీసు కుంటాను.

(ఇంటరప్షన్స్)

ఇది చాలా ముఖ్యమైన విషయం. కూర్చోండి. నేను నిర్ణయం తీసుకుని చెబుతాను. మీరు మాజీ మంత్రి చెప్పింది పాటిస్తారా అనే దానికి చెబుతున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:— మీ డెసిషన్ పాటిస్తాము.

మిస్టర్ స్పీకర్:— నేను దాని మీదే అడుగుతున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:— దానిపై రెండో అభిప్రాయం లేదు. కేవలం కోరేదేమంటే దీని ప్రాధాన్యత దృష్ట్యా దీనికి ప్రాధాన్యం ఇవ్వండి. జీరో అవర్ అంటే అడిగే హక్కు వారి కుంది. కాదనం. ప్రాధాన్యత దృష్ట్యా వారికీ, వీరికీ, అందరికీ మంచిదనీ చెబుతున్నాను. బిల్స్ కూడా చర్చిద్దాము. డిస్కస్ చెయ్యడానికి మేము రెడీగా ఉన్నాము. వద్దనడం లేదు.

శ్రీ డి. శ్రీనివాస్:— తోటి శాసనసభ్యుడు దారుణంగా.....

శ్రీ పి. నాగేశ్వరరావు:— డైరెక్ట్‌గా 304 మీద చర్చిద్దాము. మీకు కూడా హుందాగా ఉంటుంది. వింటే వినండి.

శ్రీ డి. శ్రీనివాస్:— ఒక్క విషయం అధ్యక్షా. తోటి శాసనసభ్యుడు మర్డర్ చెయ్య బడినాడు. దారుణంగా జరిగింది. దానిని మేము ఖండిస్తున్నాము. భయపడేదేమీ లేదు. తప్పకుండా చర్చించవలసిందే. ఎందుకు భయపడతాము? నిన్నటి రోజున ఈ సభలో జరిగిన విశేషాలు ఎంత జాగ్రత్తగా, ఎంత బ్రహ్మాండంగా జరిగాయో అందరికీ తెలుసు. తమకూ తెలుసు. ప్రజలందరికీ తెలుసు. మీ స్థానం, మీ గౌరవం, శాసనసభ గౌరవం ఎంత ఉందో తెలిసిందే.

మిస్టర్ స్పీకర్:— మళ్ళీ ఎందుకు?

శ్రీ డి. శ్రీనివాస్:— మైకులు పీకేసి, మీ ఆబ్సెన్స్‌లో సభ నడుపుతారా? దీని విషయం మొదట తేలాలి. మీ స్థానం గురించి సభా గౌరవం గురించి తేలిన తరువాత 304 తీసుకున్నా, ఏం తీసుకున్నా అభ్యంతరం లేదు. అది తేలకుండా ఏం డిస్కస్ చేసిన అర్థం ఉండదు. సభా గౌరవంపై ముందు చర్చించాలి. సభా గౌరవం ఎక్కడుందో మనం తెలుసు కోవాలి. ముందు అది క్లియర్ కావాలి. అప్పుడు మరొక విషయం మీరు తీసుకోవచ్చు.

(తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు గౌరవ సభ్యులు లేచి ఒకేసారి మాట్లాడనారంభించారు)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా,.....

శ్రీ ఎన్.టి. రామారావు:- అధ్యక్షా, ఏమిటిదంతా? ముందు 304 పై చర్చ తీసుకోవాలి. దీని ప్రాధాన్యత గుర్తించాలి.....

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా,.....

మిస్టర్ స్పీకర్:- మీరు ఇట్లా చేతులు చూపి మాట్లాడితే ఏమిటి? కూర్చోండి. కూర్చుంటే కదా నేను చెప్పేది. రామారావుగారు మాట్లాడారు. రోశయ్యగారికి ఇస్తున్నాను. కూర్చోండి. నేను చెబుతున్నాను.

(ఇంటరప్షన్స్)

నేను ఎలవ్ చెయ్యడం లేదు. కూర్చోండి.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, నిన్నటి రోజున సభ జరగడానికి అంతరాయం కలిగించడమే కాకుండా, తమరు ఛైర్‌లో లేనప్పుడు మరొక పోటీ సభ లాగా ఈ ప్రాంగణంలో ఒక సభ జరిగినట్లుగా పత్రికలలో తమరు చూశారు. అందరూ చూశారు. ముందు దీనికి క్షమాపణ చెప్పమనండి.

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు లేచి
ఒకేసారి మాట్లాడడానికి ప్రయత్నించారు)

ఇదేమిటి? ముందు దానికి క్షమాపణ చెప్పిన తరువాత, సభ నడుపుకుంటే ఉచితంగా ఉంటుంది. సాంప్రదాయంగా ఉంటుంది. అట్లా కాకుండా సభ నడిపితే గౌరవం ఉండదు. ముందు నిన్న జరిగిన సంఘటన మీద క్షమాపణ చెప్పమనండి. ప్రతిపక్ష నాయకులు కూడా ఉన్నారు. వారు ఉపన్యాసాలు చేసినట్లుగా పత్రికలలో చూశాము. అది వాస్తవమా, కాదా? జరిగిందా, లేదా? దీనిపై ముందు ప్రతిపక్ష నాయకులు రామారావుగారి నుంచి విందాము.

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు
మాట్లాడేందుకు ప్రయత్నించసాగారు)

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా,.....

మిస్టర్ స్పీకర్:- కూర్చోండి. రోశయ్యగారు లీడర్ ఆఫ్ ది అపోజిషన్ చెప్పాలని అంటే మీకు అవకాశం వస్తుంది కదా?

శ్రీ కె. విద్యాధరరావు:- ఇంతకు ముందు రాలేదు. పక్షపాత వైఖరితో ఉన్నారు. రోశయ్యగారు గంభీరోపన్యాసం చేశారు. శాసనసభకు ప్రతిపక్ష నాయకులను కూడా రానివ్వకుండా, భయానక వాతావరణం సృష్టించి, డి.జి.పి.ని కూడా గేటు వద్ద పెట్టి, డి.జి.పి.తో సహా మమ్మల్ని లోపలికి రాకుండా చేయించిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కింది. ఎ.సి.పి. ఇక్బాల్ అనే వ్యక్తితో "నికాల్ కే జీప్ మే డాలో" అని ఆదేశాలిప్పించిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కింది. శాసనసభ్యులను లోనికి రానివ్వకుండా చేశారు. ఈనాడు 'నా భర్త చంపబడ్డాడు, నేను స్పీకర్‌గారికి విజ్ఞాపన పత్రం ఇస్తాను, మెమొరాండం ఇమ్చుకుంటాను' అని చనిపోయిన శాసనసభ్యుని భార్య వస్తే అరెస్టు చేయించిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కింది. ఇటువంటి ప్రభుత్వానికి మాట్లాడే నైతిక హక్కు ఎక్కడుంది? నిన్న సభలో ఒక శాసనసభ్యుడు చనిపోయాడు అని విచారించే వాతావరణంలో సభ జరిగిందా? సభ లోపల, బయటా ఒక భయానక వాతావరణం ఏర్పడి, సభలోని ప్రతిపక్ష సభ్యులు రాకుండా ప్రయత్నం చేశారు. ఈ ఘనత ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ చరిత్రలో ఈ ప్రభుత్వానికే దక్కింది. ఇటువంటి పరిస్థితులలో రోశయ్యగారు లేచి నిలబడి నీతులు చెబుతారా? చెప్పే హక్కెక్కడుంది? ఒక శాసనసభ్యుడు చనిపోయాడు. సంతాపం తెలపాలి అనే వాతావరణం ఈ ప్రభుత్వం కలుగజేసిందా? శాసనసభలో ఆ సభ్యుడికి రక్షణ కల్పించమని మీరు ఆదేశించారు. అయినప్పటికీ ఇవ్వకుండా వీరు హత్యలో పాల్గొన్నారు. సర్కారీ హత్య ఎక్కడ బయటికి వస్తుందో అని దీన్ని చర్చించడానికి భయపడి, 304 రాకుండా చేస్తున్నారు

శ్రీ కె. రోశయ్య:- శాసనసభ ప్రాంగణంలో సి.ఎం. సెక్యూరిటీని అడ్డుకుని కొట్టిన ఘనత వారికే దక్కుతుంది. ఒక శవాన్ని పోస్ట్‌మార్టమ్ చెయ్యనివ్వకుండా తీసుకుపోయిన ఘనత ఎవరికి దక్కుతుంది? వారికే దక్కుతుంది?

(Repeated Interruptions)

మిస్టర్ స్పీకర్:- అందరూ మీ స్థానాలలో కూర్చోండి.

(Repeated Interruptions)

0:50 మిస్టర్ స్పీకర్:- అన్ని సభాపతి మీద నెట్టి మీరు లెమ్మని సభాపతి మీద చెబితే ఎవరు కూర్చుంటారు? ఈ అలవాట్లు మంచివి కావు.

(అంతరాయం)

That is not the way. That will not go into the records. I did not allow anything like that.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, గౌరవనీయ డి. శ్రీనివాస్‌గారు అదే విధంగా రోశయ్యగారు నిన్న సభలో జరిగిన కొన్ని సంఘటనలు మీ దృష్టికి తీసుకువచ్చారు.

మైకులు విరగకొట్టడం గానీ, అధ్యక్షులకు ఏదయినా అవమానకర [illegible] వ్యక్తిగతంగా స్పీకర్ స్థానం నుంచి మీరు సంబంధిత వ్యక్తుల పైన [illegible] పైన చర్యలు తీసుకుకోవాలని వారు కోరారు. అది తీసుకోండి. కానీ [illegible] అని వారు మిమ్ములను శాసించడానికి వీలులేదని మేము మనవి [illegible] సంబంధించినది. I request you - the Hon'ble Speaker [illegible] decision, but they are not supposed to direct the Speaker or threaten the Speaker.

(Interruptions)

Mr. Speaker:- Nobody is supposed to direct the Chair.

(Interruptions)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అందుకని మీరు నిర్ణయం తీసుకోండి. మీ ద్వారా గౌరవనీయ ముఖ్యమంత్రిగారికి మనవిచేస్తున్నాను. వారిని [illegible] ఇవ్వమనండి. చర్చకు తీసుకుంటే రెండు గంటలు చర్చ చేద్దాము. చర్చ అయిపోగానే మిగతా అంశాలు తీసుకోవచ్చు. ఒక సభ్యుని హత్య జరిగింది. కాబట్టి చర్చకు [illegible] కల్పిగితే బాగుండదు. చాలా బాధాకరమయిన విషయం. మీ ద్వారా గౌరవనీయ ముఖ్యమంత్రిగారు చాలా హుందాతనంగా సభను నడపవలసిన బాధ్యత వారికి ఉంది. [illegible] వారు [illegible] వారు ఒక సలహా ఇచ్చి హౌసులో శాంతంగా ఉంచి సమస్య పరిష్కారం [illegible]తుంది.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:- నిన్న జరిగిన విషయానికి మాత్రం క్షమార్పణ చెప్పక తప్పదు. అలాంటివి ఎప్పుడూ జరగలేదు.

(అంతరాయం)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు అన్నట్లు.....

(ఇరుపక్షాల పరస్పర ఆరోపణలు, కేకలు గందరగోళ పరిస్థితులు)

(కాంగ్రెసు సభ్యుల నుంచి 'క్షమార్పణ చెప్పి తీరాలి' అన్న నినాదాలు)

(Repeated Interruptions)

Mr. Speaker:- Everybody has to resume their seats. Pesume your seats..... I have to adjourn the House again. I will not allow this. I did not allow this pandemonium. Nothing will go

on Record. It is not good. I asked everybody to resume their seats. I again ask all of you to resume your seats. Now, you are not taking your seats. I adjourn the House for fifteen minutes.

(The House then adjourned at 10-55 a.m.)

(సభ తిరిగి ఉదయం 11·22 గం॥లకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

## సభా కార్యక్రమము

Mr. Speaker:- Now it is 11.22. After tea break, I am going to the Bills. I don't allow anything.

(Interruptions)

శ్రీ టి· జీవన్‌రెడ్డి:- అధ్యక్షా, వారు క్షమాపణ చెప్పాలి·

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- నేను మీకు 40 నిముషాలు జీరో అవర్ కొరకు, ఒకటిన్నర గంటల సమయం 304 కొరకు కేటాయించి, తరువాత బిల్స్ తీసుకుందామనుకున్నాను· దానికి ఎవరూ వినలేదు· ఇప్పుడు బిల్స్ తీసుకుందాము·

(అధికార పార్టీ, తెలుగుదేశం పార్టీలకు చెందిన కొందరు గౌరవ సభ్యులు ఒకేసారి మాట్లాడడానికి ప్రయత్నించారు)

(ట్రెజరీ బెంచెస్ నుండి "క్షమాపణ చెప్పాలి" అంటూ నినాదాలు)

మిస్టర్ స్పీకర్:- ట్రెజరీ బెంచెస్ వారందరూ దయచేసి కూర్చోవాలి· ట్రెజరీ బెంచెస్ వారికి ఓపిక లేదు· అపోజిషన్‌లో వారికి ఓపిక లేదు· ఎలా సభ నడిచేది?

శ్రీ ఏ· ధర్మారావు:- అధ్యక్షా, ఒక సబ్‌మిషన్· ఈనాడు వున్న 304 చాలా ప్రాధాన్యత కలది, చర్చించవలసిందే· అందుకు వెనుకాడేది లేదు· నిన్నటి రోజున ఈ సభలో సభ్యులు నల్ల జెండాలను ప్రదర్శించడం, స్పీకర్ పోడియం దగ్గరకు దూకి దుర్భాషలాడడం, లౌడ్ స్పీకర్లను విరగదీయడం, స్పీకర్ సభను వాయిదా వేసిన తరువాత ఇదే సభలో 'మాక్ అసెంబ్లీ'ని నడపడం, శాసనసభ చరిత్రలోనే కాదు, భారతదేశంలోని ఏ

శాసనసభ చరిత్రలోను, పార్లమెంటరీ చరిత్రలోనూ, [illegible] అధ్యక్షా.....

(తెలుగుదేశం పార్టీ గౌరవ సభ్యులు నుండి [illegible])

ఇది ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడం, అధాయిత్యం, [illegible] దానికి వీలులేదు. సభ గౌరవానికి, పార్లమెంటరీ సాంప్రదాయానికి [illegible] మాయని మచ్చ. ఈ విషయంలో తప్పకుండా క్షమాపణ చెప్పాలి [illegible] మాసిపోతుంది. తరువాతనే యితర కార్యక్రమాలతో [illegible] నేను [illegible]

మిస్టర్ స్పీకర్:- ఈ సమస్యను సభకే వదిలేస్తున్నాను. [illegible] హౌస్. ఈ సమస్య మీరు నన్ను మాట్లాడమంటే ఎలా మాట్లాడతాను. సభకే [illegible]న్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, మాది [illegible] చిన్న సబ్‌మిషన్, అధ్యక్షా.....

మిస్టర్ స్పీకర్:- నా పని సభకు వదిలి వేయడమే. [illegible]

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, మా అభిప్రాయం చెప్పడానికి మాకు అవకాశం యివ్వండి అధ్యక్షా. ధర్మారావుగారు [illegible] శాసనసభలో, శాసనసభ్యులు ఈ విధంగా అగౌరవపరచడం [illegible]. శాసనసభలో శాసనసభ్యులు మెలగవలసిన విధానాన్ని గురించి, కోడ్ ఆఫ్ కండక్ట్ గురించి ఈ సభలో కూడా ఎన్నోసార్లు చెప్పడం జరిగింది. నిన్న జరిగిన సంఘటన, స్పీకర్‌గారి [illegible] దగ్గరకు వెళ్లి మైక్స్ విరగగొట్టడం, తదుపరి జరిగిన సంఘటనలను గురించి తీవ్రంగా ఆలోచించవలసి వుంటుంది. ఆ విషయంలో ప్రతిపక్ష నాయకులను స్పందించవలసిందిగా కోరుతున్నాను. దానికంటే ముందు మరో విషయం మనవిచేస్తాను. తమరు ఆదేశాలు కూడా యిచ్చారు. శాసనసభ్యుని యొక్క రక్షణకు, తమరు ఆదేశాలు యిచ్చినప్పటికీ పట్టించుకోకుండా, తమరి డైరెక్షన్ ఖాతరు చేయకుండా వున్నప్పుడు, శాసనసభ్యుడు దారుణంగా చంపబడితే వారికి ముందుగా క్షమాపణ చెప్పాలో, అవసరం లేదో తమరే చెప్పండి. వారు క్షమాపణ చెప్పిన తరువాత, ప్రతిపక్ష నాయకులు శ్రీ ఎన్.టి. రామారావు అటువంటి చర్య ఎందుకు తీసుకోవలసి వచ్చిందో చెబుతారు. దానికి బాధ్యత వహించే ఈ రాష్ట్ర ప్రభుత్వం ఒక్క క్షణం కూడా అధికారంలో కొనసాగడానికి వీలులేదు. ఒక్క క్షణం కూడా పరిపాలించే హక్కు ఈ రాష్ట్ర ప్రభుత్వానికి లేదు. శాసనసభలో స్పీకర్‌గారు డైరెక్షన్ యిచ్చిన తరువాత సభ్యుడు చనిపోవడం జరిగింది. హోం మినిస్టర్ గారు కూడా డైరక్షన్ యిచ్చామంటున్నారు. ఎవరు బాధ్యులో, వారిచేత క్షమాపణ చెప్పించాలి. తమరు చర్చకు కూడా అనుమతించడం లేదు. ఇదెక్కడి ప్రజాస్వామ్యం? చర్చకు అనుమతించకుండా, అసెంబ్లీలో కుక్కల అరుపులు, మేకల అరుపులు వినిపించడం సాంప్రదాయమా? ప్రజలు ఎన్నుకున్నారా,

లేక కుక్కలు, నక్కలు ఎన్నుకున్నాయా? చర్చకు అనుమతించండి అధ్యక్షా. 304 మీద కూడా చర్చ జరగవలసిందే.

శ్రీ వి. జగపతిరావు (కరీంనగర్):- అధ్యక్షా, ధర్మారావుగారు మాట్లాడిన దానితో నేను సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. బి.జె.పి. నాయకులు విద్యాసాగరరావుగారు మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకులు స్పందించాలని చెప్పినందుకు సంతోషిస్తున్నాను. ఈనాడు సభకు అగౌరవం జరిగింది అనే విషయం కంటే, .రాజ్యాంగపరంగా మీకు సంబంధించిన హక్కులకు భంగం వాటిల్లింది, కాబట్టి తమరు ఎక్కువగా స్పందించాలి. తమరి స్థానం దగ్గరకు వచ్చి మైక్స్ విరగగొట్టడం, హౌస్ ఎడ్జర్న్ అయిన తరువాత తీర్మానాన్ని ప్రవేశ పెట్టడం.....

(తెలుగుదేశం పార్టీ గౌ. సభ్యులు మాట్లాడడానికి ప్రయత్నించారు)

అధ్యక్షా, అంతే కాకుండా ఈ సభలో గత మూడు సంవత్సరాలుగా పదే పదే సభా హక్కులకు భంగం కలిగించే విధంగా, స్పీకర్‌ను అగౌరవపరిచే విధంగా, సభా నాయకులను అగౌరవపరిచే విధంగా ప్రవర్తిస్తున్న సభ్యులను కొందరిని పర్మినెంట్‌గా హౌస్ నుండి తీసి వేయండి. ఇదే ఒక అలవాటుగా మారిపోయింది.

(ఇంటరప్షన్స్)

(అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

11.30 ఉ. అధ్యక్షా, ఈ సభలో వారు (తెలుగుదేశం పార్టీ సభ్యుల వైపు చూపిస్తూ) మాట్లాడుతుంటే వినాలంటారు. ఇతరులు మాట్లాడితే వారు ఆటంకపరుస్తూ ఉంటారు. నేను దానిని వ్యతిరేకిస్తున్నాను. ఈ సభలో ఏ పక్షం వారైనా సభను ఆటంకపరిస్తే, వారిని మీరు "నేమ్" చేయండి. ఇప్పటికే 11.30 ని.లయింది. మిమ్మల్ని మాట్లాడనీయరు, మమ్మల్ని మాట్లాడనీయరు, సభా నాయకుల్ని మాట్లాడనీయరు. కాబట్టి ఎవరయినా కూడ ఈ సభా హక్కులకు గాని, మా హక్కులకు గాని భంగకరంగా ప్రవర్తించినట్లయితే, మీరు ఆ మనిషిని "నేమ్" చేసి సస్పెండ్ చేసే అధికారం మీకు ఉండాలని నేను కోరుతున్నాను.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి తీవ్ర వ్యతిరేకత)

ఇది మంచి పద్ధతి కాదు, పార్లమెంటరీ సాంప్రదాయాలకు విరుద్ధం.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అభ్యంతరం)

మిస్టర్ స్పీకర్:- జగపతిరావుగారు ఒక కూర్చోండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా..... ఈ రోజు.....

శ్రీ వి. జగపతిరావు:- సార్, మీరు ఆ స్పీడ్‌ను (తెలుగుదేశం పార్టీ సభ్యులను చూపిస్తూ) అలా చేయవద్దు.....

(ఈ దశలో శ్రీ డి. శివరామరాజు మరియు శ్రీ వి. జగపతిరావు పరస్పరం వాదించుకోవడం జరిగింది)

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా,.....

మిస్టర్ స్పీకర్:- సభను రెండుసార్లు అడ్జర్న్ చేసినా, సభ నడవవద్దని అందరికీ ఉంది. నాగేశ్వరరావుగారు ఇంక నేనేమి చేయాలి?

శ్రీ పి. నాగేశ్వరరావు:- సభ నడవాలని మాకు ఉందండి.

మిస్టర్ స్పీకర్:- మీ ఇద్దరికి (శ్రీ పి. నాగేశ్వరరావు మరియు శ్రీ టి. వెంకటేశ్వరరావులనుద్దేశించి) ఉంది. మీ ఇద్దరి గురించి నేనేమి చేయాలి?

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఈ సభ నడవడానికి మేము అన్ని విధాల మీకు తోడ్పడుతాము. కాని మీరు ఆ మాట అనకూడదు. వీ ఆర్ రెడీ టు డిస్కస్ ఎవ్రీథింగ్.

(అధికార పార్టీ సభ్యులు కొంత మంది లేచి నిలబడి ఉన్నారు)

మిస్టర్ స్పీకర్:- నాగేశ్వరరావుగారికి సభ నడవాలని ఉంది. మీరంతా (కాంగ్రెస్ పార్టీ సభ్యులనుద్దేశించి) మాట్లాడితే ఎట్లా? ట్రెజరీ బెంచీలు కూడ ఒక నిమిషం ఓపిక పడితే అంతా తెలుస్తుంది. నేను ఏమి చేయాలో చేసి పోతాను. ఐ టేక్ డెసిషన్ దట్ మచ్ ఓన్లీ.

(శ్రీ టి. విజయసింహారెడ్డి, శ్రీ ఎన్. రఘువీరారెడ్డి లేచి శ్రీ టి. జీవన్‌రెడ్డి మాట్లాడటానికి అవకాశం ఇవ్వవలసిందిగా పదే పదే విజ్ఞప్తి చేయసాగారు)

యూ కెనాట్ డిమాండ్. నో బడీ కెన్ డిమాండ్. యూ హావ్ నో రైట్ ఎటాల్. మీరు కూర్చోండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఈ రోజు అతి ప్రాముఖ్యత గల విషయం గురించి మాట్లాడుతున్నాను. మా ఎం.ఎల్.ఏ.ను మేము పోగొట్టుకున్నాము. దాని మీద ఈ రోజు రెయిజ్ చేస్తే.....

(శ్రీ టి. విజయసింహారెడ్డి మరియు శ్రీ ఎన్. రఘువీరారెడ్డి ఇంకా విజ్ఞప్తి చేయసాగారు)

మిస్టర్ స్పీకర్:- ఆయనేమి మాట్లాడుతాడో విందాం.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు మాట్లాడడం కొనసాగుతున్నది)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- సార్ నాకు అవకాశం ఇచ్చారు.

మిస్టర్ స్పీకర్:- (కాంగ్రెస్ పార్టీ సభ్యులనుద్దేశించి) నేను చెప్పినా మీరు వినక పోతే, నేను చేసేది నేను చేస్తాను. మీకు ఏమి తెలియకపోవడంతో నన్ను ఇబ్బంది పెడు తున్నారు.

శ్రీ కె. ప్రభాకరరావు:- స్పీకర్ సార్..... ఐ వాంట్ టు మూవ్ ఏ రెస్యు లోషన్.....

("నో", "నో" అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి నినాదాలు)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- సార్ నాకు అవకాశం ఇచ్చారండీ.

శ్రీ కె. ప్రభాకరరావు:- లెట్ మీ మూవ్ ఏ రిజల్యూషన్.....

మిస్టర్ స్పీకర్:- చంద్రబాబు, జీవన్‌రెడ్డి మాట్లాడిన తరువాత మీకిస్తాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- సార్, ఆరవ తేదీన శివారెడ్డిగారు ఈ సభలో ఉన్నారు. ఈ రోజున మేము ఆయన్ని పోగొట్టుకొన్నాం. మేము ఎంతో బాధతో ఉన్నాం.....

(ఇంటరప్షన్)

ఉదయం నుండి మీరు చూస్తున్నారు.... మేము ఈ సమస్యపై డిస్కస్ చేయడానికి మీరు ఆమోదిస్తే, ఏ విధంగానైనాసరే ఈ సమస్య చర్చకు రాకుండా చేయాలనే దురుద్దేశ్యంతో, ఇక్కడకు రాగానే మొదట క్వశ్చన్ అవర్ అన్నారు, తరువాత మాట్లాడుతుంటే ఇప్పుడు బిల్స్ అంటున్నారు, అంతకు ముందు జీరో అవర్ అన్నారు. అదే మాదిరిగా ఫైనల్‌గా ఇప్పుడు మా మీద యాక్షన్ తీసుకోమని డిమాండ్ చేస్తున్నారు. మాకేమి అభ్యంతరం లేదు. మిమ్మల్ని అగౌరవపరచిన వారి మీద మీరు చర్య తీసుకోవలసిన అవసరం ఉంది. మీరు యాక్షన్ తీసుకోండి. అదే మాదిరిగా, ఇంతకుముందు మీరు ఈ సభలో ఎం.ఎల్.ఏ.గా ఉన్నప్పుడు ఆ ఛైర్‌లో మహేంద్రనాథ్‌గారు ఉండగా, అక్కడ ఉన్న కాంగ్రెస్ సభ్యులే చెప్పులు విసిరారు, మైకులు విరగ్గొట్టారు, తివాచీలు తగులబెట్టారు, అవి అన్నీ ఉన్నాయి. అదే మాదిరిగా రాయలసీమ సమస్యల గురించి చర్చించేటప్పుడు.....

(అధికార పార్టీ సభ్యుల నుండి తీవ్ర అభ్యంతరం)

శివారెడ్డిగారి ప్రొటెక్షన్ విషయంలో, మీరు డైరక్షన్ ఇచ్చారు.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, అవి అన్నీ రికార్డు నుండి తీసివేయాలి. ఆరోపణలు చేసే దానికి ఆయన ఎవరండీ?

మిస్టర్ స్పీకర్:- ఏది రికార్డులోకి పోదు· 304 నిబంధన క్రింద వచ్చిన సబ్జెక్టును ఇక్కడ మళ్లీ మాట్లాడవలసిన అవసరం లేదు·

శ్రీ టి· జీవన్‌రెడ్డి:- అధ్యక్షా, శివారెడ్డిగారిని ఎవరు హత్య చేశారో, దానికి బాధ్యులు ఎవరో ఈ యావత్ ఆంధ్ర రాష్ట్రం పరిశీలిస్తూ ఉందని ఈ సందర్భంగా మీకు మనవిచేస్తున్నాను·····

శ్రీ మహమ్మద్ జానీ:- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్·····

మిస్టర్ స్పీకర్:- పోట్లాట పెట్టుకుని సభ నడవకుండా చేయడం మంచిది కాదు· దట్ డజ్‌నాట్ గో టు ది రికార్డ్·

శ్రీ టి· జీవన్‌రెడ్డి:- సార్, చంద్రబాబునాయుడు ఆరోపించినట్లు, తెలుగుదేశం పార్టీవారు నిజంగానే తమ తోటి శాసనసభ్యులు·····

శ్రీ మహమ్మద్ జానీ:- అధ్యక్షా, మీరు వినాలి····· పాయింట్ ఆఫ్ ఆర్డరు అన్నా మీరు వినిపించుకోవడం లేదు·····

మిస్టర్ స్పీకర్:- వాటెవర్ యు లైక్, యూ కెన్ సే· కాని బిల్ప్ మాత్రం పాస్ కావాలి·

శ్రీ మహమ్మద్ జానీ:- బిల్పు కన్నా ఈ సభా గౌరవం ముఖ్యం· మీ గౌరవం కూడ మాకు ముఖ్యం· మాట్లాడుతుంటే అది రికార్డులోకి పోతూ ఉన్నా మీరు చూస్తూ ఉంటే····· సభా నాయకుని ముగ్గులోకి తీసుకొనివచ్చి మాట్లాడుతుంటే ఇదేమి మర్యాద అధ్యక్షా·····

మిస్టర్ స్పీకర్:- అది రికార్డులోకి పోదని చెప్పినా, పోయేటట్లు మీరు చేస్తున్నారు· అది రికార్డులోకి పోదు·····

శ్రీ మహమ్మద్ జానీ:- సార్, యు హియర్ మై సబ్‌మిషన్· నేను ఇంకొక విజ్ఞప్తి చేయదలచుకొన్నాను·

మిస్టర్ స్పీకర్:- మీరు ఎట్లా చేయగలరు? అటువంటివి రికార్డులలోకి పోవని 11.4
అన్నప్పుడు కూడా మళ్లీ నా పేరు రావాలని అంటున్నారు· నేను యింతకు ముందే ఉ·
చెప్పాను·

శ్రీ మహమ్మద్ జానీ:- నేను యిందాక రెయిజ్ చేసినపుడు ఒక పాయింట్ చెప్పాను· ముఖ్యమంత్రిగారు·····

మిస్టర్ స్పీకర్:- మీకు ఎవరు ట్రైనింగ్ యిచ్చారో కానీ, నాకు చాలా బాధగా వుంది. నేను రికార్డులోకి పోదని చెప్పాను కూడ. మళ్లీ ముఖ్యమంత్రి అంటారేమిటి? అదీ పోదు, యిదీ పోదు రికార్డులోకి.

శ్రీ మహమ్మద్ జానీ:- ఇందాక మీ దృష్టికి ఒక పాయింటు తీసుకువచ్చాను. పాయింటాఫ్ ఆర్డరుగా నా విజ్ఞప్తి. నిన్న ఈ సభ యొక్క అత్యున్నత స్థానాన్ని అగౌరవ పరిచారు. దాని మీద ఒక రూలింగు యివ్వండి. దానిమీద ఈ హౌసులో క్షమాపణ చెప్పాలని కూడా చెప్పాను. దానిమీద ఒక రూలింగు యిస్తారా? ఏదో ఒక నిర్ణయం చెప్పండి.

మిస్టర్ స్పీకర్:- గొంతు చించుకుంటే లాభం లేదు. అది సభ విజ్ఞతకు వదలి పెట్టానని చెప్పాను. నేను ఆల్‌రెడీ చెప్పాను.

శ్రీ మహమ్మద్ జానీ:- మేమంతా సభ్యులం. మా హక్కులకు భంగం కలగకుండా పరిరక్షించవలసిన బాధ్యత మీ మీద వుంది. హక్కులకు భంగం కలిగింది.

మిస్టర్ స్పీకర్:- అది సభ విజ్ఞతకు వదలి పెట్టాలని చెప్పాను.

(అంతరాయం)

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- శివారెడ్డిగారి హత్య ఏ పరిస్థితులలో జరిగిందీ, దానికి ఎవరు బాధ్యులనేది యావత్ ఆంధ్ర రాష్ట్రం గమనిస్తోంది. ***

మిస్టర్ స్పీకర్:- అది మీరు చెప్పాల్సిన అవసరం లేదు. ఇది రికార్డులోకి పోదు.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- తమరిని అగౌరవపరిచే విధంగా మైకులు విరగ్గొట్టారు. చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా శాసనసభ వాయిదా వేసిన తరువాత కూడ సభను గౌరవించకుండా, తమరు యాంటీ చాంభరులోకి వెళ్లిపోయిన తరువాత, సభను నిర్వహించి, సభను అగౌరవపరిచే విధంగా ప్రతిపక్ష నాయకులు ఉపన్యసించడం జరిగింది. శివారెడ్డి గారి హత్యపట్ల వారికెంత ఆందోళన వుందో మాకూ అంత వుంది. ఒక తోటి శాసనసభ్యుడు హత్య గావించబడటం విచారకరం. విచారణ చేయించడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి వుంది. ***

Mr. Speaker:- I don't allow all these things.... I don't allow.....

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- అదేవిధంగా రాజ్యాంగానికి అతీతంగా, హత్య జరిగిన తరువాత శవాన్ని ఊరేగింపుగా గవర్నరు వద్దకు తీసుకువెళ్లారు. ***

***Expunged as ordered by the Chair.

Mr. Speaker:- I don't allow anything.....

శ్రీ టి· జీవన్‌రెడ్డి:- శాసనసభా గౌరవాన్ని భంగం కలిగించినందుకు వారు ఈ సభకు క్షమాపణ చెప్పాలి·

మిస్టర్ స్పీకర్:- నేను దానిమీద రూలింగు యిచ్చాను· ఈ సభ విజ్ఞతకు వదలి వేశానని·

(అంతరాయం)

శ్రీ టి· జీవన్‌రెడ్డి:- సభ గౌరవాన్ని కాపాడాలి· వారిపై చర్య తీసుకోవాలి·

మిస్టర్ స్పీకర్:- మీరు చెప్పిందే చెప్పి టైము తీసుకోవద్దు· You cannot dictate..... Nobody can dictate..... I have already given a ruling on it.....

శ్రీ పి· నాగేశ్వరరావు:- ఇంత వరకు మనందరం ఆవేదన చెందే విషయం మీద చర్చ ప్రారంభించకుండా డ్రిలేటరీ టేక్‌టిక్స్ వారు అవలంభిస్తున్నారు· సభ నడవటం ఎవరికి యిష్టం లేదని మీరన్నారు· మేము ఒబీడియంట్‌గా వున్నాం·

Mr. Speaker:- There are exceptions for it.....

శ్రీ పి· నాగేశ్వరరావు:- ఇందులో మా వల్ల పొరబాట్లు జరిగితే విచారం వ్యక్తం చేస్తాం· వారిని కూడా (ట్రెజరీ బెంచీల వైపు చూపిస్తూ) వ్యక్తం చేయమనండి· మాకు డిస్కషను కావాలి· మాకు సెషన్సు కావాలి· మీరు 304 అనుమతిస్తానన్నారు· తర్వాత వేరే అంశం వచ్చింది· జీరో అవర్ తర్వాత బిల్సు అన్నారు· క్షమాపణ అన్నారు· వారేదైనా చెప్పవచ్చును·

శ్రీ టి· జీవన్‌రెడ్డి:- సభా గౌరవం అక్కర లేదా?

Sri P. Nageswara Rao:- We know what you are doing here and what you are doing there. Your Chief Minister also knows it. Don't come in the way..... డైలీ పత్రికలలో చాలా వార్తలు వస్తున్నాయి నేను వాటిల్లోకి వెళ్లడం లేదు· అనవసరమైన ఆవేదనకు గురి అవుతున్నాం· డైరెక్టుగా చర్చలోకి వెడదాం·

మిస్టర్ స్పీకర్:- అటువంటివి ఎవరన్నా రికార్డుల్లోకి పోవు·

శ్రీ పి. నాగేశ్వరరావు:- లోటుపాట్లు ఏమి జరిగాయో చెప్పదలచుకున్నాను. ఈ 304 తీసుకుని వెంటనే డిస్కషన్ చేస్తే సభకు హుందాగా వుంటుంది. ముఖ్యమంత్రిగారికి హుందాగా వుంటుందని విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- ఓంకార్‌గారిని మాట్లాడనివ్వండి. ఆయన కూడా సభ్యుడే.

శ్రీ ఎం. ఓంకార్:- అధ్యక్షా, నా విజ్ఞప్తి ఏమిటంటే సమస్య మరింత జటిలం చేయబడుతోంది. వాతావరణం కూడా జటిలం అవుతోంది. కలుషితం అవుతోంది. దయచేసి, వారికి, ప్రత్యేకించి ముఖ్యమంత్రిగారికి, పాలకపక్షం వారికి నా విజ్ఞప్తి ఏమిటంటే ఏ సమస్యకు ఆ సమస్యను విడిగా చర్చించవచ్చును. నాకు అభ్యంతరం లేదు. ఎవరి అభి ప్రాయం వారు వెలిబుచ్చవచ్చు. ఇప్పుడు 304 చర్చ రాకుండా ఆపివేయడం మంచిది కాదు. దానిని చర్చకు తీసుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- మీరు మా మీద ఒక కామెంట్ చేశారు. నాకు అవకాశం యివ్వండి.

మిస్టర్ స్పీకర్:- మూడుసార్లు యిచ్చాను. ఒకసారి కాదు.

శ్రీ నన్నపనేని రాజకుమారి (వినుకొండ):- స్పీకర్ సార్. మామూలుగా చీఫ్ విప్ అయినంత మాత్రాన సభలో ఏది జరుగుతున్నా నోరు మూసుకుని కూర్చునే వ్యక్తిని కాను
11.50 ఉ. నేను. కొన్ని విషయాలలో రూల్స్‌లో చీఫ్ విప్ మాట్లాడవద్దని ఎక్కడా లేదు. దయచేసి స్పీకర్ సార్.....

మిస్టర్ స్పీకర్:- మిమ్ములను మాట్లాడవద్దని అనడం లేదు. ప్రొసీజర్ ప్రకారం ఎవరిని మాట్లాడనివ్వాలో లిస్టు ఉంటుంది. ఆ ప్రకారం మనం పోవడం లేదు.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:- నిన్నటి నుండి ఈరోజు వరకు జరిగింది అందరూ చూస్తున్నారు. శివారెడ్డిగారి సంతాపసభ తీర్మానం జరగనీయకుండా చేసింది ఎవరు? తరువాత మీ మైక్‌ను విరగగొట్టింది, మీ దిష్టి బొమ్మను తగులబెట్టింది ఎవరు? తరువాత మీ పోడియం మీద నుంచోని అపోజిషన్ లీడర్ మాట్లాడితే, వాళ్ళందరూ వుండి సభ నడిపితే దానిని గురించి అపోజిషన్ లీడర్స్ ఒక్కమాట కూడా మాట్లాడలేదు. మీ మైక్ విరగగొట్టిన దానికి ఒక్కరు ప్రశ్నించలేదు. అన్నింటినీ మించి విద్యాసాగరరావుగారి దగ్గర నుండి అపోజిషన్ లీడర్స్ నుండి ఎన్నిసార్లు రిపీట్ చేశారు? మీరు రూలింగ్ ఇచ్చారు, అయినా గవర్నమెంట్ పాటించలేదని అన్నారు. మీరు రూలింగ్ యిస్తే గవర్నమెంట్ పాటించిందో లేదో నాకు తెలియదు. పేపర్లో మేము చూసింది ఏమిటంటే, కళా వెంకటరావుగారిని, ఫార్మర్ డెప్యూటీ స్పీకర్ సూర్యనారాయణరాజుగారిని వదలివేశారు. ఆయన కార్లో వారు వెళ్ళినప్పటికీ, కావాలని సెక్యూరిటీ వదలివేశారు. కావాలని తన ప్రాణానికి ముప్పు తెచ్చుకున్నారు అని చెప్పారు. ఎందుకు ఇవన్నీ మాట్లాడరు? మీరు రూలింగ్ ఇచ్చారు. హోం మినిస్టరు ఒప్పుకున్నారు. కానీ అధ్యక్షా, సెక్యూరిటీ వదలివెళ్ళిన కారణాన్ని ఒప్పుకుంటారా?

అన్యాయం అంటున్నారు, అక్రమం అంటున్నారు, సభలో అగౌరవపరిచారని క్షమాపణ చెప్పము అంటున్నారు. ఈవిధంగా అగౌరవపరచిన తరువాత, ప్రతిపక్ష నాయకుడు గానీ, ఎవరయినా గానీ, ఈ సభ ముందు, తరువాత బయట జరిగినవి, ఈ సభా [illegible] ముందు తరువాత బిల్స్. ఈ సభ మీద గౌరవం ఉన్నట్లయితే, అధ్యక్షా, [illegible] సంతాప తీర్మానం ప్రవేశపెట్టాం. అందరం మౌనంగా వున్నాం. అది జరిగింది. అది జరగనివ్వకపోతే వాళ్ల తప్పు. కాబట్టి క్షమాపణ చెప్పేవరకు ఈ సభ నుండి కదిలేది లేదు. క్షమాపణ చెప్పవలసినదే. క్షమాపణ చెప్పిన తరువాతే సభ నడపవలసిందిగా మిమ్ములను కోరుకుంటున్నాను. గౌరవనీయులైన ప్రతిపక్ష నాయకులను కూడా [illegible] గిందో మాట్లాడమనండి. మేము మాట్లాడుతాము. క్షమాపణ ముఖ్యం. ప్రజా ప్రతినిధులుగా ఈ సభా గౌరవం కాపాడవలసిన అవసరం మనకుంది.

ఇంకొకటి, చంద్రబాబునాయుడుగారు మాట్లాడుతూ, ***

మిస్టర్ స్పీకర్:- అది రికార్డులోకి పోలేదు.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:- రికార్డు నుండి తొలగించినంత మాత్రాన లాభం లేదు.

Mr. Speaker:- This will not go to the record.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, ఇందాక ఈ సభలో చర్చించేందుకు [illegible] ఆసక్తి ఉన్నవాళ్ళు లేరని అన్నారు.

మిస్టర్ స్పీకర్:- ఉన్నవాళ్లకు ఎగ్జంప్షన్. ఉన్నవాళ్ళు వున్నారు. లేనివాళ్ళు వున్నారు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- సమస్య చాలా తీవ్రమయింది. మేము విజ్ఞప్తి చేసేది ఏమిటంటే, దీనికి ఒక టైమ్ పెట్టండి. టైమ్ ప్రకారం చర్చిద్దాము. దానితోపాటు అర్ధ రాత్రి అయినా ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లులు చర్చించడానికి సిద్ధంగా వున్నామని మనవి చేస్తున్నాను. ఇప్పటికయినా నా విజ్ఞప్తి ఏమిటంటే, 304 నేను ఇచ్చాను దానికి టైము పెట్టండి. టైమ్ ప్రకారం చేయండి. ఇంకొక విషయం ఏమిటంటే, పాలకపక్షంలో వున్న వాళ్ళు చాలా సహనంతో, సంయమనంతో వ్యవహరించవలసి ఉన్నది. స్పీకర్‌స్థానం అగౌరవ పరచాలని మాకు లేదు. పోయినసారి కూడా మేము దానిని సర్వసమ్మతంగా ఖండించాము. చీఫ్ విప్ అని మర్చిపోయి మొత్తం తానే అనుకుంటూ వంటికాలి మీద లేచే వ్యక్తి. ఏ రక మయిన సభలో మనకు అర్థం కావాలి. సమస్య తీవ్రతను బట్టి అన్నీ చర్చించాలి. శివా రెడ్డిగారు గన్‌మ్యాన్ లేకుండా ఎందుకు పోయారో అన్నీ చర్చించాలి. మేము చర్చించ వద్దని అనడం లేదు. 304 తమరు తీసుకోండి. తీసుకొని చర్చించిన తరువాత టైమ్ పెట్టండి. అర్ధరాత్రి అయినా సరే ప్రభుత్వ బిల్లులు చర్చించడానికి సిద్ధంగా వున్నామనే

***Expunged as ordered by the Chair.

మరొకసారి తమ ద్వారా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసు కుంటున్నాను.

శ్రీ కె. ప్రభాకరరావు:- అధ్యక్షా, తమ ద్వారా సభకు నేను వినయపూర్వకంగా మనవి చేసుకుంటున్నాను. ఈ శాసనసభలో నేను అడుగుపెట్టి 25 సంవత్సరాలు అయింది. కానీ నిన్న జరిగిన దుర్ఘటన ఈ 25 సంవత్సరాల శాసనసభ చరిత్రలో ఎప్పుడూ వినలేదు.

(అంతరాయం)

I stand for the value based politics.

(Repeated Interruptions)

Sri K. Prabhakara Rao:- Let me submit, please. Let me submit. I have got every right.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- మీరు మాట్లాడరు. మాట్లాడేవారిని మాట్లాడనివ్వండి.

Sri K. Prabhakar Rao:- Let me submit. అధ్యక్షా... అధ్యక్షా... సభావేదిక పైకి ఒక శాసనసభ్యుడు వెళ్ళి చాలా అగౌరవంగా.....

శ్రీ కె. విద్యాధరరావు:- పాలకపక్ష సభ్యుల నుండి ఎటువంటి వైఖరి ఉందో అంద రికీ తెలుసు. చెప్పులు వేశారు. ఆ సంస్కృతి మీది కాదా?

శ్రీ కె. ప్రభాకరరావు:- నిన్న శాసనసభలో చాలా బాధాకరమైన, మనసు నొప్పి కలిగించే విషయం, స్పీకర్ పోడియం వద్దకు వచ్చి స్పీకర్ మైక్ విరగగొట్టడం. ఇది వరకు చరిత్రలో ఎప్పుడూ జరగలేదు. ఇందుకు ఒక గౌరవసభ్యుడు చెప్పినట్లు స్పీకర్‌గారి మైకు విరగగొట్టడం అంటే స్పీకర్‌గారి పీక నొక్కడమే అవుతుంది. ఇది కాకుండా, స్పీకర్ గారు సభలోకి వచ్చేముందు మనకు తెలియజేసే బెల్ యొక్క వైర్ సభ ప్రారంభం కాకుం డానే ప్లాన్డ్‌గా ఆ బెల్‌కు కనెక్టు చేయబడిన వైర్‌ను కట్ చేయడం జరిగింది. స్పీకర్‌గారు వచ్చేటప్పుడు ఎనౌన్స్‌మెంట్ చేయడానికి బెల్ లేక డెప్యూటీ సెక్రటరీగారే ఎనౌన్స్ చేయడం జరిగింది. స్పీకర్‌గారి మైక్ విరవడం ఎప్పుడూ జరగలేదు. స్పీకర్‌గారి పోడియం వద్దకు నల్లజెండాలు ధరించి వెళ్ళడం ఎప్పుడూ జరగలేదు. అధ్యక్షా, ఒక చట్టాన్ని చేసే సభ్యులు, లా మేకర్స్ వారే లా బ్రేకర్స్‌గా ప్రవర్తించడం..... దయచేసి వినండి.

(అంతరాయం)

Please bear with me. I have got every right. Let me tell. నేను నిన్న మొన్న వచ్చిన రాజకీయవేత్తను కాను. 25 సంవత్సరాల క్రితం వచ్చినవాడిని. 25 సంవత్సరాల నుండీ శాసనసభలో కూర్చున్నవాడిని. నేను వీచిన గాలికి వచ్చిన వాడిని కాను. I stand for the value - based politics. Please hear me. అధ్యక్షా, ఒక గౌరవ ప్రతిపక్ష నాయకుడు, సభను మీరు ఎడ్జర్న్ చేసిన తరువాత హౌస్‌లో నిలబడి సభ పెట్టే హక్కు ఎవరికీగానీ లేదు. తమరు ఇక్కడ వున్నప్పుడు మేము ఏదన్నా మాట్లాడదలచుకుంటే మాట్లాడవచ్చు తమరి పర్మిషన్‌తో. సభ ఎడ్జర్న్ చేసిన తరువాత ప్రతిపక్ష నాయకుడు ఇక్కడి వాళ్ళతో మీటింగ్ కండక్ట్ చేయడం సభా సంప్రదాయాలకు విరుద్ధం. ఇక సామాన్యుడు మన గురించి ఏమని ఆలోచిస్తాడు? నిన్న ఎవరయితే మీ పోడియం వద్ద మైక్ విరగగొట్టారో, ఆ వ్యక్తులపైన తమరు సరైన క్రమశిక్షణా చర్య తీసుకోవాలని తమను కోరుతున్నాను. సామాన్య ప్రజలు ఇటువంటి సంఘటనలు చూచిన తరువాత ఎవరయితే చట్టాన్ని వ్యతిరేకించారో వారిపైన చర్య తీసుకోకపోతే చర్య తీసుకోలేదనే మాట మనకు దక్కుతుందని మనవిచేస్తున్నాను. ఇంకో విషయం మనవి చేస్తున్నాను. ఇంత క్రితం సభా నాయకుడు ఖచ్చితంగా జరిగిన పొరబాటుకు క్షమాపణ చెప్పాలని కోరడం జరిగింది. దానికి సరైన సమాధానం రావాలి. సభానాయకుడు చెప్పిన విషయానికి సమాధానం రావాలి. సమాధానం రాకపోతే, నాకు అనుమతి యిస్తే రిజల్యూషన్ మూవ్ చేస్తాను. మూవ్ చేయమంటారా?

మిస్టర్ స్పీకర్:- చేయండి.

(అంతరాయం)

## తీర్మానము

### తెలుగుదేశం పార్టీ గౌ. సభ్యులు శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు, శ్రీ టి. సీతారాంగార్ల సస్పెన్షన్ గురించి

శ్రీ కె. ప్రభాకరరావు:- అధ్యక్షా, నేను ఈ క్రింది విధంగా ప్రతిపాదిస్తున్నాను. "నిన్నటి రోజున స్పీకర్ పోడియం మీదకు దూకి, స్పీకర్‌గారిని ఘెరావ్ చేయడమే కాకుండా, గౌరవసభ్యులు శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు, శ్రీ టి. సీతారాం స్పీకర్‌గారి మైక్ విరగగొట్టి సభలో స్పీకర్‌గారిని, సభను అవమానపరిచారు కాబట్టి, ఈ ఇద్దరు సభ్యులను ఆరు మాసాలపాటు ఏ కార్యక్రమాలలోనూ పాల్గొనకుండా సస్పెండ్ చేయాలని మనవిచేస్తున్నాను".

మిస్టర్ స్పీకర్:- ప్రతిపాదింపబడింది. 12. మ.

(గౌరవ ప్రతిపక్ష సభ్యుల నుంచి అభ్యంతరం)

మిస్టర్ స్పీకర్:- (ప్రతిపక్ష సభ్యుల వైపు చూస్తూ) మీరు మాట్లాడేది ఏదీ నాకు వినిపించడం లేదు. ఇంక నేనేమి చెప్పను? రిజల్యూషన్ మూవ్ చేశారు.

శ్రీ కె. విద్యాధరరావు:- మొన్న ప్రజా ప్రతినిధిని ఖూనీ చేశారు, ఇప్పుడు ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, వారు రిజల్యూషన్ మూవ్ చేశారు. వారు మూవ్ చేసేముందు పాయింట్ ఆఫ్ ఆర్డర్ అంటే అవకాశం ఇచ్చారు. పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను అవకాశంగా తీసుకుని వేల్యూ బేస్డ్ పాలిటిక్స్ గురించి మాకు అందరికీ చెప్పారు.....

శ్రీ కె. ప్రభాకరరావు:- నేను పాయింట్ ఆఫ్ ఆర్డర్ అడగలేదు. It is not point of order Sir.

Sri Ch. Vidyasagara Rao:- He has not requested for permission to move. మీరు పర్మిషన్ ఇచ్చారు. కాని, రిజల్యూషన్ మూవ్ చేయడానికి మాత్రం మీరు పర్మిషన్ ఇవ్వలేదు. మన ముందున్న అంశాలు ఏమిటంటే, క్షమాపణ అంశాన్ని మొదట తీసుకోవాలి. రెండోది 304 మీద శివారెడ్డిగారి హత్యకు సంబంధించి ఇచ్చిన నోటీసు మీద చర్చించడం. ఈ రెండు అంశాలు మీ ముందు ఉన్నాయి. ఈ రెండు అంశాలతో పాటు 3, 4, అంటూ ఇంకా అనేక అంశాలు తీసుకుంటూ పోతే ఇది అపహాస్యం అవుతుంది. అంతేకాక, 6 మాసాలపాటు ఇద్దరు సభ్యుల సస్పెన్షన్. 6 మాసాలపాటు కాక పోతే, వచ్చే ఎన్నికల వరకు మీరు సస్పెండ్ చేయండి. అధికారంలో ఉన్న మీ కాంగ్రెసు పార్టీ You are signing your own death warrant. మీరు ఆరు మాసాలపాటు ఇద్దరు సభ్యులను ప్రొవొకేటింగ్‌గా సస్పెండ్ చేస్తే, అది ఏమైనా హుందాతనంగా ఉంటుందా? తోటి శాసనసభ్యుడు చనిపోయి, బాధను వ్యక్తం చేస్తూ, దానిమీద చర్చ జరపాలని మిమ్మల్ని మేము ప్రాధేయపడితే, మీరు గంటల తరబడి మమ్మల్ని ఒర్లించి, ఒర్లించి, ఇద్దరు సభ్యులను 6 మాసాలపాటు సస్పెండ్ చేస్తున్నామని రిజల్యూషన్ మూవ్ చేయడం.....

శ్రీ కె విజయభాస్కరరెడ్డి:- ఈ సమావేశం అయ్యేంతవరకు.....

(అంతరాయం)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, మీ ద్వారా ముఖ్యమంత్రిగారు స్పందించి నందుకు నేను వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. దానిలో ఉన్న గ్రావిటీ ఆఫ్ ది

సిట్యుయేషన్‌ను వారు అర్థం చేసుకున్నారు. మీరు కూడా ఒక నిర్ణయం ప్రకటించండి. గంటల దరబడి మమ్మల్ని ఒర్లించి, ఒర్లించి..... ఎందుకంటే మాకు మైకులు రావు. మీరు ద్విజులు. మీకు ఎంతసేపైనా మాట్లాడే అవకాశం ఉంది. మీరు ఈ రెండు నిర్ణయాలలో ఏదో ఒకటి తేల్చి చెప్పండి. 304 మీద చర్చకు అనుమతిస్తారా? మీరు రెండవది నిర్ణయించి సభా కార్యక్రమాలను ప్రారంభించవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- వారు రిజల్యూషన్ మూవ్ చేస్తామన్నారు, మూవ్ చేశారు. ఇంక దానిమీద యాక్షన్.....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, ఆ రిజల్యూషన్ విత్‌డ్రా చేసుకోమని మీ ద్వారా ముఖ్యమంత్రిగారికి మనవి చేసుకొంటున్నాను. ఈ రెండింటిలో ఏదో ఒక నిర్ణయం తీసుకోండి. ఏదైనా బాధాకరమైన విషయం జరిగితే నేను దానిని ఖండిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్.- (శ్రీ కె. ప్రభాకరరావు వైపు చూస్తూ) రిజల్యూషన్ విత్‌డ్రా చేసుకోమని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

శ్రీ కె. ప్రభాకరరావు:- ముఖ్యమంత్రిగారు చెప్పారు, సెషన్ అయ్యేదాకా అని.

Mr. Speaker:- Resolution moved. నేను మీ విజ్ఞప్తి గురించి అడిగాను I have asked them.

(అంతరాయం)

ఏ రిజల్యూషన్ తీసుకున్నా అది మార్చాలి అంటే, అలా ఎక్కడా రూల్ లేదు. విద్యాసాగరరావు గారూ, ఓంకార్‌గారూ విజ్ఞప్తి చేశారు, వారి విజ్ఞప్తి మేము వినడం లేదని మీరు అన్నారు. దానికి ఏమి చేస్తాము?

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఎవరినైనా చంపినా, చంపిన వాడికి, చంపిన తరువాత నేచురల్ జస్టిస్ - అవునా, కాదా అని వెరిఫై చేస్తారు. అట్లాగే, ఉరిశిక్ష వేసే ముందు కూడా ఆఖరి కోరిక అడుగుతారు. రిజల్యూషన్ మూవ్ చేశారు కదా, కనీసం ఆ ఇద్దరు మెంబర్లను అడగండి. నేచురల్ జస్టిస్ లేకుండా రిజల్యూషన్ ఏమిటి?

మిస్టర్ స్పీకర్:- ఓంకార్‌గారు విత్‌డ్రా చేసుకుంటారా అంటే, నేను అడిగాను....

శ్రీ పి. నాగేశ్వరరావు.- మాకు ఇక్కడ చర్చలో ఉన్న అంశం కాక వేరే డైవర్షన్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఈ హౌజ్‌ను నడపాలని ప్రభుత్వ పక్షానికి ఆసక్తి ఉంటే రిజల్యూషన్ విత్‌డ్రా చేసుకోవాలి. లెటజ్ డిస్కస్ దిస్ ఇష్యూ.

శ్రీ ఎన్. యతిరాజారావు:- అధ్యక్షా,.....

మిస్టర్ స్పీకర్:- మళ్లీ అందరూ మొదలుపెడితే నేను రిజల్యూషన్ ఎట్లా తీసు కోవాలి? డెమాక్రసీ మొదటి నుంచీ అందరికీ ఉండాలి యతిరాజారావుగారూ. మీరు విజ్ఞప్తి చేసుకున్నది వారు మేము కాదు అంటే స్పీకర్ ఏమి చేస్తాడు? What the Speaker can do then? నేను అడిగాను. వారు విత్‌డ్రా చేసుకోవడం లేదు అన్నారు.

శ్రీ ఎన్. యతిరాజారావు:- అధ్యక్షా, వారు 25 సంవత్సరాల నుంచి ఉన్నాను అన్నారు.

మిస్టర్ స్పీకర్:- దానిమీద ఒద్దు. వారు రిజల్యూషన్ విత్‌డ్రా చేసుకోమంటున్నారు.

శ్రీ ఎన్. యతిరాజారావు:- తీర్మానం గురించి నేను మాట్లాడడం లేదు. కాని, ఇటువంటి పరిస్థితి చాలా రోజుల నుంచి అసెంబ్లీలో ఉంది.. బహుశ, నేను వారికన్నా సీనియర్‌గా ఉన్నానని అనుకుంటున్నాను. అక్కడ, ఇక్కడ, ఉన్న కొందరు సభ్యుల కన్నా నేను సీనియర్ అనుకుంటున్నాను. కాకపోతే సబ్జెక్టు టు కరెక్షన్. మీరు వెరిఫై చేసు కోండి. కాని ఈనాటి ఇలాంటి పరిస్థితి ఎన్నడూ రాలేదు. స్పీకర్‌గారు అనుమతి ఇచ్చారు. వారు డైరెక్టు చేసిన తరువాత 24 గంటలలో మా సభ్యుడు హత్య చేయబడ్డాడు అని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- అది మళ్లీ అవసరం లేదు.

శ్రీ ఎన్. యతిరాజారావు:- నేను ఎవరినీ ఆపాదించలేదు. ఎవరినీ దోషులుగా చేయడం లేదు. దయచేసి వినండి. మీరు ఉదయం 11.45 గం.కు ఉత్తర్వులు ఇచ్చారు. డైరక్టు చేశారు. మరుసటి రోజు 11.45 గం. లోపల, అంటే, 24 గంటల లోపల హత్య చేయబడ్డాడు అంటే, అది ప్లాను కాదా?

మిస్టర్ స్పీకర్:- దానిమీద డిస్కషన్ వద్దు.

శ్రీ ఎన్. యతిరాజారావు:- నేను డిస్కస్ చేయడం లేదు. కాని ఇటువంటి పరిస్థితి ఏ సందర్భంలోనూ రాలేదు. ఎడ్జర్న్‌మెంట్ మోషన్ మీద చర్చించాము. చర్చించిన తరువాత ఇంకొక కార్యక్రమం తీసుకుంటాము. ప్రశ్నోత్తరాలు అయ్యాయి. జీరో అవర్ అయింది. దయచేసి 304 తీసుకుని సభా గౌరవం కాపాడమని మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- 304 తీసుకుంటాను, రిజల్యూషన్ అయిన తరువాత, రిజల్యూషన్ గురించి మాట్లాడండి.

శ్రీ ఎన్. యతిరాజారావు:- రిజల్యూషన్ గురించి కాదు. దాని గురించి మీరు ఏమి చేస్తారో, ప్లీజ్ డోన్ట్ బాదర్ అబౌట్ ఇట్. 6 మాసాలు కాకపోతే సంవత్సరం గాకా చెయ్యండి. మళ్ళీ తిరిగి అసెంబ్లీకి వచ్చిన తరువాతే మాట్లాడతాము. ఇది సరియైన పద్ధతి కాదు. ఇది ప్రజాస్వామ్యం కాదు. పార్లమెంటరీ డెమోక్రసీ కాదని మనవి చేసు కుంటున్నాను.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, పెద్దలు యతిరాజారావుగారు చెప్పినటువంటి మాట 12.10 లతో నేను కొన్నింటితో ఏకీభవిస్తున్నాను. ఇలాంటి సాంప్రదాయం మంచిదికాదని వారు మ. ఒక్కమాట అన్నారు. ఇలాంటి సాంప్రదాయం ఎవరూ కోరడం లేదు. దయచేసి వారిని ఒక్క సారి వెనుకకు తిరిగి చూచి పాత సంఘటనలను గుర్తు చేసుకోమని ప్రార్థిస్తున్నాను. ఇది వరలో కూడా దురదృష్టవశాత్తు ఈ సభలో సభ్యుడయినటువంటి మోహనరంగాను హత్య చేయడం జరిగింది.

(అంతరాయం)

మాట్లాడే హక్కు వారికేగానీ, నాకు లేదా? నాకు కూడా హక్కు ఉంది. యతిరాజారావుగారిని తమ ద్వారా కోరుతున్నాను. మోహనరంగా చనిపోయినప్పుడు ఇలాగే అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇస్తే వీరు అధికారంలో ఉన్నప్పుడు అలా చేసి ఉంటే, మేమూ మాట్లాడకుండా బిజినెస్ అంతా ప్రక్కన పెట్టి అడ్జర్న్‌మెంట్ మోషన్ అలా చేస్తాము. మీకొక సూత్రమూ, మాకొక సూత్రమా? ఈ ధర్మమూ, వేదాంతమూ, ఆ మాటలూ, ఆ సలహాలు అప్పుడు ఏమయ్యాయి? వీరు మంత్రిగా కూడా ఉంటే అప్పుడు ఇవి తోచలేదా?

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- ఈ రెజల్యూషన్‌కు నేను విత్‌డ్రా చేసుకోమని కోరినాను. ఓంకార్ గారు ఇది విత్‌డ్రా చేసుకోమని విజ్ఞప్తి చేశారు, చేసుకోము అని అన్నారు.

శ్రీ కె. విద్యాధరరావు:- మోహనరంగా హత్య గురించి సుదీర్ఘంగా గత శాసన సభలో చర్చించాము. బహుశా రోశయ్యగారికి గుర్తు లేదేమో. అప్పుడు ఆయన సభ్యులు కాదు. ఇప్పుడయినా చర్చించడానికి సిద్ధం.

శ్రీ కె. రోశయ్య:- అడ్జర్న్‌మెంట్ మోషన్ అలా చేశారా అని అడుగుతున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:- ఈనాడు మేము 304 నోటీస్ క్రింద అన్ని విషయాలు చర్చించడానికి మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇస్తే తమరు 304 అన్నారు. మేము అడ్జర్న్ మెంట్ మోషన్ ఇన్‌సిస్ట్ చేశాము. ఆ 304లో మోహనరంగా సతీమణి రత్నకుమారి సంతకం

కూడా ఉంది. అదే చర్చ కొనసాగించమని అడిగితే, ఆ చర్చకు బదులు ప్రజా ప్రతినిధి చని పోయారని మేము అంటూ ఉంటే ఈ చర్చకు బదులు దాన్ని డైల్యూట్ చేయాలనే ఉద్దేశ్యంతో ఈనాడు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే విధంగా, శాసనసభ్యులను బహిష్కరిస్తామని సభా నాయకులు ఒక మాట అంటున్నారు, అనుమతి లేకుండా శాసనసభ శాఖామాత్యులు ఒక మాట అంటున్నారు.

(అంతరాయం)

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం కాకపోతే మరొకటి ఏమిటి? మీరు ఆదేశాలు ఇస్తే, అదేశాలు పట్టించుకోకుండా హోమ్ మినిస్టర్ ఇక్కడే కూర్చుని మాట్లాడుతూ ఉంటే ఏమిటి ఆ సాంప్రదాయం? ఆనాడు హోమ్ మినిస్టర్ బాధ్యత వహించి రాజీనామా చేయడం జరిగింది. డి.జి.పి.ని, ఎస్.పి.ని ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. మా శాసనసభ్యుడి మీద ఆరోపణ వస్తే అందరికీ ఆదేశాలు ఇవ్వడం జరిగింది. మూడు రోజులలో అతను సరెండర్ అవ్వక పోతే సరెండర్ చేయడం జరిగింది. ఈనాడు చర్చకు అవకాశం లేకుండా.....

(అంతరాయం)

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:– చర్చకు మేము వ్యతిరేకం కాదు. చర్చ జరగవలసినదే. చర్చ జరగడానికి మేము సిద్ధమే, కానీ నిన్న జరిగిన సంఘటన మళ్ళీ జరగకూడదు, దానికి క్షమాపణ చెప్పాల్సినదే. లేకపోతే రెజల్యూషన్ తప్పదు.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– ముఖ్యమంత్రిగారు స్పందించినందుకు సంతోషం. గతము పునరావృత్తం కాకూడదు. మొత్తం చర్చ జరగనివ్వండి. మాకు అభ్యంతరం లేదు. చర్చ జరగాలనే నా అభిప్రాయం. ముఖ్యమంత్రిగారి దృష్టికి కొన్ని విషయాలు తేవాలి. ప్రభాకరరావుగారితోబాటు నేను సీనియర్‌ని కాను. ఇది రెండవ దశ. తమరూ సభలో ఉన్నారు. రోజుకు నాలుగు మైకులు విరిగాయి. ఒక్కరోజు అంతా కూర్చున్నవారు ఉన్నారు. అలా వద్దు. దయచేసి సభ అంతా హుందాతనంగా ఉండాలి. నేను మనవిచేసేదేమంటే ముఖ్యమంత్రిగారు స్పందించింది బాగా ఉంది. మొత్తం చర్చ జరగాలి, అంతా ప్రశాంతంగా జరగాలి. వేరు తొందరపడి మేము ఎక్కువ మంది ఉన్నాము, మాకు ఎక్కువ బలం ఉందని అప్రజాస్వామికంగా తీర్మానం మూవ్ చేయవద్దు అనీ, తీర్మానాన్ని పెట్టవద్దనీ మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:– ఇప్పుడు వారు చర్చ వద్దు అనడం లేదు. అది జరిగినందుకు క్షమాపణ చెబితే అయిపోతుంది అని అన్నారు.

(అంతరాయం)

Sri P. Ashoka Gajapathi Raju:- If he is given an opportunity, he will say.

మిస్టర్ స్పీకర్:- ముఖ్యమంత్రిగారు స్పందించి తప్పు చేసినవారు క్షమాపణ కోరితే చర్చకు పోవచ్చు అన్నారు. దానిలో తప్పు ఏమి ఉంది?

Sri P. Ashoka Gajapathi Raju:- Allow me to submit.

మిస్టర్ స్పీకర్:- నేను విచారం వ్యక్తం చేసేదాని గురించి అంటున్నాను. విచారం వ్యక్తం చేసేది ఉంటే చర్చకు పోవచ్చు, లేకపోతే లేదు.

Sri P. Ashoka Gajapathi Raju:- You called me, but you are not allowing me to speak. It is unfair.

(అంతరాయం)

Sri P. Ashoka Gajapathi Raju:- The Minister for Legislature Affairs moved a resolution, seeking to suspend two Members. But who are those two Members, we do not know. It is a summary sentence. They have not been asked to explain. While taking action even against a murderer, he is given opportunity to give his views. My request is, you take their views.

మిస్టర్ స్పీకర్:- పేర్లు చెప్పినారు.

(అంతరాయం)

ఇంకో సబ్జక్టుకు ఛాన్స్ తీసుకునేందుకు విచారం వ్యక్తం చేస్తున్నాము అనే మాట అనక పోతే ఎలా? స్పీకర్‌గారి మైక్ విరగ్గొట్టారు. విచారం వ్యక్తం చేస్తే తప్పా?

Sri P. Ashoka Gajapathi Raju:- I am submitting - is it wrong?

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- నేను సబ్జక్టుకు వస్తారనుకొన్నాను, రాలేదు. విచారం వ్యక్తం చేయకుంటే నేను రెజల్యూషన్ తీసుకోవలసి వస్తుంది. నేను 50 సార్లు పేర్లు చెప్పాను.

మీరు వినకపోతే ఎలా? నేను టైమ్ ఇస్తాను. విచారం వ్యక్తం చేయకుంటే రెజల్యూషన్ తీసుకోవలసి వస్తుంది.

12-20 మ. శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- ఇదే సభలో మా శాసనసభ్యుడు వినండి సార్. ఇది ఎందుకు జరిగిందో మేము చెప్పాలి కదా, 6వ తేదీనాడు శ్రీ శివారెడ్డిగారు నన్ను చంప బోతున్నారు నాకు రక్షణ కల్పించండి అంటే కూడా.....

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ టేక్ యువర్ సీట్స్.....

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- మేము శాసనసభకు వస్తూ ఉంటే శాసనసభ మెయిన్ గేటు వద్ద నన్ను మా శాసనసభ్యులను కొట్టడం జరిగింది. మీకు అంతా తెలుసు.....

మిస్టర్ స్పీకర్:- నేను దాని గురించి అనడం లేదు, స్పీకర్ మైకు దగ్గరకు వచ్చి విరగ్గొట్టి విచారం చేస్తాం అనడం మంచిగా లేదు.....

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- మా శాసనసభ్యుడు చనిపోతే..... విచారం వ్యక్తం చేస్తున్నప్పుడు.....

మిస్టర్ స్పీకర్:- విచారం వ్యక్తము చేసేందుకు, క్షమాపణ చెప్పడానికి వేశాను.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- మేము చెప్పేది వినండి సార్.

మిస్టర్ స్పీకర్:- శివారెడ్డి హత్య మీద మీరు డిస్కస్ చేయవచ్చు. మీరు విచారం వ్యక్తం చేశామంటే సరిపోతుంది.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- ***

మిస్టర్ స్పీకర్:- ఇది రికార్డులలోకి పోదు.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- ***

మిస్టర్ స్పీకర్:- దిస్ విల్ నాట్ గో ఇన్ టు ది రికార్డ్స్.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- ***

---

***Expunged as ordered by the Chair.

మిస్టర్ స్పీకర్:- ఇట్ విల్ నాట్ గో ఇంటు రికార్డ్స్..... ఐ యామ్ నాట్ హియరింగ్.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ముఖ్యమంత్రిగారు కానీ, తోటి శాసనసభ్యులు నిన్న జరిగిన సంఘటన పైన సభ్యులు క్షమాపణ చెప్పమంటున్నారు. అయినప్పటికి మీరు స్పీకర్గా ఆదేశించారు. విచారం వ్యక్తపరిస్తే సరిపోతుందని, వెంటనే శివారెడ్డి హత్య మీద చర్చ కొనసాగించవచ్చని రూలింగ్ ఇచ్చిన తరువాత నేను మీ ద్వారా గౌరవ ప్రతిపక్ష నాయకులైన శ్రీ ఎన్.టి. రామారావుగారిని కోరుతున్నాను. కనీసం విచారాన్ని వ్యక్తపరిస్తే ఈ విషయం ముగుస్తుంది. వెంటనే రెండవ విషయానికి పోవచ్చునని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ జె.కె. రెడ్డి (నెల్లూరు):- నిన్న జరిగిన సంఘటనలో మీరు కూడా సాక్షులు. మీ భద్రతకు ఈ సభలో ముప్పు ఏర్పడుతున్న సమయం ఆసన్నమయ్యింది. మరి దాని గురించి మీరు ఏమి చర్యలు తీసుకొంటున్నారు? మీ భద్రత గురించి ఈనాడు మేము ఆలోచించే పరిస్థితి వచ్చింది? దాని గురించి మీ చుట్టూ ఒక రక్షణ కవచం ఏర్పరచుకుంటున్నారా? అలాగే శివారెడ్డి హత్య గురించి 304 క్రింద చర్చ జరగాలి. దీంట్లో ఎవరు కారకులో బయటకు రావాలని కోరుకొంటున్నాను.

مدعی لاکھ برا چاہے تو کیا ہوتا ہے
وہی ہوتا ہے جو منظور خدا ہوتا ہے

శ్రీ ఎన్.టి. రామారావు:- అధ్యక్షా, గౌరవ సభ్యుడు ప్రాణాలు కోల్పోయాడు. ఏ విధంగా కోల్పోయాడో చెప్పడం లేదు. వారి సానుభూతి తీర్మానం మేము అందజేస్తుంటే ఏ విధంగా పర్మిషన్ లేకుండా ఆ సందేశాన్ని వారి ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు. ఏ విధంగా మేమందరం నిరాశపడ్డామో అదే విధంగా సభ్యులందరూ సానుభూతి చెప్పడానికి వచ్చాము. కనీసం ఆ చనిపోయిన వారి భార్యకి, కుటుంబ సభ్యులకు సానుభూతి చెప్పకుండా చేశారు. ఈ విధానాన్ని హర్షించకూడదు. ***

మిస్టర్ స్పీకర్:- దట్ విల్ నాట్ బి కమ్ ఇన్ టు రికార్డ్.

శ్రీ ఎన్.టి. రామరావు:- వారు చచ్చిన వాడి భార్యకు వారి కుటుంబ సభ్యులకు విచారం వ్యక్తం చేయాలి కానీ.....

మిస్టర్ స్పీకర్:- విచారం, మైకులు విరగ్గొట్టడం అంటే మరి మీరు ఎక్కడికో పోయినారు.

***Expunged as ordered by the Chair.

شری ابراهیم بن عبداللہ مسقطی :۔ عالی جناب اسپیکر صاحب ۔ تین گھنٹہ کا وقت خراب ہوگیا ہے ۔

مسٹر اسپیکر :۔ اتنا ٹائم دیا گیا ہے اسکے باوجود ۔۔۔۔

شری ابراهیم بن عبداللہ مسقطی :۔ میری گذارش یہ ہے کہ وہ اب معافی چاہنے والے ہیں ۔

مسٹر اسپیکر :۔ وہ ابھی تیار نہیں ہوئے ہیں ۔

شری ابراهیم بن عبداللہ مسقطی :۔ اقلیتوں کے تعلق سے کوئی بات نہیں کر رہے ہیں ۔ تین گھنٹے برباد ہوگئے ہیں ۔ پورے اسمبلی کا وقت ضائع کر دیئے ہیں ۔ اس ایوان میں ادھر سے ادھر صرف ایک دوسرے پر کیچڑ اچھال لے رہے ہیں ۔ اقلیتوں کے مسائل کے تعلق سے بات کرنا ہے ۔ ابھی وہ دو ممبرس معافی چاہنے والے ہیں ۔

مسٹر اسپیکر :۔ چیف منسٹر صاحب بھی کہے ہیں کہ متعلقہ ممبرس معافی چاہیں ۔

شری ابراهیم بن عبداللہ مسقطی :۔ این ٹی راما راؤ صاحب سے میں گذارش کرتا ہوں کہ وہ اس ایوان کا وقت خراب کئے بغیر متعلقہ ممبرس کو معافی چاہنے کیلئے کہیں ضرور شیوا ریڈی صاحب کے قتل کے اوپر بات کرینگے لیکن اسکے ساتھ ساتھ اقلیتوں کے مسائل کے تعلق سے بات کرنا ہے ۔

مسٹر اسپیکر :۔ ایک منٹ ہوگیا ہے ۔

شری ابراهیم بن عبداللہ مسقطی :۔ این ٹی آر صاحب سے گذارش کرتا ہوں کہ ایوان کا وقت ضائع ہونے نہ دیں ۔

శ్రీ ఎన్.టి. రామారావు:- అధ్యక్షా, వారు ఏమీ చేయకపోయినా మీరు సస్పెండు చేస్తే చేయండి కానీ మేము 304 మీద డిస్కస్ చేయాలి.

Mr. Speaker:- The question is:

The following Resolution, as amended is before the House:

"నిన్నటి రోజున స్పీకర్ పోడియం మీదకు దూకి, స్పీకర్‌గారిని ఘెరావ్ చేయడమే కాకుండా, గౌరవ సభ్యులు శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు, శ్రీ టి. సీతారాం, స్పీకర్ గారి మైక్ విరగగొట్టి సభలో స్పీకర్‌గారిని, సభను అవమానపరిచారు కాబట్టి ఈ ఇద్దరు సభ్యులను ఈ శాసనసభా సమావేశాలు ముగిసే వరకు ఏ కార్యక్రమాలలోనూ పాల్గొనకుండా సస్పెండ్ చేయాలని మనవిచేస్తున్నాను".

(Pause)

The motion was adopted and the Resolution was passed.

(At this stage the M.L.As. placed under suspension retired from the Hall)

(Interruptions)

మిస్టర్ స్పీకర్:– నేను మెంబర్స్‌ని రిక్వెస్టు చేస్తున్నాను· దయచేసి ఈ విషయం యింక ఆపివేయండి· విత్‌డ్రా చేయండి· అగ్చెన్ ఐ యామ్ అడ్వైజింగ్ ది మ· మెంబర్స్·····  12·3

(Interruptions)

ఒకసారి చెప్పిన తరువాత మీరు యిలా చేయడం బాగుండదు· నేను 304 తీసుకుంటున్నాను· ఒక విషయం మనం కూడా ఆలోచించాలి· బిజినెస్ పూర్తి చేసుకోవాలంటే దీనిని యిక పొడిగించకండి·

శ్రీ జె·సి· దివాకరరెడ్డి:– అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఇందాక ఏమి చెప్పారంటే మీ ఆబ్సెన్స్‌లో ఈ హౌస్ వాయిదా వేయబడిన తరువాత ప్రతిపక్షాల వారు 'మీటింగు పెట్టు కున్నారండీ· దానికి వారు క్షమాపణ చెప్పాలి· అలా చెప్పాలన్నాం తప్ప మరోటి కాదు· అది లేకుండా·····

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– నేను ఈ మోషన్‌ను మూవ్ చేస్తున్నాను· ఐ యామ్ నాట్ అల వింగ్ ఎనీ బడీ·

(అంతరాయం)

దీని తరువాత టైమ్ ఫిక్స్ చేయాలని అన్నారు· అది ఎన్ని గంటల వరకు అన్నది కాదు· మొత్తం మన బిజినెస్ పూర్తి అయ్యేవరకు వుంటామని అన్నందుకు అభినందిస్తున్నాను· బిల్స్ పూర్తిగా అయ్యేంతవరకూ చర్చలలో మీరు పాల్గొనవలసిందిగా మరోసారి ఈ విషయాన్ని తీసుకోవద్దని అడ్వైజ్ చేస్తున్నాను·

شری ابراہیم بن عبداللہ مسقطی :۔ اقلیتوں کے مسائل کے تعلق سے بحث کرتا ہے ۔

మిస్టర్ స్పీకర్:– ఎవ్వైర్ బిజినెస్·

## సభా సమక్షములో వుంచిన పత్రములు

Mr. Speaker:- Papers are deemed to have been laid.

## PAPERS LAID ON THE TABLE

re: Report of Justice Sri Y.V. Anjaneyulu, Commission of Inquiry.

Copy of the Report of Justice Sri Y.V. Anjaneyulu, Commission of Inquiry into the alleged procedural irregularities committee or estraneous considerations had a role in the grant of letters of intent for setting up of new Distilleries and Breweries in the State together with the Memorandum of action taken thereon, as required under sub-section (4) of Section 3 of the Commissions of Inquiry Act, 1952.

re: Report of Justice Sri G.Radhakrishna Rao, Commission of Inquiry.

Copy of the Report of Justice Sri G. Radhakrishna Rao, Commission of Inquiry into the Incident of police firing on 15-4-1992 on the processionists in connection with the celebrations of 'Mahavir Jayanthi' festival at Hyderabad together with the Memorandum of action taken thereon, as required under sub-section (4) of Section 3 of the Commissions of Inquiry Act, 1952.

re: 7th Annual Report of Andhra Pradesh State Housing Corporation Limited.

Copy of the 7th Annual Report of Andhra Pradesh State Housing Corporation Limited for the year 1985-86 as required under Section 619-A(3) of the Companies Act, 1956.

re: Notifications with which certain amendments are issued to the Hyderabad Municipal Corporations (Assessment of Property Tax) Rules 1990 etc.

Copy in each of the following notifications with which certain amendments are issued to the Hyderabad Municipal Corporations (Assessment of Property Tax) Rules, 1990 and the Andhra Pradesh Municipalities (Assessment of Taxes) Rules, 1990 as required under sub-section (4) of Section 326 of Andhra Pradesh Municipalities Act, 1965 and sub-section (3) of Section 585 of the Hyderabad Municipal Corporations Act, 1955.

| Sl. No. | G.O.Ms.No. & Date | Date of Publication in the Gazette |
|---|---|---|
| 1. | G.O.Ms.No. 374, M.A., 7-7-1992 | 15-7-1992 |
| 2. | Memo No. 282/TC-1-93-1, M.A., 10-3-1993 | 15-3-1993 |

| Sl. No. | G.O.Ms.No. & Date | Date of Publication in the Gazette |
|---|---|---|
| 3. | G.O.Ms.No. 375, M.A., 7-7-1992 | 15-7-1992 |
| 4. | G.O.Ms.No. 663, M.A., 28-11-1992 | 5-12-1992 |

re: Amendment to the Andhra Pradesh Professional Educational Institutions (Regulation of Admissions into under Graduate Professional Courses through common entrance test) Rules, 1989.

Copy of the Amendments to the Andhra Pradesh Professional Educational Institutions (Regulation of Admissions into under Graduate Professional Courses through Common Entrance Test) Rules, 1989 issued in G.O.Ms.No. 411, Education (Rules) dt. 16-12-1992 as required under Section 15 of the Andhra Pradesh Educational Institutions (Regulation of Admission and Prohibition of Capitation Fee) Act, 1983.

re: 14th Annual Report of the Andhra Pradesh Forest Development Corporation Limited for 1988-89.

Copy of the 14th Annual Report of Andhra Pradesh Forest Development Corporation Limited for the year 1988-89 in pursuance of Section 619-A of the Companies Act, 1956.

## ప్రభుత్వ బిల్లు

### 1993, ఆంధ్రప్రదేశ్ విద్యా (సవరణ) బిల్లు

Minister for Higher Education (Sri P. Rajam):- I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Education (Amendment) Bill, 1993."

Mr. Speaker:- Motion moved.

The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Education (Amendment) Bill, 1993."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

## రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము

### శ్రీ పి. శివారెడ్డి, ఎం.ఎల్.ఏ.గారి అమానుష హత్య మరియు తదుపరి జరిగిన విషయములను గూర్చి

శ్రీ ఎన్.టి. రామారావు:– అధ్యక్షా, ఆరోజున గవర్నరుగారిని పిలవడం జరిగింది. వారేమో యింత వరకూ మాకు ఏమీ సమాధానం చెప్పలేదు. కాబట్టి నేను ఈ ఉత్తరాన్ని ఈ రోజున ఢిల్లీకి పంపిస్తున్నాను రాష్ట్రపతిగారికి. అది, సభ వుండగా, సమావేశాలు జరుగుతూ వుండగా పంపుతున్నాను కాబట్టి మీకు కూడా ఒక ప్రతిని యిస్తున్నాను. మీకు తెలియకుండా పంపడం నాకు యిష్టం లేదు కనుక మీకు ప్రతిని యిస్తున్నాను. మా పార్టీ తరఫున చంద్రబాబునాయుడు మాట్లాడుతారు.

(ప్రతిని సభాపతికి అందజేశారు)

శ్రీ డి కె. సమరసింహారెడ్డి:– అధ్యక్షా, తమతో చిన్న మనవి. గౌరవ సభ్యులకు 304 డిస్కషన్ చేయమని ఆదేశించారు. అలాంటప్పుడు ఈ పరిస్థితిలో ఆయన తను ఎక్కడికో ఢిల్లీకి రాసిన ఉత్తరాన్ని ఇక్కడకు తీసుకువచ్చి మీకు యివ్వడం ఏమిటి? మీరు ఏ పద్ధతి ప్రకారం, ఏ రూల్ ప్రకారం తీసుకుంటున్నారు. అసలింతకీ ఆ ఉత్తరం వారు ప్రభుత్వానికి రాశారా? తమకు రాశారా? ఢిల్లీకో, లండన్‌వారికో, అమెరికావారికో రాసిన వాటిని మీరెందుకు తీసుకుంటారు? ఇవి ఏవీ రికార్డ్సులోకి పోకూడదు. ప్రభుత్వానికి సంబంధించి కొన్ని రూల్స్ వున్నాయి. వీటిని తిరిగి పంపివేయండి.

(అధ్యక్ష స్థానంలో శ్రీ టి. పురుషోత్తంరావు వున్నారు)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– వాట్ ఈజ్ దిస్?

ఛైర్మన్:– సమరసింహారెడ్డిగారూ నేను ఈ విషయంలో తరువాత రూలింగ్ ఇస్తాను. ఐ హేవ్ ఆల్ రెడీ గివెన్ మై రూలింగ్.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, ఈ రోజు నేనెంతో బాధతో మనందరి మధ్యలో ఎంతో చనువుగా మాట్లాడుతూ, హుందాగా తిరిగే వ్యక్తి అతి దారుణంగా చంప బడ్డ విషయాన్ని గూర్చి మాట్లాడుతున్నాను. ఇలాంటి దారుణం భారతదేశ చరిత్రలోనే మొట్టమొదటి సంఘటనగా నేను చెపుతున్నాను.

(అంతరాయం)

అయ్యా, అన్ని విషయాలూ చెపుతాను, తొందరపడకండి. ఇదే అసెంబ్లీలో 6వ తారీఖున కళ్ళనీళ్ళు పెట్టుకుని స్పీకరుగారిని అర్థించడం జరిగింది. నా ప్రాణానికి ముప్పు సంభవించబోతోంది. నన్ను చంపే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఎన్నో పర్యాయాలు

నాపై హత్యా ప్రయత్నాలు జరిగాయి. వీటికి ఈ హౌస్‌లో వున్న కన్సర్న్‌డ్ మినిస్టరే బాధ్యుడు. మీరు నాకు సెక్యూరిటీని ప్రొవైడ్ చేయండి అని అడిగితే ఆ రోజు మంత్రిగారు– ఎం.ఎల్.ఏ.లకు సెక్యూరిటీ ప్రొవైడ్ చేయాలని నార్మ్సులో లేదు. ఎక్కడైనా ఎక్స్‌ట్రీమిస్ట్స్ వల్ల బాధ వుండేవాళ్ళకు మాత్రమే సెక్యూరిటీ యిస్తాం. లేకపోతే లేదని ఖండితంగా చెప్పారు. అలాగే కాబినెట్ మీటింగులో రిజల్యూషన్ గురించి మాట్లాడారు. ఒక కమిటీ వేసి ఆ కమిటీ డిసైడ్ చేస్తే తప్ప మాకు సంబంధం లేదని ఆ రోజు చెప్పారు. అప్పుడు ప్రతి పక్షాల వాళ్ళందరూ అడిగారు, డిమాండు చేశారు. ఆ సందర్భంలో ఈ ముఖ్యమంత్రిగారు కూడా ఆయన రూములో వున్నారు. టి.వి.లో చూస్తున్నారు. ఆ రోజు టి.వి.లో [illegible] మొత్తం వాస్తవాలు చూశారు.....

(అంతరాయం)

ఈ సందర్భంగా తెలిపేది ఏమంటే ఇంత జరిగితే, ఏమాత్రం మానవత్వం లేకుండా [illegible] 12-40 రింపారు. 24 గంటలుకోనే, 24 గంటలు జరగక మునుపే అది క్రూరాతిక్రూరంగా హేయమైన హీనంగా కుక్కకైన కొంత మైత్రి ఉంటుంది, కానీ దానికంటే హీనంగా చంపుతున్నారు [illegible] అది ఎంత దారుణమో, ఎంత అఘాయిత్యం జరిగిందో మీరు ఒక్కసారి ఆలోచించా [illegible] కోరుతున్నాను. ఈ ఫోటోలు మీరు చూడండి. వారు బాంబులు వేయడమే కాకుండా [illegible] బాంబు వేయగా అక్కడ నుంచి ఆయన తప్పించుకొన్నారు. [illegible] వెళ్తే [illegible] కూడా పోయి నాలుగు బాంబులు వేసి, చచ్చాడో లేదో మళ్ళీ చూసిన తరువాత వెళ్ళి [illegible] పోయాడు అంటే ఎంత దారుణమో మీరు ఆలోచించమని కోరుతున్నాను. అంతే కాకుండా ఆరోజు శ్రీ కళా వెంకటరావు, మాజీ డెప్యూటీ స్పీకరు [illegible], ఆ కారు డ్రైవరు అదృష్టం కలిసివచ్చి వాళ్ళు బయటపడ్డారు కనుక. లేకపోతే ఆ ముగ్గురు పోయేవారు. ఆ విధంగా ఆలోచిస్తే శివారెడ్డిగారు సమయస్ఫూర్తితో ఆ కారులో ఎక్కకుండా ఆయన ఒక్కరేపోయి ముగ్గురికి ప్రాణభిక్ష పెట్టారు. మరో [illegible] మీకు తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు మాట్లాడినా కాంగ్రెసు వారు మాట్లాడినా సెక్యూరిటీ లేదు, సెక్యూరిటీ తీసుకోలేదు అంటున్నారు. ఏమి సెక్యూరిటీ ఇచ్చినారని నేను అడుగుతున్నాను. ఇద్దరిని సెక్యూరిటీగా ఇచ్చారు. ఎం.ఎల్.ఏ.లు కొందరు గార్డులకు స్టెన్‌గన్‌లు ఇచ్చారు. ఈ ఎం.ఎల్.ఏ.కి ఒక వెపన్ మాత్రమే ఇచ్చారు. వారు సర్వైన డ్యూటీ చేయాలంటే వన్ ఎట్ ఏ టైము ఉండాలనే ఉద్దేశ్యంతోటే సెక్యూరిటీ ఇచ్చి ఒక వెపన్ ఇచ్చారు. దురదృష్టవశాత్తు మీ అందరికి తెలుసు ముఖ్యమంత్రిగారి ఫ్యాక్షన్ గురించి ఇంకా మిగిలిన చాలామంది ఉన్నారు. ఆ ఫ్యాక్షన్‌లో కూడా ఎక్కడికైనా పోదామంటారో అక్కడికి పోకుండా ఈ రోజు ఆయన తిరుపతని చెప్పి మద్రాసు పోతాము. మద్రాసు అని చెప్పి ఇంకోచోటికి పోతారు. ఇది మామూలుగా జరిగేదే. అంతే కాకుండా ఇవాళ ఇచ్చిన సెక్యూరిటీ ఒక మనిషితో ఆయన ప్రాణాలు కాపాడుకోలేమని ఆయనకు తెలుసు. ఆరోజు ఏమి చేసినారంటే కళా వెంకటరావు కారులో ఉంటే కళా వెంకటరావును కనుక్కొని, తాను

ఐడెంటిఫై కాకుండా ఉంటానని తోడు రమ్మనమని చెప్పి వాళ్లను తీసుకొనిపోయారు. దుర్ఘటనపాలు అయినారు. అయితే సంఘటన గురించి మనం ఆలోచిస్తే కూడా పద్ధతి ప్రకారం ఈ ప్రభుత్వం శ్రీ శివారెడ్డిగారినే మట్టు పెట్టాలనే అతను తెలుగుదేశం పార్టీకి బలమైన అభ్యర్థి అని, కడప జిల్లాలో చాలా బలంగా ఉన్నాడు, అతను ఉంటే వీళ్ల ఆటలు సాగవనే ఉద్దేశ్యంతో కక్ష కట్టి, ఒక పద్ధతి ప్రకారం ఆయన్ను చంపారు. ఇది మామూలు మర్డరు కాదు. ఇది ప్రభుత్వం చేసిన మర్డరు. దీనికి మీరందరూ బాధ్యులు అని చెప్పి మీకు తెలియజేస్తున్నాను. ఆ రోజు ఈ హోం మినిస్టరు ఈ రాష్ట్రాన్ని పరిపాలించడానికి అర్హుడా అని మీరు ఒకసారి ఆలోచించండి. ఆరోజు గం. 12–15, గం. 12–20 సమయంలో ఈ మర్డరు జరిగింది. హోం మినిస్టరు సెక్రటేరియట్‌లో ఉన్నాడు. ప్రెస్ వాళ్ళు వెళ్లి అయ్యా, మర్డరు జరిగింది మీరు ఏమి అంటారని అడిగితే నాకు ఇన్‌ఫర్‌మేషన్ లేదు, 12–20 గం॥లకు మర్డరు జరిగితే 1–30లకు నాకు ఇన్‌ఫర్‌మేషన్ లేదు తరువాత రమ్మన్నారు. మళ్లీ అర్ధగంట, ఒక గంట తరువాత మళ్లీ వాళ్ళు వెళితే నాకు తెలియలేదు మా పి.ఆర్.ఓ. చెబుతాడు, నాకు ఏమీ సంబంధం లేదు, ముఖ్య మంత్రిగారు పిలుస్తున్నారు నేను వెళ్లిపోతున్నాను అని చెప్పి వెళ్లిపోయాడు – అంటే ఈయన గిల్టీ కాబట్టి గిల్టీకాన్షెస్‌నెస్‌తోనే ఆ రోజు చెప్పకుండా పారిపోయాడు అని మీకు నేను తెలియజేస్తున్నాను. దీనికి మాత్రం ఇన్‌ఫర్‌మేషన్ తెలియదు. 12–30 గం॥లకు మర్డరు జరిగితే 12–40 నిముషాలకు జమ్మలమడుగు ఫోను చేసి శివారెడ్డిగారిని చంపి వేశాము మీ ప్రాపర్టీస్ కాపాడుకోండి అని ఈ పెద్ద మనిషే వాళ్లకు ఇన్‌ఫర్‌మేషన్ ఇచ్చి, సెక్యూరిటీకి ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చారు. దీనికంటే అవమానం ఏమి కావాలి? వాస్తవాలు చెబితే వీళ్ల తలలు ఎక్కడ పెట్టుకోవాలి? వీళ్లకు అర్థం కాని పరిస్థితి ఉంది. ఎందుకంటే ప్రధాన నిందితుడు లక్కిరెడ్డిపల్లి సుధాకరరెడ్డి అతనికి వెపన్ లైసెన్సు ఇప్పించాడు హోం మినిస్టరుగారు. కావాలంటే రికార్డ్సు తెప్పించండి, అందులో ఆయన సంతకం ఉంది అని మీకు తెలియజేస్తున్నాను. ఈ రోజు మీరు ఆలోచిస్తే ఎవరైతే చంపారో వాళ్ల అందరిని ఈయన ప్రక్కన పెట్టుకొని అప్పటి నుంచి లైసెన్సులు ఇప్పించారు. విక్టిమ్స్ ఎవరైతే ఉన్నారో వాళ్లనీ మొదటి నుంచి హోం మినిస్టర్‌గారు లైసెన్సులు ఇప్పించినారు అని మీకు మనవిచేస్తున్నాను ఇంతకు మునుపు చెప్పినట్లు ఆ ఇంటిలో ఉండే వ్యక్తి ఎప్పటికప్పుడు శ్రీ శివారెడ్డిగారి కుటుంబానికి ఇన్‌ఫర్‌మేషన్ ఇచ్చారు. ఎప్పుడెప్పుడు చంపింది. ఎప్పు డెపుడు ప్లాన్సు వేసినారు, అవి అన్నీ ఎప్పటికప్పుడు ఆయనకు ఇచ్చినారు. అవి అన్నీ జాగ్రత్తగా తెప్పించుకొంటూ ఆయన ప్రాణం కాపాడుకొన్నాడు కాని కడపటి రోజు మాత్రం ఆయనకు ఇన్‌ఫర్‌మేషన్ రాలేదు. ఆ విధంగా ఇన్‌ఫర్‌మేషన్ లేకుండా జరిగింది. ఈ రోజు జరిగిన మర్డరు. మీరందరూ ఆలోచిస్తే శ్రీ శివారెడ్డిగారిని ఎప్పటి నుంచో చంపాలని ప్రయత్నం చేస్తున్నారు. 8–3–1991 తారీఖు రోజు పార్లమెంటు ఎలక్షన్సు ఉన్నాయి. ఆరోజు చంపాలని ప్రయత్నం చేశారు. ఆరోజు చంపాలని ఎటాకు చేస్తే ఆయన దగ్గర ఉన్న డ్రైవర్ చనిపోవడం ఆయనకు కూడా సీరియస్‌గా దెబ్బలు తగలడం, కర్నూలు ఆసుపత్రిలో డైయింగు డిక్లరేషన్ ఇచ్చారు. ఆరోజు అక్కడ డిక్లరేషన్ ఇవ్వడం జరిగింది.

15-7-1991 తారీఖున ఆయన్ను చంపాలని చూశారు. ఆరోజు ముఖ్యమంత్రిగారికి మెమొరాండం ఇస్తూ సెక్యూరిటీ ప్రొవైడు చేయమని అడిగాము. సెక్యూరిటీ 22-8-1991 నాడు 1 ప్లస్ 4 ఏ.పి.ఎస్.పి. బెటాలియన్ కర్నూలు నుంచి ఆయనకు సెక్యూరిటీ ఇచ్చారు. 2-9-1992నాడు మళ్లీ సెక్యూరిటీ విత్‌డ్రా చేశారు. ఆరోజు స్పీకర్ దగ్గర ఆయన చెప్పారు నాకు సెక్యూరిటీ అవసరం. నాకు ప్రాణాపాయ సమస్య ఉంది. సెక్యూరిటీ ఇవ్వమని స్పీకరును అడిగారు. వాళ్ళు దానిపైన కోర్టుకు వెళ్ళారు, కోర్టు డైరెక్షన్ ఇచ్చింది. దానికి కూడా ప్రభుత్వం ఖాతరు చేయలేదు. అంతేకాకుండా 15-7-1991నాడు ఎటాక్ జరిగితే, ఎప్పటికప్పుడు ఆయన స్టేటుమెంటు ఇచ్చాడు. ఈరోజు స్టేటుమెంటు కాదు. అక్టోబరు 21, 1992 ఆయన స్టేటుమెంటు ఇచ్చారు. "ఈరోజు కడపకు పోతున్నాను. పోలీసు స్టేషన్ దగ్గర ఎటాక్ జరిగింది, కావాలని హోం మినిస్టరుగారు నన్ను చంపాలని ఉద్దేశ్యంతో నా ప్రత్యర్థులను పంపించారు, నా మీద ఎటాక్ చేసినారు" అని ఆరోజు స్టేటుమెంటు ఇచ్చారు. ఆరోజు హైదరాబాదు నుంచి తెలుగుదేశం పార్టీ తరఫున మేము కూడా స్టేటుమెంటు ఇచ్చాము. ఇప్పటిది కాదు, చాలా రోజుల నుంచి ఉంది. శ్రీ శివారెడ్డిగారిపై కక్ష పెట్టుకొని చేస్తున్నారు. శ్రీ శివారెడ్డిగారిని కాపాడవలసిన బాధ్యత హోం మంత్రిగారిపైన, ముఖ్యమంత్రిగారిపైన ఉందని స్టేటుమెంటు ఇచ్చాము. హోం మినిస్టరుగారు "శ్రీ శివారెడ్డిగారు పెద్ద డ్రామా ఆడుతున్నారు. ఏమాత్రం కూడా ఇది వాస్తవం కాదు. ఆయనను చంపుతారనే మాటల్లో వాస్తవం లేదు. ఆయన తప్పించుకోవడం కోసమే ఈ డ్రామా ఆడాడు" అని చెప్పారు. అంటే ఒక పద్ధతి ప్రకారం చేస్తున్నారని మీకు తెలియజేస్తున్నాను. ఈ విధంగా మొదటి నుంచి శ్రీ శివారెడ్డిగారికి, హోం మినిస్టరుగారికి పడదు. అందుకని శ్రీ శివారెడ్డిగారు మైసూరా మహిషాసురుని అకృత్యాలు, అఘాయిత్యాలు చెప్పి ఒక పాంప్లెట్ వేసి మొత్తం డిస్ట్రిబ్యూట్ చేశారు. ఈవిధంగా వ్యక్తిగత తగాదాలు దృష్టిలో పెట్టుకొని శ్రీ శివారెడ్డిగారిని తుదముట్టించాలనే ఉద్దేశ్యంతో ఇవి అన్నీ చేశారని మీకు తెలియజేస్తున్నాను. అందుకని మీరు ఆలోచనచేస్తే మొదటి నుంచి ఆయనకు సెక్యూరిటీ లేకుండా చేస్తే, నిరాయుధుడ్ని చేసి, ఏకాకిని చేసి ఒక పథకం ప్రకారం చంపారు. చాలా సార్లు ఎటాక్ చేయాలని వీళ్ళు ప్రయత్నం చేశారు. కాని ఆయనకు ఎప్పటికప్పుడు ఇన్‌ఫర్మేషన్ వచ్చి, ఆ రూటులో పోకుండా ప్రోగ్రాము ఎవాయిడ్ చేసికొన్నాడు. కాబట్టి బయటపడ్డాడు. కాని కడకు వచ్చేసరికి అఘాయిత్యం, రాక్షసత్వం నుంచి తప్పించుకోలేకుండా ఆరోజు చనిపోవడం జరిగింది. ఆరోజు చనిపోయిన తరువాత వెంటనే ఈ హోం మినిస్టరుగారు కడపకు ఫోన్ చేసి అవి అన్నీ చెప్పడం జరిగింది. ఈరోజు ముద్దాయిలు ఎవరైతే ఉన్నారో వాళ్ళు అందరి మీద ఎన్నోసార్లు ఈ హోం మినిస్టరుగారు వాళ్ళతో మాట్లాడారు. వాళ్ళ ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చారు. మొత్తం వాస్తవాలు బయటకు వస్తాయి. ఆ విధంగా మొత్తం మర్డరులో హోం మినిస్టరుగారి భాగస్వామ్యం ఉందని చెప్పి నేను మీకు తెలియజేస్తున్నాను.

ఆ రోజు మర్డర్ జరిగితే మేమంతా కంప్లయింటు యిచ్చాము. చిన్న సంజీవరెడ్డి
2·50 అని ఆ రోజు కంప్లయింటు యివ్వడం జరిగింది. 3 గంటలకు కంప్లయింటు యిస్తే రాత్రి గం. 10–30లకు రికార్డు చేశారు. అంటే దానిలో చిత్తశుద్ధి ఏ మాత్రము వుందో, ఏ విధంగా సిన్సియర్‌గా చేస్తున్నారో అర్థం అవుతున్నది. ఆ రోజు అక్కడ కళా వెంకటరావు గారి డ్రైవరు మగన్‌రెడ్డి ఉన్నాడు, ఆయన వద్ద ఎవిడెన్సు తీసుకోలేదు; ఎఫ్.ఐ.ఆర్. ఆయన ద్వారా రిజిస్టరు చేయలేదు. ఆయన చేత గాకుండా పంచాయతీరాజ్ డ్రైవరు ఒకడు వుంటే ఆయన ద్వారా ఎఫ్.ఐ.ఆర్. యిప్పించుకున్నారు. దానికి కారణం? మగన్‌రెడ్డి అయితే వాస్తవాలు బయటకు వస్తాయని. ప్రభుత్వ ఉద్యోగి అయితే తమ యిష్టం వచ్చినట్లు చేయించుకోవచ్చుననే వుద్దేశముతో ఆయన ద్వారా ఎఫ్.ఐ.ఆర్. బుక్ చేశారని తెలియజేస్తున్నాను. సంజీవరెడ్డిగారు యిచ్చిన కంప్లయింటును బుక్ చేయలేదు. అంతే కాదు, ఎవరిమీద అయితే కేసు పెట్టారో వారందరిని పట్టుకోవడం జరిగింది. సాయంత్రానికే సివిల్ పోలీసులు రంగంలోకి దూకారు. హైదరాబాదు సివిల్ పోలీసులు అంతా యిన్ఫర్మేషను పట్టుకొని – వీరు చెబుతున్నారు వెంకప సుబ్బారెడ్డిని ప్రజలు పట్టించారని– అది వాస్తవం కాదు – వాచ్‌మన్ పట్టించాడు పోలీసులకు – వెంటనే ఎంక్వయిరీ చేశారు, అడ్రసులు యిచ్చారు. ఆ అడ్రసులు తీసుకుని పోలీసులు వెంటనే పోయి కొంత మందిని అరెస్టు చేశారు. అరెస్టు చేస్తే యీ వాస్తవాలు ఒకవేళ బయటకు వస్తాయేమో, వాస్తవాలు ఎప్పుడు రాకూడదని, కావాలని సాయంత్రం ఐదున్నర గంటలకు సి.బి.సి.ఐ.డి కి యిచ్చారు. సి.బి.సి.ఐ.డి. కావాలని ఎన్నిసార్లు డిమాండు చేసినా ఒప్పుకోని వ్యక్తులు ఈ రోజు సి.బి.సి.ఐ.డి.కి ఎందుకు యిచ్చారంటే అక్కడ వారికి కావలసిన వ్యక్తి అనంత శయనరెడ్డిగారు వున్నారు. పేపర్లలో మీరు చూశారు. ఎవరైనా చెప్పు, కొట్టవలసిన పరిస్థితి. ఏ మాత్రము ప్రభుత్వానికి చిత్తశుద్ధి వున్నా, న్యాయం చేయాలని వుంటే, అతనిని వెంటనే అధికారం నుండి ఊస్ట్ చేయవలసిన అవసరం ఉంది. అతనిని డిస్మిస్ చేయాలని డిమాండు చేస్తున్నాను. ఒక వ్యక్తి చనిపోయి బాధపడుతూ వుంటే పుండు మీద కారం చల్లినట్లు యీ వ్యక్తి స్టేటుమెంటు యిస్తాడు. ఆ వ్యక్తి ప్రెస్‌కి రిలీజ్ చేసిన స్టేట్‌మెంట్‌లో చెబుతాడు – శివారెడ్డిగారు ఎన్నో మర్డర్స్‌లో యిన్‌వాల్వ్ అయి వున్నారు. ఆ విధంగా ఆయనను చంపివేశారు అని – అది అయిన తరువాత ప్రెస్ కాన్ఫరెన్సు పెట్టారు. ఆ ప్రెస్ కాన్ఫరెన్సులో మాట్లాడిన మాటలు చూస్తే – లక్కిరెడ్డి సుధాకరరెడ్డి సోదరులు రవీంద్రరెడ్డిని నాచుపల్లి అనే గ్రామములో ఆయన హత్య చేశారు కాబట్టి ఆయనకు వ్యతిరేకం అయినారని, అదేవిధంగా యీయన హింసాత్మక రాజకీయాలు చేస్తున్నారు, 79 నుండి ఈయనకు యీ చరిత్ర వుంది, అంతేకాదు గోపాలరెడ్డి, శంకర్‌రెడ్డిలను షాద్‌నగర్‌లో చంపివేశారు, దానికి ప్రతిగా యీ మర్డర్ చేశారని, సుధాకరరెడ్డి వ్యవసాయ పనులు అన్నీ నిలుపుదల చేయించాడని పొలిటికల్ స్టేటుమెంటు యిచ్చాడు. ధైర్యం వుంటే ముఖ్యమంత్రిగారు ఇచ్చుకోవాలి, హోం మినిస్టరు యివ్వాలి. హూ యీజ్ దిస్ ఆఫీసర్ అని అడుగుతున్నాను. ఇది సాంప్రదాయమా అని అడుగుతున్నాను. ఏదైనా వుంటే, ఎవరైనా చేయాలనుకున్నప్పుడు ప్రభుత్వం చేసుకోవాలి – ఎక్యూజ్డు ఎవరైతే వున్నారో

వారు చేసుకోకుండా వేరే ఆఫీసరును పెట్టుకొని – శిఖండి మాదిరిగా పెట్టుకొని – కేరక్టర్ ఎసాసినేషన్ చేస్తే ప్రజలు నమ్మరు అని చెబుతున్నాను. అది బూమ్యాంగ్ అవుతుంది, దాని ఫలితం అనుభవించి తీరుతారని తెలియజేస్తున్నాను. వెంటనే ఆ ఆఫీసరు మీద యాక్షను తీసుకోవలసిన అవసరం వుందని చెబుతున్నాను. పోతే ఆయన భార్య ఆ రోజు ఏమి స్టేటు మెంటు యిచ్చింది? నా మొగుడికి, మైసూరారెడ్డికి పడదు. హోం మినిస్టరు కావాలని ఒక పద్ధతి ప్రకారము నా మొగుడిని హతమార్చాలని ప్రయత్నం చేశాడు, దానిలో భాగంగానే నా మొగుడిని చంపించాడని ఆమె ఒక స్టేట్‌మెంట్ యిచ్చింది.

(ఇంటరప్షన్స్)

అన్నీ చెబుతాను, భయం ఏమీ లేదు. ఎవరు యిక్కడ భయపడరు.....

ఛైర్మన్:– దయచేసి యిటూ అటూ మాట్లాడకూడదు. It is not good. Come to the Point. No direct interruptions please. Please resume your seat.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– నేను డీవియేట్ కావడం లేదు. ఆరోజు ఆయన మర్డర్ జరిగినప్పుడు చీఫ్ యింజనీరు, పంచాయతీరాజ్ వలమారెడ్డిగారి కుటుంబ సభ్యుల పెళ్లి. ఆ పెళ్లికి వి.ఐ.పి.లు వస్తారు. వి.ఐ.పి.లు వస్తారని తెలిసి కూడ సెక్యూరిటీ పెట్టకుండా నిలుపుదల చేసి యీ మర్డర్ చేయడానికి ప్రయత్నం చేశారని తెలియజేస్తున్నాను. ఇవి అన్నీ యీ విధంగా వుంటే, ముఖ్యమంత్రిగారు స్టేటుమెంటు యిస్తారు – ఆయన, మంత్రి తప్పు చేస్తే యాక్షను తీసుకోవలసింది పోయి, వెంటనే ఆ మంత్రిని తీసివేయవలసింది పోయి, ఆ మంత్రిని సపోర్టు చేసే విధంగా స్టేటుమెంటు యిచ్చారు. ఇదంతా శివారెడ్డిగారి స్వయంకృతాపరాధం తప్ప దానికి బాధ్యులము మేము కాదని ముఖ్యమంత్రిగారు స్టేటుమెంటు యిచ్చారు. మేము ఒకవైపు మైసూరారెడ్డిగారు రాజీనామా చేయాలని అంటే, అపోజిషన్ పార్టీలు చెబితే మైసూరారెడ్డిగారు రాజీనామా చేయాలా? ఎందుకు చేయాలి అని ముఖ్యమంత్రిగారు అంటున్నారు. నేను అడుగుతున్నాను– ఈ ముఖ్యమంత్రిగారి వుద్దేశము, శివారెడ్డిగారు ఫ్యాక్షన్ లీడర్ కాబట్టి ఎవరో ఫ్యాక్షన్ లీడరు చంపివేశారనే దానికి డైవర్టు చేయాలని ప్రయత్నం చేస్తున్నారు. అది మంచిది కాదు. ***

Chairman:- I am not allowing this. It is not relevant. It will not go into the records. You please conclude.

---

***Expunged as ordered by the Chair.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:– జాగ్రత్తగా మాట్లాడు, నోరు పడవేసుకుంటే మంచిది కాదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– మేము చెప్పడం కాదు. ***

Chairman:- It will not go into the records.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ***

Chairman:- That will not go into the records. Whichever is irrelevant that will not go into the records.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:– శివారెడ్డి మర్డరు విషయం కాదు వీరికి కావలసింది. ఇది కావలసింది – రాజకీయం – శవ రాజకీయాలు.....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– మీకు కావాలి రాజకీయాలు, నాకు కాదు, మీరు కాపాడుతున్నారు. మాకు ఆ ఖర్మ పట్టలేదు. అదేవిధంగా యీ రోజు దివాకరరెడ్డి ఫ్యాక్షన్ లీడర్ కాదా, లేకపోతే మైసూరారెడ్డి ఫ్యాక్షన్ లీడరు కాదా? ఈయన కొడుకులకు, వారి తమ్ముళ్ళకు సెక్యూరిటీ పెట్టుకుంటున్నారు. ఎవరు యిచ్చారు?

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:– అధ్యక్షా, అనవసరంగా మా పేర్లు ఉచ్చరిస్తున్నారు. వారు ఫ్యాక్షన్ లీడరు అయి మమ్ములను అంటున్నారు, తమ మీద ఎక్కడ బురదపడు తుందోనని మా మీద బురద చల్లుతున్నారు. ఆయనకు ఆయన షడ్రకుడు, వారిద్దరికి సరిపోక, వారిద్దరు శివారెడ్డిని మర్డర్ చేయించి, యిట్లా చెప్పడం అక్రమం, అన్యాయం కాదా? వారిద్దరికి సరిపోక అధికారం కోసం కుమ్ములాటలో శివారెడ్డిని బలి చేశారు తప్ప మరెవరో బలి చేయలేదు, దానికి కావలసిన సాక్ష్యాలు మా వద్ద వున్నవి, నేను కూడ చెబుతాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఎవరు ఫ్యాక్షన్ లీడరో, ఎవరు కారో అందరికి తెలుసు – ఎవరు ముఖ్యమంత్రిగారి వద్దకు వెళ్ళి మొరపెట్టుకున్నారు? ***

Chairman:- It will not go on records.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఎందుకు పోదు.....

ఛైర్మన్:– రాజశేఖరరెడ్డిగారి గురించి చెప్పింది అంతా రికార్డులోకి పోదు.

***Expunged as ordered by the Chair.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- రాయలసీమను మారణహోమంగా తయారు చేస్తున్నారు. ఈ రోజు కాంగ్రెస్ నాయకులు మొత్తం అందరు కలసి రాయలసీమను సర్వనాశనం చేయడానికి కంకణం కట్టుకున్నారు. ఈ రోజు పేపర్లలో వస్తున్నాయి - ***

Chairman:- It will not go into the records.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఎందుకు? Sir, is it not relevant? Is it not relevant Sir?

Chairman:- Please don't excite. It will not go into the records. Come to the Point. I have already said. It will not go into the records.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:-- అవి అన్ని కారణాలు అయినవి. ఉదాహరణకు చెబుతాను. కడపలో 500 తుపాకులు వున్నవి. పోలీసులకు అందరికీ కలిపి - మేము తెలుసుకున్నాము - నాన్ అఫీషియల్స్‌కు, కాంగ్రెస్ కార్యకర్తలకు గాని మిగతా ప్రైవేటుగా గాని నాలుగు వేల తుపాకులు వున్నవి. ఒకవేళ వీరు పోలీసులను చంపాలనుకుంటే ఒక్కరు మిగలరు. అలాంటి పరిస్థితి వుంది. ఈ రోజు కొన్ని వేల వెపన్స్ కడప, కర్నూలు, అనంతపురం జిల్లాలలో యిల్లీగల్‌గా యిచ్చారు. ఆ ఇల్లీగల్ వెపన్స్ పెట్టుకొని, వేరంగా మాఫియా గ్యాంగ్స్ పెట్టుకొని అఘాయిత్యాలు సాగిస్తున్నారు. మొత్తం రాయలసీమను మారణహోమం చేస్తున్నారని తెలియజేస్తున్నాను. మేమందరం బాధపడుతున్నాము. ముఖ్య 1.00
మంత్రిగారు ఉన్నారు. ముఖ్యమంత్రి అంటే అందరికీ ముఖ్యమంత్రి. చాలా హుందాగా మ.
ఉంటారు, ఉండాలి కూడా.

(ఇంటరప్షన్స్)

Chairman:- It will not go on record. It is not relevant here. I have already said. I said it will not go on record.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు.- నేను చెప్పడం కాదు, ఆయన స్టేటుమెంటు ఇచ్చారు.

Chairman:- I have already said it. It will not go on record. Please come to the point.

***Expunged as ordered by the Chair.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- అధ్యక్షా, ఇప్పుడు ఈ సభలో జరుగుతున్నది 304 మీద చర్చా, లేకపోతే కాంగ్రెస్ నాయకుల యొక్క క్యారెక్టర్ ఎసాసినేషనా? ఇది ఏమిటో మీ ద్వారా తెలుసుకోవాలని అనుకొంటున్నాను. మాకు అర్థం కావడం లేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మీకు క్యారెక్టరు ఉంటే కదా?

(ఇంటరప్షన్స్)

ఛైర్మన్:- మీరు చెప్పేటటువంటి విషయంలో ఎక్కడైనా 304కు పరిమితం కానటు వంటి మాట ఉంటే రికార్డులోకి పోదని నేను చెప్పాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఇది అందరికీ వర్తిస్తుందా?

ఛైర్మన్:- అందరికీ వర్తిస్తుంది. ఎందుకు వర్తించదు?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఈ సభలో రెండు విధాలా అటు, ఇటు జరుగు తున్నాయి. అందుకు అడుగుతున్నాను.

(ఇంటరప్షన్స్)

శివారెడ్డిగారి భార్య భర్త చనిపోయి బాధలో ఉండి హైదరాబాద్‌లో కండోలెన్సు మోషను పెడుతున్నారు. అవసరమైతే స్పీకరును కలిసి బాధ చెప్పుకుందామని హైదరాబాద్ రావాలని అనుకుంటే ఆమెను రానీయకుండా మహబూబ్‌నగర్ జిల్లాలో ఆపివేశారు. ప్రజాస్వామ్య పరిధిలో ఏవిధంగా చేసుకొనడానికి స్వేచ్ఛ ఉందో ఆవిధంగా చేసుకొనడానికి ఆమెతోబాటు 400 మంది వచ్చారు. వస్తే మహబూబ్‌నగర్ జిల్లాలో రాత్రి 10 గంటలకు 400 మంది ఆడవారిని నిలిపివేసారు.

(ఇంటరప్షన్స్)

ఛైర్మన్:- ఇది రిలవెంటా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఇది రిలవెంటు కాదా? ***

(ఇంటరప్షన్స్)

Chairman:- It will not go on record.

---

***Expunged as ordered by the Chair.

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము: శ్రీ పి. శివారెడ్డి, ఎం. ఎల్. ఏ. గారి అమానుష హత్య మరియు తదుపరి జరిగిన విషయములను గూర్చి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఈ 304లో వారు మాట్లాడడానికి సంబంధం ఉందా? వారు మాట్లాడడానికి అర్హులా? మా బాధను మీరు అర్థం చేసుకోండి. మా ఆవేదనను అర్థం చేసుకోండి.

ఛైర్మన్:– నేను మీకు 30 నిమిషములు ఇచ్చాను. అందుచేత రెండు నిమిషములలో కన్‌క్లూడ్ చేయండి. ఎక్సయిట్ కావద్దు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– మా బాధను మీరు అర్థం చేసుకోండి. మాకు మా బాధను చెప్పుకునే అధికారం లేదా? చంపారు. చెప్పుకోనీయండి.

ఛైర్మన్:– పర్మిషన్ ఇచ్చాను కనుక మీరు మాట్లాడుతున్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఆయన భార్యతో వచ్చిన 400 మందిని అక్కడ రోడ్డు మీద పెట్టి వెయ్యిమంది పోలీసులు ఆ ప్రక్కన, ఈ ప్రక్కన ఉండి, బ్రతుకు రాకుండా చేసి, రాత్రి నుంచి నెక్స్టుడే సాయంత్రం 3 గంటల వరకు మంచినీళ్ళు ముట్ట కుండా చేసి నానా విధాల హింసించారు. అంతేకాకుండా అక్కడ కొంతమంది చెప్పిన మాటలు - బంగారు గొలుసులు ఉంటే అవి కూడా లాక్కున్నారు. ఎంత హోరమో మీరు ఆలోచించండి

(ఇంటరప్షన్స్)

అధ్యక్షా, ఆమె అక్కడి నుంచి హైదరాబాద్ వస్తే నానా హింసలు పెట్టారు. ఆమె హైదరాబాద్ వచ్చిన తరువాత కండోలెన్సు పెడితే కనీసం స్పీకరుకు మెమొరాండం ఇచ్చుకోవాలని అసెంబ్లీకి వస్తే, అసెంబ్లీ అంతా ఎమర్జన్సీలాగ పెట్టారు. ఒక పెద్ద వార్ ఎలాగ చేస్తారో అలాగ కొన్ని వేల మంది పోలీసులను అసెంబ్లీలో పెట్టి, మేము ఇక్కడ లోపలకు వస్తే మమ్ములనందరిని కొట్టడం, లాగడం జరిగింది. ఆమెను అరెస్టు చేసి దౌర్జన్యం చేసి, తీసుకొనివెళ్ళి పోలీసు స్టేషనులో విపరీతంగా కొట్టారు. అవన్నీ ఈనాడు మీరు పేపర్లలో చూసారు. భర్త చనిపోయి 4 రోజులు అయితే మేము కోర్టుకు వెళ్ళి డైరెక్షను ఇప్పిస్తామనే భయంతో మధ్యాహ్నం 1 1/2 గంటలకు వీరు వదలిపెట్టడం జరిగింది. కోర్టు కూడా డైరెక్షను ఇవ్వడం జరిగింది. సాయంత్రం 4 1/2 గంటలలోగా ఆమెను విడిచిపెట్టాలని డైరెక్షను ఇవ్వడం జరిగిందని మీకు తెలియజేస్తున్నాను. ఇప్పుడు ఎవరు మాట్లాడినా కాంగ్రెస్‌వారు ఒక మాట అంటున్నారు. ఆయన సెక్యూరిటీ వారిని వదలిపెట్టారు. లేకపోతే ఫ్యాక్షన్ లేదరు అని క్రియేట్ చేస్తున్నారు కొంతమంది. ఈ సందర్భంలో రంగా మర్డరు గురించి కూడా చెప్పారు. రంగా మర్డరు విషయంలో ఆ రోజున.....

Chairman:– It is not relevant. Please leave it. కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఇది మర్డరు కాదు. ఇది రాష్ట్ర ప్రభుత్వం చేసినటువంటి మర్డరు. అందుకని ఈ ప్రభుత్వానికి ఏమాత్రం పరిపాలించే అర్హత లేదు. కనుక ఈ ప్రభుత్వాన్ని వెంటనే డిస్‌మిస్ చేయాలని నేను కోరుతున్నాను. క్లియర్ ఎవిడెన్సు ఉంది. దీనిలో హోం మినిస్టరుగారు ఎ–1. ఈ రోజున మేము కంప్లయింటు ఇస్తే అందులో హోం మినిస్టరు పేరు ఉందనే ఉద్దేశంతో ఆ కంప్లయింటు రిజిస్టరు చేయ క్కుండా, ఎఫ్.ఐ.ఆర్. చేయకుండా వారికి కావలసిన కంప్లయింటు చేసుకున్నారు. దీనిలో క్లియర్ ఎవిడెన్సు ఉంది. కేసులో హోం మినిస్టరు ముద్దాయి. ఆయనను వెంటనే అరెస్టు చేయాలి. ఈ రోజున సి.బి.సి.ఐ.డి.కి అప్పగించామని చెప్పారు. దానివల్ల జరిగేది ఏమీ లేదు. ఆయన యొక్క స్టేటస్ని ఇప్పుడే ఆయన ఎక్స్‌ప్రెస్ చేశారు. ఏవిధంగా కాంగ్రెస్ ఏజంటు కన్నా హీనంగా ఈ రోజున కాంగ్రెస్ పార్టీని డిఫెండు చేసే పరిస్థితిలో ఆయన ఉన్నాడో ఎక్స్‌ప్రెస్ చేసారు. ఆయన ఆధ్వర్యంలో న్యాయం జరగదు. న్యాయం జరగాలంటే సి.బి.ఐ. ఎంక్వయిరీకి ఆర్డరు ఇవ్వాలని గవర్నమెంటు ఆఫ్ ఇండియాను నేను డిమాండు చేస్తున్నాను. వీరికి నిజాయితీ ఉంటే వీరు కూడా రిఫర్ చేయవచ్చు. ప్రభుత్వం ఇన్‌వాల్వ్ అయిందని క్లియర్‌గా చెబుతున్నాము. ఇది గవర్నమెంటు మర్డరు. ఇది గవర్నమెంటు మర్డరు అవునో, కాదో తెలియాలంటే హైకోర్టు సిటింగు జడ్జితో ఎంక్వయిరీ చేయిం చండి. వాస్తవాలు బైటకు వస్తాయి. అది చేయాలని డిమాండు చేస్తున్నాము. శివారెడ్డి గారి భార్య లక్ష్మీదేవమ్మగారు ఉన్నారు. ఆమెను, ఆమె కుటుంబ సభ్యులను చంపడానికి, తుదముట్టించడానికి అప్పుడే పథకాలు రెడీ చేసుకున్నారు. చంపుతారు, వీరు ఏమాత్రం వెనుకాడరు. నేను మీ ద్వారా ఈ గవర్నమెంటును కోరేది, అదేవిధంగా సెంట్రల్ గవర్న మెంటును రిక్వెస్టు చేసేది – సి.ఆర్.పి.ని పెట్టండి. కనీసం ఒక ప్లాటూన్‌ను పెట్టి ఆమె ప్రాణాన్ని కాపాడాలని కోరుతున్నాను. అదేవిధంగా మీరు డైరెక్షను ఇవ్వండి. అంతే గాకుండా మీరు ముందు ఇచ్చిన డైరెక్షను ఉంది. కనీసం శివారెడ్డిగారు పోయినా, వారి కుటుంబ సభ్యులను కాపాడవలసిందిగా నేను మిమ్మలను కోరుతున్నాను. నేను ముఖ్య మంత్రిగారిని కోరేది – మీరు ఫ్యాక్షను లీడరుగా ప్రవర్తించవద్దు. దయచేసి ఆలోచించండి. రాయలసీమను మారణహోమం చేయవద్దు. మీ నిజ స్వరూపం ఇప్పుడిప్పుడే బైట పడు తున్నది. నేను ఆయనను కోరేది ఏమిటంటే – స్పీకరుగారు యిచ్చిన డైరక్షన్సు అమలు
1.10 చేయవలసిన బాధ్యత మీది కాదా? మీ మనస్సులో ఏది జరగాలని అనుకున్నారో అదే
మ. జరిగింది. హోం మినిస్టరును సేక్ చేయండి. యిదివరలో ఇట్లాంటిది జరిగినప్పుడు హోం మినిస్టరును సేక్ చేసినాము. శ్రీ కోడెల శివప్రసాదరావు ఇన్సిడెంట్ జరిగిన తరువాత 4వ తేదీన రాజీనామా చేశారు. మేము పెట్టిన డిమాండ్సు పూర్తిగా ఫుల్‌ఫిల్ చేయాలని కోరు తున్నాను. నిన్న అసెంబ్లీ పెడితే – డి.జి.పి. స్వయంగా వచ్చి అందరినీ కొట్టించే పరిస్థితి నడుస్తుందంటే ఏవిధంగా ఉందో ఆలోచించండి. మొసలి కన్నీళ్లు కారుస్తున్నారు. అందరికీ తెలుసు. మీ మనస్సులకు తెలుసు. ఈ 5 డిమాండ్సును అమలుపరచాలని తమ ద్వారా ముఖ్యమంత్రిగారికి అపీల్ చేస్తున్నాను. రాయలసీమలో కొన్ని వేల వెపన్సు ఉన్నాయి. కర్నూలులో ఉన్నాయి. వాటిని సీజ్ చేయాలి. బాంబులు యివన్నీ లేకుండా చేస్తే,

వెపన్సు సీజ్ చేస్తే, రాయలసీమలో మాఫియా గాంగు లేకుండా పోతుంది. తమరు ఈ అవకాశం యిచ్చినందులకు ధన్యవాదాలర్పిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. జగపతిరావు:- అధ్యక్షా, శివారెడ్డిగారు నాకు చిరకాల మిత్రులు. ఆయన, నేను శాసనసభకు 1978 సంవత్సరములో రెడ్డి కాంగ్రెసు టికెట్పై కంటెస్టు చేసినాము. మేము యిద్దరము 20, 30 సంవత్సరాల నుండి మిత్రులము. వారు ఈనాడు సభలో లేనందుకు వారు దారుణ హత్యకు గురి అయినందుకు వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ, వారి భార్య శ్రీమతి లక్ష్మీదేవమ్మ, వారి కుమారులకు, కుమార్తెలకు, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని వ్యక్తము చేస్తున్నాను. వారికి ప్రభుత్వ పరంగా అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నాను. గత 3, 4 రోజులుగా కొన్ని రాజకీయ పార్టీలు ఈ హత్యను ప్రభుత్వ హత్యగా ముఖ్యమంత్రిగారి పైన, హోం మినిస్టరుగారి పైన పెట్టేందుకు ప్రయత్నంగా పెద్దుకుంటూ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు చూస్తున్నారు. నేను కాంగ్రెసు పక్షాన్నా, నా పక్షాన్ని చెప్పడం లేదు. వారు అమాయకంగాను, బుకాయింపుగాను మాట్లాడుతున్నారు తప్పిస్తే, పేపర్లలో ఏమి వార్తలు వస్తున్నాయి.... పత్రికలలో ఏమి వస్తున్నాయి.... ప్రజలు ఏమనుకుంటున్నారు.... నేను నిష్పక్షపాతంగా ఉండేటటువంటి నేషనల్ పేపర్సు, అవి కాంగ్రెసు పేపర్సు కాదు, కాంగ్రెసుకు వ్యతిరేకంగా - ఎన్నో సంగతులు బట్టబయలు చేసినటువంటి పేపర్సులో వచ్చినటువంటి ఎడిటోరియల్ కోట్‌చేసి మీ ముందు పెడుతున్నాను. హిందూ ఎడిటోరియల్ వ్రాసినటువంటి విషయం ఏమిటంటే - The State Home Minister Mr. Mysoora Reddy, who also hails from Cuddapah, told the Members that police protection was already given to him as per the norms. The Speaker intervened to say that the Government should provide him with additional security. It was quite possible that the Government would have complied with the direction given by the Speaker but for the fact that the killing of the M.L.A. took place the very next day. Even so, it is surprising that Siva Reddy did not make use of his two security men to accompany him on the plea that he did not need them as he was attending a marriage. It is thus difficult to entirely blame the Government and certainly Mr. N.T. Rama Rao was trying to get some political mileage out of this unfortunate incident...." అని ఎడిటోరియల్‌లో వ్రాసినారు. యింతకంటే నీచమైన ఛార్జి అని ఎవరికీ చెప్పనక్కరలేదు. దీనిని పొలిటికలైజ్ చేస్తున్నారు. ప్రజలను తప్పుదోవలో పెడుతున్నారు. ఈ మర్డర్సు శవ రాజకీయాల కోసము, రాజకీయాల పలుకుబడి కోసము చేస్తున్నారని ఎవరి సాక్ష్యమో అక్కరలేదు. ఎడిటోరియల్‌లో వ్రాసిన సంగతే చెబుతున్నాను.

"Mr. N.T. Rama Rao is certainly trying to get some political mileage out of this unfortunate incident when he refused to allow the police to intervene. Instead, Mr. Rama Rao proceeded to the Raj Bhavan with the slain leader's body to lodge his protest against the Government with the Governor". It is against all norms and conventions. రాజ్యాంగాన్ని తన చేతుల్లోకి తీసుకున్నాడు. ఎవిడెన్సు ఏక్టుకు వ్యతిరేకముగా ఐ.పి.సి.కు వ్యతిరేకంగా, క్రిమినల్ కోడ్‌కు వ్యతిరేకంగా ఈ దేశంలో ఉండే రూల్సుకు వ్యతిరేకంగా శవాన్ని తీసుకుని పోలీసులను తోసుకుంటూ మోటరు నడిపించుకుంటూ రాజ్‌భవన్‌కు వెళ్ళి, గవర్నరును నిలదీసి నువ్వు యిట్లాగ చేయాలనే అధికారం ఎన్.టి. రామారావుగారికి ఎవరూ యివ్వలేదు. ఎడిటోరియల్‌లో వ్రాసిన సంగతి సభ ముందు ఉంచుతున్నాను. యింకొక పేపరులో – యిది కాంగ్రెసు పేపరు కాదు. ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో "It is curious in the light of Siva Reddy's complaints about the inadequate police protection made as recently as last Friday in the Andhra Pradesh Assembly that he dismissed his four police and private security guards just before going to the marriage hall. For some one who said he was being constantly followed and feared for his life, this shows a surprising degree of carelessness." అధ్యక్షా, తన అజాగ్రత్త వలన, తన నిర్లక్ష్య వైఖరి వలన మంకుపట్టుదల వలన పాపము ఆయన ప్రాణాలు కోల్పోయినారు. ఆ రోజున పోలీసు వారు చెప్పిన దానికి విరుద్ధంగా, హత్య చూసిన వాళ్ళు చెప్పిన దానికి విరుద్ధంగా, శ్రీ శివారెడ్డిగారు సభలో చెప్పిన దానికి విరుద్ధముగా, హోం మినిస్టరుగారు ఈ మర్డరు చేయించారని, ముఖ్య మంత్రిగారు ఈ మర్డరు చేయించారని, బజారులో పదే పదే బుకాయింపు చేసుకుంటూ ఈ నిరసన తెలిపే పద్ధతి ప్రజలను తప్పు దోవ పట్టించడమే తప్ప మరొకటి కాదు. శవ రాజకీయాల మీద మనుగడ గడిపి గెలవాలని కోరుకుంటున్నారు తప్ప మరొకటి కాదు. ఈ విషయాన్ని ప్రత్యేకంగా గమనించాలని కోరుతున్నాను. హిందూ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లలో వచ్చినటువంటి ఎడిటోరియల్స్ మీ ముందు పెడుతున్నాను. వారే చెబుతున్నారు పొలిటికల్‌గా మేనేజ్ చేస్తున్నారని. ఆ రోజున శివారెడ్డిగారు మాట్లాడినప్పుడు 45 నిముషాలు నేను సభలో ఉన్నాను. జ్వరముతో వచ్చి కూర్చున్నాను. ఆయన మాట్లాడిన 45 నిముషాలలోను హోం మినిస్టరుగారి మీద కుమ్మక్కైనారని కాని, కాన్‌స్పిరసీలో ఉన్నారని కానీ, ఆయన దీంట్లో ఎబెట్ చేస్తున్నారని కాని ఆయన ఒక మాట కూడా హోం మినిస్టరుగారి మీద కాని, చీఫ్ మినిస్టరుగారి మీద కాని అభియోగం చేయలేదు. ప్రభుత్వానికి ఆయన యిచ్చిన అయిదు వినతి పత్రాలను అధ్యక్షా, తమరు ఎగ్జామిన్ చేయాలి. అందులో కూడా ముఖ్య మంత్రిగారికి వ్యతిరేకంగా కాని, హోం మినిస్టరుగారి మీద గాని ఏమీ చేయలేదు. సభలో ఆయన చేసిన ఉపన్యాస ధోరణి చూడండి. వారు ఆ రోజున సభలో 45 నిముషాల సేపు

మాట్లాడిన కాపీ నా దగ్గర ఉంది. వారు శివారెడ్డిగారు, హోం మినిస్టరుగారికి వ్యతిరేకంగా చెప్పినారని చెబుతున్నారు. అధ్యక్షా, తమరు ఆ ఉపన్యాసం కాపీని చూడండి. వారి ఉపన్యాసంలో ప్రభుత్వంలో ఉండే ముఖ్యమంత్రిగారి మీద, హోం మినిస్టరుగారి మీద వ్యతిరేకంగా మాట్లాడిన మాట ఎక్కడా కూడా లేదు. 18-2-83 జడ్జిమెంటు వచ్చింది శివారెడ్డిగారు వేసిన రిట్ పిటీషను మీద. There are no malafides established against the Home Minister. శివారెడ్డిగారు వేసిన రిట్ పిటీషనులో డి.జి.పి.ని రెస్పాండెంట్‌గా పెడుతూ, మిగతా పోలీసు ఆఫీసర్సును రెస్పాండెంట్‌గా పెడుతూ, 5వ రెస్పాండెంట్‌గా హోం మినిస్టరుగారిని పెడుతూ, రిట్ కోర్టులో దాఖలు చేసినారు. శివారెడ్డిగారి దగ్గర ఉన్నటువంటి మెటీరియల్ అంతా కోర్టులో పెట్టారు. చాలావరకు డిస్కషన్స్ జరిగినవి. నాలుగు అయిదు మాసాల తరువాత జడ్జిమెంట్ యివ్వబడింది. రిట్ పిటీషను నెంబరు 16017 - 18-2-83వ తేదీన జడ్జిమెంట్ వచ్చింది. దీంట్లో "There are no malafides established against the Home Minister. There is no material placed before us." They have absolved him totally. ఒక ప్రక్కన హైకోర్టులోగాని, అసెంబ్లీలోగాని, ఆయన స్వంతముగా ప్రభుత్వానికి యిచ్చిన వినతిపత్రాలలో వచ్చినటువంటి విషయాలు సభముందు పెడుతున్నాను. లేనిపోని విషయాలు చెబుతున్నారు. సభా నాయకుడు ముఖ్యమంత్రిగారి మీద మర్డరులో సంబంధము ఉందని పదేపదే చెబుతున్నారు. దీనివలన ఈ సభను అగౌరవపరచి, ప్రజలను తప్పుదోవను పెడుతున్నట్లుగా నిదర్శనమవుతున్నది. రంగాగారి మర్డరు ప్రస్తావన లేదు. యిదే సిమిలర్ ఇన్‌స్టెన్స్‌లో అటువంటి రంగా గారి మర్డరుకు సంబంధించి.....

(ఇంటరప్షన్స్)

నేను రిఫరెన్సుగా చెబుతున్నాను. నేను ఎందుకు చెబుతున్నాను అంటే యిది రిలవెంట్ ఇన్ఫర్మేషను. రిలవెంట్ ఇన్ఫర్మేషనుగా చెబుతున్నాను. రంగాగారు వారు చనిపోయినప్పుడు దాదాపు మూడు మాసాల మొదటి నుంచి.....

(ఇంటరప్షన్స్)

నేను మాట్లాడింది ఇర్రిలవెంట్‌గా వుంటే తీసివేయండి. 1.20 మ.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, మీరే రూలింగ్ ఇచ్చారు. సంబంధించిన విషయానికే.....

(ఇంటరప్షన్స్)

ఛైర్మన్:- దయచేసి కూర్చోండి. ఎందుకంటే, I am asking you to resume your seat.

శ్రీ వి. జగపతిరావు:- ఎందుకు చెబుతున్నానంటే, దానికి, దీనికి సిమిలారిటీ వుంది కాబట్టి చెబుతున్నాను.....

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మీరు రూలింగ్ ఇచ్చారు చూడండి.....

(ఇంటరప్షన్స్)

న్యాయశాఖా మంత్రి (శ్రీ ఏ. ధర్మారావు):- పాయింటాఫ్ ఆర్డర్. అధ్యక్షా, తమరి అనుమతితో – మర్డర్స్ గురించి ఇందాకా ప్రస్తావించినప్పుడు, కంటెక్స్టుని బట్టి రిలెవెన్స్ లేదని అన్నారు. కానీ, ఇలాంటి సిమిలర్ ఇన్సిడెంట్స్ దీనికి రిలెవెన్స్ లేదని తమరు అనలేదు. అట్లాంటి రూలింగ్ అంటూ ఇవ్వలేదు. ఒకటి ఒకచోట రిలెవెంట్ అయితే, అది యింకో కాంటెక్స్టులో అది రిలెవెంట్ కాకపోవచ్చు. సిమిలర్ అనేది గతములో ప్రభుత్వము అట్రాక్ట్ చేసింది. శాసనసభలో ఏమి జరిగిందో, They are all quite relevant. They have to be mentioned here.

(ఇంటరప్షన్స్)

ఛైర్మన్:- మీరు చెప్పిన విషయంలో – జగపతిరావుగారు మాట్లాడింది, నేను వారు ఏ సందర్భములో మాట్లాడింది నేను గమనించలేదు. ధర్మారావుగారు.....

(ఇంటరప్షన్స్)

ధర్మారావుగారు చెప్పినట్లుగా, వారు చెప్పింది కూడా, ఆ సందర్భములో నేను అన్న మాటను జనరలైజ్ చేయకూడదు. జగపతిరావుగారు మాట్లాడింది అసందర్భంగా వుంటే, నేను చూసి ఎక్స్‌పంజ్ చేస్తాను.

శ్రీ వి. జగపతిరావు:- థాంక్యూ. నేను ఎందుకు చెబుతున్నానంటే.....

(ఇంటరప్షన్స్)

ఛైర్మన్:- వారిని కంప్లీట్ చేయనీయండి.

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తేసుకువచ్చిన విషయము: శ్రీ వి. శివారెడ్డి, ఎం. ఎల్. ఏ. గారి అమానుష హత్య మరియు తరుపరి జరిగిన విషయములను గూర్చి.

12 [illegible]

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఇంతకు ముందు తమరు [illegible] నేను కంట్రిక్షను కూడా చెప్పక ముందే, ఇది కాకుండా వేరే [illegible] వీలులేదని, రూలింగ్ ఇస్తున్నానని అన్నారు. నేనప్పుడు అడిగాను. [illegible] లేక అందరికీ వర్తిస్తుందా అని అంటే, అందరికీ వర్తిస్తుందని [illegible] కాంట్రిక్షన్లో మాట్లాడుతున్నానో అది చెప్పకముందే చెప్పారు. [illegible] చెప్పింది వినండి. తరువాత నేను చెప్పింది వినండి. తరువాత రూలింగ్ ఇవ్వండి.

ఛైర్మన్:– నేను వారి రికార్డు చూచిన తరువాత చెబుతాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– మాది కూడా వినండి.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– మీరిచ్చే రూలింగ్ జుడీషియస్గా వుండాలి. మీరిచ్చిన రూలింగ్నే కాంట్రడిక్ట్ చేసి మాట్లాడుతున్నారు.

ఛైర్మన్:– మిస్టర్ రఘుమారెడ్డిగారు, Don't comment on the Ch[illegible]

(Interruptions)

Don't comment on the Chair. వారు మాట్లాడింది నేను రికార్డు [illegible] అవసరమయితే తొలగిస్తాను అని చెప్పాను.....

(అంతరాయములు)

దయచేసి కూర్చోండి. క్లారిఫికేషన్సుకు నేను అవకాశం ఇచ్చాను. దయచేసి కూర్చోండి.

Sri N. Chandrababu Naidu:- No, No.

(Opposition Members on their legs)

Chairman:- What is this 'No, No'. I am asking the Members to resume their seats. దయచేసి కూర్చోండి.

Sri P. Ashoka Gajapathi Raju:- I said I will look into it.

(Interruptions)

Chairman:- Please resume your seats.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, this is unfair. There has to be some fairness. There cannot be a situation where the same ruling is not applied to all the people here. When Mr. Babu raised the issue here that this is what the people are thinking of about the murder of Mr. Ranga, you have requested him straight away not to go into it saying that these contrasts are not good. He has asked clearly whether this ruling applies to every one, you said that it does apply to every one. Now this Hon. Member has raised the same issue and gone into that again. When it comes to the same issue, what applies to Mr. Babu should apply to Mr. Jagapathi Rao. It is totally unfair. You kindly expunge this so that we can go ahead. Let your ruling hold good for all the Members.

Sri A. Dharma Rao:- It is casting aspersions on the Chair.

(Interruptions)

Chairman:- Please resume your seats. It is enough. You need not react so much. Please hear me.

Sri N. Chandrababu Naidu:- No, No.

Sri M. Raghuma Reddy:- This is not fair.

Chairman:- I am not allowing you. Nothing will go on record.

(Interruptions)

ఛైర్మన్:- నేను మరొకసారి చెబుతున్నాను. చంద్రబాబునాయుడుగారు మాట్లాడిన సందర్భములో - ఆయన శివారెడ్డిగారి మర్డర్ గురించి మాట్లాడిన సందర్భములో దాన్ని సీరియస్‌గా డైల్యూట్ చేయవద్దనే సదుద్దేశముతో.....

(ఇంటరప్షన్స్)

దయచేసి కూర్చోండి. ఇష్యూని డైల్యూట్ చేయవద్దనే సదుద్దేశముతో ఇది రిలవెంట్ కాదని అన్నాను కానీ, దాన్ని మరొక విధంగా మల్చడానికి వీలులేదు. అందులో ఇర్రిలవెంట్ వుంటే నేను దాన్ని చూస్తాను.

(ఇంటరప్షన్స్)

ఏదీ కూడా రికార్డులోకి పోదు. దాని స్పిరిట్‌ను అర్థం చేసుకోవాలని అన్నాను. కాని ఈ విధంగా వాడడం వల్ల లాభము లేదు. ఈ విధంగా వివాదానికి దిగడం మంచిది కాదు. వారు మాట్లాడింది ఇర్రిలెవెంట్‌గా వుంటే నేను చూచి తీసివేస్తాను.

శ్రీ వి. జగపతిరావు:– మీరేమైనా మర్డర్ చేశారా? మరి ఎందుకు భయపడి పోతున్నారు? భయపడడం ఎందుకు?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:– అయ్యా, స్పీకరుగారూ, ఇదేమిటి "హౌ ఆర్ యు"? అనేది – ఏమిటి ఆయన సభ్యుడు కాడా? ఇదేమి సాంప్రదాయము? మీకు ఎంత హక్కుందో, ఆయనకు కూడా అంతే హక్కుంది.

శ్రీ వి. జగపతిరావు:– ఆ ప్రక్కన కూర్చున్న చాలామంది సభ్యులు పుట్టకముందే నేను లెజిస్లేటరును. నేను రాజకీయాల్లో వున్నాను. 1947 నుండి నేను రాజకీయాల్లో వున్నాను. పదేపదే ఆయనకు ఏమి సంబంధమని అంటున్నారు. ఆంధ్రప్రదేశలో జరిగిన మర్డర్స్ మీద మాట్లాడే గుత్తాధిపత్యము ఇక్కడ చంద్రబాబునాయుడుకో, లేక ముద్దు కృష్ణమనాయుడుకో వుండాలని వారు భావిస్తున్నారు. వారికేమి సంబంధమని అంటున్నారు. నేను 16 సంవత్సరాల నుంచి లెజిస్లేటర్‌నని చెప్పాను. మీరు, చాలా మంది ఇక్కడ 1.30
కూర్చున్న వారు పుట్టక ముందే నేను రాజకీయాలలో వున్నాను. 1947 నుంచి హైదరాబాదు ము. స్వాతంత్ర్య సమర పోరాటములో పాల్గొన్నాను. కాబట్టి నాకు ఏమీ సంబంధము లేదని మాట్లాడే హక్కు మీకు లేదని అంటున్నాను. నేను మాట్లాడేది, రంగా హత్య విషయములో......

శ్రీ పి. నాగేశ్వరరావు:– వారు 16 ఏళ్ల నుంచి ఎం.ఎల్.ఏ. అంటే ఇక్కడ ఉన్న వారు అప్పటికి పుట్టకుండా ఎట్లా ఉంటారు?

శ్రీ వి. జగపతిరావు:– రాజకీయాలలో అన్నాను నేను. నేను ఎందుకు చెప్తున్నాను అంటే శివారెడ్డిగారు – రంగాగారు వారు చనిపోయే ముందు కంటే.....

Chairman:- Please come to the point.....

శ్రీ వి. జగపతిరావు:– శివారెడ్డిగారు ఎలాంటి అభియోగం ప్రభుత్వం పైన, ముఖ్యమంత్రిపైన చేయలేదు కాని రంగాగారు వారు చనిపోయే కంటే ముందు దాదాపు ఐదారు మాసాల మొదటి నుంచి తన చావుకు ఎన్.టి. రామారావుగారు డైరక్టుగా బాధ్యులని రంగాగారు వారి స్వదస్తూరీతో వ్రాసి సంతకం పెట్టి ప్రభుత్వానిక్, డి.జి.పి. గారికి కూడా ఇవ్వడం జరిగింది. ఆ లెటర్ కాపీలు ఈరోజు సభ ముందు పెడతాను.

(ఇంటరప్షన్స్)

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము: శ్రీ పి. శివారెడ్డి, ఎం.ఎల్.ఏ.గారి అమానుష హత్య మరియు తదుపరి జరిగిన విషయములను గూర్చి.

వారి స్వహస్తాలతో, వారి సంతకముతో నేను ఒకవేళ చస్తే నన్ను చంపడానికి ప్రయత్నం చేసినది ఎన్.టి. రామారావుగారు అని వ్రాసి ఇచ్చిన లెటర్ మీకు పెట్టడానికి సిద్ధముగా ఉన్నాను. దీనికి వారు అంత తొందరపాటు పడవలసిన అవసరం లేదు. కాకపోతే కాలేదని చెప్పండి. ఇకపోతే మన రాష్ట్రములో హత్యా రాజకియాల విషయంగా పదేపదే కాంగ్రెస్ మీద అభియోగాలు చేసినటువంటి వారికి 1991 నుంచి 1993 వరకు ఆంధ్రరాష్ట్రములో ఎన్ని ఫేక్షనిజం మర్డర్స్ జరిగాయి. దానిలో ఎవరెవరు ఎంతమంది చనిపోయారు అనే విషయం మనకు పత్రికల ద్వారాలో కూడా తెలుసు. పేపర్స్‌లో కూడా పబ్లిష్ అయిన ప్రకారం కాకుండా ప్రభుత్వం అందించిన సమాచారాన్ని నేను సభ ముందు పెడుతున్నాను. 1991వ సంవత్సరంలో 44 రాజకీయ ముఠాల గ్రూపుల తగాదాల వలన హత్యలు జరిగితే దానిలో 17 మంది కాంగ్రెస్ వారు 26 మంది తెలుగుదేశం వారు, 1992వ సంవత్సరములో 82 రాజకీయ హత్యలు జరిగితే దానిలో 37 మంది కాంగ్రెస్‌కు సంబంధించిన నాయకులు 20 మంది మాత్రమే తెలుగుదేశం వారు, 1993వ సంవత్సరములో 35 రాజకీయ హత్యలు జరిగితే దానిలో 22 మంది కాంగ్రెస్ వారు 13 మంది మాత్రమే తెలుగుదేశం వారు ఉన్నారు. ప్రతి రాజకీయ హత్య వెనుక ఈ రాష్ట్రములో జరిగినటువంటి హత్యల వెనుక ఏ దుష్ట హస్తాలు పనిచేస్తున్నాయో, ఎవరు వారందరిని చంపేస్తున్నారని నేను అడుగుతున్నాను దాదాపు 200 పైన కాంగ్రెస్ కార్యకర్తలు, కాంగ్రెస్ నాయకులు హత్య కావించబడితే వీటి వెనుక ఏ అదృశ్య హస్తాలు ఉన్నాయి అనేది మీరు ఆలోచించవలసిన అవసరం ఉందని నేను ఈ సభను కోరుతున్నాను. ఈ రోజు ఇక్కడ ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 5 మంది ఎం.ఎల్.ఏ.లు చంపబడ్డారు. 1 ఎం.ఎల్.సి., 4 ఎం.ఎల్.ఏ.లు. భారత దేశములో ఇద్దరు ప్రధానమంత్రులు వేలాది సంఖ్యలో సెక్యూరిటీ గార్డ్స్ ఉన్నా కూడా హత్య కావింపబడ్డారు. అన్నింటి కంటే పెద్ద రాష్ట్రమైన అమెరికాలో వేల సంఖ్యలో సెక్యూరిటీ గార్డ్స్ ఉండగా కోట్ల డాలర్లు ఖర్చు పెడుతూ ఉన్నా అబ్రహాంలింకన్ మొదలు కొని జాన్ ఎఫ్ కెనడీ వరకు అయిదుగురు ప్రెసిడెంట్స్ హత్య కావింపబడ్డారు. నేను ఎందుకు చెపుతున్నాను అంటే ఈ దేశములో ప్రధాన మంత్రులు ఈ దేశములో సెక్యూరిటీ గార్డ్స్ లేక చచ్చిపోయారా లేక అమెరికాలో అయిదుగురు ప్రెసిడెంట్స్. వేల సంఖ్యలో సెక్యూరిటీ గార్డ్స్ ఉండగా కోట్లాది డాలర్లు ఖర్చుపెడుతూ ఉండగా కూడా అబ్రహాం లింకన్ మొదలుకొని జాన్ ఎఫ్ కెనడీ వరకు వారు అయిదుగురు ప్రెసిడెంట్స్ హత్య కావింప బడితే సెక్యూరిటీ గార్డ్స్ లేక వారు చావలేదని చెప్పి సభ దృష్టికి తెస్తున్నాను. మరింకా చూస్తే ఈ రకంగా వారు మీ మాదిరిగా కాంగ్రెస్ వారు చంపారని డెమొక్రాటిక్ పార్టీ వారు రిపబ్లిక్ పార్టీ పైన చెప్పలేదు. ఇద్దరు కాంగ్రెస్ ప్రధానమంత్రులు చచ్చిపోతే ఈవేళ బి.జె.పి. చంపేసిందని చెప్పలేదు. కాబట్టి ఈ రకమైన పిచ్చి అభియోగాలు చేయవద్దని చెపుతున్నాను. ఇకపోతే శాసనసభ్యులకు ఇవ్వవలసినటువంటి ప్రొటెక్షన్ విషయంగా సెక్యూరిటీ గార్డ్స్ ఇక్కడ హోమ్ మినిస్టర్ లేకుంటే డైరెక్టుగా చీఫ్ మినిస్టర్‌కి సంబంధము లేదని చెప్పి ఘంటాపథంగా చెపుతున్నాను. ఎందుకంటే కన్సర్‌న్డ్ డిస్ట్రిక్ట్ ఎస్.పి.,

లేకుంటే డి.జి.పి. గాని, లేకుంటే ఐ.జి.పి. ఇంటెలిజెన్స్ అక్కడ ఉండే క్రైమ్ ప్రాధాన్యతను బట్టి ఒకవేళ అది ఫేక్షనల్ డెత్‌లో ఇన్‌వాల్వ్ అయినటువంటి కేసు లేకపోతే ఎక్స్‌ట్రిమిస్ట్స్ త్రెట్‌లో ఉండేటటువంటి కేసులను బట్టి లైసెన్సులు ఇవ్వడం, లేక ప్రొటెక్షన్ ప్రొవైడ్ చేయడం గాని ఒక పద్ధతిగా జరుగుతోంది. ఈ పద్ధతి తెలుగుదేశం హయాములో నిర్వచించిన పద్ధతిలోనే జరిగాయి. మీరు ఏ పద్ధతి పెట్టారు, పేనిగ్ అయితే లెజిస్లేటర్స్‌కి వ్రాతపూర్వకంగా ఇచ్చారో – రంగా మర్డర్ కేసులో కేంద్ర ప్రభుత్వం మిమ్మల్ని లెటర్ పూర్వకంగా ఇమ్మంటే మీరు వ్రాతపూర్వకంగా వ్రాసి ఇచ్చారో ఇద్దరు గన్‌మేన్‌ల కంటే ఎక్కువ ఇచ్చే అధికారం లేదని ఇచ్చారు. ఆ ఇద్దరు గన్‌మెన్‌లకు కూడా మీరు చిన్న తుపాకులు ఇచ్చారు. మరి ఈరోజు ప్రొవైడ్ చేసిన గన్‌మెన్‌లకు అధునాతన మైన మెషీన్ గన్స్ 90 రౌండ్స్ ఆఫ్ ఏమ్యునేషన్‌తో రెండు మెషీన్ గన్స్ ఇచ్చారు. కాబట్టి ఈరోజు వారికి ప్రొటెక్షన్ ఇవ్వలేదనేటటువంటి విషయం కాదు. రంగా కేసులో మీరు జీప్‌ను విత్‌డ్రా పెట్టారు, సెక్యూరిటీ గార్డ్‌ను విత్‌డ్రా పెట్టారు. మరి ఈ రోజు సెక్యూరిటీ గార్డ్స్, ఆరు వరకు లైసెన్సులు, నలుగురు పెర్సనల్ సెట్టి, గార్డ్స్ ఇంత మంది ఉండి శివారెడ్డిగారు వారు స్వంతముగా కూడా వారు ప్రొటెక్ట్ చేసుకొనేటటువంటి పరిస్థితులు ఉండిన విషయం అందరికీ తెలిసినదే. మరి ఈరోజు చూశాము స్టేట్‌మెంట్స్. వారు అజాగ్రత్త వల్ల చనిపోయారని చెప్పి ఆరు పేపర్స్, నిర్లక్ష్యమే ప్రాణం తీసిందని, అజాగ్రత్త వల్లనే వారి మరణం జరిగిందని దాదాపు ఆరు పేపర్స్ వ్రాశాయి. వ్రాస్తే దానిని ప్రభుత్వ మర్డర్ అని చెప్పి మీరు అభాండాలు వేసే పద్ధతి మంచిది కాదు. ఈ కుటిల రాజకీయ నీతిలో ఈ రకంగా వేసి మీరు మనుగడ పొందాలనే ప్రయత్నం చేస్తున్నారు తప్పిస్తే ఇందులో వాస్తవం లేదని మనవిచేస్తున్నాను. ఇంత వరకు కూడా ఈ హత్యా రాజకీయాల విషయంగా ఎవరినీ కూడా ప్రోత్సహించే పరిస్థితి ఇదివరకు రాలేదు, ఇక రాబోదని నేను చెపుతున్నాను. వారిని రాజకీయ లబ్ధి కొరకు వాడుకోవడం క్షుద్ర రాజకీయాల కొరకు శవాలను దించడం, వాటి విషయంగా పదేపదే అటువంటి పరిస్థితి తీసుకువచ్చి ప్రజలలో దుమారం లేపడం మంచిది కాదు. వాస్తవాలు తేల్చేటటువంటి స్టాటిస్టికల్ రిపోర్ట్స్ ఏవయితే ఉన్నాయో – భవిష్యత్తులో ఈ ఫేక్షనల్ ఫైట్స్‌కి సంబంధించి ఎవరికైనా సెక్యూరిటీ స్పీకర్‌గారి ద్వారా ఎవరికి ఏ రకమైన ప్రొటెక్షన్ అయినా ఇవ్వాలంటే ఒక పాలసీ నిర్ణయం జరగాలి. ఎక్స్‌ట్రిమిస్ట్స్ త్రెట్స్ వారికి, ఫేక్షనల్ ఫైట్స్‌కి ఈ రాయలసీమలో ఎలాంటి ప్రాణభయం ఉండేవారు ఉన్నారో వారికి, ఎవరికి ఏ రకమైన ప్రొటెక్షన్ ఉండాలో ఒక పాలసీ, గైడ్‌లైన్స్ ప్రభుత్వములో ఫ్రేమ్ చేయాలని ఈ రోజు వారికి కావలసింది వారి భార్యకు కాని, వారి కుమారులకు కాని, వారి కుమార్తెకు కాని ప్రొటెక్షన్ ఇవ్వవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వారికి అన్ని విధాల సౌకర్యాలు కలుగజేయాలని కోరుతున్నాను. ఈరోజు హంతకులు బయటకు వచ్చి ఒక్కొక్కరు వారు స్టేట్‌మెంట్స్ ఇష్యూ చేశారు. మేము ఎప్పుడు చంపాము, ఎట్లా చంపుతున్నాము, ఎక్కడ కుట్ర చేశాము, ఎంత మంది ఉన్నాము అని. చంపాక కూడా ఈరోజు హత్య చేసిన వారిని

పట్టుకోమని తెలుగుదేశం నాయకులు ఒక్కరు కూడా చెప్పలేదు. నేరం విషయంగా ఒక్క మాట కూడా చెప్పలేదు. నేరం వారికి అక్కరలేదు. హత్య చేసిన వారికి శిక్ష వారికి అక్కర లేదు. ఏమైనా ముఖ్యమంత్రిగారు, హోమ్ మినిస్టర్‌గారిని కండెమ్ చేయాలనేటటువంటి ఏకైక స్లోగన్ తప్పిస్తే ఈరోజు ఎందుకు మాట్లాడరని అడుగుతున్నాను. దాదాపు ఆరు మంది హత్యా నేరస్థులు పట్టుబడితే వారి స్టేట్‌మెంట్ విషయం ఇక్కడ చర్చకు రాదు. కాబట్టి, దీనిలో రాజకీయ కుతంత్రాలతో క్షుద్ర రాజకీయాల కొరకు ఈ రాజకీయాలను కలుషితం చేయవద్దని మనవిచేస్తూ వారికి ప్రాణభయం లేకుండా వారందరికీ ప్రొటెక్షన్ ఇవ్వాలని నేను కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్):– అధ్యక్షా, ఈ నెల 6వ తారీఖున, ఆ రోజు బ్రతికి ఉన్న శివారెడ్డిగారు తీవ్రమైన ఆవేదనతో, తీవ్రమైన భయాకృత వాతావరణములో ఆయన ఉపన్యాసం ఇచ్చారు. ఆ ఉపన్యాసం మీరు ఒకసారి చూస్తే స్పష్టముగా అర్థమవు తుంది. వారు అన్న మాటలు ఏమిటంటే నాకు శాసనసభ్యుల క్వార్టర్స్ నుంచి శాసనసభకు రావాలంటే ప్రాణహాని ఉన్నది, నా ప్రాణానికి రక్షణ లేదు కాబట్టి మీరు రక్షణ ఇవ్వాలండి, నన్ను కాపాడాలని హోమ్ మినిస్టర్‌గారికి మీ ద్వారా రిక్వెస్ట్ చేశారు. వారు చెప్పిన దాని పైన మేము, కాంగ్రెస్ వైపు నుంచి కూడా, ప్రతిపక్ష పార్టీల నుంచి అందరం కూడా రక్షణ ఇవ్వాలని, అదనపు రక్షణ ఇవ్వాలని కోరాము. కాని మన హోమ్ మినిస్టర్‌గారు మేము పదిసార్లు చెప్పినప్పటికి వారు అన్నది ఏమిటంటే ముఠా రాజకీయాలు ఉన్న వ్యక్తులకు మేము రక్షణ ఇచ్చే అవసరం లేదు, మాకు ఒక కమిటీ ఉన్నది, ఆ కమిటీలో పరిశీలన చేయాలి. అప్పుడే మేము రక్షణ ఇస్తామని మేము చాలాసార్లు చెప్పినప్పటికీ కూడా వారు ఈ మాటలే అన్నారు.

1.40 మ. ఎన్నోసార్లు కోరినప్పటికీ కూడా వారు యీ మాటను అన్నారు. కాని నేను రక్షణ ఇస్తాను – నేను కాపాడతాను అని ఒక్కమాట కూడా హోం మినిస్టరుగారు యివ్వలేదు. చివరకు తమరు – స్పీకరుగారు ఆదేశాలు యివ్వవలసిన పరిస్థితి వచ్చింది. స్పీకరుగారు ఏమి చెప్పారు – అదనపు రక్షణ యివ్వాలని చెప్పారు. స్పీకరుగారు ఆదేశాలు యిచ్చిన వెంటనే 15 నిమిషాలలో ఇక్కడ ఆయనకు రక్షణ యివ్వవలసిన అవసరం వున్నది. అదనపు రక్షణ యివ్వవలసిన బాధ్యత హోం మినిస్టరుపై వున్నది. కానీ హోం మినిస్టరుగారు అది అతిక్రమించి ఒకరోజు తరువాత మేము పరిశీలిస్తున్నాం – రక్షణ ఇస్తున్నాం అని స్టేట్‌మెంట్ ఇచ్చారు. కానీ, 8వ తారీఖున ఆయన హత్య కావింపబడ్డారు. మీకు తెలుసు, 7వ తారీఖున వివాహ సందర్భంలో అక్కడికి పోతే సంఘ విద్రోహ శక్తులు సుమారు 8 మంది బాంబులతో వచ్చి దాడి చేశారు. హత్య చేయడం జరిగింది. ఇందులో అందరికీ అనుమానం రావలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఎందుకంటే, ఆదేశాలు యిచ్చిన తరువాత ఒకరోజు తరువాత కూడా మీరు అదనపు రక్షణ యివ్వలేదు. దీనిలో హోం మినిస్టరుగారి బాధ్యత లేదాయని అడుగుతున్నాను. నైతిక బాధ్యత లేదా అని అడుగుతున్నాను. హోం మినిస్టరుగారిని నేను కోరేది ఏమిటంటే, హోం మినిస్టరుగారి బాధ్యత వహించి వెంటనే

రాజీనామా చేయవలసి వుండె. రాజీనామా చేయాలి. ఎందుకంటే, ఆదేశాలు యిచ్చిన తరువాత కూడా దాన్ని అమలు జరిపేందుకు బాధ్యత వహించకుండా హోం మినిస్టరుగారు వుంటే, హోం మినిస్టరుగారిపైన అనుమానం రాదా అంటే, అందరికీ అనుమానం వస్తుంది. కాబట్టి ఆయనకు నైతిక బాధ్యత వుంటే – మేము కోరేది ఏమిటంటే, వారు రాజీనామా యివ్వవలసిన అవసరం వున్నది. వారు రాజీనామా యివ్వలేదు; కానీ ముఖ్యమంత్రితో ప్రత్యేకంగా మనవిచేసేది ఏమిటంటే, వారిని రాజీనామా యివ్వాలని కోరాలి. వారు కూడా, వారికి ప్రతిష్ట గౌరవం వున్నట్లయితే, యీ హత్యతో అతీతంగా వున్నట్లయితే వారు కూడా ఆదేశం యివ్వవలసిన బాధ్యత మన యొక్క ముఖ్యమంత్రిపై వున్నది. నేను ప్రత్యేకంగా ముఖ్యమంత్రిగారితో కోరుతున్నాను. మీరు పరిశీలన చేయాలి. యిది గమనించవలసిన బాధ్యత వున్నది. నేను ఒక విషయం చెపుతున్నాను. యీనాడు ఆంధ్రప్రదేశ్‌లో హత్యా రాజకీయాలు ప్రోత్సహించేవారు ఎవరైనా సరే, వారిని అణచివేయవలసిన బాధ్యత యీ ప్రభుత్వం పైన వున్నదా లేదాయని అడుగుతున్నాను.

(ఇంటరప్షన్)

ఆంధ్రప్రదేశ్‌లో మీరు హత్యా రాజకీయాలు ప్రోత్సహిస్తున్నారు. మీరు అదనంగా రక్షణ యివ్వవలసిన బాధ్యత వున్నది. రాజకీయ ముఠా తగాదాలు వున్నాయి; రాజకీయ హత్యల నుంచి మీరు వారిని అణచడానికి మీ హయాంలో ఏమి చర్య తీసుకున్నారని అడుగుతున్నాను. రాయలసీమ పరిస్థితి ఏమిటి? ముఠా తగాదాలు, తరువాత హత్యా రాజకీయాలపై మీరు ఏమి చర్య తీసుకున్నారు? ఈ హత్యా రాజకీయాలను మీరు ప్రోత్సహించినట్లయితే మన రాష్ట్రంలో ప్రజలు మౌనం వహించరు అని చెప్పాము. బుద్ధి చెపుతారని చెబుతున్నాను. శాంతి భద్రతలు కాపాడుకునే పరిస్థితుల్లో లేరని స్పష్టం చేయవలసి వుంటుంది. కాబట్టి, నేను ఒక్కటే మనవిచేస్తున్నాను. నేను కమ్యూనిస్టు పార్టీవైపు నుంచి – సమయం లేకున్నా కూడా ఒక విషయం చెప్పి ముగించడానికి ప్రయత్నం చేస్తున్నాను. విజయవాడలో అప్పుడు తెలుగుదేశం గవర్నమెంటు వుండేది. అప్పుడు ఆయన శాంతియుతంగా నిరాహార దీక్ష చేసినప్పుడు వారిని హత్య చేశారు. దాని ద్వారా విధ్వంసకాండ ఏర్పడితే మేము శాసన సభలో చర్చించాము. శాసనసభలో హోం మినిస్టరుగారిని రిజైన్ చేయాలని చెప్పాము. ఆయన వెంటనే నైతిక బాధ్యత వహించి రాజీనామా చేశారు. కాబట్టి, యిప్పుడు కూడా నైతిక బాధ్యత వహించి రిజైన్ చేయవలసిన బాధ్యత ఈయనపై వున్నది. నేను ఒక్కటే చెప్పదలచుకున్నాను అధ్యక్షా, సి.పి.ఐ. డిమాండు స్పష్టంగా మేముందు పెడుతున్నాం. హోం మినిస్టరుగారు వెంటనే రాజీనామా చేయాలి. సి.బి.సి.ఐ.డి.తో విచారణ చేయించాలి. శివారెడ్డిగారి భార్యకు అన్ని విధాలా రక్షణ యివ్వాలి. రాయలసీమలో జరుగుతున్న యీ ముఠా తగాదాలు, హత్యా రాజకీయాలను వెంటనే అరికట్టడానికి చర్యలు తీసుకోవలసిన బాధ్యత ఉన్నది. వారిని అరెస్టు చేయవలసిన బాధ్యత వున్నది. ఎవరికి అయితే మీరు లైసెన్సులు యిచ్చారో విత్‌డ్రా చేయవలసిన బాధ్యత యీ ప్రభుత్వంపై వున్నది. అదే విధంగా, యీ సంఘ విద్రోహశక్తులు ఎవరు అయితే శివారెడ్డిగారిని హత్య చేశారో వారిపై

కఠినాతికఠినంగా చర్యలు తీసుకోవలసిన బాధ్యత వున్నది. కాబట్టి నేను స్పష్టంగా, నాలుగు, అయిదు డిమాండ్లను మీముందు వుంచుతున్నాను. ప్రభుత్వం ఆలోచించాలి. ముఖ్యమంత్రిగారు ఆలోచించాలి. నైతిక బాధ్యత వుంటే, హోం మినిస్టరుగారు వెంటనే రాజీనామా చేయవలసిన బాధ్యత వుంటుంది. కాని వారు రాజీనామా చేయకపోతే ముఖ్య మంత్రిగారు వారిని రాజీనామా చేయాలని కోరాలి. వారి ప్రతిష్ట, గౌరవం పెరుగుతుందని మీద్వారా నేను ప్రత్యేకంగా మనవిచేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:– నిన్న మేము అడ్జర్న్‌మెంటు మోషన్ యిస్తే రిజెక్టు చేశామన్నారు. 304 ఎలా చేశారు. ఆన్సర్ రాలేదు. వుయ్ ఆర్ ఎంటైటిల్డ్ టు గెట్ యిట్. మాకు యివ్వలేదు.

ఛైర్మన్:– ఇస్తారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నకేరికల్):– నేను కొన్ని పాయింట్లు మాత్రమే చెప్ప దలచుకున్నాను. ఇక్కడ, అంతకు పూర్వం శ్రీ పి. శివారెడ్డిగారి క్యారక్టర్ ఏమిటి? ఆయన ఏమిటి? ఎన్ని మర్డర్స్ చేశారు? ఏమి చేశారని మాకు నిమిత్తం లేదు. ఎందు కంటే, ఆయన చేసిండా లేదా అని రుజువు పరచవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వున్నది. నేను చెప్పదలచుకున్నది ఒక్కటే – మొన్ననే కాదు, గతంలో వరుసగా గత ఒక సంవత్సర కాలం నుంచి శివారెడ్డిగారు మూడు, నాలుగుసార్లు యీ విషయం లేవనెత్తినారు. "అయ్యా, నాకు సరైన ప్రొటెక్షన్ లేదు; అదనపు ప్రొటెక్షన్ కావాలి, నా ప్రాణానికి హాని వున్నదని", కేసులు పెట్టించి తరువాత రద్దు చేశారు. ఆ రద్దు చేసిన సందర్భంలో మరొకసారి అన్నారు. అప్పుడు, జగపతిరావుగారు గౌరవనీయ సభ్యులు చెప్పినట్లు అప్పుడు మాత్రం కొన్ని ఆరోపణలు చేశారు. మొన్న యిక్కడ ఆరోపణ చేయని మాట నిజం. రక్షణ కావాలని, రక్షణ కావాలి; రక్షణ కావాలి అని ఒక నాలుగు, ఐదు నిముషాల సేపు అంటే, కూడా హోం మినిస్టరుగారు అందుకు ఏదో ఎక్స్‌ట్రీమిస్ట్సుతో ప్రమాదం వుంటే ప్రొటెక్షన్ ఇస్తాము కాని అసలు ముఠా తగాదాలకు ఎట్లా యిస్తామని అన్నారు. దీంట్లో, హైకోర్టు ఆదేశాలు వున్నాయి. అంటే, అది నేను చూడాలి, రేపు చూస్తాను అని, రేపు చూసి మాట్లాడుతానన్నారు. అంటే, నేను అన్నాను. రేపు సెలవు అండి, నాలుగు రోజులు వరుసగా సెలవులున్నాయి. నాలుగు రోజుల్లో ఆయన పని అవుతుంది, అందుకని మీరు దయచేసి ఆదేశాలు యివ్వండి, యీ శాసనసభ్యుడు వెళ్ళే వరకు అయినా బాధ్యత వహించా లని అన్నాను. ఆయనగారు స్పందించకపోగా నేను ఎన్నిమార్లు చెప్పినా అదే అభిప్రాయం చెప్పారు. ఇక్కడ, అక్కడ జరగలేదు. హత్య జరిగింది. స్పష్టంగా ఇవాళ అనుమానం వచ్చింది. ఎందుకు అనుమానం వచ్చిందంటే, మస్కతిగారు మాట్లాడిన దానిమీద ఒకమాట అన్నారు; అమానుల్లాఖాన్‌గారు మాట్లాడిన దానిమీద హోం మినిస్టరుగారు కూడా ఒక గ్రూప్‌గా కనపడుతుందనే మాట అన్నారు. యిదే శాసనసభలో – అది ఏమీ లేదు, దీనికి

ఏమాత్రం భద్రత లేదు అనుకుంటే. యిదే సభ ముందు, అందరి సమక్షంలో మే... ఆ సమయం వరకు అక్కడ వుంచి, అంత ప్రమాదం లేని భావించి ప్రొటెక్షను ఉపసంహ[illegible] యిచ్చిన తరువాత శాసనసభ నుంచి రావడానికి. పోవడానికి నాకు ప్రమాదం వున్నదని చెప్పిన వ్యక్తికి మీరు అదనపు ప్రొటెక్షన్ యివ్వడానికి ఆదేశించలేదు. హైకోర్టు ఆదేశం వున్నాక కూడా ఎందుకు యివ్వలేదు? తెల్లారితే నాలుగు గంటలకు హత్య. రెండు సమస్య దీన్నిబట్టి ఏమి అనుకోవాలి? రెండవ సమస్యను నేను అడుగుతున్నాను. [illegible] చెపు తున్నారు - అతనికి వున్న ప్రొటెక్షన్‌ను ఎందుకు తీసుకెళ్లలేదు. ఆ పెళ్లికి ఎందుకు తీసుకెళ్లలేదంటే, అయ్యా, ఆయన చెప్పాడంట, ఇంటి దగ్గర వుండి నేను కార్యక్రమానికి పోతున్నానని చెప్పి వెళ్లిపోయాడని చెపుతున్నారు. ఆ సమయంగా ఎవరు వెళ్లి [illegible] వస్తారని యిప్పుడు చెపుతున్న మైసూరారెడ్డిగారికి తెలిసివుండాలి, కడప జిల్లా నుంచి పెళ్లికి ఎవరు వచ్చేవారు, ఎవరెవరన్నది తెలిసి వుండాలి. అక్కడ ప్రొటెక్షన్ వుండాలి కదా? ప్రముఖ వ్యక్తులు పెళ్లికి వస్తారని రక్షణ ఏర్పాటు చేయవలసిన బాధ్యత హోం మినిస్టరుగారికి కలిగి వుండాలి. అది ఎందుకు కలుగలేదు. ఎందుకు రాలేదనే ప్రశ్న. చనిపోయిన తరువాత వీరు రాజ్‌భవన్‌కు తీసుకురావడం పొరపాటు కాని అదే సందర్భంలో నేను ఒకటి అడుగుతున్నాను. అసలు సి. బి. సి. ఐ. డి. కి అప్పుడే ఎందుకు యిచ్చారు? ఎవరూ కోరకుండానే నేరుగా ఎందుకు యిచ్చారు? [illegible] ఎందుకు యిచ్చారు? అట్లాగే ఎలిబీ పుస్తకంలోనే - [illegible] పెట్టినారు. పోలీసులు అట్లాంటి వ్యక్తులతో కేసులు పెట్టిన తరువాత యీ కేసు నడుస్తుండగా అసలు మీరు ఎందుకు పద్ధతి ప్రకారం చేయలేదని అడుగుతున్నాను. అధ్యక్షా, అందుకని ఇక్కడ హోం మినిస్టరుగారి పాత్ర ఉన్నదని, డైరెక్టుగాగాని, ఇన్‌డైరెక్టుగాగాని చెప్పలేను - నేను చూసినది కాదు, యీ యొక్క జరిగిన ఘటనలను బట్టి మాత్రం తప్పనిసరిగా కన పిస్తున్నది. చనిపోయిన తరువాత ఆయన భార్య నిరాహారదీక్ష చేస్తానంటే 85 మందిని ఈయన చంపాడు. ఆ 85 మంది భార్యలు కూడా వస్తారని అన్నారు. అప్పుడే ఎందుకు చేయలేదు? అది వదిలిపెట్టండి? 85 మర్డర్ కేసులలో శిక్షించబడాలి కదా? ఏదీ లేకుండా ప్రజలు నమ్ముతారు అనే పరిస్థితిలో ప్రభుత్వ భావించడం సబబా అని అడుగుతున్నాను. నేను ఏది చెప్పినా ఫర్వాలేదు అనే భావన వున్నది. పత్రికలు రాశాయి. ఏమాత్రం నైతిక బాధ్యత ఉన్నా హోం మినిస్టరుగారు పోవాలి - కాకపోతే అసలు ప్రభుత్వం మీదికి వస్తుంది యిది అని ఎడిటోరియల్స్ రాసిన పత్రికలున్నాయి. పత్రికలు ఏమి వ్రాసినది ప్రధానం కాదు. వారు చెపుతున్నారు రంగాను రామారావుగారు హత్య చేశారని. వుండ వచ్చు - కాని రంగా హత్య ఎట్లా జరిగిందని జడ్జిని వేశారు, మీరు ఎందుకు ఉపసంహ రించారు. ఏదీ తేల్చకుండా ఎందుకు ఉపసంహరించారు? మరొక సంగతి - అసలు ఆ నేరస్థులను పట్టుకుని శిక్షించకుండా దాన్ని అసలు వదిలేశారు. ఎవరు, ఏమిటి అనే పరిస్థితి ఆలోచించండి? మరొక సంగతి చెప్పారు. రాష్ట్రంలో ఎన్ని హత్యలు జరిగాయి?

కాంగ్రెసు ప్రభుత్వం వచ్చి నాలుగేళ్ళు గడుస్తున్నా నేటివరకు ఎన్ని మర్డర్స్ జరిగాయో వాటిప్పై న్యాయ విచారణ వేయండి? ఎవరు దేనికి బాధ్యులో తెలుస్తుంది — మీరు కనుక సిద్ధం అయితే యీ ప్రతిపక్ష పార్టీలన్నీ సిద్ధంగా వున్నాయని నేను చెప్పదలచుకున్నాను· ఒకవేళ ప్రభుత్వానికి, మీకు చిత్తశుద్ధి వుంటే, న్యాయ విచారణ జరిపించి తేల్చండి· మీ పక్షాన యిది తప్పు, మా పక్షాన యిది తప్పు అని తేల్చండి· అది లేదు — మీరు ఊరకనే అక్కడ చెప్పేది — అట్లాగే శివారెడ్డి హత్య విషయంలో వాస్తవం ఏమిటి? సి·బి·సి·ఐ·డి· కాదు తేల్చాల్సింది — న్యాయ విచారణ జరిపించండి? వాస్తవం తెలుస్తుంది? సిట్టింగు జడ్జితో విచారణ జరిపించండి? ఎవరి తప్పు ఏమిటి అని తెలువడానికి అవకాశం వుంది· రంగా మర్డర్ విషయంలో కాశ్మీర్ నుంచి జడ్జిని వేశారు· హైకోర్టు జడ్జి పనికిరాడని — అట్లాగే మీరు వేసి నిరూపించండి? వాస్తవం తెలుస్తుంది? మీ పాత్ర ఉందా లేదా తెలుస్తుంది· ఏ ప్రొటెక్షన్ ఎంత వరకు, ఎన్ని హత్యల్లో పాల్గొన్నారని తెలుస్తుంది· అ పని చేయాలని కోరుతున్నాను· చనిపోయినవారిప్పై నాలుగురాళ్ళు వేసి మన తప్పును కప్పుకునే పద్ధతిలో ఆలోచించవద్దు అని కోరుతున్నాను· మంచిది మంచిగా, చెడ్డది చెడుగా ఆలోచించగలిగినప్పుడు స్వచ్ఛంగా వుండగలుగుతామని కోరుతున్నాను· అట్లాగే ప్రజా స్వామిక సంస్థలు పాటించవలసిన బాధ్యత వుంది· మనంపోతూ వుంటాము, మనం పొద్దున వుండవచ్చు, పోవచ్చు· కాని, ప్రజాస్వామ్యం చిరకాలంగా వుండవలసిన అవసరం వున్నది· అందుకని ఆ ప్రజాస్వామ్య వ్యవస్థ విలువలను, దానియొక్క సూత్రాలను గౌరవించవలసిన అవసరం ఉన్నదని ఉభయులకు విజ్ఞప్తి చేస్తూ చెపుతున్నాను· అందుకు యీ విషయాలలో ఏమాత్రం మనం అసలు నైతిక బాధ్యతలను వదిలేసి మాట్లాడితే ప్రయోజనం కలుగదు· అందుకు నేను కోరేది ఏమిటంటే, ఇప్పటికైనా, సరైన రక్షణ వారి కుటుంబానికి ప్రొవైడ్ చేయండి? దానితోపాటు న్యాయ విచారణ చేయండి· అట్లాగే, హోం మినిస్టరుగారు నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలి· చేయకపోతే, ముఖ్య మంత్రిగారు అయినా వారిని రాజీనామా చేయించి, ఎవరు బాధ్యులు అని న్యాయవిచారణలో తేలినాక తిరిగి, బ్రహ్మాండమైన చక్కటి పోర్టుఫోలియోలు యివ్వండి? మాకు ఏమి అభ్యంతరం లేదు· ఏది కాదు, ప్రజలు అనేవారు వున్నారు? చివరికి వారి తీర్పు తుది తీర్పుగా వుంటుంది· వారు ఏమాత్రం కూడా కళ్ళు మూసుకుని వుండరు· ఏది చెబితే అది విశ్వసించరు·

శ్రీమతి వి· రత్నకుమారి:— అధ్యక్షా, మనతోబాటు యీ శాసనసభలో సభ్యుడుగా వున్న శివారెడ్డిగారు మరి నేడు లేరు· అందుకు తోటి శాసన సభ్యురాలిగా ఆయన మరణానికి, ఆయన కుటుంబ సభ్యులకు నా పూర్తి సంతాపాన్ని మీ ద్వారా తెలియజేస్తున్నాను· అధ్యక్షా, ఆయన మర్డర్ విషయములో అందరూ చూసినటువంటి సంఘటనలో ఆరోజు కనుక మనం తీసుకుంటే, మర్డర్‌కు ముందు రోజు యిదే శాసనసభలో 45 నిమిషాలపాటు తన ప్రాణానికి హాని ఉన్నదని, తనకు రక్షణ కావాలని చెప్పి యీ శాసనసభలో ఆయన కోరడం జరిగింది· 24 గంటలు జరగకుండానే ఆయన హత్య కూడా జరిగింది·

అంతకు ముందు రోజున ఆయన యిదే శాసనసభలో తన ప్రాణానికి హాని వున్నదని చెప్పి - అంత నొక్కి చెప్పినా 24 గంటలు తిరగకుండానే - ప్రభుత్వం అందరు శాసనసభ్యులకు యిచ్చినట్లుగా యిచ్చిన సెక్యూరిటీని ఆయన వదిలివెళ్ళారంటే ఆయన ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరించారనేది మనకు అర్థం అవుతోంది. ముఖ్యంగా, యీ శాసనసభలోనే వున్న ఒక శాసనసభ్యుడు ఇంటికి వెళ్ళాడు - ఆ తరువాత ఆయన కోడలుగారింటికి, శివారెడ్డిగారు వెళ్ళడం జరిగింది. ఒకసారి మనం లోతుగా ఆలోచిస్తే దగ్గుబాటి వెంకటేశ్వరరావుగారి ఇంటికి వెళ్ళేంతవరకు శివారెడ్డిగారి వెనకాల ప్రభుత్వం యిచ్చిన సెక్యూరిటీ వుంది. ఆయన ప్రభుత్వం నుంచి లైసెన్సు తీసుకున్న ఆయన ప్రైవేట్ సెక్యూరిటీ వున్నది. అదీ కాకుండా ఇంకా వేరే ఇద్దరు స్వంత సెక్యూరిటీ కూడా వున్నది కానీ, ఏ కారణం వల్లనో ఆయన దగ్గుబాటి వెంకటేశ్వరరావు దగ్గర నుంచి తన సెక్యూరిటీని వెనుకకు పంపించి కళా వెంకటరావుగారి కారులో వెళ్ళడం జరిగింది. దగ్గుబాటి వెంకటేశ్వరరావుగారి ఇంటి నుండి 2.00
ఆయన ఎటువంటి సెక్యూరిటీ తీసుకోకుండా వెడుతున్నారనేది, అక్కడున్న దగ్గుబాటి మ.
వెంకటేశ్వరరావుగారికి మాత్రమే తెలుసు. ఆయనతోబాటుగా వెళ్ళిన వ్యక్తులకు మాత్రమే తెలుసు. మనం కొంత లోతుగా ఆలోచించినట్లయితే కొన్ని నిజాలు బయటపడతాయి. ఆయన ఒంటరిగా వెడుతున్నారు అనే సమాచారం శత్రువులకు ఏ వ్యక్తులు చేరవేశారనేది బయటకు లాగవలసిన అవసరం ప్రభుత్వానికి ఎంతయినా వున్నదని మీద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. అలాగే ఆయన తనకు రక్షణ కావాలి, ప్రభుత్వం నుండి కానివ్వండి, ముఖ్యమంత్రుల నుండి కానివ్వండి, హోం శాఖ మంత్రుల నుండి కానివ్వండి, తనకు ప్రాణహాని వున్నదని మాట మాత్రంగా కూడా ఆయన అసలు వినలేదు నేను కూడా ఆయనతోబాటుగా గత మూడున్నర సంవత్సరాలుగా శాసనసభ్యురాలిగా వున్నాను. ఇది సభలో ప్రతి ఒక్కరికీ తెలిసిన విషయమే అధ్యక్షా. ఆయన సెక్యూరిటీ అడిగిన దానికి హోం శాఖ మంత్రిగారు తన పరిధిలో వున్నంతవరకు, నార్మ్స్ ప్రకారం అందరు శాసనసభ్యులకు యిచ్చినట్లుగానే ఆయనకు కూడా రక్షణ యివ్వడం జరిగిందని ఆయన ఈ సభకు తెలియ జేయడం జరిగింది. అధ్యక్షా, నా భర్త వంగవీటి మోహనరంగాగారు నాకంటే ముందు నాలుగు సంవత్సరాల పైకాలం యిదే శాసనసభలో శాసనసభ్యుడుగా వున్నారు. శ్రీ నాదెండ్ల భాస్కరరావుగారు ఒక నెల రోజుల కాలం ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వున్నప్పుడు, నా భర్త శ్రీ వంగవీటి మోహనరంగాగారు తన ప్రాణానికి ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం నుండి హాని వున్నదని, తనకు లైసెన్సు యివ్వండని ఆనాడు కోరడం జరిగింది. దాన్ని అర్థం చేసుకొని ఆనాటి ముఖ్యమంత్రిగారు నా భర్తకు లైసెన్సు యివ్వడం జరిగింది. కానీ దురదృష్టం నా పాలిట వుండబట్టో ఏమో, నెలరోజుల్లోనే మరలావారు (శ్రీ ఎన్.టి.రామారావును వుద్దేశించి) అధికారంలోకి రావడం జరిగింది. వారు అధికారంలోకి రాగానే నా భర్తకు యిచ్చిన లైసెన్సును సస్పెండ్ చేయడం జరిగింది. ఇదే శాసనసభలో, సస్పెండ్ అయిన తన లైసెన్సును రెన్యువల్ చేయవలసిందిగాను, తన ప్రాణాన్ని కాపాడుకునేందుకు అవకాశం యివ్వవలసిందిగాను కోరుతూ శ్రీ రంగా ఎంతగానో మొత్తుకోవడం జరిగింది.

అధ్యక్షా, ఎంతగా మొత్తుకున్నా ఆనాటి ప్రభుత్వం నుండి ప్రతిస్పందన లేదు. ఆ తరువాత హైకోర్టు నుండి సస్పెండ్ అయిన లైసెన్సును యిమీడియెట్‌గా రెన్యూవల్ చేయవలసిందిగా ఆర్డర్స్ తెచ్చుకున్నాము. దానికి కూడా ఆనాటి ప్రభుత్వం నుండి సమాధానం రాలేదు అధ్యక్షా. ఆ తరువాత నా భర్త ఈ రాష్ట్ర ప్రభుత్వం నుండి తాను సెక్యూరిటీని తెచ్చుకో లేనని భావించి, సెంట్రల్ గవర్నమెంట్‌కు తన ప్రాణ రక్షణ కోసం సెక్యూరిటీని యివ్వ వల్లసిందిగా కోరుతూ, కనీసం వారయినా ఆదుకోవాలని సెంట్రల్ గవర్నమెంట్‌కు వేడు కుంటే, వారు స్టేట్ గవర్నమెంట్‌కు యిన్‌స్ట్రక్షన్స్ యిచ్చారు అధ్యక్షా.

(ఇంటరప్షన్స్)

అధ్యక్షా, నన్ను మాట్లాడనివ్వండి. ఆనాటి పరిస్థితులకు, ఈనాటి పరిస్థితులకు వున్న తేడా తెలియాలి. నేను, నా బిడ్డలు 'అలో లక్ష్మణా' అంటూ అలమటిస్తున్నాము.

(బెల్)

ఈనాడు ఈరకంగా అలమటించడానికి కారణం వారే అధ్యక్షా. సెంట్రల్ గవర్నమెంట్ యిన్ స్ట్రక్షన్స్ యిస్తే, ఆనాటి డి.జి.పి. గారు మాకు లెటర్ ఒకటి వ్రాశారు అధ్యక్షా. You may approach the S.P., Vijayawada Urban who will assess the nature of the Security for the person and the properties.....

(బెల్)

నన్ను చెప్పనివ్వండి అధ్యక్షా. ఆ రకంగా లెటర్ వ్రాశారు. డి.జి.పి. రామమోహనరావు గారు ఆ రకంగా లెటర్ యిచ్చారు. మేము ఎస్.పి.ని ఎప్రోచ్ అయితే, వారు రిటెన్‌గా వ్రాసి యివ్వండని అడిగితే పది లెటర్స్ వ్రాసి యిచ్చాము. డేట్స్‌తో సహా పూర్తి వివరాలు నా దగ్గర వున్నాయి. మాకు యిచ్చిన ఆర్డర్ ఏమంటే, I am to inform that according to the existing rules, the M.L.A. is not entitled for that scale of security. However, two gun men are provided. అని అన్నారు అధ్యక్షా.

(అంతరాయము)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, తమరు రూలింగ్ యివ్వాలి.

శ్రీమతి వి. రత్నకుమారి:– ఈనాడు, అవన్నీ చెప్పవద్దంటే ఎలా అధ్యక్షా? పసుపు కుంకుమలను కోల్పోయి అలో లక్ష్మణా అని మేము అలమటించడానికి బాధ్యులు వారే కదా

అధ్యక్షా· I am to inform that according to the existing rules.....

ఛైర్మన్:– పాయింట్‌కు రండి· మీ బాధ నేను అర్థం చేసుకున్నాను·

శ్రీమతి వి· రత్నకుమారి:– అధ్యక్షా, నా బాధ అర్థం చేసుకున్నంత మాత్రాన పోయేది కాదు· ఆనాడు నా భర్త మరణానికి బాధ్యులైన వారు ఏమి సమాధానం చెబుతారు? నా భర్తకు యిద్దరు గన్‌మెన్‌లను మాత్రమే యిచ్చారు· మాకు యిచ్చింది ఆర్డినరీ కాని స్టేబుల్స్‌ను విత్ సర్వీస్ రివాల్వర్స్ యిచ్చారు· కానీ ఈ రోజున శివారెడ్డిగారికి యిచ్చిన గన్‌మెన్ ఎ·పి·ఎస్·పి· నుండి స్టెన్‌గన్స్‌తో యిచ్చారు·

(ఇంటరప్షన్స్)

ఆనాడు నేను, నా భర్త, ఆనాటి ప్రభుత్వం నా భర్తను హత్య చేయడానికి కుట్ర పన్ను తున్నదని, వివిధ రకాలుగా మేము పబ్లిక్ మీటింగులు పెట్టి చెప్పాము, శాసనసభలో చెప్పాము· కానీ ఏ ఒక్కనాడూ శివారెడ్డిగారు తన ప్రాణానికి ప్రభుత్వం నుండి కానివ్వండి, ముఖ్యమంత్రి లేదా హోం శాఖ మంత్రి నుండి కానివ్వండి హాని వున్నదని ఒక్కమాట కూడా చెప్పలేదు· కానీ ఆనాడు మా ప్రాణాలకు హాని వున్నదని ఆనాటి నాయకుడు శ్రీ ఎన్·టి· రామారావు, చంద్రబాబునాయుడు కారకులని మేము చెప్పాము అధ్యక్షా· 1988లో సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, విజయవాడ అర్బన్‌కు నా భర్త వ్రాసిన లెటర్‌లో –

(ఇంటరప్షన్స్)

శ్రీ టి· వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, పాయింటాఫ్ ఆర్డర్·

శ్రీ కె· రోశయ్య:– అధ్యక్షా, నాది ఒక సబ్‌మిషన్· ఆమెగారు చదువుతూ వున్న లెటర్ రిలవెంట్ అవునా, కాదా అన్నది తమరు ఆలోచించండి· ఇందాక మాట్లాడిన గౌరవ సభ్యులు, ఎవరెవరో, ఎక్కడెక్కడో ఏ హత్యకూ సంబంధం లేకుండా ఏమేమి మాట్లాడినా, పత్రికలలోని ప్రకటనలను గురించి మాట్లాడినా, వారు వినిపించిన మాటలను రికార్డులోకి పోనిచ్చారు· ఎక్స్‌పంజ్ కాలేదు· దయచేసి స్పీకర్‌గారిని చూడవలసిందిగా కోరుతున్నాను· అటువంటప్పుడు భర్తను కోల్పోయినటువంటి ఆమె ఈ సందర్భంలో కంపేరిజన్ కోసం ఆనాడు వ్రాసిన ఉత్తరం చదివి వినిపిస్తే యిర్రిలవెంట్ ఎలా అవుతుంది? అధ్యక్షా, వారు చదివి వినిపించిన పత్రికా ప్రకటనల విషయంలో తమరు ఒక్కసారి వెనక్కు తిరిగి ఆలో చించండి· It is very relevant. She must be permitted to speak. That is my submission.

2 10 ఛైర్మన్:– రోశయ్యగారూ, నేను మొదట మాట్లాడే సందర్భంలో ఒక్కమాట అన్నాను. నిన్నగాక మొన్న ఒక హత్య జరిగింది. ఒక స్పిరిట్‌తో హత్యకు పరిమితమై మనం మాట్లాడితే, మంత్రిగారి సమాధానంలో వివరాలు రాబట్టితే బాగుంటుంది.

శ్రీ కె. రోశయ్య:– తమరు చెప్పిన మాటల్లోని స్పిరిట్‌తో నేను నూటికి నూరు పాళ్ళు ఏకీభవిస్తాను. కానీ నాది ఒక పాయింట్. ఇందాక కొందరు సభ్యులు మాట్లాడుతూ వారి పేర్లు ప్రస్తావన చేయను – ఎవరెవరో ముఖ్యమంత్రిగారిని యిలా అన్నారు. హోం శాఖా మంత్రిగారిని యిలా అన్నారు అంటూ అనేక పత్రికా ప్రకటనలను – అవి అథారిటేటివ్ కావు – చదివి వినిపించారు. అంతా రికార్డులోకి పోయింది. ఇది అటువంటిది కాదు. స్వర్గీయ మోహన రంగాగారు అధికారులకు వ్రాసిన ఉత్తరాల నుండి రిలవెంట్ అయిన మాటలను ఆమె చదివి వినిపించారు. తమరు చెప్పిన మాటల్లోని స్పిరిట్‌ను అర్థం చేసు కుంటూనే ఆమెకు మాట్లాడుటకుగాను సమయం కేటాయించవలసిందిగా కోరుతున్నాను.

ఛైర్మన్:– ఆమె బాధను కూడా అర్థం చేసుకుంటున్నాను. అదేవిధంగా ఈ విష యంలో వున్న ఆందోళన, ఆవేదనను అర్థం చేసుకొని దయచేసి ప్రతి సభ్యుడు కొంచెం జాగ్రత్తగా మాట్లాడితే బాగుంటుంది.

(ఇంటరప్షన్స్)

దయచేసి అందరూ తమ సీట్లలో కూర్చోండి. దయచేసి సందర్భాన్ని అర్థం చేసుకొని రిలవెంట్‌గా మాట్లాడండి.

శ్రీమతి వి. రత్నకుమారి:– ఇవి రికార్డెడ్ డాక్యుమెంట్స్, నేను ఈరోజు పుట్టిం చినవి కాదు. ఇవన్నీ రంగాగారి సంతకాలతో గవర్నమెంట్ దగ్గర వున్న రికార్డెడ్ డాక్యు మెంట్స్. ఈ సందర్భంగా కోట్ చేయడం యిర్రిలవెంట్ కాదనుకుంటాను.

శ్రీ పి. అశోకగజపతిరాజు:– అధ్యక్షా,.....

ఛైర్మన్:– అశోకగజపతిరాజుగారూ, మీరు ముందుగా హోం మంత్రిగారి సమాధానం వినాలి. తరువాత మీరు యిచ్చే సజెషన్స్ వుంటాయి. ఇప్పటికే చాలా సమయం అయిపోయింది. ఇంతటితో సమాధానం యిప్పిస్తాను.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్. పాయింట్ ఆఫ్ ఆర్డర్‌కు కూడా అవకాశం యివ్వరా?

**Sri P. Ashoka Gajapathi Raju:-** Sir, I appreciate you giving an opportunity to me, but I cannot appreciate the fact

that I am not allowed to utilise the opportunity given by you. This is an issue which has been raised under 304 by the Speaker. It has been admitted. To bring it for discussion we have lost our throats. We request a ruling from the Chair stating not to bring any other issue so that the issue is not diluted or diverted. Here, the Hon'ble Members have been talking in and outside the House about the unfortunate assasination of Sri Mohana Ranga. When Chandrababu Naidu himself referred to it and at that time you were kind enough to have mentioned not to refer to it. So, I request that it should go in the proper perspective. He asked you also clearly whether this ruling holds good for everyone. You said in this House that ruling is given for everybody. My good friend has again transgressed. At that we have requested you that we are not against what they say. These are matters which are discussed in the past and can be discussed in future. We are not against it, but what we requested to you was that Chandrababu Naidu should be given an opportunity to go on record, because the earlier person in the chair admitted and you restrained him. You said it is not necessary. O.K. but again this issue is coming. The murder issue will be diverted. By that the main issue would be diluted and diverted. My request to the Chair is, you allow them, but given an opportunity to him. Let him also go on record and you examine everything. Later on if you think it is irrelevant you can remove whatever you think not relevant. So kindly give him an opportunity to speak.

(ఇంటరప్షన్స్)

శ్రీమతి వి. రత్నకుమారి:- అధ్యక్షా, రిలవెంటే చెబుతాను. యిర్రిలవెంట్ ఏదీ చెప్పను.

ఛైర్మన్:- కంటిన్యూ చేయండి. కానీ దీని తరువాత నేను రంగాగారి గురించి సంబంధిత విషయాలను ఎలా చేసినప్పుడు చంద్రబాబునాయుడుగారిని కూడా అనుమతిస్తాను.

రూలు - 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము: శ్రీ పి.శివారెడ్డి, ఎం.ఎల్.ఏ.గారి అమానుష హత్య మరియు తదుపరి జరిగిన విషయములను గూర్చి.

శ్రీ కె. రోశయ్య:- స్పీకర్ సర్, ఒక్కమాట. మాకేమీ అభ్యంతరం లేదు. ఒక యిష్యూ పైన ఒకసారి మాట్లాడిన గౌరవసభ్యులు, చంద్రబాబునాయుడు కానివ్వండి, మరొకరు కానివ్వండి, ఎవరైనా సరే మరలా మాట్లాడేందుకు అవకాశం యిస్తే యివ్వండి. ఒక విషయం జ్ఞాపకం వుంచుకోండి. అశోకగజపతిరాజు, మిగతా వారు మాట్లాడడానికి అవకాశం యిచ్చినప్పుడు వారు ఎవరి పేర్లయితే తెస్తారో, ఏయే స్టేట్‌మెంట్స్ వచ్చాయో, వారందరూ మరలా మాట్లాడాలి. మరలా సమాధానం చెప్పాలి. మరలా మాట్లాడాలి. దేర్ షుడ్ బీ ఏ ప్రొసీజర్ సర్. ఆయన గారికి అవకాశం యిచ్చారు. ఆయన మాట్లాడారు. నేను, నాయుడుగారు, మోహనరంగాగారి హత్యకు సంబంధించిన విషయాలు ప్రస్తావించడం వేరు, ఆయన సతీమణి మాట్లాడడంలో వ్యత్యాసం వుంది. దయచేసి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. సెక్యూరిటీకి సంబంధించినంత వరకు ఆనాటి ప్రభుత్వం మోహన రంగాకు సెక్యూరిటీ యివ్వలేదంటే, ఈనాడు యిర్రిలవెంట్‌గా సెక్యూరిటీ యివ్వలేదని (శ్రీ శివారెడ్డికి) వారు ఆరోపిస్తున్నారు. ఇచ్చిన సెక్యూరిటీని వారు వాడుకున్నారో, లేదో అనేకమంది అనేక రకాలుగా అంటున్నారు.

(ఇంటరప్షన్స్)

Smt. V.Ratnakumari:- In this context, it will not be out of place to caution and are you to take notice that you along with your present State level bosses the Chief Minister, the Karshaka Parishad Chairman, the Home Minister and the D.G.P., shall be solely held responsible and guilty if even the least harm occurs to my person and property in view of your latest reluctance to act in accordance with the demands of circumstances and facts prevalent in the city in particular and the State in general. I am not a coward and do not fear death; but in the event of any mortal danger to my life, you and your caucus of quadraple bosses cited above will be only responsible and all proceedings, civil and criminal, shall be charged against you five and you will be answerable to the public and before the highest courts of justice, అని యిచ్చారు అధ్యక్షా. ఇది నా భర్త వంగవీటి మోహన రంగాగారు తన ప్రాణానికి ఆనాటి ప్రభుత్వం నుండి హాని వున్నదని ఆనాటి పోలీసు ఆఫీసర్‌కు వ్రాసిన లెటర్ అధ్యక్షా. ఈ కాపీస్ అన్నీ ప్రభుత్వం దగ్గర వున్నాయి. దీన్ని బేస్ చేసుకొని ఆరోజు నా భర్త హత్యలో ముఖ్యపాత్ర వహించిన, ఈ సభలోనే వున్న కొందరు కుట్రదారులు, ప్రత్యక్షంగా వున్న హంతకులు - ఫలానా వ్యక్తులు అని నేను పేర్లు చెప్పను అధ్యక్షా - వీరందరి పాత్ర వున్నదని మాత్రం

చెప్పగలను. ఏమాత్రం రెస్పాన్సిబిలిటీ తీసుకోని ఆనాటి ఆ ప్రభుత్వం రాజీనామా చేసిందా అని అడుగుతున్నాను.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

(షేమ్, షేమ్ అంటూ కేకలు)

వారిని అనడానికి కారణాలు యింకా చాలా వున్నాయి. ఇవాళ శివారెడ్డిగారికి తన స్వంత 2.20 మనుషులకు 7 గురికి లైసెన్సులు ఇచ్చారు. ఆయనకు రెండు లైసెన్సులున్నాయి. ఆయన ఫాలోయర్స్‌కి లైసెన్సులున్నాయి. కాని నా భర్తకు లైసెన్సులు తీసేవేశారు. నా భర్త వెనక ఉన్న వారికి కూడా ఆనాటి ప్రభుత్వం లైసెన్సులు ఇవ్వలేదు. లైసెన్సు ఇవ్వమని అప్పటి హోం మంత్రి అయిన వసంత నాగేశ్వరరావుగారి దగ్గరకు వెళితే బాబూ రంగా నీకు దణ్ణం పెడతాను నీవు నా దగ్గరకు మాత్రం రాబోకు మా బాస్ చూసాడంటే నా ఉద్యోగం పోతుంది అన్నాడు. అంత భయపడేవాళ్ళు. కానీ శివారెడ్డిగారు చనిపోయే 4 రోజుల ముందు ముఖ్య మంత్రిగారి వద్దకు వెళ్ళి తనకున్న బాధలు చెప్పుకున్నాడు. ఇది నేను ఎందుకు చెబుతున్నా నంటే, ఆనాటి ముఖ్యమంత్రి ఈనాటి ప్రతిపక్ష నాయకుడయిన ఎన్.టి రామారావు స్వభావం ఎలాంటిదో, ఈరోజున ఈ రాష్ట్రాన్ని పాలించె ముఖ్యమంత్రి స్వభావం ఎలాంటిదో అన్నది నేను చెబుతున్నాను.

(అంతరాయం)

ఆగండి బాబూ. చెబుతాను ఆగండి. తొందరపడతారెందుకు? చరిత్ర అంతా చెబుతాను. నా భర్త బయటకు వెళ్ళడానికి అవకాశం లేకుండా ఎవరయితే వెనకాల ఉన్నారో, వాళ్ళనందరినీ నోదా చేసి ఎప్పటికప్పుడు యాంటీ సోషల్ ఎలిమెంట్స్ అన్న వంకతో అరెస్టు చేసి తన స్వంత ఫాలోయర్స్ వెనక లేకుండా చేసి డిసెంబరు 22న తన నియోజకవర్గంలోకి వెళుతున్న నా భర్తను నోదాచేసి దుర్భాషలాడి అప్పుడున్న పోలీసు ఆఫీసర్సు తనను చంపించడానికి ప్రభుత్వ అధినేత ఆధ్వర్యంలో కుట్ర పన్నారు, శాసనసభ్యుడు అని చూడకుండా. ఇవాళ అందరూ శాసనసభ్యుడికి మినిమమ్ గౌరవం ఇవ్వడం లేదంటున్నారు. నాలుగు సంవత్సరాల పాటు శాసనసభ్యుడిగా ఉన్న నా భర్తను వారు ఏమాత్రం గౌరవించారు? ఒక్కసారి గుండెల మీద చేతులు వేసుకుని చెప్పమనండి. నా భర్త తన ప్రాణాన్ని కాపాడమని నిరాహార దీక్ష చేస్తుంటే – గాంధేయవాదంలో నిరాహార దీక్ష చేస్తుంటే ఆ టెంట్ కర్రలు కూడా లేకుండా చేశారు.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, పాయింటాఫ్ ఆర్డర్.....

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:– కూర్చోవయ్యా, కూర్చో.

(అంతరాయం)

చైర్మన్:– ప్లీజ్ కన్‌క్లూడ్.

శ్రీమతి వి. రత్నకుమారి:– టెంట్ మీద సోడా చేశారు. టెంట్‌కు ఉపయోగించిన కర్రముక్కలు ఉండకుండా చేశారు.

చైర్మన్:– ప్లీజ్ కన్‌క్లూడ్.

శ్రీ ఎన్. యతిరాజారావు:– పాయింటాఫ్ ఆర్డర్ సర్.

శ్రీమతి వి. రత్నకుమారి:– గాంధేయవాదంలో తన ప్రాణాన్ని కాపాడమని వేడుకుంటూ...

(అంతరాయం)

శ్రీ ఎన్. యతిరాజారావు:– ఇప్పటిదాకా చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగారి పేరు తెస్తే మీరు రికార్డుల నుంచి తీసివేశారు. ఆరోజు ఉన్న ముఖ్యమంత్రి అని ఎన్.టి. రామారావుగారి పేరు పెట్టి అంటుంటే మీరు దానిని రికార్డులలో ఉంచడం ఏమిటండి ఇది? పద్ధతేనా ఇది? అక్కడ వర్తిస్తుంది. ఇక్కడ వర్తించదా? ఆ రోజు ఉన్న ముఖ్యమంత్రి అని ఎన్.టి.ఆర్ పేరు చెబుతున్నా దానికి వర్తించదా? ఇప్పుడున్న ముఖ్యమంత్రి పేరు చెబితే అంత ఉలుకు ఎందుకు?

**Chairman:- It is not a point of order.**

శ్రీ ఎన్. యతిరాజారావు:– రికార్డుల నుంచి తీసివేయండి.

(అంతరాయం)

శ్రీమతి వి. రత్నకుమారి:– ఇది నేను అనడం లేదు. రికార్డులలో ఉంది. **This is purely a political murder but in today's incident it is not a political murder. It is only a factional fight.**

**Chairman:- Please resume your seats.**

**(Interruptions)**

శ్రీమతి వి. రత్నకుమారి:– గుండెదడ దడా కొట్టుకొంటోందా? కూర్చో చరిత్ర అంతా చెబుతాను. నోరు ఎత్తకుండా చెబుతాను.

ఛైర్మన్:– ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్స్.

(అంతరాయం)

శ్రీమతి వి. రత్నకుమారి:- హోం మంత్రి పేరు ఎందుకు చెప్పారు? అది కూడా రికార్డుల నుంచి తీసివేయండి. ఇవ్వాళ నేను అంటున్నది కాదు. రికార్డెడ్ డాక్యుమెంట్ గవర్నమెంటులో ఉంది. నేను ఆ డాక్యుమెంట్ చదువుతున్నాను. ఇది నేను అంటున్నది కాదు.

శ్రీమతి ఎమ్. రఘుమారెడ్డి:- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

ఛైర్మన్:- నేను తరువాత మీకు అపర్చ్యునిటీ ఇస్తాను.

శ్రీమతి వి. రత్నకుమారి:- ఆరోజు గాంధేయవాదంలో తన ప్రాణాన్ని కాపాడమని వేడుకుంటూ నిరాహార దీక్ష చేస్తుంటే - ఎటువంటి మనిషికయినా కనికరం ఉంటుంది కానీ సిగ్గూ, సెత్తూరూ లేని మానవత్వం లేని క్రూరుల్నైన వీళ్ళు పకడ్బందీగ కుట్ర పన్ని ఆ రోజున హత్య చేయించారు.

(బెల్)

అదేకాకుండా నా భర్త గాంధేయవాదంలో నిరాహారదీక్ష చేస్తుంటే ఆయుధాలు ఉన్నాయేమో నని సోదాచేసి టెంట్కు ఉపయోగించిన కర్రముక్కలు కూడా పట్టుకుపోయారు. అతి దారుణంగా హింసించి, హెరాస్ చేసి ఆరోజున ప్రభుత్వం నా భర్తను చంపింది. దీనిని నేను ఎందుకు చెబుతున్నానంటే దిసిజ్ ఫ్యూర్లీ పొలిటికల్ మర్డర్ అని చెబుతున్నాను. బట్ ఇక్కడ ఇటిజ్ నాట్ ఏ పొలిటికల్ మర్డర్. ఇటిజ్ ఓన్లీ ఏ ఫ్యాక్షనల్ ఫైట్ అధ్యక్షా. ఈ రిఫరెన్సు చెప్పడానికి.

ఛైర్మన్:- ప్లీజ్ కన్క్లూడ్.

శ్రీమతి వి. రత్నకుమారి:- ఇంకో ముఖ్యమయిన విషయం చెబుతున్నాను. నా భర్తని ఆరోజున చంపాలని చూడడానికి ముఖ్యమైన డాక్యుమెంట్ చూపిస్తున్నాను.

ఛైర్మన్:- ప్లీజ్ కన్క్లూడ్.

శ్రీమతి వి. రత్నకుమారి:- ఎన్.పాల్, రిజర్వ్ ఇన్స్పెక్టర్, ఏ.ఆర్. విజయవాడ 24.12.88న ఒక ఆర్డర్.

శ్రీ డి. వీరభద్రరావు:- మీరు తయారుచేసారేమో?

శ్రీమతి వి. రత్నకుమారి:- ఎవరూ తయారుచేయలేదు. మీరు అలా తయారుచేసు కుంటారు. ప్లాటూన్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ జారీచేసిన దానిలోఒక లైను చదువుతాను. ప్లాటూన్ రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్కు మరియు సిబ్బందికి తెలియ చేయునది ఏమనగా

ఈరోజు అనగా 24.12.88 సాయంత్రం 6 గంటల నుంచీ 15 దినాల వరకూ విజయవాడ అర్బన్‌లో లా అండ్ ఆర్డర్ సమస్యల గురించి ఏ.ఆర్. సిబ్బందిని స్టాండ్-2 గా ఉంచడ మయినది. విజిల్ కొట్టిన 15 నిముషాలలోపల యావన్మంది సిబ్బంది ఫాలోన్ కావాలి అని ఇచ్చారు. 24.12.88. నా భర్త హత్య జరిగింది. తెల్లవారితే 26.12.88 న తెల్లవారు ఝూమున 4 గంటలకు. రాబోయే ఉత్పన్నం అయ్యే లా అండ్ ఆర్డర్ పరిస్థితి గురించి పోలీసు ఆఫీసర్సు ఒక ఆర్డర్‌ను పాస్ చేశారంటే ఇందులో ఆనాటి ప్రభుత్వం పాత్ర లేదా?

ఛైర్మన్:- ప్లీజ్ కన్‌క్లూడ్.

(అంతరాయం)

ప్లీజ్ కో ఆపరేట్.

శ్రీమతి వి. రత్నకుమారి:- ఆనాడు నా భర్తను హత్య చేసేముందు కుట్రలో భాగంగా ఒకే వర్గానికి చెందిన...

(అంతరాయం)

ఇది నా జీవితానికి సంబంధించిన సమస్య. ఇవ్వాల నా బాధను ఎవరయినా తీసి వేయగలరా అధ్యక్షా, చెప్పండి. ఒకే వర్గానికి చెందిన 143 మందిని పోలీసు కానిస్టేబుల్సును, 25 మంది హెడ్ కానిస్టేబుల్సును 10 మంది ఎస్.ఐ.లను నా భర్త హత్య జరగడానికి రెండు నెలల ముందు వీళ్ళనందరినీ ట్రాన్స్‌ఫర్ చేశారు.

(అంతరాయం)

ఎందుకు చెబుతున్నానంటే ఇది రికార్డెడ్ ఎవిడెన్స్

(బెల్)

ఛైర్మన్:- మిస్టర్ విద్యాసాగరరావుగారూ.

శ్రీమతి వి. రత్నకుమారి:- ఈరోజు శివారెడ్డి విషయంలో ఏమీ జరగలేదు. శివారెడ్డిగారి హత్య ప్రతి ఒక్కళ్ళూ ఖండించవలసిందే. కానీ అది ఫ్యాక్షనల్ ఫైట్ అన్నది ప్రజలందరికీ తెలిసినదే. దీనిని దృష్టిలో ఉంచుకుని దానిని వాళ్ళందరూ కూడా శవ రాజ
2.30 కీయం చేయాలని చెప్పి చూడడం మంచిది కాదు. అందరూ కలసి శవ రాజకీయం చేయాలని
మ. చూడడం మంచిది కాదు. ***

(ఇంటరప్షన్స్)

ఛైర్మన్:- ఇది రికార్డులోకి పోదు.

శ్రీ ఎన్. యతిరాజారావు:- పోనివ్వండి. అభ్యంతరం లేదు. ఇదేమిటి.

(ఇంటరప్షన్స్)

***Expunged as ordered by the Chair.

శ్రీమతి వి. రత్నకుమారి:– శివారెడ్డి మర్డర్ జరిగింది. చనిపోయాడా లేదా అని నిర్ధారించవలసింది ఎవరు? పోలీసువారు నిర్ధారించాలి. నిజంగానే శివారెడ్డి చనిపోలేదనుకుంటే, ఎక్కడకు తీసుకువెళ్ళాలి? హాస్పిటల్‌కు తీసుకువెళ్ళి. ఆయన ప్రాణాన్ని కాపాడాలి. కానీ శవరాజకీయాన్ని చేశారు. చనిపోయాడా లేదా అనేది నిర్ధారణ జరగకుండానే ఆ మనిషిని భుజాన వేసుకుని, రాజభవన్‌కు తీసుకుని వెళ్ళారు. ఇది శవ రాజకీయం కాదా? ప్రజలు చూస్తూనే ఉన్నారు.

ఛైర్మన్:– ప్లీజ్ కన్‌క్లూడ్.

శ్రీమతి వి. రత్నకుమారి:– ఆయన చర్య వల్ల రావలసిన క్లూస్ ఆయన రానివ్వకుండా చేశారు. కాబట్టి ఈ విధంగా చేసిన వ్యక్తిని తప్పనిసరిగా ప్రాసిక్యూట్ చెయ్యాల్సిందిగా నేను డిమాండ్ చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం. రఘూమారెడ్డి:– అధ్యక్షా, అధ్యక్షా,...

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా,....

శ్రీమతి వి. రత్నకుమారి:– విద్యాసాగరరావుగారూ మీరు కూర్చోండి. మీకు అవకాశం ఇచ్చినప్పుడు మాట్లాడుదురు గాని.

మధ్యాహ్నం గం. 12.00 లకు మర్డర్ జరిగింది. వెంటనే ఒక వ్యక్తిని పట్టుకున్నారు. అక్కడున్న పబ్లిక్ రియాక్టు అయి పట్టుకున్నారు. ఎవరయితే పట్టుకున్నారో అందులో ఒకవ్యక్తి వచ్చి ధైర్యంగా ఎఫ్.ఐ.ఆర్. ఇవ్వడం జరిగింది. దీనిని వెంటనే గవర్నమెంట్ రికార్డు చేసినట్లు పేపర్‌లో చూశాము. మరొక వర్షన్ ఏమంటే రాత్రి 11 గంటలకు శివారెడ్డి భార్య చేత ఎఫ్.ఐ.ఆర్. ఇప్పించి, రికార్డు చెయ్యమని అనడం ఎంతవరకూ సమంజసం అంటున్నాను. ఇది పూర్తిగా రాజకీయపరంగా వారు ఉపయోగించుకోవడానికి చేసిందే.

(బెల్)

మరొక విషయం అధ్యక్షా, ఆమెను బలవంతంగా తీసుకువచ్చి నిరాహార దీక్ష చేయించాలనే ప్రయత్నం చేస్తున్నారనీ, ఫలానా పార్టీ అని వచ్చింది. ఆ రోజున నా భర్త హత్య జరిగిన తరువాత, ఈ రోజు ఈ హత్య జరిగిన తరువాత ఇన్సిడెంట్స్ తీసుకోండి. ఆ రోజున ప్రజలలో ఉద్యమం వచ్చింది. నిరసన వ్యక్తం చేశారు. కానీ ఈ రోజున వీరు రాజకీయ ప్రాబల్యం కోసం శివారెడ్డి శవాన్ని అడ్డం పెట్టుకుని ప్రభుత్వంమీద బురద జల్లాలని చూస్తున్నారు. ఇది వాస్తవం.

(బెల్)

ఛైర్మన్:- ప్లీజ్ కంక్లూడ్

శ్రీమతి వి. రత్నకుమారి:- ముఖ్యమంత్రిగారు రాజీనామా చెయ్యాలి. హోం మినిస్టర్ రాజీనామా చెయ్యాలి. ప్రభుత్వాన్ని డిస్మిస్ చెయ్యాలి అనేవి డిమాండ్స్, నినాదాలు. సి.బి.ఐ.కి కేసు ఇవ్వాలని డిమాండ్. దీనిమీద చెబుతాను.

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవసభ్యుల నుండి అంతరాయం)

ఎన్.టి.రామారావుగారు నా భర్త చనిపోతే అప్పుడు రాజీనామా చేశారా? రాజీనామా చెయ్య వలసిన అవసరం లేదు అన్నారు రాష్ట్రంలో శాంతిభద్రతలు విఫలం అయినాయి కనుక ఆయన రాజీనామా చెయ్యాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేస్తే ముఖ్యమంత్రి త్రోసి పుచ్చారు. రాజీనామా చేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. నేను అటువంటి పని చెయ్యను. నా హోదాను నేను నిలుపుకుంటాను కాబట్టి ఇంత తీవ్రమైన చర్య తీసుకోవాలని ఆశిస్తున్నారా అని అడిగిన ఆనాటి సి.ఎం.కు ఈ రోజున అడిగే హక్కు ఉందా అని అంటున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎ. మాధవరెడ్డి:- ఏమిటండీ? ఇదంతా ఏమిటి?

శ్రీమతి వి. రత్నకుమారి:- సి.బి.ఐ.కి కేసు ఇవ్వమని అడిగారు.

(ఇంటరప్షన్స్)

ఆ రోజున మా డిమాండ్ ఆనాటి హోంమంత్రి, ప్రస్తుతం శాసనసభలో సభ్యుడిగా ఉన్న వ్యక్తి పేరు చెప్పడం లేదు. పేరు చెప్పను. - నా భర్త హత్యకు బాధ్యుడు అని నా వద్ద ఫుల్‌డెవిడెన్స్ ఉంది. విజయవాడలో..

డా. కె. శివప్రసాదరావు:- అధ్యక్షా,....

(రిపీటెడ్ ఇంటరప్షన్స్)

శ్రీమతి వి. రత్నకుమారి:- *** అధ్యక్షా, పేట్ల నరసింహులనే రిక్షా కార్మికుడు నా భర్త హత్యకు ఆరు నెలల ముందు లాకప్ డెత్‌కు గురి అయినాడు.

ఛైర్మన్:- విద్యాసాగరరావుగారూ చెప్పండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- చెప్పింవండి ఏమేం చెప్పిస్తారో?

***Expunged as ordered by the Chair.

శ్రీమతి వి. రత్నకుమారి:- ఆ లాకప్ డెత్‌కు సమాధానం చెప్పమని నా భర్త ఆనాటి హోం మినిస్టర్‌ను అడగడానికి ప్రజలతో వెడితే "నీకు సమాధానం చెప్పవలసిన అవసరం లేదు రంగా" అన్నారు.

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ. సభ్యుల నుండి తీవ్ర అభ్యంతరం)

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- రత్నకుమారిగారు పూర్తి చేశారని మీరు రూలింగ్ ఇస్తే నేను మాట్లాడతాను.

(బెల్)

ఛైర్మన్:- ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్స్. కూర్చోండి. విద్యాసాగరరావుగారూ ప్రారంభించండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- రికార్డులోకి ఎందుకు పోదు. పోవాలి.

(ఇంటరప్షన్స్)

ఛైర్మన్:- కూర్చోండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- బాగా చేశారు. థాంక్స్ అండ్. వండర్‌ఫుల్ స్పీకర్....

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- నాకు మైకు ఇచ్చి, మీరు ఆమెను చూస్తే ఏం చెప్పాలి అధ్యక్షా? ఆమెను కంక్లూడ్ చెయ్యమనండి లేదా మాట్లాడమనండి.

డా. కె. శివప్రసాదరావు:- అధ్యక్షా, నా పేరు చెప్పారు. నాకు అవకాశం ఇవ్వండి.

ఛైర్మన్:- దయచేసి కూర్చోండి.

(ఈ దశలో డా.కె. శివప్రసాదరావు తమ స్థానం దాటి వెల్‌లోకి వచ్చి, తమకు అవకాశం ఇవ్వమని అడుగసాగారు).

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- సార్, రత్నకుమారిగారిని కన్‌క్లూడ్ చేసిన తరువాత నేను మాట్లాడతాను.

మిస్టర్ ఛైర్మన్:- ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్స్.

శ్రీ పి. అశోకగజపతిరాజు:- యు షుడ్ గివ్ ఛాన్స్ టు హిమ్ (శ్రీ కె. శివప్రసాద రావు).

ఛైర్మన్:- కంక్లూడ్ చేయమ్మ (శ్రీమతి వి. రత్నకుమారి నుద్దేశించి)

శ్రీమతి వి. రత్నకుమారి:- కన్‌క్లూడ్ చేస్తాను అధ్యక్షా.. ఒకటి, రెండు నిముషాలు ఇస్తామంటున్నారు.. ఇది నా జీవితానికి సంబంధించిన సమస్య. నేను ఎన్నో ఏళ్లు పడ్డ బాధ గురించి చెబుతున్నాను అధ్యక్షా. ఒక లాకప్ డెత్ కేసు విషయంలో ఆనాటి ముఖ్యమంత్రి, హోం మినిస్టరు బాధ్యులని చెప్పడానికి ప్రజలతో నా భర్త వెళ్లితే, "నీవు ఎవడివి, నీకు సమాధానం చెప్పవలసిన అవసరం నాకులేదు, నీ అంతు ఆరు నెలల్లో చూస్తాను" అని ప్రెస్ వారి సమక్షంలోనే ఛాలెంజ్ చేశాడు ఆనాటి హోం మినిస్టరు. మరి ఆరు నెలలు తిరక్కుండానే నా భర్త చనిపోయాడు. మరి దానికి హోంమినిస్టరు బాధ్యుడు కాదా అని అడుగుతున్నాను. అది అంతా రికార్డెడ్ ఎవిడెన్స్.

(తెలుగుదేశం పార్టీ సభ్యులందరూ తీవ్ర నిరసన తెలియచేస్తూ, తమ తమ స్థానాలను వదిలి స్పీకర్ పోడియం దగ్గరకు రావడానికి ప్రయత్నించారు).

అధ్యక్షా, ఈ కేసును సి.బి.ఐ.కి అప్పజెప్పాలంటున్నారు. మరి ఆనాడు నా భర్త హత్య కేసును సి.బి.ఐ.కి అప్పజెప్పాలని, భర్తను పోగొట్టుకున్న దు:ఖంలో ఉండి కూడ 16 రోజులు నేను నిరాహారదీక్ష చేశాను. ఆనాడు సభ అంతా సి.బి.ఐ. ఎంక్వయిరి కావాలంటున్నారు, మీరు ఆ విధంగా చేస్తారా అని ఆనాటి ముఖ్యమంత్రిని అడిగితే "రాష్ట్ర ప్రభుత్వ ఆత్మగౌరవాన్ని నేను తాకట్టు పెట్టడానికి సిద్ధంగా లేను" అని వాగిన ఆనాటి ముఖ్యమంత్రిగారు ఈవేళ ఏమొహం పెట్టుకొని శివారెడ్డి హత్యకేసును సి.బి.ఐ.కి అప్ప జెప్పమని అడుగుతున్నాను?

(తెలుగుదేశం పార్టీ సభ్యులనుండి అభ్యంతరం).

రాష్ట్రగౌరవాన్ని ఆయన తాకట్టు పెట్టకూడదు కాని మేము మాత్రం పెట్టాలా అధ్యక్షా? ఇకపోతే అధ్యక్షా,...అక్కడ (తెలుగుదేశం పార్టీ సభ్యుల బెంచీలను చూపిస్తూ) కూర్చొన్న వారికి ఒక్కటే చెప్పదలచుకొన్నాను. అరాచక రాజకీయానికి పుట్టినిల్లు తెలుగు దేశం పార్టీ. అలాగే గూండారాజ్యం వారిదే. ఇక హత్యా రాజకీయాలకు నాయకుడు అక్కడ కూర్చొన్న ఆనాటి ముఖ్యమంత్రి.

. (సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు).

మిస్టర్ స్పీకర్:- ఇక మీరు కూర్చోండమ్మ. ఐ హేవ్ గివెన్ మచ్ టైమ్.

శ్రీమతి వి. రత్నకుమారి:- అధ్యక్షా,..పుట్టిన ప్రతి మనిషి గిట్టకమానదు...

మిస్టర్ స్పీకర్:- ఐ విల్ నాట్ ఎలౌ దీజ్ థింగ్స్. ప్రొవకేషన్ చేయకుండా సబ్జెక్టు మాట్లాడమంటే, ఎక్కువ మాట్లాడితే ఎట్లా?

శ్రీమతి వి. రత్నకుమారి:- బ్రతికి ఉన్నది నాలుగురోజులైనా మంచి పనులుచేసి పది మంది చేత మంచి అనిపించుకొన్నాడు నా భర్త. ఆ శాసనసభ్యులకు (తెలుగుదేశం పార్టీ సభ్యులనుద్దేశించి) నేను చెప్పేది ఒకటే. శవ రాజకీయాలు చేసి...

మిస్టర్ స్పీకర్:- ఐ విల్ నాట్ అలౌ నౌ.. ఎస్.. నెక్స్టు స్పీకర్...

(శ్రీ పి. అశోకగజపతిరాజు మరియు శ్రీ టి. జనార్ధన్, శ్రీ కె. శివప్రసాదరావు మాట్లాడడానికి అవకాశం ఇవ్వవలసిందిగా నినాదాలు ఇస్తూ ఉండగా... )

మీరు మొదట కూర్చోండి. కూర్చొంటే మీకే అర్థమవుతుంది.

(శ్రీ టి. జనార్ధన్ ఇంకా లేచి నిలబడి ఉండగా...)

ఏమి జనార్ధన్ ఏమి అలవాటుఇది? కోపం కన్నా వివక్షణ అవసరం.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా,...అధ్యక్షా,...

శ్రీ ఎం. రాంబాబు:- సార్, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

మిస్టర్ స్పీకర్:- ఇంకా పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమిటి? రెండున్నర అయింది. అనవసరంగా ఎవరి పేర్లో ఎత్తి, వారందరూ మాట్లాడడానికి అవకాశం కల్పించవకండి.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యురాలు రత్నకుమారి ఎంతో బాధతో మాట్లాడుతున్నారు కాబట్టి మేము ఆక్షేపం చేసుకోలేదు. అయితే గతంలో జరిగిన దానికి ఆనాటి హోంమినిస్టరు అయిన శివప్రసాదరావు పేరు ఎత్తారు కాబట్టి వారు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి.

('పేరు ఎత్తలేదు' అంటే ట్రెజరీ బెంచీల నుండి నినాదాలు).

శ్రీమతి వి. రత్నకుమారి:- అధ్యక్షా, నేను పేరు ఎత్తలేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, తోటి శాసనసభ్యులైన పి. శివారెడ్డిగారు.....

(శ్రీ పి. అశోకగజపతిరాజు, శ్రీ టి. జనార్ధన్‌లు ఇంకా తమ స్థానాల్లో నిలబడి శివప్రసాదరావు మాట్లాడాలని అనడం జరిగింది).

మిస్టర్ స్పీకర్:- ఇప్పటికే రెండున్నర అయింది. సబ్జెక్టు క్లోజ్ చేద్దాం అంటే ముగ్గురే మాట్లాడి టైమ్ అంతా పాడు చేశారు. ఇక ఏమి చేయాలో నాకేమి అర్థం కావడం లేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, తోటి శాసనసభ్యులు శివారెడ్డిగారు దారుణంగా హత్య కావించబడ్డారు. హత్యకు ముందు తాను ఈ శాసనసభలో...

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము: శ్రీ పి. శివారెడ్డి, ఎం.ఎల్.ఏ. గారి అమానుష హత్య మరియు తదుపరి జరిగిన విషయములను గూర్చి.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– సార్, ఇంతకుముందు ఉన్న ప్యానల్ స్పీకర్ నాకు పాయింట్ ఆఫ్ ఆర్డరు ఇస్తానన్నారండీ.

మిస్టర్ స్పీకర్:– ఆయన ఇస్తానంటె నేను ఎందుకు వద్దంటాను...నేను వచ్చేటప్పటికి ఆమె (శ్రీమతి వి. రత్నకుమారి) మాట్లాడుతూనే ఉన్నది. జస్టు ఏ మినిట్ కనుక్కొంటాను...

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– సార్ పాయింట్ ఆఫ్ ఆర్డరు అంటే....

మిస్టర్ స్పీకర్:– లెట్ మి క్లారిఫై..పాయింట్ ఆఫ్ ఆర్డరులో ఏ రూల్ ప్రకారం ఏ సెక్షన్ క్రింద వచ్చేది వ్రాయాలి. మీకు ఏ రూలూ తెలియదు.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– 304 నిబంధన ప్రకారం "రీసెంట్ అక్కరెన్స్" గురించి డిస్కస్ చేయాలి. ఆ సాంప్రదాయాన్ని మీరు పాటిస్తే.

మిస్టర్ స్పీకర్:– అది ఏనాడో పోయింది. రూలింగ్ ఇవ్వమంటే ఇస్తాను.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– మీరు ఆ ఛైర్‌లో ఉండి, ఈ హౌజ్‌లో ఏ రూల్‌ను మేము పాటించం, మా ఇష్టం వచ్చినట్లు మేము చేస్తామంటే నేను ఏమీ చెప్పలేను కాని, "రీసెంట్ అక్కరెన్స్" మీద జరిగిన చర్చ తప్ప, మిగతా చర్చనంతా మీరు ఎక్స్‌పంజ్ చేయాలని, ఈ హౌజ్‌యొక్క సాంప్రదాయాలను కాపాడాలని నేను కోరుతున్నాను.

(శ్రీ టి. జనార్ధన్ లేచి నిలబడి మాట్లాడుతుండగా....)

ఏమి జనార్ధన్....మీరు ఏమి మాట్లాడుతున్నారో ఆ దేవుడికి కూడ తెలియదు. ప్యానల్ స్పీకర్ చెప్పింది విన్నాను. ఆమె (శ్రీమతి వి. రత్నకుమారి) పేరు ఎత్తలేదు. అప్పటి ముఖ్యమంత్రి అప్పటి హోం మినిస్టరు అని మాత్రం అనవచ్చు...

(శ్రీ కె. శివప్రసాదరావు, శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు అభ్యంతరం చెప్పుతుండగా...)

మిస్టర్ స్పీకర్:– యు హాయర్ మీ. చేతులు చూపకండి. హొడుగు చేతులను విడిచి పెట్టండి. విద్యాసాగరరావుగారు మాట్లాడిన తరువాత శివప్రసాదరావుగారికి తప్పకుండా ఇస్తాను. దెన్ ఐ విల్ గో టు ది బిల్స్.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– లేదు ముందు ఆయనకు (శ్రీ కె. శివప్రసాదరావు) ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్:– డోంట్ డిమాండ్. మీ ఇష్టప్రకారం నడువదు. నా ఇష్టప్రకారం నడుస్తుంది. మీరు డైరక్షన్స్ ఇవ్వకూడదు.

(ఈ దశలో శ్రీ కె. శివప్రసాదరావు పోడియందగ్గరకు వెళ్ళి మాట్లాడడానికి తనకు అవకాశం ఇవ్వవలసిందని అడుగుతుండగా, శ్రీ టి. వెంకటేశ్వరరావుగారు ఆయన్ని వెనక్కి పిలవడానికి ప్రయత్నించారు.)

మిస్టర్ స్పీకర్:– వెంకటేశ్వంరావుగారు చెప్పిన దానిమీద నేను అవకాశం ఇస్తానని చెప్పాను. బట్ యు డోంట్ డిమాండ్ లైక్ దట్. ఈ సెషంలో నేనే అన్నీ తెలుసు అనుకోకండి అసలు మీరు పోడియం దగ్గరకు వచ్చే రైట్ ఎక్కడిది? విద్యాసాగరరావు మాట్లాడిన తరువాత ఇస్తానని చెప్పాను. అదీ కూడ అర్థం కాకపోతే నేనేమి చేయగలను? నేను తప్పకుండా ఇస్తాను. కావాలంటే ఇంకా రెండు నిముషాలు ఎక్కువే ఇస్తాను.

جناب ابراہیم بن عبداللہ مسقطی:- وہ گھڑی گھڑی کیوں پوڈیم کے پاس جارہے ہیں یہ طریقہ غلط ہے۔

مسٹر اسپیکر:- میں ضرور آپ کو وقت دونگا۔

మిస్టర్ స్పీకర్:– నేను ఆయనకిస్తాను. 5 నిముషాలు ఎక్కువే ఇస్తాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ముందు యివ్వాలి.

మిస్టర్ స్పీకర్:– ఇష్టం వచ్చినట్లు మాట్లాడే హక్కు మీకు లేదు. ఎవరికీ లేదు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– అధ్యక్షా, అధ్యక్షా,...

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– వాళ్ళ *** చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్:– ఎవరు చేస్తున్నారో – భగవంతుడికి తెలుసు. Nobody can direct - nobody can dictate.

(అంతరాయం)

శ్రీ ఎ. ధర్మారావు:– అధ్యక్షా,...

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– మాకూ రూల్సు తెలుసు

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, నన్ను మాట్లాడమంటారా, వద్దా? నాకు అవకాశం యిస్తే పూర్తిగా మాట్లాడేకనే కూర్చుంటాను.

Mr. Speaker:- I have no objection. అయితే, యిందాక చంద్రబాబు నాయుడు మాట్లాడింది రికార్డులోనికి పోదు. ఎక్స్‌పంజ్ కావాలి.

డా. కె. ప్రసాదరావు:– ఈనాడు ఈ 304లో శివారెడ్డిగారి హత్య సందర్భంగా జరిగిన చర్చలో వంగవీటి రంగాగారి హత్య గురించి ప్రస్తావించడం సమంజసమా? ఇప్పు అవకాశాన్ని దుర్వినియోగం చేసుకుని అన్నీ అవాస్తవాలు మాట్లాడి, నా మీద, రాజకీయ

*** Expunged as ordered by the chair.

నాయకులమీద చెప్పడం చాల దురదృష్టకరం. నా జీవితంలో ఒకే ఒక్కసారి వంగవీటి రంగా గారితో మాట్లాడడం జరిగింది. అది కూడ స్నేహపూరిత సుహృద్భావ వాతావరణంలో ఎటువంటి ఘర్షణలు లేని సమయంలో అని చెబుతున్నాను. ఆనాడు హత్యకు ఎవరు కారణమో అందరికీ తెలుసు. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే, మీకు న్యాయం తెలుసుకోవాలని ఉంటే ఏద్కైనా ఏజన్సీని వేయండి. కాని బురద చల్లే కార్యక్రమం వద్దు. రాజకీయం కాదు. ఈనాడు శివారెడ్డిగారి హత్యలో హోం మినిస్టరుగారి జోక్యం వుందని అందరూ బహిరంగంగా మాట్లాడుతున్న వాస్తవం. డిమాండ్సన్నీ అంగీకరించండి. విచారణ జరిపించండి. వాస్తవాలను బయటకు తీయండి..అవాస్తవాలను మాట్లాడి బురద చల్లే ప్రయత్నం చేయకండి. ఆ రోజున నేను నైతిక బాధ్యత మీద రంగాగారి హత్యానంతరం రాజీనామా చేశాను. నన్ను నెవరూ ఆదేశించలేదు. ఈనాడు దమ్ముంటే మైసూరారెడ్డి రాజీనామా చేయాలని కోరుతున్నాను. చిత్తశుద్ధి వుంటే రాజీనామా చేసి బైటకు రావాలని కోరుతున్నాను.

శ్రీమతి వి. రత్నకుమారి:– నేను అన్నీ ఎవిడెన్సుతో చెప్పాను. ఎవిడెన్సు లేకుండా నేను ఒక్కటి కూడా చెప్పలేదు. ఈవేళ భుజాలు తడుముకుని...

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, మిత్రుడు, తోటి శాసనసభ్యుడు గౌరవ నేయుడు శ్రీ పి. శివారెడ్డిగారి దారుణ హత్యకు సంబంధించి 304 యివ్వడం జరిగింది. శివారెడ్డిగారు తమప్పైన హత్యాప్రయత్నం జరుగుతోందని, తమ ప్రాణానికి హానివుందని, ఎన్నో సందర్భాలలో పత్రికా ప్రకటనలు యివ్వడం జరిగింది. పత్రికా ప్రకటనలలో పేర్లు కూడ యివ్వడం జరిగింది. తర్వాత, రాష్ట్ర అసెంబ్లీలో చర్చ జరుగుతున్న సందర్భంలో, నేను పేర్లు ఉదహరించను కాని, మనకందరకూ తెలుసు. పోలీసులకు తెలుసు, అందరు రాజకీయనాయకులకు తెలుసు, ఏ విధంగా ఆపద వున్నదో ఆయన చెప్పడం. 304లో చర్చ రాకముందు తాను రాష్ట్ర శాసనసభలో చేసిన ప్రస్తావనకు ముందు నన్ను కూడ ఒక సందర్భంలో కోరడం జరిగింది. నా ప్రాణానికి హాని వుంది. ముఖ్యమంత్రితో మాట్లాడాను, మీరు ఈ శాసనసభలో ప్రస్తావన తేవాలని. శివారెడ్డిగారూ, మీరు సమర్థవంతంగా మీకేసు ప్లీడ్ చేసుకునే సామర్థ్యం కలవారు. అటు ఇంగ్లీషులోను, ఇటు తెలుగులోనూ కూడ అనర్గళంగా మాట్లాడగలరన్నాను. తనకు రక్షణ కావాలని ప్రాధేయపడుతూ ఆయన కోరడం జరిగింది. దురదృష్టవశాత్తు ఈనాటి 304లో శివారెడ్డిగారి మరణం గురించి ప్రస్తావిస్తున్నామా లేక రంగాగారి మరణం గురించి చర్చిస్తున్నామా అర్థం కావడం లేదు. ఈ రెండింటి గురించి అని ముఖ్యమంత్రిగారంటున్నారు. ఈనాడు 304చర్చ గతంలో ముఖ్యమంత్రి అయిన ఎన్.టి.రామారావుగారి, ఈనాటి ముఖ్యమంత్రి విజయభాస్కరరెడ్డిగార్ల గుణగణాల గురించి కూడా వచ్చింది. ఈనాటి రిలవెంట్ సబ్జెక్టు శివారెడ్డిగారి గురించని మా పార్టీపరంగా స్పష్టం చేయదలచుకున్నాను. ఈ శివారెడ్డిగారి హత్య ఈ రాష్ట్రప్రభుత్వమో, ముఖ్యమంత్రిగారో లేక హోంమినిస్టరు గారో ఒక పథకం ప్రకారం ఆలోచించి చేశారని చెప్పడానికి నేను సిద్ధంగా లేనని మనవిచేస్తున్నాను.

గతంలో రంగాగారు చనిపోయినపుడు కూడ ఫ్యాక్షన్లవల్లనే జరిగాయి కాని, సోదరి రత్నకుమారి ఎన్.టి.రామారావుగారి గురించి చాలా చెప్పడం జరిగింది. మీద్వారా రత్న కుమారిగారికి, శివారెడ్డిగారి సతీమణిగారికి చెప్పేది, వారెంతో దు:ఖంలో వున్నారు. యిలా ఎంతోమంది స్త్రీలు ఈనాడు బాధలకు గురవుతున్నారు. స్త్రీకి మాతృత్వం, బిడ్డనిచ్చే అధికారం భగవంతుడిచ్చాడు. వారికి ముకుళిత హస్తాలతో విన్నవించుకుంటున్నాను. రత్నకుమారిగారు, శివారెడ్డిగారి సతీమణి స్త్రీమూర్తులను కూడగట్టుకుని ఈ హత్యా రాజకీయాలను తుదముట్టించడానికి ప్రయత్నం చేయాలని,

(శ్రీ కె. ఎర్రన్నాయుడు అధ్యక్ష స్థానములో వున్నారు.)

అంతేగాని మళ్ళీ రెచ్చగొట్టడానికి, ఫ్యాక్షన్ను పెంచడానికి అవకాశం కల్పించవద్దని మీ ద్వారా వారికి మనవిచేస్తున్నాను. స్త్రీలంతా కలసి స్త్రీ శక్తితో ఈ పనికి పూనుకోవాలని మనవి చేస్తున్నాను. ఈనాడు మేము ఎన్.టి.ఆర్.గారితో లేం.

شری ابراہیم بن عبداللہ مسقطی :- گھڑی گھڑی یہ طریقہ کیا ہے یہ غلط بات ہے ۔

مسٹر اسپیکر :- میں ضرور آپ کو وقت دیتا ہوں ۔ وہ ہر بات پر ایسا ہی کرتے ہیں ۔ وہ جیسا چاہتے ہیں ویسا ہی ہونا چاہتے ہیں ۔ ...

ఈనాడు వారు మాపార్టీ కాదు. మేము ఈనాడు వారితో లేము. 60 సంవత్సరాలు నిండిన 3.00
తరువాత రాజకీయాలలోకి వచ్చిన శ్రీ రామారావుగారికి అంతకుముందు అభిమానులే తప్ప మ. ఫ్యాక్షనల్ ఫైటర్స్ లేరని మీ అందరకి తెలుసు. శ్రీ రామారావుగారు రాజకీయాలలోకి రావడానికి ఎంతో ముందే వంగవీటి మోహనరంగారావు రౌడీషీటర్ అని చెప్పింది జలగం వెంకళరావుగారు. ఆ విషయాన్ని విస్మరించవద్దు. ఈనాడు తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన తరువాత, రామారావుగారి ప్రభుత్వంలో గానీ, లేకపోతే కాంగ్రెస్ ప్రభుత్వంలో గానీ నేరప్రవృత్తి కలిగిన రాజకీయనాయకులు చేరడం జరిగింది. అయితే రంగారావుగారిని శ్రీ ఎన్.టి.రామారావుగారే ఒక పద్ధతిగా, నిరాఘాటంగా హత్య చేయించారు అనేదానికి సిద్ధంగా లేము. క్రిమినలైజేషన్ ఎక్కువయిపోయి తెలుగుదేశం పార్టీకానీ, మరేపార్టీగానీ క్రిమినల్ క్యారెక్టర్ గల వ్యక్తులను సభ్యులుగా చేసుకున్నప్పుడు జాగ్రత్త పడకపోవడం వల్ల వారు పెద్ద హోదాలోకి వచ్చినప్పుడు కూడా సరిగా ఏరి గురించి గమనించకపోవడం ఇటువంటివి జరగడానికి కారణాలు. దీనిని తుదముట్టించడానికి అన్ని రాజకీయపార్టీలు ఆలోచించాలని మనవిచేస్తున్నాను. ఇందులో గౌరవనీయులైన శివారెడ్డి హత్య జరిగిన తరువాత ఒక ఆలోచన ఉంది. గౌరవనీయులు జగపతిరావుగారు చెప్పినట్లుగా అబ్రహాం లింకన్ సెక్యూరిటీ ఉండగానే చనిపోయారు. ప్రపంచంలో హత్య చేయబడ్డ నాయకులందరూ సెక్యూరిటీ ఉండగానే చనిపోయారు. ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ కూడా

అలాగే చనిపోయారు. కాబట్టి టికెట్ ఈజీ అంటున్నారు. దీనిని గురించి పూర్వాపరాలు ఆలోచించి ఏవిధమయిన చర్యలు తీసుకోవాలి, నిందితులు హత్యకు పాల్పడ్డ కారణాలు ఏమిటి అన్న గతాన్ని ఒక్కసారి విశ్లేషించి ఇటువంటివి పునరావృతం కాకుండా చూడాలని మనవిచేస్తున్నాను. శివారెడ్డిగారికి సెక్యూరిటీ లేని మాట వాస్తవం. వారు కొంత అజాగ్రత్తగా వున్నమాట కూడా వాస్తవమే. సెక్యూరిటీ ఏవిధంగా వుండాలి. నిందితులనుండి ఏవధంగా ఎస్కేప్ కావాలి అని వారు ఆలోచించాలి. అయినప్పటికీ ప్రభుత్వ బాధ్యత వుంది. స్పీకర్‌గారు ఆదేశించారు. తరువాత సంబంధిత అధికారులకు ఈ విషయం కమ్యూనికేట్ చేశారా? శివారెడ్డిగారు పెండ్లికి వస్తున్నారు. గన్‌మ్యాన్ లేకపోవడం, ఎప్పుడూ వ్యక్తిగతంగా తన వెంటవుండేవారు లేరనే విషయాన్ని ఇంటిలిజెన్స్ గుర్తించాల్సిన అవసరం ఉంది. ఇదేదో ఈజీగా తీసుకుని శివారెడ్డిగారికి సెక్యూరిటీ ఇవ్వలేదు. గన్‌మ్యాన్స్ స్వంత పాపర్టీ కాదు. ఈ విషయం ప్రభుత్వం ఆలోచించాల్సిన అవసరం ఉంది. స్పీకర్‌గారు ఆదేశించిన తరువాత.....

(ఇంటరప్షన్స్)

స్పీకర్ గారు ఆదేశించిన తరువాత హోం మినిస్టరుకు చెప్పారు. మేము డైరెక్షన్స్ ఇచ్చాము. వారికి సెక్యూరిటీ యివ్వడానికి ఆదేశాలు యిచ్చాము అనే దానికి ఇందులో జవాబు చెప్పలేదు. కేవలం సభ్యుల నిర్లక్ష్యం గానే, స్వయంకృతాపరాధమని పేపర్లో స్టేట్‌మెంట్ చూశాము. 304లో ప్రభుత్వం యిచ్చిన జవాబు ఉంది గానే, ప్రభుత్వ పరంగా ఏమి చర్యలు తీసుకున్నారో, స్పీకర్‌గారు ఆదేశాలు యిచ్చినట్లు లేదు. రికార్డులో ఉంది. స్పీకర్ గారు ఆదేశాలు యిచ్చిన తరువాత హోం మినిస్టరు గారు వెంటనే ఉన్నతాధికారులకు ఆదేశాలు ఇచ్చారా? ఆ తరువాత క్రింది అధికారులకు, సంబంధిత పోలీస్ స్టేషన్లకు ఏ విధంగా ఆదేశాలు ఇచ్చారు. ఈ విషయాలు చెప్పలేదు కాబట్టి పరోక్షంగా హోంమినిస్టరుగారు ఖచ్చితంగా మైసూరారెడ్డిగారు వహించాలని మనవిచేస్తున్నాను. వారు తప్పించుకోలేరు. మీరు ఎన్నో విషయాలు తెలుగుదేశం ప్రభుత్వం గురించి అన్నారు.

ఆనాడు కీర్తిశేషులు వంగవీటి మోహనరంగారావుగారు చనిపోయినప్పుడు దానికి తెలుగుదేశం ప్రభుత్వం తరఫున బాధ్యత వహించి అప్పటి హోంమినిస్టరు రిజైన్ చేయడం జరిగింది. సంబంధిత అధికారులమీద చర్య తీసుకున్నారు.

(అంతరాయం)

ఛైర్మన్:– విద్యాసాగరరావుగారు వేసిన ప్రశ్నకు ప్రభుత్వం సమాధానం చెబుతుంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– కొంతమంది గౌరవసభ్యులకు అనుమానం వస్తుంది. ఎన్నిరోజుల తరువాత నిర్ణయం తీసుకుంటారు అన్నది తరువాత తెలుస్తుంది. They are very eager to see that our Home Minister is out.దీనిమీద రాష్ట్రంలో

వారే బాధ్యత వహించాలి. గత ప్రభుత్వాన్ని ఉదాహరణకు తీసుకోవాలని మనవిచేస్తున్నాను. చివరగా రెండు సూచనలు చేస్తాను. హోంమినిస్టరుగారు యిచ్చిన ఆదేశాలు ఎందుకు అమలు కాలేదు? భవిష్యత్తులో ఇటువంటి హత్యలు పునరావృతం కాకుండా చూడాలంటే ప్రివెంటెడ్ చర్యలు తీసుకోడానికి సిటింగ్ న్యాయమూర్తితో ఎంక్వయిరీ చేయించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. క్రిమినలైజేషన్ ఆఫ్ పాలిటిక్స్. ఈ ఫ్యాక్షన్ ఫైట్స్ ఒక రాయలసీమలోనే కాదు. మొత్తం రాష్ట్రవ్యాప్తంగా ఉంది. దీనిని తుదముట్టించడానికి పార్టీరహితంగా శాసనసభ్యులందరూ ముందుకు రావాలి. దీనికి ముఖ్యమంత్రిగారే నాయకత్వం వహించి, రాష్ట్రంలో ఇటువంటి ఫ్యాక్షనల్ ఫైట్స్ లేకుండా చూడాలన్, ఆ బాధ్యత ముఖ్యమంత్రిగారే వహించాలని మనవిచేస్తున్నాను.

తెలంగాణాలో నక్సలైట్ల బెడద వచ్చిన తరువాత సెల్ఫ్ ప్రొటెక్షన్ లేకుండా, ప్రాణహాని వున్నప్పటికీ లైసెన్సులు రద్దు చేయడమే కాకుండా, వారి వెపన్సు పోలీసు స్టేషన్లలో డిపాజిట్ చేయించడం జరిగింది. మత ఘర్షణలు హైదరాబాద్ నగరంలో వస్తే ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు? ఆయుధాలు సీజ్ చేయడం, మసీదులలో గాని, దేవాలయాలలో గాని సెర్చిచేసి ప్రివెంటివ్ మెజర్స్ తీసుకుంటున్నారు. అదేవిధంగా రాయల సీమలో కూడా నిరాయుధులను చేయాలని కోరుతున్నాను. మరి రంగయ్యనాయుడుగారి నుండి మొదలుపెట్టి ఇప్పటివరకు ఎన్ని లైసెన్సులు యిచ్చారో ప్రకటించండి. వందల వేలాది మందికి లైసెన్సులు యిచ్చి ఆయుధాలు కల్పించారు. మిగతా రాష్ట్రాలనుండి అధునాతనమయిన వెపన్స్ కొనుక్కొని రాయలసీమలో విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్నారు. రాయలసీమలో పేదరికం ఉంది. దోపిడీకి గురయిన ప్రజలు వున్నారు. దానిని ఆసరాగా తీసుకొని, ఆ ముఠాల వాళ్ళు, ఆ అమాయకులను ఉపయోగించుకొని ముఠా రాజకీయాలను ముందుకు తీసుకొనిపోతున్నారు. లైసెన్స్ గురించి మీకు తెలుసు. లైసెన్స్ తీసుకున్నా ఎ.కె. 47 వంటి వెపన్లు ఉపయోగించడం లేదు. అతి చీప్‌గా వుండే బాంబులు ఉపయోగించే బాంబు సంస్కృతి అక్కడ ఉంది. వీటిని సెర్చిచేసి ఏవిధంగా ఆపాలనే విషయం ముఖ్యమంత్రి గారు ఆలోచించాలి. లైసెన్సులు యిస్తున్నాము. అరాచకం చేయడంకోసం, హత్యారాజ కీయాలలో వుండి, ముఠానాయకుల అనుచరులుగా వుండవచ్చని లైసెన్సులు దొరికినప్పుడు భావిస్తున్నాము. 24 గంటలలో లైసెన్సులు రద్దు చేయండి. ముఠా రాజకీయాలలో రాజకీయం చేయాలనే ఆలోచన ఉంది కాబట్టి - ఈ విషయం ముఖ్యమంత్రిగారు ఆలోచించాలి. అన్ని పార్టీలకు చెందిన శాసనసభ్యులు ఆలోచించాలి.

కుటుంబానికి రక్షణకు సంబంధించి, శివారెడ్డిగారి సతీమణి హైదరాబాద్ వచ్చి నప్పుడు నానా హింసలకు గురయినట్లు పత్రికలలో చదివాము. రత్నకుమారిగారు కానివ్వండి, లేకపోతే శివారెడ్డిగారి సతీమణి కానివ్వండి. కక్ష తీర్చుకోవాలనే బాధ వుండవచ్చు. వారు స్త్రీలు. అమృతాన్ని పంచివ్వగలవారు. స్త్రీ శక్తి ఏకం అయి ఇటువంటి హత్యలకు సమాధి కట్టండి.

వీరికి రక్షణ గురించి ముఖ్యమంత్రిగారు ఆలోచించాల్సిందిగా కోరుతూ, మాపార్టీ పరంగా, నైతిక బాధ్యత హోంమినిస్టరుగారు విస్మరించకూడదని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

3.10 మ. శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, దురదృష్టకరమయిన సంఘటన గురించి ఈ హౌస్‌లో చర్చించాల్సిన పరిస్థితి వచ్చింది. సమయాభావాన్ని దృష్టిలో పెట్టుకొని మూడు నాలుగు నిముషాలలో ప్రధానమయిన అంశాలు ప్రస్తావించడానికి ప్రయత్నం చేస్తాను. నాకంటే ముందు మాపార్టీ అభిప్రాయాన్ని విఠల్‌రెడ్డిగారు చెప్పారు. ఆగస్టు 6వ తారీఖు నాడు శివారెడ్డిగారు నిండుసభలో తన ప్రాణానికి హాని ఉందని, హాస్టల్స్ నుంచి అసెంబ్లీ సమావేశాలకు రావడానికి ఇబ్బంది పడే పరిస్థితి ఉందని చెప్పడం మాతోపాటు మీరుకూడా విన్నారు. ఆయన ప్రాణాన్ని రక్షించమని, ఆయనకు తగిన రక్షణ కల్పించమని, ఈవాళ మాట్లాడినట్లే బాధతో ఆనాడు మేము ఈ ప్రభుత్వాన్ని కోరాము. దురదృష్టవశాత్తు ఏది జరుగకూడదని మనమంతా కోరుకున్నామో, ఏది జరగకూడదని ఛైర్ నుండి డైరక్షన్ ఇచ్చారో, అదే జరిగిపోయింది. నాలుగు రోజుల తరువాత మనం తిరిగి సమావేశమయ్యేసరికి శివారెడ్డిగారు మన మధ్య లేరు. మనం వెళ్ళేటప్పుడు శివారెడ్డిగారు ఉన్నారు. బాధతో, ఆవేదనతో నాకు రక్షణ కావాలని మిమ్మల్ని, తన మిత్రులని, నన్ను కూడా అడిగారు. నన్ను అడిగిన తరువాత మరింత స్పందించి నేను కూడా ఆయనకు రక్షణ ఇవ్వమని అడిగాను. సరే, దీనికి ఎవరు బాధ్యులు, ఎవరు బాధ్యత వహించాలి అనే అంశాలు చర్చిస్తున్నారు. అది కోర్టులకు, ఎంక్వైరీలకు వదిలిపెడదాం.

నేను గతంలో ముఖ్యమంత్రిగారికి చెప్పాను, మీద్వారా మరొక్కసారి కూడా చెబుతున్నాను. మనం రక్షణ కల్పించడంలో వైఫల్యం చెందాము. ఆయన రక్షణ తీసుకోవడంలో వైఫల్యం చెందారు. ఎందుకు గన్‌మెన్‌ని వెంటతీసుకెళ్ళలేదనే విషయాన్ని భవిష్యత్‌కు ఒదిలిపెడదాము. కాని, మీ డైరక్షన్ అమలు జరిపి, సర్వేలెన్స్ పెట్టి, నిజమా, అబద్ధమా అని, ఆయన ప్రాణానికి రక్షణ ఉందా లేదా అనే అంశాన్ని పరిశీలన చెయడంకోసం...చనిపోయిన తరువాత ఇక్కడ 1000 మందిని పెట్టారు మా అందరినీ. లోపలకు రానీయకుండా. ఇది అంతా యుద్ధభూమిగా మార్చారు. అనేకచోట్ల చెక్ చేశారు. మేము స్పీకర్ ఛాంబర్స్‌కి పోలేకపోతున్నాము. ముఖ్యమంత్రిగారి దగ్గరకు పోవాలన్నా కష్టంగా ఉంది. ఫ్లోర్ లీడర్స్‌ను కూడా పోనివ్వడం లేదు. ఇంత బందోబస్తు ఇక్కడ చేశారే, కనీసం సభ్యుడు తమ ప్రాణాలకు ప్రమాదం ఉంది, హాస్టల్స్‌నుంచి ఇక్కడకు వచ్చేటప్పుడు, లేక హైదరాబాదులో దిగేచోట అని అడిగినపుడు – దానికి సంబంధించిన ఇంటిలిజెన్స్ అంతా ఏమైపోయింది? పైగా ఇంటలిజెన్స్ వారు ఏమి చెబుతున్నారు. With due respect to the Hon. Chief Minisher and also this Govt. సి.బి.సి.ఐ.డి. ఐ.జి.గారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. శివారెడ్డిగారి గురించి ఇప్పుడు ఈ విధంగా మాట్లాడడానికి ఇది సరైన సమయం కాదు. ఒకవేళ ఆయన నేర చరిత్ర కలిగిన వారే అయినా – నేర చరిత్ర కలిగి లేరని నేను ఏమీ అనడం లేదు – ఈ మేరకు ప్రూవ్

చేయమనండి. They have got every right. నేను బయట వింటూ ఉన్నాను, చాలా పి.ఎం. కేసులు ఉన్నాయని. పి.ఎం. అంటే, ప్రైం మినిష్టర్ అనుకున్నాను. కాని పి.ఎం. అంటే పోస్ట్‌మార్టం అని అంటున్నారు. రాయలసీమలో పోస్ట్‌మార్టం కేసులు ఉన్నాయని బయట కామెంట్ చేస్తున్నారు. ఏమిటి సర్ ఇది? ఈ దురదృష్టకరమైన సంఘటన రాకుండా ఉండాలంటే నైతిక బాధ్యత వహించి హోంమంత్రి ఆ రోజే రాజీనామా చేయాల్సింది. మేము డిమాండ్ చేశాము కూడా. సరే, నేను ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను. మీకు ఉన్న ప్రిరాగేటివ్, మీ క్యాబినేట్ మంత్రులు ఎవరెవరు ఉన్నారో, ఇంటిగ్రిటీ ఉన్నవారు ఎవరెవరు ఉన్నారో, ఆంధ్రదేశ ప్రజలు ఏమి ఆలోచిస్తున్నారో, మీరు విజ్ఞతతో ఆలోచించి అయినా సరే ఆయనను తప్పించాల్సిన అవసరం ఉందని మేము డిమాండ్ చేశాము.

(బెల్)

దురదృష్టవశాత్తు కొన్ని అనుమానాలకు ఆస్కారం కలుగుతోంది. ఎందుకంటే నాకూ అనుమానం ఉంది.

అది జమ్మలమడుగు వారికి సంబంధించిన పెళ్లి. అందులో ఒక చీఫ్ ఇంజనీర్‌గారికి సంబంధించిన పెళ్లి. ఆయన ఎందుకు అంత అజాగ్రత్తగా వెళ్లారు అనే విషయం కూడా పరిశీలించాలి. అదే సందర్భంగా ఇతర వి.ఐ.పి.లు ఎందుకు పోలేదు? ఎందుకని ఆ పెళ్లికి వెళ్లవలసిన పెద్దలు ఆగిపోయారు? It is a plan? I don't know. I do'not want to blame anybody, but it has to be verified. Already the CBCID, I.G., has gone on record that he is a criminal. You refer it to CBI. ఆయన క్రిమినల్ అని కేసులో చెప్పారు కాబట్టి సి.బి.ఐ.కు రిఫర్ చేయండి. ఎందుకంటే, ఇక్కడ న్యాయం జరుగదు. సి.బి.ఐ.కి ఎంక్వైరీకి పంపించమని మేము కోరుతున్నాము. వారు, వీరు అనే అభిప్రాయం కాకుండా. అలాగే, జుడీషియల్ ఎంక్వైరీ కావాలని కూడా కోరుతున్నాము. మిత్రులు విద్యాసాగర రావుగారు చెప్పారు. రాయలసీమలో ఉన్న పరిస్థితి, ఇంకా ఇతర ప్రాంతాలలో ఉన్న పరిస్థితి, గురించి. మొత్తం లా అండ్ ఆర్డర్ గురించి చర్చించాలి. కాని దురదృష్టవశాత్తు చర్చించే అవకాశం లేదు. అనేక విషయాలు ప్రస్తావించాలని అనుకున్నాను. పుట్టపర్తిలో ఉన్న పరిస్థితులను గురించి కూడా ప్రస్తావించాలని కూడా అనుకున్నాము. 304 క్రింద పెండింగు ఉంది. అది రేపైనా వేస్తారో లేదో తెలియదు. ఇవి అన్నీ చూస్తూ ఉంటే, ఒక జుడీషియల్ ఎంక్వైరీ వేసి ఈ బాంబులు, ఆయుధాలు ఎక్కడెక్కడ ఉన్నాయో, ఫ్యాక్టరీలు ఎక్కడెక్కడ ఉన్నాయో, కొన్నిచోట్ల జిల్లాలకు జిల్లాలు ఫ్యాక్టరీలు ఉన్నాయి. Whoever they may be, punish them. We are with you. We will be with you. జుడీషియల్ ఎంక్వైరీ వేయండి. వుయ్ విల్ బి విత్ యు. వారు ఏ పార్టీకి చెందిన వారు అయినా సరే, మనం ఎంక్వైరీ చేసి, ఈ హింసా రాజకీయాలను అదుపాజ్ఞలలో పెట్టడానికి ప్రభుత్వం చేసే ప్రతి చర్యనూ బలపరుస్తాము. ముఖ్యమంత్రిగారిని

నేను కోరుతున్నాను· సిట్టింగ్ జడ్జిలో ఒక జుడీషియల్ ఎంక్వైర్ వేసి, హోంమంత్రిగారి నిజాయితీ రుజువు అయ్యేలోగా ఆయనను తప్పించమని కోరుతున్నాను· కోనేరు రంగారావుగారు చిన్న ఇష్యూమీద ఆయన రాజీనామా చేశారు· తరువాత ఆయన చాలాకాలం అనుభవించి ఇక్కడకు వచ్చిన పెద్దమనిషి I know the Home Minister and also other Members. ఎవరికీ వ్యక్తిగతంగా చెప్పేది కాదు· They should be honest atleast in this matter and protect that woman. ఎందుకంటే ఇప్పుడు అనుకున్నాము, చూస్తున్నాము· తరువాత జరిగే సంఘటనలు కూడా చూస్తాము రాయలసీమలో కాని, ఇతర ప్రాంతాలలో కాని· నాకు విజయవాడ గురించి చాలా తెలుసు· కాని నేను వెనుకకు పోదలచుకోలేదు· పోదలచుకుంటే, 25 సంవత్సరాల చరిత్ర తెలుసు· Factional struggles should come to an end and for that let us all help. అయినా, ఈ ఫ్యాక్షన్‌స్ట్రగుల్ ఒక అంతానికి రావాలి· నిండు మనసుతో ప్రభుత్వాన్ని అటువంటి ప్రయత్నం చేయమని, సి·బి·ఐ·కి కేసు అప్పగించమని, హోంమంత్రిగారిని తాత్కాలికంగా తప్పించమని, లక్ష్మీదేవమ్మగారి ప్రాణానికి రక్షణ కల్పించమని మరొక్కసారి కోరుతున్నాను· Otherwise they will be under cloud. ఫోన్లు కూడా టాప్ అయ్యాయని అంటున్నారు, తరువాత ముఖ్య మంత్రిగారు జమ్మలమడుగులో ఇతర ప్రాంతాలలో ఆస్తులకు రక్షణ పోయిందని అన్నారు· అది కూడా ఎంక్వైరీలో ఒక అంశగా చేరిస్తే బాగుంటుందని కోరుతున్నాను·

శ్రీ ఎ· రాంబాబు (రేపల్లె):– అధ్యక్షా, మొన్నటిదాకా మనతో కలిసి మెలిసి ఉన్న శ్రీ శివారెడ్డిగారు – ఆయన ఏ పార్టీ అయినప్పటికీ, ప్రధాన ప్రతిపక్షమైన తెలుగు దేశం పార్టీకి చెందినప్పటికీ, ఆయన మరణించడం, అందునా హత్యగావించబడడం, చాలా దురదృష్టకరమైన సంఘటన· ఈ సంఘటనను పురస్కరించుకొని చాలా అభియోగాలు చేస్తున్నారు కొంతమంది ప్రతిపక్ష సభ్యులు ప్రభుత్వం మీద· ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని, ప్రభుత్వాన్ని తక్షణమే డిస్మిస్ చేయాలని, ముఖ్యమంత్రిగారు రాజీనామా చేయాలని, హోంమంత్రిగారు రాజీనామా చేయాలని అన్నారు· గాలిలో దీపాన్ని పెట్టి, భగవంతుడా నీదే బాధ్యత అంటే, అది సరియైన పద్ధతి కాదు· గాలిలో దీపాన్ని పెట్టినప్పుడు మన రెండుచేతులు దగ్గరకు చేర్చి, ఆ దీపాన్ని ఆరిపోకుండా కాపాడుకోవలసిన బాధ్యత మనమీద ఉందనే విషయం మీకు మనవిచేస్తున్నాను·

ప్రభుత్వం శివారెడ్డిగారికి ఇద్దరు గన్‌మెన్‌లను ఇచ్చింది· వారి రక్షణ కోసం· హత్య జరిగిన రోజున దురదృష్టవశాత్తు ఆ ఇద్దరు గన్‌మెన్‌లు అక్కడ లేరు· గన్‌మెన్‌లు అక్కడ లేకపోవడానికి ప్రభుత్వం బాధ్యత కానే కాదు· శివారెడ్డిగారికి ఏవిధమైన ఆలోచన వచ్చిందో, లేక మృత్యువు వారి వెంట పడిందో వారంతట వారే ఆ గన్‌మెన్‌లను దూరంగా వెళ్ళిపోమని, న్యూ ఎం·ఎల్·ఎ· క్వార్టర్స్‌లో ఉండమని చెప్పడం జరిగింది· ఈ సందర్భంగా ప్రతిపక్ష నాయకులను ఒక విషయం అడుగుతున్నాను· మొట్టమొదటగా

శివారెడ్డిగారు చంద్రబాబునాయుడుగారి ఇంటికి వెళ్ళారు. ఆ తరువాత దగ్గుబాటి వెంకటేశ్వర రావుగారి ఇంటికి వెళ్ళారు. ఆ తరువాత కళా వెంకట్రావు గారితో కలిసి, సెక్యూరిటీ లేకుండా కళ్యాణానికి వెళ్ళారు. అంతకుముందు రోజునే తెలుగుదేశం పార్టీ సభ్యులు, ఇతర ప్రతిపక్ష సభ్యులు, శివారెడ్డిగారికి క్షణక్షణం, అనునిత్యంగా ప్రాణానికి ప్రమాదం ఏర్పడే పరిస్థితి ఉంది కాబట్టి మీరు సెక్యూరిటీ పెంచండి అని 45 నిముషాలపాటు వాగ్వివాదం చేసి, స్పీకర్‌గారి దగ్గర ఆదేశాలు పొందడం జరిగింది. ఆవిధంగా 5-20 సా. ప్రమాదంలో ఉన్న వ్యక్తి ఒంటరిగా వస్తున్నప్పుడు వీరు చూస్తూ ఊరుకోవడం సరయిన పద్ధతి కాదు. అది వీరి బాధ్యతారాహిత్యం కాదా అని అడుగుతున్నాను. శివారెడ్డిమీద ఇంత దారుణంగా కుట్ర పన్నుతున్నారు. ప్రమాదం ముంచుకు వచ్చే పరిస్థితి ఉంది కాబట్టి గన్‌మెన్ లేకుండా, పర్సనల్ సెక్యూరిటీ లేకుండా అడుగు ముందుకు వేయడానికి వీలు లేదని ఆ రోజు చంద్రబాబునాయుడు ఎందుకు చెప్పలేదు? ఆ రోజు దగ్గుబాటి వెంకటేశ్వరరావు ఎందుకు చెప్పలేదు? ఆ రోజు కళావెంకట్రావు ఆయనను ఒంటరిగా తీసుకువెళ్ళారు. వీరు తమ బాధ్యతను మరచి ప్రభుత్వం మీద రుద్దాలని ప్రయత్నం చేయడం మంచిది కాదు. అది సమంజసం కాదని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. శివారెడ్డిగారు ముఖ్యమంత్రిగారిని కలిసి ప్రస్తుతం రక్షణ కావాలని కోరుకున్నారు. ఎందుకు ఆయన కోరారు. ముఖ్యమంత్రిగారిమీద పూర్తి విశ్వాసం ఉండబట్టి ఆయన దగ్గరకువెళ్ళి, రిప్రజెంట్ చేస్తే ముఖ్యమంత్రి పరిశీలిస్తామని సదుద్దేశ్యంతో చెప్పడం జరిగింది. నిన్నజరిగిన సంఘటన చూస్తే అడుగడుగునా కనిపిస్తుంది. వీరికి ఆయన మీద ప్రేమ, అభిమానమూ కాదు, కేవలం శివారెడ్డిగారి శవాన్ని అడ్డము పెట్టుకొని అధికారాన్ని పొందాలనే కక్కుర్తి వీరిలో కనిపిస్తోంది. ఇది సరయిన పద్ధతి కాదు. ఏదయినా దుర్ఘటన జరిగినప్పుడు అది యాక్సిడెంట్ కావచ్చు. మరొకటి కావచ్చు. ఎవరయినా రోడ్డుమీద పడి మరణిస్తే మనము మొట్టమొదట దగ్గరలో ఉన్న ఆసుపత్రికి తరలించడానికి ప్రయత్నిస్తాము కానీ గౌరవ ప్రతిపక్షనాయకులు అప్పటికి శివారెడ్డి మరణించారో, మరణించలేదో లేక కొన ఊపిరితో ఉన్నారో చూడలేదు. కొందరు కళ్యాణమంటపం లోనివారు చెప్తున్నారు ఏమనీ అంటే ఎన్.టి.రామారావు, ప్రతిపక్షనాయకులు దగ్గరుండి శవాన్ని తరలించే సమయానికి వారిలో కొన ఊపిరి ఉంది. ఆసుపత్రికి తీసుకు వెళ్ళి ఉంటే ఆయనను పొందడానికి అవకాశాలు ఉండేదేమో అని వ్యక్తం చేస్తున్నారు. అలాంటి పరిస్థితిలో వారిని బ్రతికించాలనే ఉద్దేశ్యం లేక వారిని తీసుకువెళ్ళి గవర్నర్ దగ్గర ఆ శవాన్ని పెట్టి ప్రభుత్వాన్ని డిస్మిస్ చేయాలనే అన్నారు. ఆ విధంగా తళుక్కున మెరుపు మెరిసిందేతప్ప వారిని బ్రతికించాలనే ఆలోచన లేదు.

(అంతరాయం)

ఇందాకా చాలామంది పెద్దలు చెప్పారు. నేను ఒక్కటే విషయం చెబుతున్నాను. ప్రధాన ప్రతిపక్షమయిన తెలుగుదేశం పార్టీ నాయకులూ, అందరూ ఇక్కడ ఉన్నారు. పి.నాగేశ్వర రావుగారు, విద్యాసాగరరావుగారు ఉన్నారు. వారిని గుండెలమీద చేయి వేసుకొని

చెప్పమనండి. ఈ విషయంలో ముఖ్యమంత్రికి గానీ, హోమ్ మినిస్టర్‌కు గాని ఏమయినా ప్రమేయం ఉందా? ప్రమేయంలేని విషయాన్ని తీసుకొని గోరంతలు కొండంతలు చేసి ఈ ప్రభుత్వంమీద రుద్ది ఏదో లబ్ధి పొందాలనే వీరు చేసే నీచమయిన ఎత్తుగడ వీరికే తిరిగి కొడ్తుందని మనవిచేస్తున్నాను. ఆరోజు ఒక శాసనసభ్యుడిగా ఉన్న అతను నడిరోడ్డున హత్య గావించబడితే ఆయన సతీమణి సి.బి.ఐ. ఎంక్వయిరీ కావాలని నిరాహారదీక్ష చేస్తే నిరాకరించిన వారు వీరు. ఈనాడు చంద్రబాబునాయుడు సి.బి.సి.ఐ.డి.కి బదులు సి.బి.ఐ.కి ఎంక్వయిరీ వేయమని అడగడం అది నోరా, తాటిపట్టా అని అడుగుతున్నాను. వీరికి వర్తించని విలువలు, మాకు వర్తించమని అడగడం న్యాయం కాదు. అయినప్పటికీ న్యాయబద్ధంగా దోషులు ఎవరయినప్పటికీ వారిని శిక్షిస్తామని ముఖ్యమంత్రిగారు, హోమ్ మంత్రిగారు స్పష్టంగా చెప్పడం జరిగింది. దోషులను శిక్షించండి అనే తాపత్రయం వీరిలో కనబడడంలేదు. కేవలం ముఖ్యమంత్రిగారి రాజీనామా, హోమ్ మినిష్టర్ రాజీనామా లేకపోతే దగ్గరలో ఎవరయినా ఉంటే వారిదో, లేకపోతే రాంబాబు రాజీనామా ఈ విధంగా రాజీనామా అడగడమే తప్ప దోషులను శిక్షించాలనే పద్ధతిలో వీరు లేరు. ఆ విధంగా కాకుండా నిజమయిన దోషులను పట్టుకొని వారిని శిక్షించేందుకు ప్రభుత్వంతో సహకరించి ప్రజల మెప్పు పొందవలసిందిగా ఈ సందర్భంగా నేను వారిని కోరుతున్నాను.

శ్రీ ఏ. మాధవరెడ్డి(భోన్గిర్) :– కీర్తిశేషులు, శివారెడ్డిగారు గత 10 సంవత్సరాలుగా శాసనసభ్యుడిగా తెలుగుదేశం ప్రభుత్వంలో మంత్రిగా ఈ రాష్ట్రంలోని కడప జిల్లాలోని నియోజకవర్గంలో ప్రజలకు సేవలు అందించి మనందరి ప్రేమా, ఆదరాభిమానాలు చూరగొన్న సంగతి మనందరికీ తెలుసు. శివారెడ్డిగారు గత మూడు సంవత్సరాలుగా ఎన్నో సార్లు ఎన్నో సందర్భాలలో ముఖ్యమంత్రిగారిని అయితేనేమి ఈ శాసనసభలో అయితేనేమి ఆయన నాకు ప్రాణహాని ఉంది. నా ప్రాణానికి రక్షణ కావాలి, నా ప్రాణాలను రక్షించుకోవడానికి నాకు ఇంకా రక్షకభటులు కావాలని, నాకు ప్రొటెక్షన్ ఇంకా ఇవ్వాలని ఎన్నో సందర్భాలలో అడిగిన విషయం ఈ సందర్భంగా చెబుతున్నాను. అదేకాకుండా 1991లో అయితేనేమి, అదేవిధంగా రెండవసారి 92లో అయితేనేమి ఆయనను ఎటాక్ చేసిన సంగతి గతంలో శాసనసభలో అయితేనేమి, అదేవిధంగా ముఖ్యమంత్రిగారి దృష్టికి తేవడం జరిగింది. అయినప్పటికీ ఈ ప్రభుత్వం మొండివైఖరితో శివారెడ్డిమీద కక్షసాధింపుతో ఆయనను ఎలా అయినా తుదముట్టించాలనే దురుద్దేశ్యంతో మొదటనుంచీ ఆయనకు సెక్యూరిటీ ఇవ్వకుండా వేధింపులకు గురిచేస్తున్న సంగతి మీకు తెలుసు. ఈ కాంగ్రెస్ పార్టీ నాయకులు నన్ను చంపడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆరోజు ఆయన చెప్పారు. ఈ ప్రభుత్వమే దీనికి కారణభూతం. రక్షణ కల్పించాలని ఎన్నో సందర్భాలలో చెప్పడం జరిగింది. అదేకాకుండా ఆయన జమ్మలమడుగులో స్టేట్‌మెంట్ కూడా ఇచ్చారు. హోమ్‌శాఖామంత్రి ఆశీస్సులతో 1992లో పోలీస్ స్టేషన్ సమీపంలో ఆయన మీద దాడి జరిగిందో తనను హత్య చేయించేందుకు ప్రత్యర్థులు ప్రయత్నాలు చేస్తున్నారని శివారెడ్డి ఆరోపించారు. హత్యాయత్నానికి గురయిన శివారెడ్డి ఫోన్‌లో ఆంధ్రప్రభ ప్రతినిధితో మాట్లాడుతూ హత్యా

యత్నానికి వెనక కుట్ర ఉందని ఆ రోజు ఆరోపించడం కూడా జరిగింది. గతంలో ఎన్నో సందర్భాలలో ఎన్నోసార్లు రక్షణ కావాలని కోరినప్పటికీ ప్రభుత్వం ఆయనను హత్య చేయాలనే ఉద్దేశ్యంతో రక్షణ కల్పించకపోవడంవల్ల ఈ సంఘటన పునరావృతం కావడం జరిగిందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. మొన్న కూడా 6వ తారీఖున 45 నిముషాలు ఆయన ఎంతో బాధతో ఆవేదనతో కన్నీళ్ళు పెట్టుకొని నన్ను ఎప్పుడో చంపేస్తారు. శాసన సభ నుంచి క్వార్టర్స్‌కి, క్వార్టర్స్ నుంచి అసెంబ్లీకి రావాలన్నా నాకు ప్రాణభయం ఉందనీ, దారి కాస్తున్నారని, నన్ను ఎప్పుడయినా ఏ నిముషంలో అయినా చంపేస్తారు. నాకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని ఆ రోజు 45 నిముషాలు మాట్లాడడం జరిగింది. ఆరోజు ముఖ్యమంత్రిగారి ఛాంబర్స్‌లో ఆయన 45 నిమిషాలు కూర్చున్నప్పటికీ కూడా ఏ మాత్రం స్పందించకపోవడం, అదేవిధంగా హోమ్ మినిస్టర్‌గారు నిర్లక్ష్యమయిన సమాధానం చెప్పిన సంగతి మనందరికి తెలుసు ఆ రోజు ముఖ్యమంత్రికీ, హోమ్ మినిస్టర్‌కు చిత్తశుద్ధి ఉన్నట్లయితే ఈయన 45 నిమిషాలు చెప్పినప్పటికీ అందరు ప్రతిపక్షనాయకులు కోరిన విధంగా రక్షణ వెంటనే కల్పించవలసి ఉండె. కానీ ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. శివారెడ్డిని చంపాలనే ఉద్దేశ్యంతో ఆ రోజు పెదవి విప్పిన పాపాన పోలేదు అని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఆ రోజు స్పీకర్‌గారు కూడా ఆదేశాలు ఇచ్చారు. శివారెడ్డిని రక్షించడానికి మీరు అదనపుఫోర్స్ ఇవ్వాలని కోరినప్పటికీ కూడా ఈ ప్రభుత్వం మౌనం వహించడం జరిగింది. స్పీకర్ ఆదేశాలు ఇచ్చినప్పటికీ 24 గంటలలోపే ఈ హైదరాబాదు పట్టణంలో ఉన్న ఈ ముఖ్యమంత్రిగారుగానీ, హోమ్ మినిస్టర్‌గాని, సంబంధిత అధికారులకు చెప్పి ఎక్స్‌ట్రా ఫోర్స్ ఇచ్చేదిపోయి ఎంతగా నిర్లక్ష్యవైఖరి అవలంభించారో అనే విషయాన్ని తమకు మనవిచేస్తున్నాను. అదే రోజు స్పీకర్ డైరక్షన్ ఇచ్చిన తరువాత హోమ్‌మినిస్టర్ కడప జిల్లాకు ఫోన్ చేసి ఆయనకు ఎక్స్‌ట్రా ఫోర్స్ ఇవ్వబోతున్నారు. ఆయనను చంపాలంటే చాలా కష్టమయిన పరిస్థితి కాబట్టి మీరు రేపటి లోపల ఆయనను చంపాలని అక్కడ తెలియజేసిన సంగతి ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

(అంతరాయం)

ఈ రోజు నిజం చెప్పాలంటే మా వద్ద ఆధారాలు ఉన్నాయి. మేము అన్నీ చూపిస్తాము. ఆధారాలు లేకుండా మాట్లాడడం లేదు.

ఛైర్మన్:– ఇందాక రాంబాబుగారు మాట్లాడారు. ప్రతిపక్షం నుంచి నాగేశ్వరరావు గారు, విద్యాసాగరరావుగారు మాట్లాడారు. చాలామంది మాట్లాడారు. ఒక సభలో ఉన్న సభ్యులమీద స్పెక్యులేషన్ కాకుండా, మీరు మాట్లాడండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– అధ్యక్షా, మేము అన్ని ఆధారాలతో ముందుకి వస్తాము. 3.30 రేపు సి.బి.ఐ.కి కేసు అప్పగించినట్లయితే ఆధారాలతో వస్తాము. ఆధారాలు లేకుండామ. మాట్లాడడం లేదు అని మనవిచేస్తున్నాను. అదేవిధంగా గౌరవసభ్యులు మాట్లాడుతూ

శ్రీ శివారెడ్డి హత్యకి గురయ్యే ముందు చంద్రబాబునాయుడు ఇంటికి, డా. శివప్రసాద్ ఇంటికి వెళ్ళడం జరిగింది. ఆయన ఏమాత్రం సెక్యూరిటీ లేకుండా పోయిన సంగతి వాళ్ళకే తెలుసు. మిగతా వాళ్ళకు తెలియదని చెప్పడం జరిగింది. కాని మీకు తెలియాలి ఈ కక్ష సాధింపు ధోరణి, అయితే నేమి, ఈ దౌర్జన్యకాండలైతేనేమి మీరు విత్ ఇన్‌ది పార్టీతో ఎంతో మందిని పొట్టన పెట్టుకొన్నారు. ఎన్నో స్టేట్‌మెంట్సు ఉన్నాయని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. మా తెలుగుదేశం పార్టీలో అలాంటి సంప్రదాయాలు లేవు. ఆ రోజు మా శివారెడ్డిని ఆ రోజు....ఇవన్నీ మేము చెప్పినవి కావు తెలుగు పేపర్‌లో వచ్చినవి అవి చూసినట్లయితే "నిండుసభలో ఆయన రక్షణ కోసం ఆయన విజ్ఞప్తి చేసిన మీదట స్పీకర్ రాష్ట్రప్రభుత్వాన్ని ఆయనకు పూర్తిస్థాయి రక్షణ కల్పించాలని ఆదేశించిన ఇరవైనాలుగు గంటలలోనే హంతకుల బాంబులకు శివారెడ్డి బలైపోయారు. భద్రత కల్పించాల్సిన పోలీసులు నిద్రపోతున్నారు. స్పీకర్ ఆదేశించినా ప్రభుత్వం స్పందించి చర్య తీసుకోలేదు. విపక్షాల ప్రాణాలంటే సర్కారుకు నిర్లక్ష్యం. ముఖ్యంగా శివారెడ్డి అంటే ఆయన జిల్లాకే చెందిన హోంమంత్రి మైసూరారెడ్డి రాజకీయంగా ఉన్న పగతో ఉద్దేశపూర్వకంగానే భద్రతను ఏర్పాటు చేసి ఉండకపోవచ్చు. ఏమైనా రాష్ట్రప్రభుత్వం వైఫల్యాన్ని మైసూరా రెడ్డి రాజకీయ దురుద్దేశపూర్వక వైఖరిని ఖండించడానికి మాటలు చాలవు".

(ట్రెజరీ బెంచీల నుండి ఏ పేపరు ఏ పేపరు అన్న మాటలు వెలువడినవి).

శ్రీ ఎ. మాధవరెడ్డి:- మీ పేపరే తెలుగు పేపర్ "ఈనాడు" అండి. అయితే శివారెడ్డి గారిని ముఠా తగాదాలే పీడిస్తున్నాయి అని చిత్రించడం అవాస్తవికం. మైసూరారెడ్డి ముఠా తగాదాలకు అతీతుడు ఏమీకాదు. ఒకే పార్టీలో ఉన్న ఆయనకు వై. ఎస్. రాజశేఖరరెడ్డికి ముఠాతగాదాలు రగులుతున్న సంగతి రహస్యమేమీ కాదు. ప్రాణాపాయం పొంచి ఉందని చెప్పినా ఆయన ప్రాణాన్ని రక్షించలేకపోయిన ఈ ప్రభుత్వాన్ని ఏమనాలి? హోంమినిస్టర్ నిర్వహిస్తున్న పదవికే కళంకం తెచ్చారు. నైతిక బాధ్యత వహించి తక్షణమే కుర్చీ ఖాళీ చేయకపోతే ఆయనను ప్రజలు క్షమించరు. "కోట్ల" ప్రభుత్వంపై ఇది చెరగని మచ్చ. ఇక కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన క్రానికల్ చదువుతాను.

ఛైర్మన్:- పత్రికలకు పార్టీలకు సంబంధం లేదు.

Sri A. Madhava Reddy:- Deccan Chronicle, dt. 9.8.1993... "That so soon a daring attempt was made at Kalyanamantapam at Srinagar colony only goes to show the glaring gaps in the security arrangements in view of the fact that the ceremony involving the daughter of the top State Government oficial was being attended by the V.I.P.s, including M.Ps. and MLAs. In this context, the extent of responsibility of the Home Minister, Dr. M.V. Mysoora Reddy comes under scrutiny. ఇది మీకు సంబంధించిన పేపర్ సార్. నేను చెపుతున్నాను. ఇది కాంగ్రెస్ వాళ్ళ కల్చర్.

ఛైర్మన్:- పార్టీ కల్చర్ కాదు. యు కం టు ది సబ్జెక్టు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- క్విట్ ఇండియా డే రోజున కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి చెప్పారు "మనము అంతా దొంగలం పైకి చెప్పేది ఒకటి చేసేది ఒకటి"

(గందరగోళం)

ఛైర్మన్:- వాట్ ఈజ్ ది రిలవెన్స్ అండీ...

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, ఆ రోజు మీరు ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చారు.***

(అంతరాయం)

ఛైర్మన్:- మాధవరెడ్డిగారు అవి రికార్డుల నుంచి తొలగిస్తున్నాను.

(అంతరాయం)

నేను రికార్డుల నుంచి తొలగిస్తున్నాను. ఇది మంచిది కాదు, మాధవరెడ్డిగారు మీరు ఆ మాటలను విత్‌డ్రా చేసుకోవాలి... ఆ విధంగా మాట్లాడడం సభ్యత కాదు.

శ్రీ ఎ. ధర్మారావు:- అధ్యక్షా, శాసనసభకి ఒక సాంక్టిటీ ఉంది. మనము నమ్ముతున్నాం. తెలిసినంత వరకు వాస్తవాలు చెప్పాలి కానీ, అవాస్తవాలు చెప్పకూడదు. పని కట్టుకొని అసత్యాలను మూట కట్టుకొని అబాంధాలను పైన వేస్తూ నోటికి వచ్చిన భాష మాట్లాడుతూ ఉంటే ఈ శాసనసభ్యునికి మతి చలించినది అనుకోవాలా? ప్రజలు ఏమనుకొంటారు? కాబట్టి తగిన శిక్ష వేయాలి. అది ఎక్స్‌పంజ్ చేయడమే కాదు, ఇది మొదటి సారి కాదు. ఈ మాధవరెడ్డి ఈ రకమైన స్పీచ్‌లే చేస్తున్నాడు. He must be punished for that.. He must be sent away... Knowingly he is speaking all this... నోటికి వచ్చిన అసత్యాలు, అభాండాలు బాధ్యత కల పెద్దలపై మాట్లాడడం సభ సహించడానికి వీలులేదు.

(అంతరాయం)

ఛైర్మన్:- నేను చెప్పేంతవరకూ ఎవరికీ మైకులు ఇవ్వవద్దు. ఇది అంతా రికార్డులలోనికి పోదు. మాధవరెడ్డి మాట్లాడిన విధానం ఏమీ బాగా లేదు. నేను రికార్డుల లోంచి తొలగిస్తున్నాను. దయచేసి అందరూ కూర్చోండి.

(ఇంటరప్షన్స్)

---

***Expunged as ordered by the chair.

·40 వ్యవసాయశాఖా మంత్రి (శ్రీ కె. జానారెడ్డి):– అధ్యక్షా, సభలో మాట్లాడేప్పుడు, సభను సాఫీగా నడపడానికి సహకరించండని, సభా నిబంధనలను పాటించండని ఉదయం నుంచి అనేక విధాలుగా విజ్ఞప్తులు చేసినా, దానిని అతిక్రమించి వాళ్ల హోదాను తాకట్టు పెట్టి సభ్యులు మాట్లాడుతున్న తీరు శాసనసభకు భంగకరమే కాకుండా, శాసనసభా నిబంధనలను ఉల్లంఘించినందుకు, ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుని అతను తగు సమాధానం చెప్పేంతవరకూ అతనికి ఈ సభలో మాట్లాడడానికి అర్హతలేదని, అతనిచే తగు సమాధానం చెప్పించి, తగు చర్య తీసుకోవలసిందిగా స్పీకరుగారిని కోరుతున్నాను.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, సభలో మనం ఓపికతో మాట్లాడాలి. కావాలని రెచ్చిపోయి మాట్లాడకూడదు. అది సరైన పద్ధతి కాదు. ఈ రకమైన సంభాషణలు మంచివి కావు. కాబట్టి అదేవిధంగా అధికార పార్టీవారు కూడా మాట్లాడారు. అదికూడా మంచిదికాదు. ఈ విధమైన పద్ధతిలో మాధవరెడ్డిగారు మాట్లాడడాన్ని నేను గర్హిస్తూ, అతను ఆ పదాలను విత్‌డ్రా చేసుకునేట్లుగా రూలింగ్ యివ్వవలసిందిగా మీకు మనవి చేస్తున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, ఉద్రిక్త వాతావరణంలో చర్చలు జరుగుతున్న సందర్భంలో చాలా సంయమనం పాటించాలి. I am only telling to him. Even if I use or you use the same thing...Let him withdraw it.. I request him to withdraw it. ఇందాక మాధవరెడ్డిగారు అలా మాట్లాడడం తప్పు. వాటిని అతను విత్‌డ్రా చేసుకోవాలి. అలాగే ఇంతకు ముందు ఆ ప్రక్కనుండి మాట్లాడిన వారు కూడా అలా మాట్లాడడం తప్పు. ఇంకా చాలా చర్చ జరగాలి. మనం చర్చ జరపాలి. ముఖ్యమంత్రిగారు సమాధానం ఇవ్వాల్సి వుంటుంది. కనుక ఆయన తన మాటలను విత్‌డ్రా చేసుకుంటే బాగుంటుంది.

(అంతరాయం)

ఛైర్మన్:– అతను మాట్లాడుతున్నారు. మీరు కూర్చోండి.

Sri P. Nageswara Rao:– There is a procedure.. We know great people like Jawaharlal Nehru; we know great people like Hiren Mukherjee and Dr. Sarvepalli Radhakrishnan, who adorned the Rastrapathi Chair.. ఈ పార్లమెంటరీ చరిత్రలో ఏ సభ్యుడు అయితే తొందర పడి మాటలు వాడతారో, ఆ మాటలను ఆయనే వాలంటరీగా విత్‌డ్రా చేసుకున్న సందర్భంగా ఆయన చెప్పిన సంఘటనలు వున్నాయి. ఇట్ ఈజ్ ఎ ఓన్లీ రిక్వెస్టు. I only request. It is a voluntary thing. At the same time.. మీరు రికార్డ్సు చూడండి. ఇందాక అవతలి సభ్యులు మాట్లాడినప్పుడు కూడా అన్‌పార్లమెంటరీ వర్డ్సు ఉన్నాయి. నేనిందాక స్పీకర్ ఛాంబర్‌లో నుండి విన్నాను. తొందరపడి మాట్లాడకండి. ఆవేదన వున్నా, ఆవేశం వద్దు.

ఛైర్మన్:– మీరు, బి. వెంకటేశ్వరరావు మాట్లాడిన మాటలను నేను ఒప్పుకుంటాను. నేను తరువాత రికార్డులను పరిశీలించి, ఎవరు, ఏ ఏ సభ్యులు మాట్లాడారు? వాటిని రద్దు చేయిద్దాము. మాధవరెడ్డిగారూ మీ మాటలను విత్‌డ్రా చేసుకుంటామని చెప్పండి. తరువాత మాట్లాడండి.

(అంతరాయం)

శ్రీ ఎ. మాధవరెడ్డి:– అధ్యక్షా, నా ఒక్కడినే కాదు, నా కంటే ముందు మాట్లాడిన ఏ సభ్యుడినైనా కూడా...

(అంతరాయం)

నాకంటే ముందు ఉరితాళ్ళు తెచ్చుకుని ఉరి తీసుకోండని చెప్పిన దానిని శ్రీ రోశయ్యగారు మరచిపోతున్నారు. నేను మాట్లాడిన దానికి నేను......

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, నాగేశ్వరరావుగారూ, బి. వెంకటేశ్వరరావు మాట్లాడిన దానికి నూటికి నూరుపాళ్ళు ఏకీభవిస్తున్నాను. గౌరవనీయులు మాధవరెడ్డిగారు వాడే పరిభాష అంతా ఉపయోగించి మాట్లాడడమే కాకుండా నాగేశ్వరరావు చెపుతున్న దానికి వెనుక నుంచి స్సైగలు చేస్తున్నారు. నేను ఉరితాళ్ళు తెచ్చాను అంటున్నారు..

(అంతరాయం)

ఉరితాళ్ళు మీకోసం తేలేదు. నేను వేసుకోవడానికి తెచ్చాను. కాకపోతే నాకన్నా ముందు మాటతప్పిన మీలాంటి వాళ్ళు ముందుండగా, మీకంటే ముందు నేను స్వర్గానికి వెళితే స్వార్థపరుడనౌతానని, అది న్యాయము కాదనే మీకు న్యాయం చేయడంకోసం యిస్తాను అన్నాను. దానికి దీనికీ సంబంధం లేదు. మీరన్న మాటలు పొరపాటని మీ ప్రక్కన వాళ్ళు పొందాగా చెపితే కూడా వాటిని విత్‌డ్రా చేసుకోవడానికి సిద్ధపడకుండా ఔశ్, ఔశ్, ఆ... ఆ... ఆ.. అంటూ.....

(అంతరాయం)

నేను ఒక్కటే డిమాండు చేస్తున్నాను. వారన్న మాటలను విత్‌డ్రా చేసుకుంటేనే మిగతావి చేయడానికి వీలుంటుంది. లేకపోతే లేదు. కనుక తమరు వారా మాటలను విత్‌డ్రా చేసుకుంటేనే మాట్లాడడానికి అనుమతించాలి. ఈ సభా సంప్రదాయాన్ని అనుసరించి, మీరిచ్చిన రూలింగును అమలు జరిపి వారు వారన్న మాటలను విత్‌డ్రా చేసుకుంటే బాగుంటుంది. మీరు సభా నియమాలననుసరించి సభను ఎలా నడపాలో తీర్మానం చేయండి.

ఛైర్మన్:- దయచేసి దీనిమీద ఫర్దర్ డిస్కషన్ వద్దు. మాధవరెడ్డిగారూ సభా మర్యాదను కాపాడవలసిన అవసరం ప్రతి పార్టీ సభ్యుని మీదా వుంది. కనుక మీరు మీ మాటలను విత్డ్రా చేసుకుని చర్చలో పాల్గొనండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, నేను ఆ పదాలను విత్డ్రా చేసుకుంటున్నాను. అదే విధంగా నాకంటే ముందుగా మాట్లాడిన శాసనసభ్యుల మాటలను కూడా విత్డ్రా చేయాలి. అలాగే 3 ఉరి తాళ్ళు తెచ్చి ముగ్గురి పేర్లు చెప్పారు. అదేవిధంగా....

(అంతరాయం)

ఛైర్మన్:- నాగేశ్వరరావు, టి. వెంకటేశ్వరరావు చెప్పినట్లు రికార్డులో నుండి వీటిని తొలగించడం జరుగుతుంది. I will verify the records. I am not allowing on that subject..Please come to the subject..

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అదేవిధంగా గత శాసనసభలో శాసనసభ్యులు 3 తాళ్ళు తెచ్చి 3 పేర్లు చెప్పారు. అటువంటి వాళ్ళకు కూడా శిక్ష వేయవలసిందిగా కోరుతున్నాను. ఈ రోజు మైకులు విరగొట్టారని ఇద్దరు శాసనసభ్యులను సస్పెండు చేశారు. మరి మీ ఆదేశాలను పాటించని ఈ ప్రభుత్వాన్ని, నిర్లక్ష్యం చేసిన ప్రభుత్వాన్ని మీరు ఏ విధమైన శిక్ష వేయబోతున్నారు అన్న దానిని కూడా తెలుపవలసిన బాధ్యత మీ మీద వుంది.

(అంతరాయం)

ఛైర్మన్:- అధ్యక్షా, దయచేసి కంప్లీట్ చేయండి.

3.50 మ. శ్రీ ఎ. మాధవరెడ్డి:- కాంగ్రెసు పార్టీవాళ్ళు యిచ్చే ఉచిత సలహాలను వాళ్ళ నుండి క్రమశిక్షణను నేర్చుకోవలసిన గతి స్థితి మాకు ఏర్పడలేదు. క్రమశిక్షణను గురించి మీ పార్టీ వాళ్ళకు నేర్పుకోండి. మాకు చెప్పవలసిన అవసరం లేదు.

ఛైర్మన్:- మిస్టర్ అశోకగజపతిరాజుగారు సెకండు స్పీకర్‌కు 5 నిమిషాలు ఇచ్చాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, వంగవీటి మోహనరంగారావుగారు ఆయన కూడా మనతోబాటు శాసనసభ్యునిగా ఉండే. ఆనాడు పరిస్థితి చూసినట్లైతే మరి మోహనరంగారావు గారు సెక్యూరిటీ ఇవ్వడం కాదు. ఆయన ధర్నా చేస్తున్న సందర్భంలో కూడా రెండు పికెట్లు ఏర్పాటు చేసిన సంగతి మీ అందరికీ తెలుసు. హత్య జరిగిన తరువాత అప్పుడున్న హోం మంత్రిగారు శ్రీ కోడెల శివప్రసాదుగారు నైతిక బాధ్యత వహించడం రాజీనామా చేయడం జరిగింది. అదే సందర్భంలో డి.జి.పి.ని ట్రాన్స్‌ఫర్ చేశారు. ఎస్.పి.ని ట్రాన్స్‌ఫర్ చేశారు. అంతే కాకుండా ఒక కమీషన్ కూడా వేశారు. శ్రీ కె.టి.ఎన్. సింగు కమీషన్ కూడా వేసిన సంగతి మీ అందరికీ తెలుసు. జుడిషియల్ ఎంక్వైరి కూడా వేశారు. ఈ రోజు హత్యా రాజకీయాలు కాని శవ రాజకీయాలు కాని ఉపయోగించటం మొదటి నుంచి

కూడా కాంగ్రెసు పార్టీ సాంప్రదాయం. శ్రీ మోహన్‌రంగారావు హత్య జరిగిన తరువాత ఆరోజు నిజంగా ఈ కాంగ్రెసు పార్టీ నాయకులు, కాంగ్రెసు పార్టీ కార్యకర్తలు అందరూ కూడా దౌర్జన్యం, దహనకాండలలోను, హత్య, మానభంగాలలోను తెలుగుదేశం మిత్ర పక్షాల నాయకులమీద, కార్యకర్తలమీద ఆస్తుల మీద కూడా దౌర్జన్యం దాడులు చేసి ఆరోజున అక్రమాలకు పాలుపడ్డ సంగతి ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఆ రోజు కె.బి.ఎన్.సింగు కమీషన్‌కు తెలియచేయకుండా 2,400 కేసులు విత్‌డ్రా చేసిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కిందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. నాకంటె ముందు మాట్లాడిన శాసనసభ్యులు చెప్పారు శ్రీ విజయభాస్కరరెడ్డిగారిని, శ్రీ ఎన్.టి. రామారావుగారిని పోల్చారు. శ్రీ ఎన్.టి. రామారావుగారు 60 సంవత్సరములు నిండిన తరువాత చలన చిత్రపరిశ్రమ నుండి న్యాయబద్ధమైన, చట్టబద్ధమైన, ధర్మబద్ధమైన నీతి నిజాయితీ పరిపాలన ఇవ్వాలని అధికారంలోకి వచ్చారు. మరి ఆ రోజు రాష్ట్రానికి పరిపాలన ఇచ్చారా.
***

(అంతరాయం)

Chairman:- I expunge it from the records...

(Interruptions)

శ్రీ ఎ. మాధవరెడ్డి:– అవును, అవును. అధ్యక్షా, వాళ్ళు ఎట్లా మాట్లాడారు అండీ? వాళ్ళకే మాట్లాడే హక్కు ఉందా? నో, నో....

ఛైర్మన్:– ఏది అయితే మాధవరెడ్డిగారు మాట్లాడేరో అది రికార్డులోకి ఆ భాగాన్ని తొలగించాను. ఇంతకుముందు స్పీకర్‌గారు అది తొలగించారు నేను కూడా తొలగిస్తున్నాను.

---

శ్రీ ఎ. మాధవరెడ్డి:– మోహనరంగారావుగారి మీద మేము కేసులు ఎన్నడూ పెట్టలేదు. 1983 కంటె ముందే కాంగ్రెస్‌పార్టీ ఆయనమీద ఎన్నో కేసులు పెట్టారు. రౌడీషీటరు అని పోలీసుస్టేషనులో ఫొటో పెట్టిన ఘనత ఈ కాంగ్రెసుపార్టీకే దక్కింది. ఆయన రౌడీషీటరు అని శ్రీ జలగం వెంగళరావుగారు కాంగ్రెసు అధ్యక్షునిగా చెప్పారు. ఈరోజు శివారెడ్డిగారు....

ఛైర్మన్:– మైకు ఆపండి. మైకు ఎవ్వరికీ ఇవ్వవద్దు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– అధ్యక్షా, నేను ఇప్పటిదాకా నోరు మెదపలేదు. గౌరవసభ్యులు శ్రీ నాగేశ్వరరావుగారు, గౌరవసభ్యులు వెంకటేశ్వరరావుగారు చెప్పినప్పుడు

*** Expunged as ordered by the chair.

మాధవరెడ్డిగారు తమ ధోరణి మార్చుకొంటారని సక్రమంగా మాట్లాడతారని ఆశించాను. వాస్తవానికి అయితే నిజంగా శ్రీ రావినారాయణరెడ్డిగారు లాంటివారు వచ్చినటువంటి జిల్లా నుంచి వచ్చిన శ్రీ మాధవరెడ్డిగారు ఇటువంటి తుచ్ఛభాషను ప్రయోగిస్తారని నేను ఎప్పుడు అనుకోలేదు. గత చరిత్రను ఎందుకంటే కాస్త గతం చూస్తే, తోటి హరిజన శాసనసభ్యుడను చెంపనుపెట్టి కొట్టిన ఘనత ఉన్నటువంటి శాసనసభ్యుడు ఆయన, అందరికీ తెలుసు. ఇక్కడే ఉన్నాడు కదండి చెప్పమనండి. ఇది ఈయన చరిత్ర. ఆయన సభలో సంబోధించే పద్ధతి చూడండి. ఆయన గౌరవనీయులైన మంత్రిగారు అని కాని గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు అని కాని జన్మచచ్చినా మాట్లాడడు. ఏం సంస్కృతి అండీ వీళ్ళది. ఇది ఎక్కడ సంస్కృతి. ఇదేనా నేర్పించింది శ్రీ ఎన్.టి.రామారావుగారు. శ్రీ ఎన్.టి.రామారావుగారు చక్కని భాష మాట్లాడుతారు.

(అంతరాయం)

శ్రీ రామారావుగారు మీ గురించి మంచిగా చెబుతున్నాను. నేను చెప్పవద్దా మిమ్ములను గురించి.

శ్రీ ఎన్.టి. రామారావు:– అధ్యక్షా, ప్రెసిడెంటు ఆఫ్ ది ఇండియన్ రిపబ్లిక్ నేను ఉత్తరం రాశాను. మీకు ఇచ్చాను. ఆయన ఆ విధంగా మాట్లాడడం ఆయనకు ఏమి అధికారం ఉందండీ?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– అధ్యక్షా, రామారావుగారి గురించి మంచి మాట్లాడు తున్నాను.

(అంతరాయం)

నేను రామారావు గురించి ఒక్క పల్లెత్తుమాట తప్పు మాట్లాడలేదు. వారి గురించి చక్కటి పదజాలం ఉపయోగించాను. వారు చక్కటిభాష మాట్లాడతారు. చక్కగా నటిస్తారు. చక్కగా ప్రసంగం చెబుతారు. అవి అన్నీ నేర్పవచ్చుగదా తన సభ్యులకు.

(ఇంటరప్షన్స్)

ఛైర్మన్:– అందరూ కూర్చోండి. మాధవరెడ్డిగారు నేను చెబుతున్నాను. మీరు వినండి. This is not the way..

(Interruptions)

Just one minute....Please co-operate. ..

(Interruptions)

ఛైర్మన్:- మైకు ఎవ్వరికి ఇవ్వద్దు. దయచేసి కూర్చోండి. నేను చెప్పేది వినండి. దయచేసి మీరైనా పాటించండి.

(ఇంటరప్షన్స్)

దయచేసి ఎవ్వరికీ మైకు ఇవ్వబడదు. అందరూ కూర్చోండి. దయచేసి కోపరేటు చేయండి. అందరూ కూర్చోండి అవకాశాలు దొరుకుతాయి. కోపరేటు చేయండి. శ్రీ మాధవ రెడ్డిగారు మీకంటే ముందు మాట్లాడిన సభ్యులతాలూకు స్పీచ్‌లు కూడా మీరు విన్నారు. శ్రీ రాంబాబుగారు మాట్లాడినారు. శ్రీ విద్యాసాగరరావుగారు మాట్లాడినారు, శ్రీ నాగేశ్వర రావుగారు మాట్లాడినారు. శ్రీ రాంబాబుగారు మాట్లాడినప్పుడు చాలా స్పెసిఫిక్‌గా ప్రొవకేషన్ లేకుండా మాట్లాడారు. మీరు కూడా సభ్యులు మాట్లాడినట్లు without any provocation you may continue...

(అంతరాయం)

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, సమరసింహారెడ్డిగారు చెప్పినట్లు నేను ఏ హరిజన శాసనసభ్యుడను కొట్టలేదు. శ్రీ మసాల ఈరన్నను, శ్రీ శంకరరావును, శ్రీమతి లక్ష్మీ దేవమ్మను అగౌరవపర్చిన పేరు కూడా నాకు లేదు. అదేవిధంగా నేను సి.ఎం.ను అనలేదు.

(అంతరాయం)

ఛైర్మన్:- మైకు ఎవ్వరికి ఇవ్వకండి. ఏదీ కూడా రికార్డులోకి పోదు. నేను అవకాశం ఇచ్చినవారికే, మిగతా వారు ఎవరు మాట్లాడినా రికార్డులోకి పోదు. ఇప్పుడు సమరసింహారెడ్డిగారు మాట్లాడినారు. దానికి సభ్యుడు రిప్లై ఇస్తున్నారు. కూర్చోండి. ఏమి సమాధానము చెబుతారో మీరు ఓపిక పట్టలేకపోతే ఎలాగూ. మీరు కూర్చోండి. గౌరవసభ్యుల్ని మాధవరెడ్డిగారిమీద ఒక ఆరోపణ చేశారు. అతన్ని చెప్పనేయండి. మీరు కూర్చోండి. అతను ఏమి చెబుతారో?

(ఇంటరప్షన్స్)

ఛైర్మన్:- మాధవరెడ్డిగారు మీ ఫైండింగ్స్ ఏమిటో చెప్పండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- సమరసింహారెడ్డిగారు చెప్పిన దానిమీద నా సమాధానం ఏమీ వద్దా? సమరసింహారెడ్డిగారు అన్నారు. విజయభాస్కరరెడ్డి గారిని సెంట్రల్ మినిస్టరుగా గుర్తించడం లేదు. ఫ్యాక్షన్ లీడరుగా గుర్తిస్తున్నాము అని. 4.00 సా.

(ఇంటరప్షన్స్)

నేను అనేది కాదు. సమరసింహారెడ్డిగారు అన్నారు. అదేవిధంగా నేను ఏనాడు కూడ హరిజనులను కించపరచలేదు. హరిజనులను అవమానపరిచే చరిత్ర కూడ మీకు వుంది. రావి నారాయణరెడ్డిగారు ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గం నుండి నేను వస్తున్నాను.

ఈనాడు కొత్తగా నేను రాజకీయాల్లోకి రాలేదు. నేను సర్పంచుగా పనిచేశాను. సమితి అధ్యక్షుడిగా పనిచేశాను. యం.ఎల్.ఏ.గా మంత్రిగా, అన్నిరకాల పనిచేశాను. రాజకీయాలు నాకు బాగా తెలుసు. మర్యాద, గౌరవం తెలుసు. గౌరవమర్యాదలు, క్రమశిక్షణ గురించి కాంగ్రెస్ నుండి నేర్చుకోవలసిన అవసరం నాకు లేదు.

(ఇంటరప్షన్స్)

పోతే నా డిమాండ్స్. కే.శే. శివారెడ్డిగారి హత్య విషయం సి.బి.ఐ.కి అప్పగించాలి. దానికి నైతిక బాధ్యతను హోంమినిస్టరుగారు వహించాలి. వెంటనే హోంమినిస్టరును అరెస్టు చేయవలసిన అవసరం వుంది. ఇది ప్రభుత్వానికి సంబంధం వుందా అనే విషయం తెలుసుకోడానికి సిటింగ్ జడ్జీద్వారా జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేయాలి. ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలి. శాంతిభద్రతలు కాపాడలేని ప్రభుత్వం అధికారములో వుండడానికి వీలు లేదు. వారి కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించాలని కోరుతూ యీ అవకాశం యిచ్చి నందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యం. ఓంకార్:- అధ్యక్షా, ఒక దురదృష్టకరమైనటువంటి వాతావరణం. తోటి సభ్యుడి దారుణమైన హత్య గురించి మాట్లాడుతున్న సందర్భములో అసలు సమస్య ప్రక్కకు పోయింది. దురదృష్టం. మన శాసనసభ కూడ ఫ్యాక్షన్ క్రిందికి దిగజారిపోయిం దనేది ఖచ్చితంగా అగుపడుతున్నది. ఒక హత్యను మరొకరు సమర్థించడం, ఒక గ్రూప్ ఆఫ్ హంతకులను మరొకరు సమర్థించుకోవడం, ఏదో ఒక పేరుతో వెనుకాల వేసుకోవడం, అసలు ఈ రాష్ట్రప్రజలు శాసనసభ గురించి ఏదైతే ఆశపడ్డారో దానికి భిన్నం అయిన రీతిలో మనము వ్యవహరిస్తున్నాము. ఇది ఎవరికీ క్షేమకరం కాదు. భవిష్యత్తులో అయినా దయచేసి గుణపాఠం నేర్చుకుంటే మంచిది. మనకు ఒకటి మాత్రం స్పష్టం. మన చర్చల ధోరణి, యిదంతా చూచినప్పుడు యీ హంతకుల ముఠాలు అనండి. ఫ్యాక్షన్లు అనండి లేకపోతే యితర నేరాలు చేసేవారు అనండి. రాజకీయ నాయకుల ప్రోత్సాహాలతో వారు బలపడుతున్నారు. ఎదుగుతున్నారు, వ్యాపిస్తున్నారు. రాజకీయంగా వారికి రక్షణే గాకుండా రాజకీయాలలో వారి ప్రవేశానికి అనుమతి ఇచ్చాము. వారు ఉన్నత స్థానాలను ఆక్రమించుకోవడానికి కూడ అనుమతిని యిచ్చాము. అది మన రాజకీయ వ్యవస్థలో వున్నటువంటి అతి దుర్మార్గమైన పరిణామం. ఇది, అయ్యవారి జంజము అయ్యవారికే ముప్పు అన్నట్లుగా, అందరికీ సర్వంగా వర్తించి అందరినీ చుట్టుకున్న ప్రమాదకరమైనటువంటి పరిణామం. ఏది వున్నా, యిక్కడ మనం చర్చిస్తున్నది గౌరవ నేయులైన తోటి సభ్యులు శివారెడ్డిగారి దారుణ హత్య గురించి. ఈ హత్య జరిగిన సందర్భ ములో నేను నా నియోజకవర్గములో వున్నాను. సుమారు ఆరు గంటల సమయంలో కొంతమంది మిత్రులు వచ్చి యీరకంగా జరిగిందన్నారు. వెంటనే నేను వరంగల్ వచ్చాను. ఆ రాత్రి, మరునాడు ఏడవతేదీనాడు కూడ చాలామంది అన్ని పార్టీలకు సంబం ధించిన వారు నన్ను కలిశారు. వారందరు వేసిన ప్రశ్న ఒకటే. శాసనసభలో యీ చర్చ జరిగిన తరువాత 24 గంటలలో చనిపోతే, దీనికి ప్రభుత్వ బాధ్యత లేదా, హోం మినిస్టరు

బాధ్యత లేదా, ముఖ్యమంత్రి బాధ్యత ఏమిటి? అసలు రాష్ట్రములో ప్రభుత్వం ఉందా? ఎవరికైనా రక్షణ వుంటుందా? ఏ విధంగా సమర్థనీయం అవుతుందని వారు వేసిన ప్రశ్నలు. కొంత మంది యింకా ముందుకు వెళ్ళి ఖచ్చితంగా హోం మినిస్టరుగారు చంపించారు, యింకెవరో కాదు, కావాలని చేసింది యింత దుర్మార్గం అని కూడ వ్యాఖ్యానాలు చేశారు. ఇవి జనంలో ఆకస్మికంగా వచ్చినవి. బహుశ: గుర్తుకు తెచ్చుకుంటే ఒకసారి – గౌరవ సభకు నేను విన్నవించుకున్నదేమంటే 6వ తేదీ నాడు శివారెడ్డి గారి సమస్య మీద చర్చ జరుగుతున్న సందర్భములో హోం మినిస్టరుగారు యిస్తున్న సమాధానాలు ధోరణి అంతా చూచి, నాకు బాధా బాధ వేసి ఒకరకంగా చాలా తీవ్రంగా స్పందించి రెండు ప్రశ్నలు వేశాను. అసలు యీ చర్చల ధోరణి చూస్తే హోంశాఖా మంత్రిగారికి ఈయనను చంపించాలని వుందా లేకపోతే ప్రభుత్వానికి, ముఖ్యమంత్రిగారికి కూడ ఈయనను చంపించాలని వుందా, యీ ప్రశ్నలకు సమాధానం యిచ్చేది ఎవరు? ఇవి నేను అన్న మాటలు. ఆ రకమైనటువంటి వాతావరణం – పత్రికలలో కూడ వచ్చింది. అది చూచిన తరువాత ప్రజలు మిగతా విషయాలు జోలికి పోరు. ఇంత జరిగిన తరువాత ఆయన చనిపోయాడంటే యిది పథకం ప్రకారం జరిగింది. ఇక్కడ యింకొక ప్రశ్న కూడ వస్తుంది. ఇది ఎక్కడో మారుమూల ప్రాంతములో జరిగింది కాదు. రాష్ట్ర రాజధాని నగరంలో – రాష్ట్ర రాజధానిలో సాయుధ ముఠాలు రావడం, పోవడం జరుగుతున్నది. లాడ్జింగ్‌లో వున్నారు. ఆ లాడ్జింగ్ కూడ ఉన్నత పోలీసు కార్యాలయానికి సమీపములో వుంది. రోజు మన పోలీసులు లాడ్జింగులు గాలిస్తారు. కొత్తవారు ఎవరు వచ్చారు. పాతవారు ఎవరున్నారు. ఎవరు పోయారు అని. ఇవి అన్ని జరుగుతున్నప్పుడు ఎందుకు వీరిని కనిపెట్టలేకపోయారు. ఏ రకంగా వారు హైదరాబాదులో దాక్కోగలిగారు? పైగా యీ చర్చ జరిగినప్పుడు ఏమిటి, ఆయన శాసనసభకు హాజరు కాలేని పరిస్థితిలో వున్నాడు, హాస్టలులో కూడ వుండలేని పరిస్థితి ఉంది. ఎక్కడ ఏ ప్రమాదం జరుగుతుందోనని భయపడుతున్నాడనే నేపధ్యంలో అయినా ఆయనకు వ్యతిరేకంగా వున్న గ్రూపులు ఏవో వారి కార్యకలాపాలు ఏమిటో అని – కనిపెట్టవలసిన బాధ్యత ఆ జిల్లా పోలీసు అధికారుల మీద లేదా? రాష్ట్ర పోలీసు అధికారుల మీద లేదా? దానికి తగినట్లుగా తీసుకోవలసిన జాగ్రత్తలు తీసుకోలేదా? అంతేగాదు. ఆయన యాంటిసిడెంట్స్ నాకు ముఖ్యం కాదు. అదేవిధంగా ఆయన చేసిన నిర్లక్ష్యం ముఖ్యం కాదు. అసలు ప్రభుత్వం ఒకసారి ఆలోచించాలి. మీ పరిపాలనకు, మీ సమర్థతకు యిది సరిపోతుందా? మీ ప్రభుత్వ తీరుతెన్నుల మీద, మీ నడకమీద దీని ప్రభావం ఏమి వుంటుంది? సామాన్య ప్రజలు ఏమనుకుంటున్నారు? ఇవాళ యిక్కడ ఈయన వాదాన్ని ఆయన ఖండించాడా. ఆయన వాదాన్ని ఈయన ఖండించాడా, ఎక్కువ ఎవరు మాట్లాడారు అని చంకలు ఎగుర వేసుకోవచ్చు. కాని చంకలు ఎగురవేసుకున్నంత మాత్రాన జరిగిపోదు. చాలా తీవ్రమైనటువంటి, అతి ప్రమాదకరమైనటువంటి యీ పరిణామక్రమంలో ప్రజలు సూటిగా ప్రశ్నిస్తున్నారు. ముఖ్యమంత్రి పాత్ర ఏమిటి? ప్రభుత్వ పాత్ర ఏమిటి? ఉన్నత పోలీసు అధికారులు పాత్ర ఏమిటి దీనిమీద అని. నేను వెంటనే స్పందించాను. స్టేటుమెంటు కూడ

యిచ్చాను. ఇప్పటికీ నా స్టాండ్ అదే. ఏ కారణాలు ఏమైనా కానివ్వండి. హోంమినిస్టరుగారు యీ హత్యకు జరిగిన కుట్రలో భాగస్వామి. అదేవిధంగా హంతకులను ప్రోత్సహించిన వారిలో ఒకరుగా, ఎబెటర్‌గా, వారిని అరెస్టు చేయాలి. ఆ పని ఏదో ముఖ్యమంత్రిగారు చేయకపోతే యీ ప్రభుత్వంమీద తీవ్రంగా అనుమానించవలసి వస్తుంది. గవర్నరుగారు జోక్యం చేసుకొని యీ ప్రభుత్వాన్ని తొలగించవలసి వస్తుంది. అయితే నాకు వ్యక్తిగతంగా ముఖ్యమంత్రిగారిమీద లేకపోతే హోంశాఖామాత్యుల మీద ఏ విధమైన ద్వేషాలు లేవు. కాని రాజకీయ వాతావరణం ఏ రకంగా ముంచుకొచ్చింది? రాష్ట్రములో వున్న ప్రజలమీద దీని యొక్క ప్రభావం ఏ రకంగా పడుతుంది? రేపు భవిష్యత్తులో ఎవరైనా బ్రతుకగలుగుతారా? అది ముఖ్యమంత్రిగారికి క్షేమమా? హోంమంత్రిగారికి క్షేమమా? ఛైర్‌లో కూర్చున్న మీకు క్షేమమా? మాట్లాడుతున్న నాకు క్షేమమా లేకపోతే యింకెవరికైనా క్షేమమా? ఎవరైనా ఎక్కడైనా ఏమైనా ఆగ గలదా? ఒక పత్రికలో వచ్చింది. రాయలసీమ బాంబుల సంస్కృతి హైదరాబాదు నగరములో ప్రవేశించింది అని. రాయలసీమ బాంబుల సంస్కృతిని ఎవరు వ్యాపింప జేశారు? ఎవరు ప్రోత్సహించారు? నిన్నగాక మొన్న వచ్చింది తెలుగుదేశం పార్టీ. పది సంవత్సరాల క్రితం. అంతకు ముందున్నటుంటి రాజకీయ పార్టీ...

(ఇంటరప్షన్స్)

నాకు ఒకరి మెప్పుకొరకు మాట్లాడవలసిన గతి పట్టలేదు. ఒకరి దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి బ్రతికే వాడిని కాదు. లేకపోతే ఒకరి ముఖం చూసిమాట్లాడవలసిన గతి నాకు లేదు. నేను నమ్ముకున్న దానిని, నేను విశ్వసించిన దానిని, నేను అభిప్రాయ పడిన దానిని నిర్మొహమాటంగా చెబుతాను. నేను చావులను కూడ ఎదుర్కొంటున్నాను. నన్ను మీరు ఏమి చేస్తారయ్యా? గేలి చేయడం మీకు బాగా అలవాటు అయిపోయింది. మీకు సంఖ్యాబలం వుందని, మీ ఇష్టం వచ్చినట్లు మీరు ఎగురుతారన్నమాట. ఎగరండి, ఏమీ పర్వాలేదు. ఏది ఏమైనప్పటికీ, రాజకీయమైనటువంటి ప్రోత్సాహం, రాజకీయమైనటువంటి ఆశ్రయం లేకుండా, పొలిటికల్ పేట్రనైజ్ లేకుండా యీ బాంబుల రాజకీయాలు గాని యీ గ్రూపు రాజకీయాలు గాని రాలేదనే సంగతి అందరికీ తెలుసు. పైగా తరువాత జరిగిన యిన్సిడెంట్సు ఏమిటి? ఒక్కొక్కటీ చూచినప్పుడు – కేసు వీకెన్ కావడానికి చేయవలసిన ప్రయత్నాలు అన్నీ చేశారు. అన్ని రకాలుగా – రాఘవరెడ్డిగారు చెప్పారు. ఇతర సభ్యులు కూడా చెప్పారు.
4.10 అదే విధంగా ఈ రోజున పొలిటికలైజ్ చేసుకోవడమనేది ఎవరికీ మంచిది కాదు. కాని
సా. పొలిటికల్ పార్టీలకు సంబంధించి ఉన్నంతవరకు పొలిటికలైజు చేసుకొనడం ఎవరికైనా తప్పదు. పెద్ద పార్టీ పెద్ద తీరుగా చేసుకొంటుంది. చిన్న పార్టీ చిన్న తీరుగా చేసు కొంటుంది. కాని కావలసింది ఒకటి. మీరు అధికారంలో ఉన్నారు. ప్రతిపక్షంలో ఉన్న వారు చనిపోయారు. వారికి తృప్తి కలిగేవిధంగా అయినా చర్యలు తీసుకోవలసిన ధర్మం మీ మీద ఉంది. అది నైతిక బాధ్యత. వారు అంటున్నారు. సి.బి.సి.ఐ.డి. విచారణమీద నమ్మకం లేదని వారు అంటున్నారు. సి.బి.ఐ.కి అప్పగించాలని అన్నారు. సిటింగు జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని అన్నారు. ముఖ్యమంత్రిగారికి నా విన్నపం ఏమిటంటే –

వారిని సంతృప్తిపరచడానికి – ప్రతిపక్షంవారి ఇష్టానుగుణంగా మీరు ఆ పని చేయడం మంచిది. అదేవిధంగా ఉన్నత పోలీసు అధికారుల బాధ్యత దీనిలో ఎంత ఉందో విచారించి వారిప్పైన చర్య తీసుకోవాలని మనిచేస్తున్నాను. ఈ చర్చ జరిగిన సందర్భంలో – అంతకు ముందు బైట టిడిపి లెజిస్లేటర్సుమీద జరిగిన లాఠీఛార్జిని నేను తీవ్రంగా ఖండించాను. అదే విధంగా శాసనసభలో నిన్న టిడిపి లెజిస్లేటర్సు అనుసరించిన పద్ధతి కూడా చాలా పెడ్డది. అది మంచిది కాదని కూడా తీవ్రంగా ఖండించాను. నేను అక్కడ ఏమీ దాచలేదు. అక్కడ ఒక వైపు మాట్లాడి ఇంకొక వైపు మాట్లాడకుండా ఉన్నటువంటి సమస్య లేదు. ఇప్పటికి కూడా నేను ఒకటే కోరుతున్నాను. ఈవేళ సభను డివిగ్రేడ్ చేసుకున్న తరువాత మనలను మనమే డివిగ్రేట్ చేసుకున్నట్లు. ఈవేళ ప్రతిపక్షంలో ఉన్నటువంటి వారు, రేపు అధికారం లోకి రావచ్చు అధికారంలో ఉన్నటువంటివారు ప్రతిపక్షంలోకి రావచ్చు. నీవు నేర్పిన విద్య నీరజాక్షి అని ఇదివరకు ఒకరు నేర్పిన విద్యను వీరు పాటిస్తున్నారు. వీరు నేర్పిన విద్యనే రేపు వారు పాటిస్తారు. తీరా జరిగేది ఏమిటంటే ప్రజలలో రాజకీయాలన్నా, రాజకీయ నాయకులన్నా, శాసనసభలు అన్నా నవ్వులబాటు, అభాసుపాలు అవుతుంది. అందరం కలిసి మన ముఖాన మనమే నీళ్ళు చల్లుకొంటున్నాం. అది మరచిపోవద్దు. ఇప్పటికైనా సమస్య లను సమస్యల తీరుగా చూడండి. న్యాయాన్ని న్యాయంగా చూడండి. హంతకులను కఠినంగా శిక్షించండి. అదేవిధంగా న్యాయం ఏదైతే ఉందో అది మీరు జరిపేది నిష్పక్ష పాతంగా ఉన్నదని మీకు అనిపించినప్పటికీ సంబంధించిన గ్రూప్‌కు సంతృప్తి కలిగేవిధంగా సి. బి. ఐ. కి న్యాయ విచారణకు, రెండింటికీ ఆదేశించాలని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

شری سید سجاد : ۔جناب چیرمن صاحب جو مسٹر شیوا ریڈی صاحب کا قتل ہوا ہم اسکی مذمت کرتے ہیں۔ اس ایوان کے اندر کل ۲۵ گھنٹے قبل تمام فلور لیڈرس اور خود شیوا ریڈی صاحب نے سیکوریٹی میں اضافہ کیلئے حکومت سے مطالبہ کئے تھے لیکن ھوم منسٹر صاحب سیکیوریٹی دینے کے تعلق سے ٹال مٹول کر رہے تھے۔ سارے اپوزیشن ایم ایل ایز نے بھی برابر ھوم منسٹر اور اسپیکر صاحب سے درخواست کئے تھے کہ شیوا ریڈی صاحب کے سیکوریٹی میں اضافہ کریں۔ اسپیکر صاحب ھوم منسٹر کو ہدایت کی کہ شیوا ریڈی صاحب کی سیکوریٹی میں اضافہ کریں۔ ایسی ہی ایک ہدایت اسپیکر صاحب نے ھوم منسٹر صاحب کو دی تھی کہ چار مینار کے سی آئی اور سب انسپکٹر کا تبادلہ کریں۔ اسوقت سارے فلور لیڈروں کو بلا کر اسپیکر صاحب بات کرنے کے بعد اس چیئر کی ہدایت دی تھی۔ ھوم منسٹر صاحب اس ہدایت پر کوئی عمل نہیں کئے۔ ۶ مہینے کے بعد سی آئی اور ایس آئی کا تبادلہ کیا گیا۔ ھوم منسٹر اسپیکر صاحب کی ہدایت کو ردی کی ٹوکری میں ڈال دیتے ہیں۔ شیوا ریڈی صاحب کے قتل کی تحقیقات سی بی آئی کے ذریعہ کروانا چاہئے اور ھوم منسٹر صاحب کو چاہئے کہ وہ اپنا استعفیٰ پیش کردیں نہیں تو چیف منسٹر انھیں معطل کردیں یا ان کا استعفیٰ طلب کرلیں۔ اسکے بعد سی بی آئی کے ذریعہ اسکی تحقیقات کروائیں۔ ھوم منسٹر صاحب کا رویہ بالکل ایک آمرانہ ہے۔ کل جو واقعات ہوئے اور آج اسمبلی میں جو لاٹھی چارج ایم ایل ایز پر کیا گیا ہماری پارٹی اس کی

مذمت کرتی ہے ۔ اسمبلی کے اندر دو روز سے ایسا معلوم ہو رہا ہے کہ یہاں پر پولیس اور کمشنر کا راج چل رہا ہے ۔ ایم ایل ایز کو اسپیکر صاحب سے ملنے کا موقع تک نہیں مل رہا ہے ۔

